

# శ్రీ సాయి వాగ్విలాసం

## శ్రీసాయి సూక్తి సుధ, భోధామృతం


తెలుగు రచయితలు

ఎ. కృష్ణ

డా॥ ఓరుగంటి ప్రసాద్



షిరిడీ సాయిబాబా మందిరం, లక్ష్మీనగర్, సైదాబాద్, హైదరాబాద్

# శ్రీ సాయి వాగ్విలాసం

శ్రీసాయి సూక్తి సుధ, భోధామృతం



ఇంగ్లీషులో సేకరణ మరియు రచయిత

## విన్ని చిట్లూరి

తెలుగు రచయితలు

## ఎ. కృష్ణ

## డా॥ ఓరుగంటి ప్రసాద్

| | | |
|---|---|---|
| మొదటి ప్రచురణ | : | 2021 సంవత్సరము |
| కాపీలు | : | 500 |
| వెల రూ. | : | 250 |
| ప్రచురణ మరియు ప్రతులకు | | శ్రీ శిరిడి సాయిబాబా మందిరము<br>రోడ్ నెం.4 లక్ష్మీ నగర్ కాలనీ<br>సైదాబాద్, హైదరాబాద్,<br>తెలంగాణా – 500 059 |
| ఫోన్ | : | 8019262315<br>7702003403<br>7660999338 |
| ప్రింటింగ్ | : | శ్రీ సాయిరాం ప్రింటర్స్ హైదరాబాద్<br>04– 23232316 |

# తొలి పలుకు

సాయిబాబా కాకా సాహిబ్ యని పిలిచిన, హరి సీతారాం దీక్షిత్, అద్భుతమైన అలవాటుగ దినచర్య సూచిని (Diary) వుంచుకొనువారు. పెక్కు, యితర భక్తులు కూడ ఈ అలవాటును పాటించారు. కాకాసాహిబ్ క్షుణ్ణముగ, తన ముందర విశదపరచబడిన సాయిలీలలను అలాగే వ్రాశారు. భక్తుల వద్ద నుంచి వచ్చిన ఉత్తరములను, సూచనల చీటీలను, పదిలముగ వుంచిరి. అతి ముఖ్యముగ, సాయి బాబా యొక్క పలుకులను, సూక్తులను వ్రాశారు. అవి సాయిబాబా యొక్క భావములను, మానసిక స్థితులు లేక చిత్త వృత్తులను, లోతుగ తెలిసికొనుటకు, సహాయపడినవి మరియు అవి బాబా నటనను, గోప్యమగు ఆశీర్వాదములను, బోధనలను తెలుపును.

దురదృష్టవశముగ, జి.ఎస్.కపర్డే వలె, దీక్షిత్ తారీఖులను సూచించలేదు. అయినప్పటికి, దీక్షిత్ దినచర్య సూచి అమూల్యమైన రత్నము. దీక్షిత్ దినచర్య సూచి నుంచి, సాయిబాబా లీలలను, 1920 సంవత్సరము ప్రారంభమున సాయిలీలా పత్రికలో ప్రచురించబడినవి. దీక్షిత్ దినచర్య సూచి నుంచి సాయిబాబా చాలా లీలలు ఈక్రింద వివరింపబడినవి.

అనేక సాయి భక్తుల జీవితములను శోభిల్ల చేసిన కాకా దీక్షిత్ దినచర్య సూచి నొసగిన సహాయమునకు, కాకా దీక్షిత్తునకు నా కృతజ్ఞతలు తెలిపెదను.

ముఖ్యముగ, సాయిబాబా తన పిట్ట కథలలో వొక విషయము నుండి (ప్రస్తావన) మరొక దానికి శీఘ్రముగ దాటెదరు. ఆంగ్లీకరణ మిగుల కష్టతరము. ఈ పుస్తకము, బాబావాణి అయినందు వలన మాటకు మాటగా, ఉన్నది ఉననట్లు, అనువదించబడి యున్నది. అందువలన ఆంగ్లీకరణ చేయుటలో బాబా సూక్తులకు న్యాయము చేయ వీలుకాదు. ఏ అనువాదము తొలి పుస్తకము నందలి సూక్ష్మ భేదములను తెలుపుజాలదు. అందువలన పఠించువారు భాష సరళముగ, సహజముగ సాగుట లేదని గ్రహించెదరు.

సాయిబాబా మరాఠి లేక హిందీలో పలికినపుడు అది చాలా ప్రాంతీయముగా వుండెడిది. అందువలన దానిని ఆంగ్లమున తర్జుమా చేయుట కఠినము. సాయిబాబా “అరె“ “రె“ మరియు “కే కో“ అను పదములను వుపయోగించువారు.

ఈ పుస్తకము, బాబా యొక్క, లీలలు, కొన్ని పిట్ట కథలు వారి సూక్తులు మరియు వారి బోధ పద్ధతితో కూడుకొన్న బహుచిత్ర దర్శిని (Kalidoscope) యని చెప్పవచ్చును. సాయిబాబా తన బోధనలను, దక్షిణ, పిట్ట కథలు, మూలముగ ఒక ప్రత్యేక పద్ధతిలో బోధించెడివారు కొన్ని సందర్భములలో నేరుగా బోధించెడివారు.

ఇది సాయిబాబా యొక్క పుస్తకము. ఇందులోని దోషములు తప్పక నావియేయగును.

**- విన్ని చిట్లూరి**

# కృతజ్ఞతలు

మాకు ఈ పుస్తకాన్ని తెలుగులో అనువదించడానికి అనుమతినిచ్చిన విన్ని చిట్లూరి గారికి పాదాభినందనాలు. ఆర్థిక సహాయము చేసిన శ్రీ చీకోటి ప్రవీణ్ గారికి కృతజ్ఞతలు. నేను అడిగిన వెంటనే తెలుగులోకి అనువదించిన ముఖ్య రచయిత ఎ.క్రిష్ణ గారికి కృతజ్ఞతలు. లక్ష్మీ నగర్ సాయిబాబా మందిర్ ట్రస్టు మెంబర్లు అందరికి నేను ఋణపడి ఉంటాను. అలాగే నా శ్రీమతి ఓరుగంటి అనంతలక్ష్మీ సత్యవతికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

సాయిరాం ప్రింటర్స్ అధినేత శ్రీ నాగేశ్వర రావు గారికి, వారి సిబ్బంది సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, భాస్కర్ మరియు విజయశ్రీ కి నా హృదయ పూర్వక నమస్సుమాంజలులు మరియు ఆర్థిక సహాయము చేసిన వారందరికి కృతజ్ఞతలు.

ఇట్లు
**డా ఓరుగంటి ప్రసాద్**
రచయిత

# విషయ సూచిక

*తొలి పలుకు*

*కృతజ్ఞతలు*

| | | |
|---|---|---|
| లీల 1 | పద్మనాభేంద్ర స్వామి | 01 |
| లీల 2 | ఆలంది బాబా గారికి బొబ్బట్లు /పోలీలు నైవేద్యంగా నానా సమర్పించటం | 03 |
| లీల 3 | బాబా నానాకు మాట్లాడే విధానం నేర్పుట | 04 |
| లీల 4 | బాబా ఒక కుక్క రూపంలో రావటం | 05 |
| లీల 5 | కాకా కుక్కను తరిమి పశ్చాత్తాపపడుట | 06 |
| లీల 6 | హంసరాజ్ పిల్లికి చేసిన గాయాలు, బాబా వీపు మీద వాతలుగా కనపడుట | 07 |
| లీల 7 | కాకా సాహెబ్ బాబా కోసం సేమియా/శీరా ప్రసాదం చేయుట | 09 |
| లీల 8 | బాపూజి శాస్త్రి గుల్వీ | 13 |
| లీల 9 | బాబా ఋణదాత మనసు మార్చాడు | 14 |
| లీల 10 | బాబా మల్లె పువ్వును ఆఘ్రూణించుట | 15 |
| లీల 11 | శాంతి కిర్వాందికర్ బావిలో పడుట | 15 |
| లీల 12 | బాబా దర్శన కోసం చిదంబర్ కేశవ్ గాడ్గిల్ తపించుట | 16 |
| లీల 13 | కీర్తనాకారుడు నానాను మోసము చేయుట | 18 |
| లీల 14 | బాపు సాహెబ్ జోగ్ షిరిడీలో తన తల్లి అంత్యక్రియలు నిర్వర్తించుట | 20 |
| లీల 15 | శంకరరావు ఖైర సాగర్ తన డబ్బంతా దక్షిణగా నొసగుట | 21 |
| లీల 16 | బాబా తన భక్తుని మనోభావాలను తెలుసుకొనుట | 22 |
| లీల 17 | తన సమాధికి పసుపచ్చని పీతాంబర వస్త్రము | 23 |
| లీల 18 | మహా సమాధి చెందిన తర్వాత 30వ రోజు | 24 |
| లీల 19 | కాకా దీక్షిత్ కి గణేశ్ గోవింద్ నార్కేగారి ఉత్తరము | 24 |
| లీల 20 | యా రామ దాస్ (రామ దాస్ రమ్మ) | 27 |
| లీల 21 | అప్పాకులకర్ణి పై ధనాపహరణ నేరం మోపుట | 28 |
| లీల 22 | కొండాజి సుతార్ గడ్డి మోపుకు నిప్పంటుకొనుట | 32 |
| లీల 23 | దోపిడి దొంగల దాడి నుండి తప్పించుకున్న నానా సాహెబ్ బేరె | 35 |
| లీల 24 | ఈ భక్తుడు బాబాకు పెనాల్టీతో సహా దక్షిణ పంపాడు | 36 |
| లీల 25 | లక్ష్మణ్.కె నూల్కర్ తన కంటి జబ్బు నుండి ఉపశమనం పొందుట | 37 |
| లీల 26 | మిస్టర్ కర్టిస్ షిరిడీని సందర్శించుట | 37 |
| లీల 27 | పక్షులు ఏమి అంటున్నాయి. అని బాబా ప్రశ్న | 39 |
| లీల 28 | బాబా చిత్ర పటంలో వాసుదేవ్ సదాశివజోషి నరసింహస్వామిని దర్శించుట | 41 |
| లీల 29 | యమ్.బి రేగె తన గురువును కలుసుకొనుట | 47 |
| లీల 30 | రాధాకృష్ణమాయి మాతను రేగే కలియుట | 48 |
| లీల 31 | బాబా యే దత్తాత్రేయుల వారు | 58 |

| | | |
|---|---|---|
| లీల 32 | శాంతారాం, బల్వంత్, నాచ్నే మరియు పులి | 60 |
| లీల 33 | విష్ణు పంత్ పితలే షిరిడి తీర్థయాత్ర | 62 |
| లీలీ 34 | నాస్తికుడైన కేశవ్ ఆర్.ప్రధాన్ | 66 |
| లీలీ 35 | దేవ్ బాబా లియాస్ అనంత్ ప్రభు వాల్వాల్కర్ | 71 |
| లీల 36 | దత్తాత్రేయ దేశ్ పాండే నిమోంన్కర్ | 72 |
| లీల 37 | బాబా పటం, పాదుకలను బోట్టు భయ్యా పారూల్కర్ స్వీకరించుట | 74 |
| లీల 38 | లాకెట్ | 76 |
| లీల 39 | సీతా దేవి రామచంద్ర తర్కడ్ | 78 |
| లీల 40 | అతివృష్ఠి నుండి జ్యోతేంద్ర ప్రాణాన్ని బాబా కాపాడుట | 83 |
| లీలీ 41 | బాబా చిత్ర పట రూపంలో వచ్చి తర్కడ్ గృహంలో ఉండుట | 85 |
| లీల 42 | మలన్ బాయికి సాయి జీవితం ప్రసాదించుట | 88 |
| లీల 43 | ఒక ముస్లిం పెద్ద మనిషి యొక్క ఋణానుబంధం | 92 |
| లీల 44 | బాబా ఆమె ఇంటికి వచ్చి పెట్టెను ఊదితో నింపుట | 95 |
| లీల 45 | బాబు దీక్షిత్ బాబు భాటె మంచి స్నేహితులు | 98 |
| లీల 46 | నానా ఒక ముస్లిం వనితను చూచుట | 100 |
| లీల 47 | ముస్లిములతో సంబంధాన్ని వద్దని తన కుటుంబాన్ని గోపీనాధ్ యన్.చందోర్కర్ వారించుట | 103 |
| లీల 48 | భక్తులంతా నా పై నడుస్తున్నారు | 106 |
| లీల 49 | పని జరిగే చోట తన సిబ్బందిని రక్షించమని బాబాను కోరుట | 108 |
| లీల 50 | కెప్టెన్ విర్ హటె బాబా ఆశీర్వాదం పొందిన రూపాయి నాణెం పొందుట | 109 |
| లీల 51 | కెప్టన్ దారువాలాను శత్రు దాడి నుండి బాబా రక్షించుట | 112 |
| లీల 52 | పూనా యువతి బాబా నుండి కొబ్బరికాయ పొందాలని ఆశించింది | 113 |
| లీల 53 | విఠల్ యొక్క తాత గారికి బాబా చూపును ప్రసాదించుట | 115 |
| లీల 54 | చంద్రాభాయి బోర్కర్ బాబాకు భక్తురాలు | 120 |
| లీల 55 | ఏడు జన్మలగా ఆమె నా సోదరి | 125 |
| లీల 56 | గ్వాలియర్ లో నానా సాహెబ్ చందోర్కర్ కుమారుని వివాహం | 126 |
| లీల 57 | కాకా దీక్షిత్ మిత్రునికి ధన సహాయం చేయుట | 128 |
| లీల 58 | బిల్లులు ఫకీరును చూసి భయపడుట | 129 |
| లీల 59 | అత్యాశ గల మ ద్రాసు భజన మండలి | 131 |
| లీల 60 | మద్యం గ్లాసులో బాబా కనిపించి హెచ్చరించుట | 132 |
| లీల 61 | తల్లి బిడ్డను బాబా ఊది రక్షించుట | 135 |
| లీల 62 | ఊది మంచినీటితో ప్రాణాంతక వ్యాధిని డాక్టర్ తల్వాల్కర్ నయం చేయుట | 137 |
| లీల 63 | కవాజిపాటిల్ బాబా సలహాను అలక్ష్యం చేసి విపత్తు నెదుర్కొనుట | 139 |
| లీల 64 | అగుల్ కరీమ్ ఖానును షిరిడీలో బాబా 10 రోజులు వుంచుట | 141 |
| లీల 65 | కిర్లోస్కర్ నాటక మండలికి చెందిన గణపత్ రావ్ బోడాస్ షిరిడీని దర్శించుట | 145 |
| లీల 66 | బరోడాకు చెందిన బాయి సాహెబ్ షిరిడి సందర్శించుట | 146 |

| | | |
|---|---|---|
| లీల 67 | M.B. రేగే బాబా పై ఇచ్చిన కొన్ని అంతర్గత నిజాలు | 147 |
| లీల 68 | ద్వారకామాయిలో శ్యామారావ్ జయకర్ గీసిన బాబా చిత్ర పటం | 150 |
| లీల 69 | డాక్టర్ కేశవ్ బి.గవాంకర్ బాబా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలియజేయుట | 152 |
| లీల 70 | రఘువీర్ భాస్కర్ పురందరే | 161 |
| లీల 71 | బాబా "రహీమ్ నజర్" చనిపోయిన వానికి ప్రాణం పోయుట | 168 |
| లీల 72 | శ్రీ సాయి బాబా మందిర్ ట్రస్ట్ - కొహ్ రాలె | 171 |
| లీల 73 | మాధవ్ నాధ్ మహరాజ్ | 175 |
| లీల 74 | పండరీపూర్ బుక్కాగా ఊదీ ప్యాకెట్ మారుట | 176 |
| లీల 75 | బాబాను మహాలీ వ్యామోహంగా ప్రేమించుట | 177 |
| లీల 76 | బాబాచి వైషవ దేవ్ చి షికవన్ (బాబా వైషవదేవి లేక అగ్ని లేక మంటని తృప్తిపరచే విధానం చెప్పట) | 183 |
| లీల 77 | భక్తుడు ప్రభు బాబా వారి ఫోటో గ్రాఫ్ తీయుట | 185 |
| లీల 78 | గోడ పడ గొట్టండి చాలు | 186 |
| లీల 79 | బాబా గైసిస్ ను 53 రూపాయల భిక్ష అడుగుట | 187 |
| లీల 80 | వక్తిరేక్ జ్ఞాన్ | 188 |
| లీల 81 | సగుణ్ మేరు నాయక్ | 189 |
| లీల 82 | వామన్ చింతా మణి ముఖే | 194 |
| లీల 83 | బాబా తరచు రూయిగావ్ కు వెళ్ళుట | 199 |
| లీల 84 | నీతి కథలు | 200 |
| లీల 85 | దీక్షిత్ నుండి రూ.16.50 లు తీసుకురమ్మని బూటీకి చెప్పట | 219 |
| లీల 86 | దినకర్ మహదేవ్ సపత్నేకర్ | 222 |
| లీల 87 | డా. కేశవ్ భగవాన్ గవాంకర్ | 224 |
| లీల 88 | కృష్ణారావ్ నారాయణ పరూల్కర్ అనుభవాలు | 233 |
| లీల 89 | సదాశివ్ నాయక్ తల్లి బాపూ వివాహానికి హాజరగుట | 235 |
| లీల 90 | బాబా తన ఫోటోను సాధు భయ్యకు పంపించుట | 236 |
| లీల 91 | హోర్దాలో ప్లేగు వ్యాధి | 237 |
| లీల 92 | నానా సాహెబ్ చందోర్కర్ ఊదీ పెట్టె | 239 |
| లీల 93 | వెండి పాదుకలు | 240 |
| లీల 94 | ఛత్రితో వెండి పాదుకలు | 240 |
| లీలీ 95 | మృత్యువు, పునరుత్థానం పై బాబా లీలలు | 240 |
| లీల 96 | ఆ బాలుడి దారికి అడ్డు తగలకు వాడిని వెళ్ళనీ | 243 |
| లీల 97 | శ్రీ బాపు, వైద్య బాబాకు ముగ్గని ఆకుపచ్చని ఆల్ఫన్సో మామిడికాయలనిచ్చుట | 246 |
| లీల 98 | బాబా బలరామ్ ను బాబా మచ్చీంద్రగడ్ కు పంపుట | 247 |


*ముగింపు*



సాకోరిలో బాపు సాహెబ్ జోగ్ సమాధి
(లీల 14)



బాబాగారి అనుమతితో తీసిన ఫోటో
(లీల 28)



శాంతారాం బల్వంత్ నాచ్నే
(లీల32)



నాచ్నేకి బాబా గారు ఇచ్చిన పాదుకలు
(లీల 32)



విష్ణుపంత్ బి పితల్ మరియు
రాధా బాయి పితల్ (లీల 38)



బాబాగారు ఈ పోటోను హృదయానికి
హద్దుకొని విష్ణుపంత్ పితల్ కి ఇచ్చారు
(లీల 33)



భివ్ పురి రోడ్ మందిరంలో
తులసి బృందావనము (లీల 34)



భివ్ పురి రోడ్ మందిరంలోని బాబాగారి
కాంస్య ప్రతిరూపం ఫోటో (లీల 34)



కేశవ్.ఆర్. ప్రధాన్ (లీల 34)



భివ్ పురి రోడ్ మందిర్ (లీల 34)



దేవ్ బాబా అలియాస్
అనంత్ ప్రభు వాల్వాకర్ (లీల 35)



దత్తత్రేయ దేశ్ పాండె నిమోన్ కర్
(లీల 36)



చోటు భయ్యాకు బాబా గారు
ఇచ్చిన పాదుకలు (లీల 37)



ఈ ఫోటోను ఇంటికి తీసుకువెళ్ళు నువ్వు
పట్టినదల్లా బంగారము అవుతుందని బాబా
చెప్పారు (లీల 37)



బాబా గారు ముద్దు పెట్టుకొన్న లాకెట్ (లీల 35)





జ్యోతింద్ర ఆర్. తర్కడ్ (లీల 39)



జ్యోతింద్ర ఇంట్లోని బాబా గారి ఫోటో
(లీల 41)



జ్యోతింద్ర ఇంట్లో చందనముతో
చేసిన మందిరము (లీల 41)



రామకృష్ణ దీక్షిత్ అలియాస్ బాపు
(లీల 45)



బాబా గారి జేబు, వెండి పాదుకలు, బంగారము
మరియు ఇతర నాణెములు జ్యోతింద్ర
తర్కడ్ కి ఇచ్చినది (లీల 47)



చందోర్కర్ కి సంబంధించిన బాబా గారి ఫోటో
మరియు ఊదీ పెట్టె (లీల 47)



జ్యోతింద్ర తర్కడ్ కి ఛ్చిన బాబా గారి
వెండి పాదుకలు (లీల 48)



ఈ ఫోటోను భద్రపరుచు అని బాబా గారు
జ్యోతింద్ర తర్కడ్ కి ఇచ్చినది (లీల 48)



విఠల్ యశ్వంత్ దేశ్ పాండె
(లీల 53)



రామచంద్ర బోర్కర్
(లీల 54)



చంద్ర బాయి బోర్కర్ (లీల 54)



చంద్ర బాయి బోర్కర్ నిర్మించిన
గుడిలోని బాబా గారి విగ్రహము (లీల 55)




కోరాలే లోని బాబా గారి మందిరము (లీల 72)



కోరాలే మందిరము లో బాబా గారి
నిజ పాదుకలు (లీల 72)



మాధవ్ నాథ్ మహరాజ్
(లీల 72)



వైష్య దేవి లేక అగ్ని దేవుడు
(లీల 76)



రూయి గుడిలోని ఆంజనేయ స్వామి విగ్రహము (లీల 83)



రూయిలోని హనుమాన్
మందిర్ (లీల 83)



రూయి గుడిలోని ఆంజనేయస్వామి
విగ్రహము (లీల 83)



1. (ఎడమ) బాస్కర్ సప్నేకరి
2. (మధ్యలో) మురళీధర్ సప్నేకర్
3. (కుడి) దినకర్ సప్నేకర్

(లీల 86)



గవాంకర్ కి బాబా గారు
ఇచ్చిన కఫ్నీ (లీల 87)



డా. కేశవ్ భగవాన్
గవాంకర్ (లీల 87)




భకారి (లీల 87)



8-2-1915న బాబా గారు
ఈ ఫోటోను సాధు భయ్యాకు
పంపినది (లీల 90)



ప్లేగు వాత పడిన సాధు భయ్యా
గృహము (లీల 90)



లక్ష్మణ్ రావు (లీల 91)



మినా తాయి కి దాసు గారు ఇచ్చిన వెండి
పాదుకలు (లీల 93)



శ్రీమతి ఓకే కి బాబా గారు ఇచ్చిన వెండి
పాదుకలు (లీల 94)



మచ్చిందర్ ఘడ్ (లీల 98)



మచ్చిందర్ నాథ్ సమాధి
(లీల 98)

*లీల 1*

# పద్మనాభేంద్ర స్వామి ఆలంది

"శ్రీ సాయి సచ్చరిత్ర" లోని 13వ అధ్యాయంలో ఈ లీలను గురించిన విషయం ఇవ్వబడిందని 1923 "సాయిలీలా" మ్యాగజైన్ లో స్వామీజీయే స్వయంగా, వివరంగా వ్రాశాడు. ఆ విషయం ఇచట పేర్కోనడం జరిగింది.

"ముంబాయి వాస్తవ్యులైన శ్రీమాన్ హరి సీతారామ్ దీక్షిత్ గారి సలహానుసరించి నేను షిరిడీ వెళ్ళానని స్వామీజీ పేర్కొన్న విషయాన్ని నేను ఉటంకిస్తున్నా.

"నా షిరిడీ తీర్థ యాత్ర తర్వాత జనవరి 29వ తారీఖు గురువారం తిరిగి వచ్చి ఆలండికి వెళ్ళాను. అచట శ్రీ గురు మహరాజ్ (తుకారామ్) గారి పుర్వాతిధికి ఫిబ్రవరి 2వ తారీఖున హాజరయ్యాను. మరుసటి రోజు మంగళవారం సాయి బాబా దయవల్ల నా మనస్సు నిండా అమితానందాన్ని నింపుకొని ముంబాయి వెళ్ళాను.

"చెవి నుండి మెడ వరకు విస్తరించిన వాపును గురించి డాక్టర్ అండర్‌వుడ్‌ను అచట సంప్రతించాను. శస్త్ర చికిత్స అవసరం లేదని సూది మందు ఇచ్చి దీనితో వాపు నయమవుతుందని చెప్పాడు.

"శ్రీ సాయి మహారాజ్ గారి దివ్యత్వాన్ని వర్ణించటం అసాధ్యం. ఆదివ్యత్వం దిగ్భ్రాంతిని కలిగిస్తుంది. అత్యధిక మనఃశాంతిని అందజేస్తుంది" అని షిరిడీలో జరిగిన తన అనుభవాన్ని వివరించాడు.

**ప్రారబ్ధ కర్మను అనుభవించాల్సిందే**

"శ్రీ సాయి మహరాజుకు నా వాపును గురించి చెప్పమని అచట సమావేశమైన భక్తులు చాలామంది నాకు సలహా ఇచ్చారు. కాని నా

మనసు అందుకు అంగీకరించ లేదు. కారణము ఏమంటే నేను బాబా దర్శనానికి మాత్రమే వెళ్ళాను గాని మరొక ఉద్దేశ్యం నాకు లేదు. ప్రారబ్ధ కర్మను అనుభవించాలన్నది నా ప్రగాఢ నమ్మకము. చివరకు నా సమస్యను మహరాజుకు చెప్పమని మాధవరావ్ (శ్యామా) ను అడిగాను. ఆవిధంగానే దర్శన వేళ లోనా ప్రస్తావన మహారాజ్ దృష్టికి వచ్చింది. అపుడు మహరాజ్ "అల్లా ప్రతిది సక్రమంగానే చేస్తాడు" అని అన్నాడు. ఆ సమయంలో అలజడితో కూడుకున్న నా మనసు కుదుటపడింది.

షిరిడీకి వెళ్ళకు ముందు నాగపూర్ లో డాక్టరును, ఆలండిలో డాక్టరును సంప్రతిస్తే శస్త్ర చికిత్స చేయాలని సలహా ఇచ్చారు. కాని ముంబాయి డాక్టరు శస్త్ర చికిత్స అవసరం లేదని సూది మందు ఇచ్చాడు. దానితో వాపు తగ్గింది, నొప్పి పూర్తిగా మాయమయింది. శ్రీ సాయి మహరాజ్ నా గురించి మాట్లాడిన తర్వాతనే ఇదంతా జరిగింది. ఇది ఎలా జరిగిందా యని ఆలోచిస్తూ సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాను"

**బాబా సన్యాసిని దక్షిణ అడిగారు.**

"ప్రథమ దర్శనం రోజే మహారాజ్ నన్ను దక్షిణ అడిగారు. "మహరాజ్ నేను సన్యాసిని. నా వద్ద డబ్బు ఎక్కడుంటుంది," అని జవాబిచ్చాను. దర్శనం యిన తర్వాత మహరాజ్ మాధవరావ్ దేశ్ పాండేతో ఇలా అన్నారు" *స్వామి మలా కాహీ దెతాస్ కా పాహిలె పరంతు తె కహీ దేణార్ నాహీత // తె మజకడె ఆలె ఆ హెాత // తెంవ్హా మలాచ త్యాంహా దిలె పాహిజె //*

అతడు నాకేమైనా ఇస్తాడేమో తెలుసుకోవాలనుకున్నా అయితే ఏమీ ఇవ్వలేదు అతడు నా దగ్గరికొచ్చాడు కాబట్టి నేనే ఏదైనా ఇవ్వాలి.

ఈ మాటలు అన్న క్షణంలోనే నా ఇబ్బంది తొలగిపోయింది. ఈ సిద్ధ పురుషున్ని గురించి ఏమని చెప్పగలను. మానవ రూపంలో వున్న శ్రీమన్నారాయణుడేనని చెప్పాలి.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845 అంకం.5.*

*సంవత్సరం 1 (1923)*

*లీల 2*

# బాబా గారికి బొబ్బట్లు / పోలీలు నైవేద్యంగా నానా సమర్పించటం

బాబా గారు తన భక్తుల గృహాలలో వివిధ రూపాలలో దర్శనమిచ్చి ఆ విషయాన్ని వారికి తరువాత తెలియజేసేవారు. ఒక సందర్భంలో నానా సాహెబ్ చందోర్కర్ ఒక ప్లేటు నిండా పోలీలు తయారు చేయించాడు. (బొబ్బట్లు) బాబా గారికి పురాను పోలీలంటే ఇష్టం కాబట్టి వాటిని నైవేద్యంగా సమర్పించటానికి తెచ్చాడు. నానా ప్లేటు నిండా వేడి వేడి రుచికరమైన పోలీలతో వచ్చేటప్పటికి బాబా తన భోజనాన్ని ముగించుకొని కటడా(చెక్కతో చేసిన కట్టడం/కమ్మీ) దగ్గర కూర్చున్నారు.

అయినా నైవేద్యాన్ని స్వీకరించమని బాబాను నానా అర్థించాడు. అపుడు బాబా నేను ఇప్పుడే నా భోజనం ముగించాను. ప్లేటు ఇక్కడ పెట్ట వాడకు పోయి నీవు భోజనం చేయి అని అన్నారు. ఆ మాట విన్న వెంటనే వాడకు వెళ్ళాడు. కాని వెళ్ళే ముందు శ్యామాతో "నీవు బాబాతో నే ఉంటావు కదా ఏదైనా ఈ ప్లేటు నుండి తీసుకుంటే వచ్చి నాకు తెలియజేయు అపుడు నేను తింటాను" అని అన్నారు.

ఆ మాట ప్రకారం శ్యామా బాబా దగ్గర కూర్చున్నాడు. కొంత సమయం తర్వాత బాబా శ్యామను అడిగారు" నానా భోజనం చేశాడా"? మీరు నైవేద్యం స్వీకరిస్తే గాని నానా  భోజనం చేయడు" అని సమాధానమిచ్చాడు శ్యామా. దానికి బాబా నవ్వి పోలీలను నానా తయారు చేసేటప్పుడే ఈగ రూపంలో ఆ నైవేద్యాన్ని స్వీకరించాను" అని చెప్పారు. అప్పుడు శ్యామా వాడకెళ్ళి బాబా చెప్పిన విషయాన్ని నానాతో చెప్పి తనను భోజనం చేయమని చెప్పాడు.

*లీల 3*

## బాబా నానాకు మాట్లాడే విధానం నేర్పుట

ఒకరోజు బాబా నానాతో *అరె కోణీ ఆపల్యా దారీ మాగావయాలా ఆలెతర్ త్యాలా ఆపల్యా శక్తిప్రమాణె ధ్యావె ఆపల్యా జవళ ధ్యావయలా నసలె తర నిదాన త్యాచ్యశి గోడ శబ్ద తరీ బొలావె* // ఎవరైన భిక్ష కోసం నీ గుమ్మం తొక్కితే, నీ స్తోమతను బట్టి వారికి భిక్షనిమ్ము. భిక్షవేయటానికి నీ దగ్గర ఏమీ లేకపోతే మర్యాదగా మధురంగా లేదని చెప్పు. బాబా ఈ బోధ చేసిన వెంటనే నానా ఇంటికి తిరిగొచ్చాడు.

నాలుగు రోజుల తర్వాత ఒక వృద్ధురాలు భిక్ష కోసం అతని గుమ్మం తొక్కింది. ఆ వృద్ధురాలుకు ఇవ్వవలసిన భిక్ష లేదని పనివాడు ఆమెకు తెలియజేశాడు. కాని బిక్ష వేయమని ఆమె మొండిగా గుమ్మం వద్ద నిలబడిపోయింది. అపుడు నానా వచ్చి ఆమెను పొమ్మని గట్టిగా కేకవేశాడు.

కొన్ని రోజుల తర్వాత నానా షిరిడీకి వెళ్ళాడు. బాబా నానాతో "నానా" భిక్ష కోసం ఎవరైనా నీ గుమ్మం తొక్కితే తియ్యగా

మాట్లాడమని చెప్పాను. నీవు మరచిపోయావు. మరచిపోయావా" అని అన్నారు. భిక్ష కోసం ఆ వృద్ధురాలి రూపంలో నీ ఇంటికొచ్చాను. నీ వల్ల కడుపునిండా తిట్లు తిన్నాను. నానా పశ్చాత్తాపపడి ఒక విలువైన పాఠాన్ని నేర్చుకున్నాడు.

*ప్రస్తావనః సాయిలీల ఆషాడ శక 1845. అంకం 5 సంవత్సరం 1 1923)*

## *లీల 4* బాబా ఒక కుక్క రూపంలో రావటం

సాయి సచ్చరిత్రలోని 3వ అధ్యాయం 81 ఓవిలో బాబా "ఎవరిని గాని త్రోసిపుచ్చకు, అలక్ష్యం చేయకు. కుక్క అయినా పంది అయినా చివరకు ఈగ అయినా గత జన్మలో ప్రత్యేకమైన బంధం లేనిదే ఎవరు మన జేరరు" అని అన్నారు.

ఒకసారి ఒక ఆడ కుక్కతోకను ఆడిస్తూ మహల్సాపతి దగ్గరకొచ్చింది. ఆ కుక్క జబ్బుతో నోటి నుండి సొల్లు కార్చుకుంటోంది. అతడు దానిపై రాయి విసరి తోసివేశాడు. కుక్క మొరుగుతూ వెళ్ళిపోయింది. ఆ తర్వాత అతడు బాబా దర్శనానికి వెళ్ళాడు. మహల్సాపతి వైపు తిరిగి బాబా "ఆహారం దొరుకుతుందనే ఆశతో భక్తుని ఇంటికెళ్ళాను. కాని అతడు నా పై రాయి విసిరేశాడు" అని అన్నారు.

బాబా తన లీలలతో అర్ధమయ్యేటట్టు చెప్పేవారు *అరె కొణాలాహీ హోడ్ హోడ్ హోడ్ ఖిడ్ ఖిడ్ కరునయె అపల్యాకడె కృత్రా, మాంజర్ కొణీహి యెతెతె కాహీ తరీ సంబంధాముళేచ యెతె ఆపణ కొణాచాహీ కంటాళీ కరునయె.*

ఎవరినీ తృణీ భావంతో మాట్లాడకు, చీదరించుకోకు ఒక పిల్లి

గాని, కుక్క గాని వ్యక్తిగాని వస్తున్నారంటే ఒక బంధం వల్లనే వస్తుంటారు. ఎవరైనా నీ ఇంటికొస్తే అలక్ష్యం చేయకు, నిర్లక్ష్యం చేయకు, బాబా అనవసరమైన ఉపన్యాసాలివ్వరు" తను చెప్పేది తన దివ్యమైన లీలలతో అవతలి వారికి అర్థము అయ్యేటట్టు చేసేవారు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాడ శక 1845. అంకం 5, సంవత్సరము 1 (1923)***

*లీల 5*

## కాకా కుక్కను తరిమి పశ్చాత్తాపపడుట

బాబా ఈ విషయం చెప్పిన 2 గంటల తర్వాత, కాకా, అతని స్నేహితులు వాడా దగ్గర కూర్చున్నారు. ఒక కుక్క వచ్చి మెట్ల పై వారి దగ్గరగా కూర్చుంది. కాకా దానిని తరిమేశాడు. కుక్క పరిగెత్తికెళ్ళి మెట్లపై అతని దగ్గరగా కూర్చుంది. దానిపై అతడు రాళ్ళను రువ్వాడు. బాధతో కుక్క అరచుకుంటూ వెళ్ళిపోయింది. అకస్మాత్తుగా బాబా మాటలు కాకాకు గుర్తుకొచ్చాయి. మెలి తిరిగిన బాధతో కాకా ఇలా తలచాడు. "కుక్కను తరుముకుండా ఒక ముక్క మిఠాయి ఇచ్చివుంటే గాయం కాకుండా వెళ్ళిపోయి వుండేది"

ఆ రోజు సాయంకాలం దాసగణు కీర్తన గావించాడు. కీర్తనలో నామ్‌దేవ్ గాధను గురించి కీర్తించాడు. ఒకసారి విఠల్ విగ్రహం ముందు నామ్‌దేవ్ పెట్టిన నైవేద్యం నుండి ఒక కుక్క వచ్చి ఒక రొట్టె తీసుకుంది. అపుడు నామ్‌దేవ్ "దేవా ఎండిన భకరి తినవద్దు. దానిపై నెయ్యి రాసి తిను"అని చెప్పి నెయ్యి గిన్నె పట్టుకొని కుక్క వెంట

పరుగెత్తాడు.

ఆ రోజు రాత్రి మారుతి మందిరంలో మాధవరావ్ అడ్కర్ "భక్త లీలామృతం" గ్రంధాన్ని బిగ్గరగా పఠిస్తున్నాడు. ఆ చదువుతున్న అంశం నామ్‌దేవ్, కుక్కను గురించిన విషయం. ఈ విధంగా బాబా ఉదయం బోధించిన విషయానికి బలం చేకూర్చారు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము (1845)*

*అంకం 5 సంవత్సరం 1 (1923)*

## *లీల 6* హంసరాజ్ పిల్లికి చేసిన గాయాలు, బాబా వీపు మీద వాతలుగా కనపడుట

హంసరాజ్ వాణి గారికి తీవ్రమైన ఆస్త్మా జబ్బు ఉండేది. రేయింబవళ్ళు బాధపడేవాడు. నాసిక్ వాస్తవ్యులైన నరసింగ బాబా మహారాజ్ గారు బాబా పాదాలను ఆశ్రయించమని అతనికి సలహా ఇచ్చాడు. హంసరాజ్ అతని భార్య షిరిడి వచ్చి షిరిడీనే వారి స్వగృహంగా మలచుకున్నారు.

పెరుగు కాని పులుపు గాని కారంతో కూడిన పదార్థాలు గాని తినవద్దని హంస్ రాజును హెచ్చరిస్తూ బాబా చెప్పారు. కాని హంస్ రాజుకు పెరుగంటే ఇష్టం. పెరుగులేని భోజనము అసంపూర్ణ భోజనమని అతని భావన. వాస్తవానికి పెరుగు తినడం మానే కంటే ప్రాణం వీడటమే మేలని అతని భావన. మధ్యాహ్న భోజనంలో తీసుకునేదానికి పెరుగును చేయమని అతడు భార్యను బలవంతం

చేసేవాడు. మధ్యాహ్నం ఆరతి తర్వాత వారు భోంచేసేవారు. వారు భోంచేసే వేళ ఒక పిల్లి దొంగగా వచ్చి పెరుగును తినేసింది. పెరుగు లేకుండాభోజనం గావించటం హంస్ రాజుకు చాలా ఇబ్బంది అనిపించింది.

అందువలన అతడు ఒక ప్రణాళికను రూపొందించాడు. పెరుగు పాత్రను దూలానికి వ్రేళాడే ఉట్టి మీద పెట్టమని భార్యకు చెప్పాడు. అయినా పిల్లి ఎలాగోఅలా తినగలిగింది. ఒకరోజు పిల్లిని పట్టుకొని బాగా వాయించాలని నిశ్చయించుకున్నాడు. పిల్లి పెరుగును దొంగలిస్తుందని చేతిలో కర్ర పట్టుకొని కాచుకొని ఉన్నాడు. పిల్లి ఇంట్లోకి వచ్చి ఉట్టి నెక్కి పెరుగును తినేసింది. పిల్లి తినటం ముగించిన వెంటనే క్రిందికి దిగింది. హంసరాజ్ కర్రతో ఆ పిల్లిని బాగా బాదాడు.

సాయంకాలం హంసరాజ్ ద్వారకామాయికి వెళ్ళాడు. బాబా తన భక్తులతో ఆశీనులై ఉన్నారు. హంసరాజును చూస్తూ బాబా "భక్తులతో  ఒక అడ్డ గోలు వ్యక్తి వున్నాడు. పులుపు, క్షార పదార్థాలు తింటే చనిపోతావు తినొద్దని వారించాను" అని అన్నారు. అతనింటికి పిల్లి రూపంలో వెళ్ళాను. పెరుగు తినాలనుకున్నాను, కాని అతడు కర్రతో నన్ను బాదాడు. చూడండి అని వీపు పై పడ్డ వాతలు చూపించారు.

చాలాసార్లు బాబా భక్తుల ముందు ప్రత్యక్షమై వారిని సంతృప్తిపరచేవాడు. అయితే విభిన్న రూపాలలో ప్రత్యక్షమయ్యేవారు.

"ఒకసారి కుక్కను, మరొక సారి పంది, పిల్లి, ఈగ, జలచరాలన్నీ

వివిధ రూపాలలో ఈ విశ్వంలో తిరుగుతుంటాను. అన్ని జీవరాశులలో నన్ను చూసేవాడు నాకిష్టం అని తెలుసుకో. బేధ భావం వదులు నన్ను పూజించే మార్గం ఇదే" అని ఆకలిగొన్న కుక్కకు, పందికి ఆహారం అందించే శ్రీమతి తార్కద్ తో బాబా అన్నారు.

## *లీల 7* కాకా సాహెబ్ బాబా కోసం సేమియా/ షీరా ప్రసాదం చేయుట

కాకా సాహెబ్ బాబాకు అత్యంత సూక్ష్మ బుద్ధి మరియు ఆత్మార్పణ గల భక్తుడు. అతడు షీరాను నైవేద్యంగా పెట్టినప్పుడల్లా బాబా కొద్దిగా స్వీకరించటం గమనించాడు. అందువల్ల ప్రతిరోజు షీరాను బాబాకు నైవేద్యంగా పెట్టాలని నిశ్చయించుకున్నాడు.

అందుకు గాను ఇంటి పనులన్నింటిని సమయోచితంగా చేసుకునేవాడు. మధ్యాహ్నం హారతికి ముందు ప్రసాదాన్ని ఆరగింప చసేవాడు. బాబా లెండీ బాగ్ లో వున్నప్పుడు దీక్షిత్ వాడా కెళ్ళి షీర తయారు చేసేవాడు. షీరా చేయటం పనిలో భాగమైనప్పటికి ఎంతో ప్రేమతో భక్తితో చేసేవాడు. షీరాకు కావలసిన దినుసులను సమపాళ్ళలో వేసి కిరసనాయిల్ స్టౌ పై రుచికరమైన షీరా తయారు చేసేవాడు. ఆ తర్వాత దానిని తీసుకొని ద్వారకామాయికి వెళ్ళి అక్కడ పెట్టేవాడు. తరువాత బాబా పాదాలకు మర్దన చేసి పాదాలను నీటితో కడిగి పూజ చేసి ఆ నీటిని తీర్థంగా తీసుకునే వాడు. పాద పూజ తర్వాత హారతి ఆరంభమయ్యేది.

మధ్యాహ్నా హారతి తర్వాత బాబా మందిరంలో కూర్చునేవాడు.

తెచ్చిన ప్రసాదాన్నంతా బాబా ముందు వుంచేవారు. బాబాతో పాటు కూర్చొని మధ్యాహ్న భోజనాన్ని ఆరగించేవారు. దీక్షిత్ చేసిన షీరాను బాబా కొద్దిగా తీసుకున్నా దీక్షిత్ ఉప్పొంగిపోయేవాడు. బాబా అనుమతి పొందిన తర్వాత వాడాకు తిరిగి వచ్చేవాడు అచట అతడు, అతిథులుగా వచ్చిన ఇతర భక్తులు భోంచేసేవారు. దీక్షిత్ చేసిన షీరాను ప్రతి ఒక్కరికి ప్రసాదంగా పెట్టేవారు ప్రతిరోజు ఇదే చర్యను పాటించేవాడు.

**దీక్షిత్ కోరిక నెరవేరింది**

మధ్యాహ్న భోజన వేళ బాబాతో పాటు కూర్చొని భోంచేయాలని దీక్షిత్ ఆశ. బాబా ప్రక్కనే కూర్చునే బడే బాబా ఎంత అదృష్టవంతుడో అని అనుకునేవాడు. గురువు గారితో పాటు కూర్చొని భోంచేయటం ఒక గౌరవము. అదృష్టము అని అనుకునేవాడు. కొన్ని రోజులకు అతని కోరిక ఫలించింది.

ప్రతిరోజు అతడు ఏకనాథ్ గారి భావార్థ రామాయణం చదివేవాడు, అందు 88 అధ్యాయం లోని యుద్ధ కాండలో హనుమంతుని గురించిన కథ వుంది. హనుమంతుడు రాముని ఉచ్ఛిష్టాన్ని స్వీకరించాలని కోరిక వుండేది. అందువలన ఒకరోజు హనుమాను ఓపికగా కాచుకొని వున్నాడు. రాముడు తినటం ఆరంభించగానే హనుమ రాముని సామీ ప్యాని కి దూకి రాముడు తింటున్న ప్లేటును తీసుకొని ఆకాశంలోకి విసిరేశాడు. హనుమ కూడా పైకెగిరి ప్లేటు తీసుకొని చెట్టు పై కూర్చొని తినటం ఆరంభించాడు. తరువాత హనుమ రాముని ముందు నిలబడ్డాడు.

రాముడు అతని భక్తి ప్రేమలను తెలుసుకొని నవ్వి హాస్యంగా మాట్లాడారు.

హనుమాన్ గాధను మనస్సులో వుంచుకొని దీక్షిత్ కూడా అలాగే చేశాడు. ఒకరోజు బాబాకు షీరా అర్పించిన తర్వాత బాబా ఎప్పుడు తింటాడా అని కాచుకొని ఉన్నాడు. బాబా షీరా స్వీకరించగానే దీక్షిత్ ఆ ప్లేటు తీసుకొని వాడా కెళ్ళాడు. అచట అతడు ఇతర భక్తులు ఆ ఉచ్ఛిష్టాన్ని స్వీకరించారు. తరువాత దీక్షిత్ ద్వారకామాయి కెళ్ళాడు. బాబా అతన్ని చూసి నవ్వి హాస్యంగా మాట్లాడాడు. ఆశ్చర్యమేమంటే మరుసటి రోజే బాబా దీక్షితుని తనతో పాటే కూర్చోని భోంచేయమని చెప్పారు.

*సాయిలీల దీక్షిత్ అంకం. ఆషాడ శకము 1845.*

*అంకం 6 సంవత్సరం 4 (1926)*

**దీక్షిత్ ను గురించిన కొన్ని వాస్తవాలు**

కాకా సాహెబ్ దీక్షిత్ ఒక గుజరాతీనగర బ్రాహ్మణుడు. అతడు విద్య మరియు ఆధ్యాత్మిక రంగంలో అత్యున్యతం స్థాయిలో వున్నవాడు మొదట షిరిడీని దర్శించినపుడు తన వృత్తిలో అత్యున్నత స్థాయిలో ఉండేవాడు. జీవితంలో ఎవరు సాధించ లేనటువంటిది దీక్షిత్ 15 సంవత్సరాలలో సాధించాడు. అతడు ప్రఖ్యాతి గాంచిన సొలిసిటర్ జనరల్ ముంబయిలో మంచి ప్రాక్టీసు గలవాడు.

బాబా పై దృష్టి పడిన క్షణం నుండి బాబా పాదాలను ఆశ్రయించాలని తెలుసుకున్నాడు. అందువల్ల సాధ్యమైనన్ని సార్లు షిరిడీని దర్శించేవాడు. ముంబాయిలో అతను లేకుంటే అతని ప్రాక్టీసు దెబ్బతింటుంది. అందువల్ల కాకాను రాజీనామా చేయవద్దని బాబా

చెప్పారు. అయినా పదే పదే షిరిడీకి వచ్చేవాడు.

ఒకరోజు అతడు బాబాకు ఒక ముఖ్యమైన ప్రశ్నను సంధించాడు. మా వృత్తిలో పెక్కు వాస్తవాలు మరుగున పడుతూంటాయి. పెక్కు అసత్యాలు ద్యోతకమవుతుంటాయి. ఇవన్ని అబద్ధాలే, అపుడు కేసులో ఏమి చేయాలి బాబా అని అడిగాడు. అపుడు బాబా ఇలా సమాధానమిచ్చాడు. మిగతా లాయర్లు ఏమైనా చేయనీ నీవు మాత్రము సత్యమునే చెప్పు పాటించు ఇది అసాధ్యం కాబట్టి దీక్షిత్ ప్రాక్టీసును వదలి పెట్టాడు.

జ్యేష్ఠ మాసం 11వ రోజున అనగా 1926 జూలై 5వ తారీఖున ఒక శుభ ఘడియలో దీక్షిత్ మరణించాడు. అతడు ఏ జబ్బుతోను బాధపడలేదు. పూర్తిగా స్పృహలోనే ఉన్నాడు. అతడు తన సద్గురువును గురించి మాట్లాడుతున్నాడు. బాబా నామము తన పెదాలపై కదులుతుండగా అతడు పరమపదించాడు.

***ఆ సందర్భంలో షిరిడీలో రెండు సంఘటనలు జరిగాయి.
ఒకటి లెండీబాగ్ లో వున్న వేప చెట్టు పెద్ద కొమ్మ విరిగి పడింది.
రెండవది ద్వారకామాయి పై కప్పు పై మూడు కలశాలు వుండేవి.
వాటిలో ఒకటి దానంతటదే పగిలిపోయింది. దీక్షిత్ ద్వారాకామాయికి
అంకితము అయిపోయాడు అని బాబా తరచూ చెప్పతుండేవారు.
అలా ద్వారకామాయి తన ప్రియమైన భక్తని మరణాన్ని
తెలియజేసింది.***

**సమ్యక్ / సమాన దృష్టి**

ఒకసారి బాబా మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు ఒక కుక్క వచ్చి గ్లాసులో వున్న మజ్జిగను, ఆశించి దానిలో మూతి పెట్టింది. అక్కడున్న

ఫకీర్ బాబా ఒక బాలున్ని పిలిచి ఆ కుక్కను తరిమేయమన్నాడు. ఆ బాలుడు కుక్కను తరిమేస్తుండగా ఏమి జరిగింది అని బాబా అడిగాడు. ఏమి జరిగింది ఫకీర్ బాబా చెప్పాడు ఆ బాలుని వైపు చూసి బాబా జోగ్ మజ్జిగ బాగుంది, తీసికెళ్ళి దానితో కడీ చేసుకోని సాయంకాలం ఆ కడీని తీసుకురా నేను కూడా తింటాను అని అన్నాడు. రాత్రి భోజనం ఆ కడీతో తృప్తిగా భోంచేశారు బాబా.

*ప్రస్తావన : సాయిబాబా చరిత్ర శకము 1845.*

*అంకం 1. సంవత్సరం 1 (1923)*

*లీల 8*

## బాపూజి శాస్త్రి గుల్వీ

బాపూజి శాస్త్రి గుల్వీ అనే ఒక భక్తుడు బాబా దర్శనం కోసం 1918 ఫిబ్రవరిలో షిరిడీని దర్శించాడు. అతడు గంగా జలాన్ని తెచ్చి వేద మంత్రాలతో అభిషేకం చేశాడు ఆ తరువాత వెళ్ళటానికి బాబా అనుమతిని కోరాడు. రామదాస్ నవమికి సజ్జన్‌ఘాడ్ వెళ్ళాలని అచట సంబరాలల్లో పాల్గోనాలని అతని కోరిక. అతనికి అనుమతినిస్తూ బాబా. *తెథెహీ ఆపణచ ఆహోత్ వ యెథె హీ ఆపణచ ఆహోత* నేను ఇక్కడ వున్నాను, అక్కడ వున్నాను అని అన్నారు. రామదాస్ నవమికి ఉదయమే అక్కడికెళ్ళితే బాబా సాక్షాత్కారం అయింది. బాబాను కలుసుకోవడమే గాక బాబా పాదాలకు కొద్దిసేపు మర్దన కూడా చేశాడు. అప్పుడు బాబా మాయమయ్యారు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకం 19 సంవత్సరం (1923)*

*లీల 9*

# బాబా ఋణదాత మనసు మార్చాడు

బాబా భక్తులలో ఒకడు అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఋణదాత సహనం కోల్పోయి అతనికి ఒక వారంట్ పంపించాడు. అయితే ఆ సమయంలో భక్తుని వద్ద డబ్బు లేదు. డబ్బును సమకూర్చుకునే ఏ మార్గము లేదు అయినా ప్రశాంతంగా వున్నాడు. డబ్బు ఏదో ఒక విధంగా సమకూరుతుందనే నమ్మకంతో వున్నాడు. ఋణదాత ఏ మాత్రము ఆగక ఆ భక్తున్ని వేధించ సాగాడు. ఆ సమయంలో బాబా భక్తులందరు అతని ఇంట్లో సమావేశమయ్యారు. బాబా చిత్ర పటం ముందు కూర్చొని నామ సప్తాహం చేయాలనుకున్నారు. ఆ భక్తుడు అందుకు సంతోషంతో(అది వారం రోజుల పాటు సాగే నామ జపం) అంగీకరించాడు. నామ సప్తాహం ఆరంభమైంది.

ఋణ దాతకు మంచి అవకాశం దొరికినట్లయింది. ఆ సమావేశ సమయంలో ఋణగ్రస్థుడైన ఆ భక్తుని ఇంటిని కైవసం చేసుకోవచ్చని తలచాడు. జప్తు ఉత్తరువు తీసికొని అక్కడికి వెళ్ళాడు. ఋణ దాతను చూస్తూనే ఆ ఋణగ్రస్థుడు అతడి దగ్గరికెళ్ళి మా యింటి నుండి నీ కిష్టమొచ్చినది తీసికెళ్ళవచ్చు. నాకు నామ సప్తాహం జపం చేసుకునే అవకాశం ఉంటుంది. అని అన్నాడు. ఆ సమయంలో బాబా ఆ ఋణదాత మనసును మార్చేశాడు. ఋణదాత ఉత్తరువును చింపివేశాడు. మరి తిరిగి ఆ ఋణగ్రస్థునికి పంపలేదు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845.***

***అంకం 5. సంవత్సరం 1***

*లీల 10*

# బాబా మల్లె పువ్వును ఆఘ్రాణించుట

కాకా సాహెబ్ దీక్షిత్ మిత్రుడొకరు బంద్రాలో వుండేవాడు. ప్రతిరోజు బాబా చిత్ర పటానికి అతడు పూజ చేసేవాడు. పూలను చందనంలో అద్ది నుదుటికి, పాదాలకు అతికించేవాడు. ఒకరోజు పూలగుత్తిలో ఒక పెద్ద మల్లెపువ్వు వచ్చింది. పువ్వును చందనంలో అద్ది నుదుటన పెట్టేదానికి వీలు కాలేదు. వెంటనే బాబాకు మల్లె సువాసనంటే ఇష్టం కదా అని జ్ఞప్తికి వచ్చింది. ఆ పువ్వును తీసకొని బాబా ముక్కు దగ్గర పెడితే బాబా ఆఘ్రణిస్తారు కదా అని అనుకొని పువ్వును బాబా ముక్కు దగ్గర పెట్టాడు. ఆ పువ్వు దానంతటదే ముక్కు దగ్గర అతుక్కుపోయింది. మరుసటి ఉదయం వరకు ఆ పువ్వు రోజంతా అలాగే వుండిపోయింది.

***ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845.***

***అకం 5. సంవత్సరం 1***

*లీల 11*

# శాంతి కిర్వాందికర్ బావిలో పడుట

శిరిడీలో వుండేటటువంటి శాంతి కిర్వాందికర్ ఒక బ్రాహ్మణ భక్తుడు. అతనికి 3 సంవత్సరాల శాంతి అనే కుమార్తె వుండేది. ఆ అమ్మయికి బాబా అంటే చాలా ఇష్టం. ఆ అమ్మాయి తాను బాబా సోదరినని చెప్తుండేది. బాబా కూడా ఆ అమ్మాయిని భాయి అని అనేవారు.

ఒకరోజు ఆ అమ్మాయి సాధే వాడా వెనుక వైపున్న బావిలో పడింది. ఆ బావిలో పడి చాలా సేపయింది. ఏ మాత్రము గాయము కాలేదు. అమ్మాయి ఆరోగ్యంగా వుండటం చూసి గ్రామస్థులంతా నివ్వెరపోయారు. ఎలా పడిపోయావని అమ్మాయిని వారడిగినపుడు అమ్మాయి సంతోషంగా నేను బావిలో పడితే, నా బాబా నన్ను చాలా సేపు పట్టుకొని వున్నాడు. అందుకే నాకు గాయాలు కాలేదు అని చెప్పింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము*

*1845 అంకం 5. సంవత్సరం (1923)*

*లీల 12*

# బాబా దర్శన కోసం చిదంబర్ కేశవ్ గాడ్గిల్ తపించుట

చిదంబర్ కేశవ్ గాడ్గిల్ బాబాకు అత్యంత ప్రేమాస్పద భక్తుడు, అంకిత భక్తుడు అందువల్ల తరచుగా షిరిడీకి వెళ్ళేవాడు. అతడు ప్రభుత్వ ఉద్యోగి. అహ్మద్ నగర్లో కలెక్టరు గారి కార్యాలయంలో అకౌంటెంట్ గా పని చేసేవాడు. చాలా కాలం నుండి అదే ఉద్యోగం చేస్తున్నాడు. షిరిడీ అహ్మద్ నగర్ జిల్లాలో వున్నందున తరచు షిరిడీకి వెళ్ళేవాడు.

అతనికి మామలత్ దార్ గా ప్రమోషన్ ఇచ్చి సిన్నెర్ నుండి బదలీ చేశారు. సిన్నెర్ షిరిడీకి 60 కి.మీదూరంలో ఉంది. గావున తరచు షిరిడీ వెళ్ళేవాడు.

సిన్నెర్ నుండి చాలా దూర ప్రదేశానికి బదిలీ చేసి తక్షణం ఉద్యోగంలో చేరమన్నారు. బాబను తరచుగా దర్శించుకో

లేకపోతున్నాననే తలంపు అతనిని బాధించింది. అతని బాధ ఏమంటే అతడు ఎక్కే ట్రైను కోపర్ గాం గుండా పయనిస్తుంది. ట్రైను కోపర్ గావ్ లో నిలబడుతూనే దుఃఖం ముంచుకొచ్చేది. షిరిడికి వెళ్ళి పోలేకపోతున్నాను అని బాధపడేవాడు. ట్రైను స్టేషను వదులుతూనే అతని కళ్ళు దుఃఖాశ్రువులతో నిండేవి. బాబా దర్శనం కోసం తపించి పోయే వాడు.

అనుకోకుండా ఒక పేపర్ ప్యాకెట్ అతని పై పడింది. ఆ ప్యాకెట్ ను విప్పాడు. అందు విభూతి వుండడం చూసి ఆశ్చర్యపోయాడు. దానిని భద్రంగా దగ్గర వుంచుకున్నాడు. బాబా అన్నారు *తూ ఆలా నాహీస్ మ్హనూన్ మీ తులా ఉదీ పాఠవిలీ తీ పాహోంచలీ నా ? "* కొద్ది కాలం తర్వాత షిరిడీ వెళ్ళగలిగాడు. అచట బాబా నీవు రాలేక పోతున్నావు కాబట్టి నీకు విభూతి పంపించాను అందిందా, అందింది కదూ అని అన్నారు. ఆ మాటలు వింటూనే అతని మనసు ప్రేమానందనాలతో నిండిపోయింది.

***ప్రస్తావన : సాయిలీల జ్యేష్ఠ శకము 1845***

***అంకం 1 సంవత్సరం (1923)***

నేను నా భక్తుల ఆధీనంలో వుంటాను వారి పక్షాన నిలబడతాను. వారి ప్రేమను ఆశిస్తాను వారి దుఃఖార్తికి బదులిస్తాను అని బాబాకు నుదుట చందనం పూసినపుడు బాబా దాదా భట్ తో అన్నారు.

***ప్రస్తావన : శ్రీసాయి సచ్చరిత్ర ఓ.వి.176 అధ్యాయము 11***

**చిదంబర్ కేశవ్ గాడ్గిల్ గణపతి ఉపాసకుడు**

గాడ్గిల్ బాబా భక్తుడు, మరియు గణపతి ఉపాసకుడు ఉపాసకుడైన వాడు ఇష్ట దైవానికి చేయవలసిన క్రియలన్ని సక్రమంగా

చేస్తాడు. పూజ చేసే విధానంలోనే బాబా ఫోటోకు ప్రార్ధన చేస్తాడు.

గాడ్గిల్ షిరిడీ వెళ్ళినపుడు బాబా తన భక్తులతో ఆ సీనుడై వున్నాడు. గాడ్గిల్ ను చూపిస్తూ ఈ నటుణ్ణి పంపించేయండి. (ఇది బాబా భక్తులకు ఇచ్చే సరసమైన పేరు) అతడు నా ఆసనం క్రింద ఎలుక ఉందంటున్నాడు అని అన్నారు. గాడ్గిల్ సంతోషపడ్డాడు. ఎందుకంటే బాబా తన పూజను అంగీకరించాడు, ఎలుక గణపతి వాహనం.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845,*

*అంకం 5 సంవత్సరం (1923)*

*లీల 13*

## కీర్తనాకారుడు నానాను మోసము చేయుట

నానా సాహెబ్ చందోర్కర్ బాబాకు ప్రియ శిష్యుడు. బాబా దివ్యత్వాన్ని తన మిత్రులకు చెప్పటం అతని అలవాటు. బాబా ను గురించి ఎవరితో నైనా లేక ప్రతి ఒక్కరితోను మాట్లాడగలడు. ఎవరితోనైతే మాట్లాడుతాడో ఆ వ్యక్తిని షిరిడీకి తెచ్చి తన సద్గురువుతో కలిపేవాడు. తన స్వంత ఖర్చులతోనే ఇదంతా చేసేవాడు.

ఒకానొక సందర్భంలో నానా కీర్తనాకారుణ్ణి అతని సహాయకుణ్ణి తెచ్చాడు. కీర్తానాకారుడు మరుసటి రోజు అహ్మద్ నగర్ లో బాబా కీర్తన చేయవలసి వున్నందున నానా వెంట వచ్చాడు. బాబాను

దర్శించుకున్న తర్వాత నానా వెళ్ళిపోవటానికి అనుమతిని అడిగాడు. మొదట మధ్యాహ్న భోజనం గావించమని బాబా నానాకు చెప్పారు. భోజనానికి తనతో పాటు రమ్మని, నానా కీర్తానాకారుణ్ణి, అతని సహాయకుణ్ణి అడిగాడు. ట్రైను తప్పిపోతుందనే ఉద్దేశంతో పోవటానికి తొందరపడ్డాడు. ట్రైను తప్పిపోతే అహ్మద్ నగర్ లో కీర్తనకు ఆలస్యమవుతుంది. డబ్బు కూడా పోగొట్టు కోవాల్సి వస్తుందని కీర్తనాకారుడు అతని సహాయకుడు వెళ్ళిపోయారు.

*పహ" కసెలోక మతలబి అసతాత్ వెళ ఆలీ మ్హణజె సాథీదారాలా సోడూన్ ఆపల్యా మతలబాలా దక్ష అసతాత్ మ్హణూన ఆపణ అసా సాథీ కరావా కీ,జె ఆపయ్యాలా కష్టతీహీ సోడణార్ నాహీ"*

చూడండి ప్రజలు ఎంత స్వార్ధంతో వున్నారో వారు స్వంత సంపాదనకే ఎగబడుతున్నారు. జరగవలసినవి వారి మార్గంలో జరగకపోతే భోజనం వేళ స్నేహితుణ్ణి కూడా వదలి వెళ్ళేందుకు కూడా వెనుకాడరు. నిన్ను వదలిపెట్టని వారిని స్నేహితునిగా చేసుకో. స్నేహితుణ్ణి వదిలి వెళ్ళాల్సివస్తుందనే ఆలోచన లేని వాడేమి స్నేహితుడు? అని బాబా అన్నారు.

ఈ మాటలు నానాను తన స్నేహితున్ని గురించి ఆలోచింప జేశాయి ఆలోచించ వలసింది తన సద్గురు గురించి కదా. గురువును వదలకుండా మరెవరిని గురించో ఆలోచించే వారెవరు. నీకు స్నేహితుడుంటే ఆ స్నేహితుడు బాబా నే అయి వుండనీయండి. నానా ఇంకా అంటున్నాడు. ప్రతి ఒకరితో ప్రేమానుభావాన్ని నెరపాలి. సద్గురువు నే మంచి స్నేహితునిగా వుండనీయండి.

సాయి సచ్చరిత్ర 2వ అధ్యాయంలో దీక్షిత్ తాను వెళ్ళటానికి బాబా అనుమతిని కోరతాడు. సంభాషణ మరొక మలుపు తిరిగింది. నీవు నీ వెంట ఒక గైడును తీసికెళితే నీవు దారి తప్పవు అని బాబా అన్నాడు. నీవు గైడును తీసికెళితే ఎ ఇబ్బంది వుండదు. పులి, ఎలుగుబంటి కూడా వదలి వెళ్ళిపోతాయి అని అన్నారు.

*వాటాడుయాబరొబర్ అసలా మ్హణజె కాహీ పంచాఈత నాహీ మన వాధ బాజులా హోఊన జాతాత్, రీస బాజులా హోఊన్ జాతాత్ ''*

*నాహీ తర్ ఎక్ మోఠి ఖాఈ ఆహె '' త్యాంవా వాటూలాగలె ''*

భక్తి ప్రేమలతో సద్గురువు పాదాలను ఆశ్రయించు కష్టం లేకుండా జీవిత సాగరాన్ని దాటేందుకు తోడ్పడుతాయి.

***ప్రస్తావన : సాయిలీల వైశాఖ శకము 1845.***

***అంకం 1 . సంవత్సరం (1923)***

*లీల -14*

## బాపు సాహెబ్ జోగ్ షిరిడీలో తన తల్లి అంత్యక్రియలు నిర్వర్తించుట

షాకారామ్ హరి అలియాస్ బాపూ సాహెబ్ జోగ్ యొక్క తల్లి షిరిడీలో మరణించింది. అంత్యక్రియలను షిరిడీలోనే నిర్వర్తించాలనుకున్నాడు. తన కులానికి సంబంధించిన బ్రాహ్మణులు షిరిడీలో లేనందున నాసిక్ వెళ్ళటానికి నిశ్చయించుకున్నాడు. ఆ రోజుకు బ్రాహ్మణులు లభ్యమవుతారా, లేదో అని కనుగొనటానికి నాసిక్ వెళ్ళటానికి అనుమతి కోరేందుకు బాబా దగ్గర కెళ్ళాడు. కాని బాబా ఆ

విషయాన్ని వాయిదా వేశాడు. నిరాశకు లోనైన బాపూ సాహెబ్ ఏమైనా కానీ ఈ రోజు నాసిక్ వెళ్ళవలసిందే ఇచట నా కులానికి చెందిన బ్రాహ్మణులు లేరు అని అన్నాడు. దానికి బాబా ఈ రోజు సాయంకాలం ఆ విషయాన్ని నిర్ధారిద్దాము అని బదులిచ్చారు.

బాబా ఈ మాటలు అన్న గంటలోపునే జోగ్ కులానికి చెందిన అత్యంత విద్యావంతుడైన బ్రాహ్మణుడు బాబా దర్శనానికి వచ్చాడు. అతడు జోగ్ తృప్తిదీర అతని తల్లి అంత్యక్రియలను నిర్వర్తించాడు. అందువల్ల అతడు నాసిక్ పోవాల్సిన అవసరం లేకుండా పోయింది. జోగ్ బాబా అనుమతి కోరేటప్పుడు కాకా దీక్షిత్ అక్కడే వున్నాడు. "బాబా మీరు జోగ్ నేను బయలుదేరి జోగ్ నాసిక్ లో వదిలి మనం ముంబాయికి వెళదాము అని అన్నాడు. బాబా అన్నారు. నేను ఎవరిని అలా వదలిపెట్టను అలాంటి వ్యక్తిని కాను *"మి కదీ కోణాలా సొడణార్ మాణూస్ నాహీ"* అని అసాధారణ విషయానికి సామాన్యంగా సమాధానమిచ్చారు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845***

***అంకం 5 సంవత్సరం (1923)***

***లీల 15***

# శంకరరావు క్షీర సాగర్ తన డబ్బంతా దక్షిణగా నొసగుట

శంకర్ క్షీర సాగర్ ఒక మామలత్ దార్ ఒకసారి బాబా దర్శన కోసం షిరిడీకొచ్చాడు. బాబా అతణ్ణి దక్షిణ అడిగాడు. తన దగ్గరున్న మొత్తం డబ్బును బాబా చేతిలో పెట్టాడు. సంతోషంగా వాడాకు వెళ్ళాడు. బాబాకు దక్షిణ ఇవ్వటం చూసిన ఒక భక్తుడు "డబ్బంతా

ఇచ్చేశావు. తిరుగు ప్రయాణం ఎలా చేస్తావు" అని అడిగాడు. "నాకు బాబా సమకూరుస్తాడులే" అని ప్రశాంతంగా చెప్పాడు.

ఆ రోజు సాయంకాలం ఒక పోస్టు మాస్టర్ తన బంధువుతో కలిసి షిరిడీకొచ్చాడు. కొన్ని సంవత్సరాల క్రిందట పోస్టు మాస్టర్ బంధువు శంకర్ దగ్గర 20 రూపాయలు తీసుకొన్నాడు. శంకర్‌ను చూస్తూనే తనంత తానుగా శంకర్‌కి 20 రూపాయలు ఇచ్చాడు. అలా తన తిరుగు ప్రయాణ ఖర్చులకు డబ్బు సమకూరింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1945*

*అంకం 5 సంవత్సరం 1 (1923)*

*లీల 16*

## బాబా తన భక్తుని మనోభావాలను తెలుసుకొనుట

కాకా దీక్షిత్ మిత్రుడొకరు షిరిడీకి వచ్చాడు. బాబా దర్శనం చేసుకున్నాడు. కొద్దిసేపైన తర్వాత తనంత తానుగా బాబా పాదాలకు మర్దనం చేయనారంభించాడు. కొద్ది సేపైన తర్వాత బాబా నా పాదాలకు మర్దన చేయవద్దు. దూరంగా కూర్చో అన్నాడు. అతడు దూరంగా కూర్చున్నాడు. అయితే కంట నీరు పెట్టుకున్నాడు.

కొద్ది సేపైన తర్వాత మళ్ళీ బాబా పాదాలకు మర్దన చేయటం ఆరంభించాడు. ఈసారి బాబా ఆక్షేపణ చేయలేదు నమస్కారం చేసి వాడాకు ఇరువురు తిరిగొచ్చారు. జరిగిన సంఘటనను కాకాకు చెప్పాడు. బాబా నిజంగా అంతర్యామి నేను మొదట బాబా పాదాలను మర్దన చేసినప్పుడు నన్ను అనుమతించారు. అప్పుడు నా మనసు దారి

తప్పి సంచారం చేయనారంభించింది. ఒక భక్తుని చెడ్డగా భావించాను అది తెలుసుకొని బాబా నన్ను దూరంగా వుండమన్నారు. జరిగింది తెలుసుకొని పశ్చాత్తాపపడి క్షమించమని మనసులో బాబాను వేడుకున్నాను. బాబా నన్ను క్షమించి పాదాలకు మర్దన చేయటానికి అనుమతిచ్చారు, అని చెప్పాడు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845*

*అంకం 5 సంవత్సరం 1 (1923)*

*లీల 17*

# తన సమాధికి పసుపచ్చని పీతాంబర వస్త్రము

బాబా మహా సమాధి చెందిన రెండు రోజుల తర్వాత శాంతాక్రుజ్ లో మోరేశ్వర్ ప్రధాన్ గారింట్లో వున్న తన మరదలికి బాబా స్వప్న దర్శనమిచ్చారు.

"నీ ట్రంకులో పసుపు పచ్చని పీతాంబర వస్త్రం ఉంది కదా. దానిని షిరిడీకి పంపు ఆ వస్త్రాన్ని నా సమాధి పై కప్పుతారు" అని పలికాడు బాబా నిజం చెప్పాలంటే ఆమె ట్రంకులో పసుపు పచ్చని పీతాంబర వస్త్రం వుంది. దానిని ఆమె చాలా కాలం క్రిందట తెచ్చుకున్నారు. దానిని గురించి పూర్తిగా మరచిపోయారు. మరుసటి రోజు ఉదయం ఆ కల గురించి ఆమె ప్రధాన్ కు చెప్పింది. తక్షణమే ట్రంకు పెట్టె వద్దకు వెళ్ళి పీతాంబరాన్ని తీసి షిరిడీకి పంపారు. అది షిరిడీ చేరిన వెంటనే మహా సమాధి పై కప్పివేశారు. చాలా కాలం దాన్ని ఉపయోగించారు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845*

*అంకం 5 సంవత్సరం (1923)*

*లీల 18*

## మహా సమాధి చెందిన తర్వాత 30వ రోజు

ఒక రోజు ఉదయాన్నే లక్ష్మణ్ రావ్ అలియాస్ కాకా మహా జనికి స్పష్టమైన ఒక కలవచ్చింది. *నిజిలాస్ కాయ "ఆజ మాఘూ తిసావా దివస్ ఆహె తౌ కర్"* ఆ కలలో బాబా "ఇంకా నిద్రపోతున్నావా? లెమ్ము. నేను మహా సమాధి చెందిన తర్వాత నుండి నేటికి 30 రోజులయ్యింది. ఆ మాటలకు మహాజని వెంటనే మేల్కొన్నాడు బాబా మహా సమాధి చెందిన కొద్ది సేపటి క్రితమే నెల గడచిపోయింది. కాలెండర్లో దినాలు లెక్కపెట్టాడు. అవును మహా సమాధి తర్వాత 30 రోజులయ్యింది. పండితులను పిలిచి పూజ చేయించాడు. పండితులు బాబా పాదుకలకు అభిషేకం చేశారు. సరైన ప్రక్రియలో ప్రారంభిచారు. ఆ తరువాత విందు భోజనం చేశారు. ఈ విందుకు చాలా మంది స్నేహితులను, బాబా భక్తులను ఆహ్వానించాడు. మొదటి నెల సాంవత్సరీకం ప్రారంభించాడు. ముంబాయిలో తన ఇంట్లోనే ప్రతి నెల సాంవత్సరీకాన్ని కొనసాగిస్తూ వచ్చాడు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1945 అంకం 5 సంవత్సరం 1***

*లీల 19*

## కాకా దీక్షిత్ కి గణేశ్ గోవింద్ నార్కేగారి ఉత్తరము

బాబా దివ్యత్వతత్వాన్ని మానవత్వాన్ని గురించి మరింత ఎక్కువగా ఈ ఉత్తరం అందిస్తుంది. బాబా మనోభావాలు ఊగిసలాడుతూ

ఉంటారు. ఒకసారి మొండిగా వుంటాడు. మరొకసారి కోపాన్ని ప్రదర్శిస్తాడు. ఒక లక్ష్యాన్ని చేదించటానికి సాధనగానో, ఒక విషయం నొక్కి చెప్పటానికో ఈ నాటకీయ భావాలు వారిలో కలుగుతుంటాయి. బాబాతో తాత్యా కొతేపాటిల్ గల ఋణాను బంధం లాంటి వాటిని కూడా ఇది తెలియజేస్తుంది. వ్యక్తిగతంగా వారి పరస్పర సంభాషణ ఓంతో మృదువుగా, సుమధురంగా సాగుతుంది.

**ఉదాహరణ**

రెండు రోజుల క్రిందట అనగా 1918 మార్చి 2వ తారీఖున ఏకనాథ్ మహరాజ్ గారి పుణ్యతిథి జరిగింది. చాలా మంది భక్తులు బాబా ఆశీస్సుల కోసం తమ పుస్తకాలను వెంట తెచ్చుకున్నారు. అజీభాయి, (పెద్ద వయస్సు వారిని ఈ పేరుతో పిలుస్తారు) ఒక పుస్తకం నుండి ఎకనాథ్ చరిత్రను మధురంగా గానం చేసింది. బాబా ఉపాహారం తీసుకున్నాక ఎన్నో నీతికథలను చెప్పారు. చాలా కథలు నామ్ దేవ్, కబీర్ గారికి సంబంధించినవి. ఆ రోజు హాయిగా గడచిపోయింది.

సాయంకాలం భోజనం వేళ బాబా తాత్యా మీద విపరీతమైన కోపంతో వున్నారు. బాబా ఆహార పదార్థాల ప్లేట్లను విసిరేశారు. ఏమి జరిగిందా అని చూడటానికి ఫకీర్ బాబా, డాక్టర్ పిళ్లై వచ్చారు. బాబా వాళ్ళతో ఇక్కడ నుండి తాత్యాను తరిమేయండి, లేకుంటే నేనే ఇక్కడ నుండి వెళ్ళి పోతాను అని అంటున్నారు. కోపములో తాత్యాను కొట్టడానికి తాత్యా వైపుకు కదిలారు.

తాత్యా మీద బిగ్గరగా అరుస్తూనే వున్నారు. తాత్యా వెళ్ళి సభా మండపంలో కూర్చున్నారు. అపుడు తాత్యా "నేనిచ్చిన పండు తినేంతవరకు నిన్ను చావడికి వెళ్ళటానికి అనుమతించను" అని అన్నారు.

సాయంకాలం 7.45 pm గంటలకు గంట మ్రోగింది. భక్తులందరు

సభా మంటపంలో సమావేశమయ్యారు. భజన చేయుట ఆరంభించారు. తాత్యా బాధపడుతూనే వున్నాడు. తాత్యాను పిలుచుకు రమ్మని బాబా దాదాను పంపారు. అయినా తాత్యా నెమ్మదించలేదు. బాబా పండు తినలేదు. అప్పటికి సమయం 10.30 అయ్యింది. సభా మంటపం భక్తులతో క్రిక్కిరిసి పోయింది అలంకరింపబడిన పల్లకి సిద్ధంగా వుంది. ఆభరణాలతో అలంకరింపబడిన గుఱ్ఱం ప్రవేశ ద్వారం వద్ద నిలబడి వుంది.

బాబా వేప చెట్టు దగ్గరికెళ్ళి ప్రశాంతంగా కూర్చున్నారు. ఎవరితోను మాట్లాడలేదు. ఆ సమయంలో పల్లకి పైథాన్ నుండి కదలింది. భక్తులు షిరిడీలో నాట్యం చేయటం ఆరంభించారు. అంతా కోలాహలంగా ఉంది.

రాత్రి 11 గం.ల వేళ దాదా ఇంటికెళ్ళటానికి బాబా అనుమతి కోరాడు. బాబా ఎక్కడికి పోతున్నావ్ కూర్చో అని అన్నారు. భజనలు జరుగుతూనే వున్నాయి. ప్రతి ఒక్కరు ఆనందంగా ఉన్నారు. చివరకు తాత్యా తన మొండి వైఖరిని విడనాడాడు. కాని బాబా మొండిగా, నేను చావడికెళ్ళను" అన్నాడు. దాదాను ఇంటికెళ్ళమన్నారు. వెంటనే కోపగించు కొని ప్రతి ఒకరిని అరుస్తూ తిట్ల దండకం మొదలు పెట్టారు. ఆ తరువాత అందరిని భోజనానికి వెళ్ళమన్నారు.

అర్ధరాత్రి గంట మ్రోగించమని అడిగారు. భక్తులందరు మంటపంలో సమావేశమయ్యారు. సంతోషంతో ఊరేగింపుగా చావడికి వెళ్ళారు. ఆ సమయం సరిగ్గా ఎకనాథుని పుణ్య తిథి సమయం.

మరుసటి రోజు ప్రతి ఒకరు బాబా ప్రవర్తించిన తీరును గురించి మాట్లాడుకుంటున్నారు. బాబా దర్బార్లో కూడా అదే చర్చ కొనసాగుతుంది. అప్పుడు తాత్యా వచ్చి గోడ దగ్గర నిలబడి "బాబా" అర్ధరాత్రి తరువాత భజన చేయమని చెప్పుంటే చేసే వారం కదా ఈ కోప ప్రదర్శన అంతా

ఎందుకు నీవు మాతో బాగా ఆడుకుంటావు బాబా అని అన్నాడు.

అప్పుడు బాబా "నీవు, బాపు సాహెబ్ నాటకాలడు తున్నారు" అని అన్నారు. వారు లెండీబాగ్ కు వెళ్ళారు. తిరిగొచ్చిన వెంటనే భక్తులను అడిగారు నిన్న చావడికి ఊరేగింపు ఆలస్యమైంది ఏం ఫరవాలేదు. ఇక్కడ అంత సవ్యంగానే జరిగింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845*

*అంకం 5. సంవత్సరం 1*

## *లీల 20* యా రామ దాస్ (రామ దాస్ రమ్ము)

ఒకసారి దీక్షిత్, అతని స్నేహితుడు షిరిడీ వెళ్ళారు. వారు బాబా దర్శనానికి వెళ్ళినప్పుడు బాబా అతని స్నేహితున్ని చూసి యా రామ దాస్ (రా, రామదాస్) అని పిలిచారు. తర్వాత దీక్షిత్ అతని స్నేహితుణ్ణి బాబా ఎందుకు రమ్మన్నారు? కారణం ఏదో వుండి వుంటింది అని విచారించాడు. అతని స్నేహితునికి చాలా సేపటి వరకు కారణం తట్టలేదు. కారణం తట్టిన వెంటనే అతడన్నాడు, రెండు సంవత్సరాల క్రిందట రామ జపం మానసికంగా చేస్తూండేవాణ్ణి, ఎవరికి ఆ విషయం తెలియదు. నా భార్యకే చెప్పలేదు మిగతా వారికి చెప్పనవసరం లేదు, అని అనుకొన్నాను. బాబా అంతర్యామి కాబట్టి ఆ విషయం తెలుసు అని బదులిచ్చాడు. అతడు ఎంచుకున్న మంత్రం పై నమ్మకాన్ని బాబా బలపరచారు. బాబా అంగీకరించారు కాబట్టి ఆ మంత్ర జపాన్ని కొనసాగిస్తూ వున్నాడు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకం 1 సంవత్సరం (1923)*

*లీల 21*

# అప్పా కులకర్ణి పై ధనాపహరణ నేరం మోపుట

అప్పాకులకర్ణి షిరిడీ వాస్తవ్యులు. బాబాకు అంకిత భక్తుడు. ఒకసారి గ్రామస్థులు కులకర్ణి గ్రామ లెక్కల నుండి డబ్బు దొంగిలించాడని నేరారోపణ చేశారు. వారు పై అధికారికి ఆ విషయాన్ని తెలియజేశారు. కొద్ది రోజుల తర్వాత కులకర్ణికి పై అధికారి నుండి పిలుపు వచ్చింది. అప్పా బాగా భయపడిపోయాడు. అతడు బాబా దగ్గరికెళ్ళి విషయమంతా చెప్పాడు. ప్రస్తుతము మీ పై అధికారి నేవాసా లో ఉన్నాడు. నీవు వెళ్ళి అతన్ని కలువు అని బాబా చెప్పారు. అధికారిని కలిసే ముందు మోహిని రాజుని ప్రార్థించుకో అన్నారు. (విష్ణుమూర్తి స్త్రీ రూపము ధరించినప్పుడు వచ్చిన పేరు మోహిని)

అప్పా బాబా సలహాను పాటించాడు. బాబా చెప్పినట్లే చేశాడు. అధికారి ముందు ప్రత్యక్షమై తన అమాయకత్వాన్ని మనవి చేసుకున్నాడు. ఆఫీసరు అప్పాతో "నీవు డబ్బు దొంగిలించావని నేను అనుకోవటం లేదు. " నీవు వెళ్ళవచ్చు" అని అన్నాడు. ఆనందంతో గంతులేస్తూ బాబాకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఇల్లు చేరాడు. షిరిడీ చేరిన వెంటనే విషయమంతా హృదయ పూర్వకంగా బాబాకు చెప్పాడు. అపుడు బాబా అప్పాతో చేసేవాడు భగవంతుడే అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలడు" అని అన్నారు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకం 1 సంవత్సరం 1 (1923)*

**పాత దుస్తులు విసర్జించేటప్పుడు ఊది అడగమాకు**

అప్పాధనాపహరణ నేరం క్రింద విడుదలైన కొద్ది రోజుల తర్వాత ద్వారకామాయి కొచ్చి బాబాతో కూర్చొని పిచ్చాపాటి చేస్తున్నాడు. యథాలాపంగా బాబా అప్పాతో "అప్పా మన గ్రామానికి దొంగలొచ్చారు. వారు మామూలు దొంగలు కాదు వారు ఇంట్లో కనపడే దేదీ దోచుకోరు. వారి దృష్టి అతి విలువైన దానిపైనే పడుతుంది. ఆసక్తిదాయకకమైన విషయమేమంటే వారు దొంగలించేటప్పుడు వారిని ఎవరు పట్టుకోలేరు. మొదట వారు నీ పైనే దాడి చేస్తారు. కాబట్టి వెళ్ళి తగు జాగ్రత్తలు చేసుకో" అని అన్నాడు. అప్పాకేమీ అర్థం కాలేదు. తన ఆస్తి సంరక్షణకు కొంతమంది కొన్ని భిల్లులను సమకూర్చుకున్నాడు.

ఆ రోజు రాత్రి అప్పా కడుపులో నొప్పులు మొదలయ్యాయి. వెను వెంటనే వాంతులు, విరేచనాలు కలిగాయి. అతనికి కలరా సోకింది. వేగంగా ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. కళ్ళు గుంతలు పడ్డాయి. నాడి బలహీనపడింది. అప్పా భార్య భయపడి బాబా వద్దకు ఏడ్చుకుంటూ వచ్చింది. తన భర్త చనిపోతున్నాడు. ఊది ప్రసాదించండి అని బాబాను అడిగింది.

బాబా సమాధానమిచ్చారు, "దుఃఖించకు మరణము ప్రతి ఒక్కరి కోసం కాచుకొని వుంటుంది చావు, పుట్టుకలు భగవంతుని లీలలు. ఎవరు ఇక్కడ పుట్టరు, చావరు. జ్ఞాన నేత్రంతో చూస్తే ఎవరిలోను వత్యాసం లేదని నీకర్థమవుతుంది. దుస్తులు పాతబడి చిరిగిపోతే పారవేస్తాం కదా అలగే ఆత్మ కూడా అరిగిపోయిన శరీరాన్ని వదలి వేస్తుంది. పాత దుస్తులు కుట్టుకోవడానికి ఊది అడగవద్దు. అతన్ని

ఆపకు వెళ్ళనియ్యండి. అతడు జీవిత లక్ష్యాన్ని చేరుకున్నాడు. అతడు స్వర్గానికి వెళతాడు. నా సమక్షంలో దుస్తులు మార్చు కుంటున్నాడు" అని చెప్పి ఆమెను ఇంటికి పంపించారు. ఆ తరువాత అప్పా మరణించాడు. అతని భార్య దుఃఖించింది అయితే బాబా మాటలతో ఓదార్పు, ఊరట కలిగింది. మరుసటి రోజు కలరాతో ఇద్దరు చనిపోయారు. గ్రామస్థులు భయపడి ఈ కలరా వ్యాపించకుండా నిరోధించమని బాబాను అర్థించారు. అప్పుడు బాబా 7 మంది మాత్రమే చనిపోతారు. ఆ తరువాత గ్రామం కలరా నుండి విముక్తి పొందుతుంది" అన్నాడు. బాబా వాణి తథ్యమైంది.

*ప్రస్తావన : శ్రీ భక్త లీలామృతము - దాసుగుణ మహారాజు గారిచే రచింపబడినది*

**చావు, మరణాలపై బాబా భావాలు**

నానా సాహెబ్ చందోర్కర్ చాలా అదృష్టవంతుడు. ఎందుకంటె బాబాతో సాన్నిహిత్య సంబంధము కలవాడు. తరచుగా వివిధ విషయాలపై సుదీర్ఘ సంభాషణలు కొనసాగుతుండేవి. ఈ సంభాషణలను నానా బాబా బోధలనేవారు, ఉపదేశాలనేవారు.

"ప్రాణమున్నంత వరకు ఎవరి శరీరాన్ని వారు జాగ్రత్తగా చూసుకోవాలి. మరణం పై ఎవరూ దుఃఖించకూడదు. మరణం తర్వాత ఏడ్వటానికి ఏమి వుండదు. వివేకవంతులు మరణానికి చలించరు. అవివేకులు మాత్రమే మరణ వేళ తమ అనుభూతులను వ్యక్తం చేస్తారు" అని బాబా పలికారు.

"మరణించేంత వరకు శరీరము పంచ భూతాల నుండి అరువుగా తెచ్చుకున్న కొన్నది ప్రాణశక్తి. ఆ ఋణాన్ని తీర్చుకోవాలి. అరువు వాయిదా చెల్లింపులు అయిన వెంటనే గాలి గాలిలోను, అగ్ని అగ్నిలోను కలుస్తుంది. పంచభూతాలు తమ తమ స్థానాలకు వెళ్ళిపోతాయి. శరీరము భూమాతకు సంబంధించినది కావున ఏడ్వవలసిన అవసరం లేదు.

అదే విధంగా పిల్లవాడి పుట్టుక ఆనందానికి కారణం కాదు. మరణం ఎంత సహజమో పుట్టుక కూడా అంత సహజం. చావు పుట్టుకలకు ప్రశాంతంగా ఉండాలి. చలించకూడదు.

భూమి విత్తనాన్ని భరిస్తుంది. మేఘాలు నీటినిస్తాయి. సూర్యుడు మొలకెత్తటానికి దోహదం చేస్తాడు. విత్తనం మొలకెత్తగానే భూమి, మేఘాలు సూర్యుడు ఆనందంతో నాట్యమాడతారు. మొలకెత్తిన విత్తనం పెద్ద చెట్టైనా, లేక ఎండి రాలిపోయినా దానికి కారణము ఆనందం కాదు, దుఃఖం కాదు ఈవిధంగా ప్రవర్తిస్తే, విచారానికి, దుఃఖానికి తావెక్కడ? విమోచన స్థితి అనగా విచారం, దుఃఖాలలేమియే.

*ప్రస్తవనః దాసుగణు మహారాజు విరచిత*

*శ్రీ భక్తి లీలామృతము*

*లీల 22*

# కొండాజి సుతార్ గడ్డి మోపుకు నిప్పంటుకొనుట

కొండాజి బాబా భక్తుడు. షిరిడీలో నివసిస్తుంటాడు. వారి భక్తి ప్రేమలు మెండైనవి. బాబా కూడా అత్యంత ప్రేమతో చూస్తుండే వాడు. అతనిని ముద్దుగా కొండ్యా అని పిలిచేవారు.

ఒకరోజు మధ్యాహ్నము కొండ్యా ద్వారకామాయిలో బాబాతో కూర్చొని వున్నాడు. అకస్మాత్తుగా బాబా కొండ్యాతో త్వరగా ఖాల్వాడికెళ్ళు. (పంటను ఆరవేసే ప్రదేశము) నీ గడ్డి వాము తగులబడిపోతోంది. అక్కడికి వెళ్ళిరావటం మంచిది అని అన్నారు. అది వేసవి కాలం ఎండ మండిపోతోంది. ధాన్యపు కొట్టులో గడ్డి మోపులను ఎండకు ఆరబెట్టారు. మార్పిడికి సిద్ధంగా వున్నాయి. కొండా ధాన్యపు కొట్టుకు పెరుగెత్తికెళ్ళాడు. చుట్టూ చూశాడు. ఎక్కడా పొగ కాని, నిప్పు కాని కనపడలేదు. ప్రతి మోపును పరిశీలించి తిరిగి వచ్చేశాడు.

అనవసరంగా ఈ ఎండలో ఎందుకు పంపించావు బాబా ప్రతి గడ్డి మోపు పరిశీలించాను. అంతా బాగానే వుంది అన్నాడు కొండా. ఆ సమయంలో పెద్ద గాలి దుమారం లేచింది. అపుడు బాబా కొండ్యాతో " చుట్టూ తిరిగి చూడు నీ ధాన్యపు కొట్టు నుండి పొగ వస్తోంది మధ్యలో నున్న మోపులు కాలిపోతున్నాయి" అని అన్నాడు.

చుట్టూ తిరిగి చూసేటప్పటికి ఒక గడ్డి మోపు తగలబడిపోతోంది. భయంతో దిక్కు తోచక గడ్డి మోపులన్ని బూడిద అయిపోతాయని

నమ్మాడు. గాలి గట్టిగా వీచటం ఆరంభమయింది. ధాన్యపు కొట్టు నుండి పొగ రావటం చూసి బాధతో సహాయం చేయమని కొండ్యా ఖాల్వాడికి పరుగెత్తాడు. అప్పటికి మిగతా రైతులు ఏమి జరిగిందో చూసి భయపడి ద్వారకామాయికి పరుగెత్తికెళ్ళారు.

**కాలకుండా మొత్తం పంటను బాబా కాపాడుట**

గ్రామస్థులు తమ గడ్డి మోపులను కాపాడమని బాబాను వేడుకొన్నారు. "బాబా మా గడ్డి మోపులు మొత్తము తగలబడిపోతాయి అగ్నిని అర్పేయండి. లేకున్న పక్కనే వున్న మా ధాన్యపు కొట్లన్ని తగలబడిపోతాయి. మాకు నష్టం వస్తుంది. ఆకలితో మాడి పోతాం అని "ఏక కంఠంతో వేడుకున్నారంతా. దయగల బాబా ధాన్యపు కొట్టుకెళ్ళి నీరు తీసుకొని కాలే గడ్డి మోపు పై పోశారు. మధ్యన వున్న మోపుల చుట్టూ నీరు చల్లారు. అపుడు వారితో "మధ్యస్థమోపు కాలిపోని, ఆర్పేయకండి. ఇది అగ్ని దేవునికి నైవేద్యం "మిగత మోపులకు ఏమీ కాదు" అన్నారు బాబా. అన్నట్లే జరిగిపోయింది.

అగ్ని దేవునికి నైవేద్యం అర్పించాలనే విలువైన పాఠాన్ని గ్రామస్థులు నేర్చుకున్నారు. పంచ భూతాల పై బాబాకు నియంత్రణ ఉంది. గ్రామస్థులందరికి బాబా మాట వేదవాక్కు బాబా మాట చట్టం న్యాయం

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకం 1 సంవత్సరం (1923)*

**యాజమాన్య హక్కు సుఖ దుఃఖాలకు కారణం కారాదు" అన్నారు బాబా.**

ఆ రోజు సాయంకాలం నానాసాహెబ్ చందోర్కర్ బాబా దర్శనం కోసం ద్వారకామాయికెళ్ళాడు. అపుడు బాబా నానాతో "నానా చూడు అత్యాశాపరలైన ప్రజలు ఈ రోజు కొండ్యా జిగారి పొలంలో మధ్యన వున్న గడ్డిమోపులు కాలిపోయాయి. అతడు నష్టపోయినదానికి ఏడుస్తున్నాడు. లాభ నష్టాలు, చావు, పుట్టుకలు దేవుని నియంత్రణలో ఉంటాయి, కాని ఈ అవివేకులు దీన్ని అర్థం చేసుకోలేరు. లాబాలొస్తే ఆనందంతో చిందులేస్తారు. నష్టం వస్తే దుఃఖపడతారు" అని అన్నారు.

సుఖ దుఃఖాలన్నవి యాజమాన్య హక్కు వల్ల వస్తాయన్నది అజ్ఞానం. కాలి పోయిన గడ్డి మోపులు మార్వాడికి చెందినవి కావు. ఆ గడ్డిమోపుకు భూమిలో నాటిన విత్తనాలున్నాయి. మేఘాలు వాటి నీరు పెట్టాయి. సూర్యుడు వాటికి ఒక రూపునిచ్చాడు. అందువల్ల భూమి, మేఘాలు, సూర్యుడు నిజమైన హక్కుదారులు ప్రపంచంలో వస్తువులన్ని అలా ఉత్పత్తి అయినవే.

"నానా తనది కాని వస్తువును పోగొట్టుకొని ఏడుస్తున్న మార్వాడి దగ్గరకెళ్ళి అడుగు. దేవుడు ఒక చేత్తో ఇచ్చి మరొక చేత్తో తీసుకుంటాడు. సుఖ దుఃఖాలకు మూల కారణం యాజమాన్య హక్కు గురించిన చింతనే.

*ప్రస్తావన : దాసుగణు మహారాజ్ విరచిత*

*భక్తి లీలామృతము*

## *లీల 23* దోపిడి దొంగల దాడి నుండి తప్పించుకున్న నానా సాహెబ్ బేరె

వ్యవసాయ శాఖలో పని చేస్తున్న నానా సాహెబ్ బాబాకు అత్యంత ప్రియ భక్తుడు బాబాను సందర్శించినప్పుడు ఒకసారి బాబా నానాతో "నానా ఆలస్యం చేయక త్వరగా వెళ్ళు కోపర్గావ్ స్టేషన్ కి వెళ్ళి అక్కడే వుండు" అని అన్నారు.

మరొక భక్తుడు "అంత తొందరెందుకు ట్రైను రావటానికి ఇంకా సమయముంది" అన్నాడు అయినా అతడు సమయం వృధా చేయక టాంగా మాట్లాడుకొని డ్రైవర్ను త్వరగా వెళ్ళమన్నాడు. దారి మధ్యలో మరొక టాంగాను దాటేసి స్టేషను చేరుకున్నాడు. చాలసేపు తర్వాత మరొక టాంగాలోని వారు స్టేషన్ చేరుకున్నారు. వారికి దెబ్బలు తగిలి గాయాలయ్యాయి.

వారిని విచారిస్తే తాము దొంగల బారిన పడ్డారని, సొమ్మంతా దోచుకున్నారని చెప్పారు. అపుడు బేరె తనను రక్షించనందుకు బాబాకు ధన్యవాదాలు చెప్పుకొన్నాడు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకము. సంవత్సరము 1*

*లీల 24*

# ఈ భక్తుడు బాబాకు పెనాల్టీతో సహా దక్షిణ పంపాడు

ఒక గృహస్థుడు తన స్నేహితునితో కలిసి 1910 లో షిరిడీకెళ్ళాడు. రానుపోను ఖర్చులన్ని ఆ స్నేహితుడే భరించాడు. గృహస్థుడు తన వెంట 3 రూపాయల నాణెలను తీసికెళ్ళాడు. అతడు బాబాకు ఏమీ ఇవ్వకూడదని నిశ్చయించుకున్నాడు. బాబా కూడా అతన్ని ఏమీ అడగలేదు. ఆదర్శనము అతనిపై ఎంతో ప్రభావాన్ని చూపించింది. బంద్రాకు చేరుకున్న వెంటనే అతడు తన స్నేహితునితో "నేను మూడు రూపాయల నాణాలు తెచ్చాను. ఖర్చు పెట్టకుండా వాటిని తీసుకొచ్చాను" అన్నాడు.

మరుసటి రోజు అతని భార్యకు ఒక కల వచ్చింది. ఆ కలలో ఆమె స్నానాల గదిలో తన భర్త పర్సులో 3 రూపాయి నాణాలు, రెండు అగ్గి పెట్టెలున్నట్లు చూసింది. ఆ కల స్పష్టంగా వుండటంతో ఆమె స్నానాల గది కెళ్ళి వెదికింది. భర్త నిద్ర లేస్తూనే ఆ కలను భర్తకు చెప్పింది. భర్త తన ప్యాకెట్లో చేయి పెట్టి చూస్తే మూడు వస్తువులున్నాయి.J

ఆ గృహస్థుడు 3 రూపాయలకు 12 అణాలు పెనాల్టీ క్రింద జత చేసి బాబాకు పంపాడు. అలా గుణపాఠం నేర్చుకున్నాడు. ఆ తరువాత ఆ గృహస్థుడు కుటుంబంతో సహా షిరిడీ వెళ్ళి ఒక నెల గడిపాడు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*అంకం 1 సంవత్సరం (1928)*

*లీల 25*

## లక్ష్మణ్.కె నూల్కర్ తన కంటి జబ్బు నుండి ఉపశమనం పొందుట

లక్ష్మణ్.కె.నూల్కర్ అలియాస్ తాత్యాసాహెబ్ బాబాకు మిక్కిలి ప్రియ భక్తుడు. ఒకసారి అతనికి కంటి సమస్య వచ్చింది. కన్ను బాధించటం మొదలు పెట్టింది. రెండు దృశ్యాలు కనిపించసాగాయి. అతడు చూసినా చదివినా రెండుగా కనిపిస్తున్నాయి. సెలవు పెట్టి తన స్నేహితునితో కలిసి వైద్యుని ఆశ్రయించాడు. గురు పూర్ణిమ కొద్ది రోజులలో వస్తున్నందున షిరిడీని సందర్శించటానికి నిశ్చయించుకున్నారు. రెండు రోజులు మాత్రమే షిరిడీలో వుండదలచినందున మందులు తీసుకెళ్ళలేదు. షిరిడీ చేరేటప్పటికి కంటి బాధ ఎక్కువైంది. మరుసటి రోజు బాబా "శ్యామా ఈ రోజు నా కళ్ళు చాలా బాధిస్తున్నాయి" అన్నారు. ఆ క్షణం నుండి నూల్కర్ కళ్ళు నయం కావటం ఆరంభించాయి. కొద్ది సేపైన తర్వాత కళ్ళు బాధ లేకుండా యధాస్థితికి వచ్చాయి.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845*

*లీల 26*

## మిస్టర్ కర్టిస్ షిరిడీని సందర్శించుట

సాయి సచ్చరిత్రలోని 11వ అధ్యాయంలో 21వ ఓవిలో ఒక ఆంగ్లేయునికి సంబంధించిన సంఘటన ఇవ్వబడింది. దురదృష్టవశాత్తూ అతని పేరు ఇవ్వబడలేదు. బహుశ అతడు కర్టిస్ అయి వుంటాడు. అతని షిరిడీ సందర్శన ఈక్రింద వివరించబడింది.

ఒకసారి షిరిడీకి వస్తున్న బాబా సాహెబ్ దీక్షిత్ కోసం బాపూ సాహెబ్ జోగ్, బాల సాహెబ్ భాటే, దేవు వేచివున్నారు. బాబా *సాలా హమారె కొ దెఖనె ఆయా హై / పర్ హమ్ తొ నంగా ఫకీర్ హై* । వారితో నర్మగర్భంగా (వెధవలు) "వారు నన్ను చూడటానికి వస్తున్నారు. నేను ఒక దిగంబర ఫకీరును" అని అన్నారు. ఈ మాట అని బాబా నిండుగా దుస్తులు ధరించారు. అది చూసిన వారు ఆశ్చర్యపోయారు.

ఆ సమయములో మిస్టర్ కర్టిస్, అతని భార్య, జిల్లా కలెక్టరయిన / మేక్‌మిలన్ అతని సహాయకుడు బాపూ సాహెబ్ జోగ్‌లేకర్ షిరిడి సరిహద్దులలోకి ప్రవేశించారు. ద్వారకామాయి దాటి చావడి వైపుకెళ్ళారు. ఈ పరివారాన్ని చూసి జోగ్ అతని స్నేహితులకు బాబా మాటలు అర్ధ మయ్యాయి.

బాలభాటేను తెమ్మని "జోగ్ లేకర్ ఒక పనివాడిని పంపించాడు. కాని భాటే వారిని కలవటానికి సుముఖత చూపలేదు అతడు అతని స్నేహితులు దీక్షిత్ కోసం కాచుకొని అందరు చావడికెళ్ళాలని నిశ్చయించుకున్నారు. ఆ సమయంలో బాబా అందరిని ఇళ్ళకి వెళ్ళి తమ దైనందిన కార్యక్రమాలను చూసుకొమ్మని చెప్పి పరివారాన్ని కలవటానికి కెళ్ళారు. బాబా చెప్పినట్లే వారు చేశారు.

పరివారంతో, భాటే, అతని స్నేహితులు ద్వారకామాయి వెళ్ళారు. ఆ సమయంలో బాబా భిక్ష గైకొని తిరిగొస్తున్నారు. కుర్టీస్ భార్య బాబా దగ్గర కెళ్ళి తనతో కొద్ది నిమిషాలు మాట్లాడాలని చెప్పింది. "అరగంట ఆగండి" అని బాబా అన్నారు. బాబా ద్వారకామాయి కెళ్ళారు. శ్రీమతి కుర్టీస్ బాబాను అనుసరించి మాట్లాడడానికి

ప్రయత్నించింది. "అరగంట ఆగు" అని మరీ చెప్పారు బాబా. ఆమె వెళ్ళటానికి త్వరపడుతోంది. చివరకు ఆమె పరివారమంతా వెళ్ళిపోయింది. ఆమె బాబా తో మాట్లాడనందున ఆమె కోరిక నెరవేరలేదు. ఇక్కడ బాబా ఉపయోగించిన దిగంబర పదానికి అర్థం దిగంబరం కాదు ఆ మాట కర్థం నా దగ్గర ఇవ్వటానికి ఏమి లేదు అని అర్థం.

*ప్రస్తావన : సాయిలీల వైశాఖ శకము 1845 అంకం 7 సంవత్సరం (1923)*

*లీల 27*

## పక్షులు ఏమి అంటున్నాయి. అని బాబా ప్రశ్న

సాయి సచ్చరిత్రలోని 15వ అధ్యాయంలో ఒక బల్లి విషయం చెప్పబడింది. ఆ బల్లి ఔరంగాబాదు నుండి తన సోదరి వస్తున్నందున సంతోషంతో కిచకిచమని శబ్దం చేస్తోంది. అనుకున్నట్లే ఆ బల్లి ఔరంగా బాదు నుండి ఒక భక్తుని గుర్రపు గ్రాసం వున్న కట్టిన సంచిలో దూరి రావటం జరిగింది. ఆ యజమాని సంచిని దులిపిన వెంటనే పరిగెత్తి తన సోదరిని కలిసింది. బల్లి కిచకిచమని చేసే శబ్దాన్ని గురించి ప్రశ్నించినపుడు బాబా ఆ భక్తునకు సమాధానమిచ్చాడు. "ఔరంగాబాదు నుండి తన సోదరి వస్తున్నందున ఆ బల్లి ఆనందపరవశురాలై కిచకిచమని శబ్దం చేసింది". బల్లి కిచకిచ శబ్దం కాని, పక్షుల కిలకిలల శబ్దార్థమేమిటో బాబాకు తెలుసు. ఆ పక్షుల భాషను వినడం తెలుసు.

**నానా సాహెబ్ ఇంటికి బాబా వెళ్ళుట**

నానా సాహెబ్ డెంగ్లీ బాబా ప్రియ భక్తుడు. అతడు బాబాను ఎంతగానో ఇష్టపడేవాడు. అప్పుడప్పుడు నిగోజిలోని డెంగ్లీ ఇంటికి బాబా వెళ్ళేవాడు. వారివురు వేప చెట్టు క్రింద కూర్చోని కొద్దిసేపు పిచ్చాపాట మాట్లాడుకునేవారు ఆ తరువాత ప్రధాన రహదారి గుండా బాబా షిరిడీకి తిరిగి వచ్చేవారు. ఆ తరువాత గ్రామం గుండా పయనించి ద్వారకామాయిని చేరుకునేవాడు.

ఒకరోజు ఉదయానే బాబా నిగోజి కి వెళ్ళారు. బాబాను చూసి డెంగ్లీ ఆశ్చర్యపడ్డాడు. బాబాను ఇంటి ముంగిట, సుఖంగా కూర్చోబెట్టి తరువాత బాబాతో ముచ్చటించాడు. కొన్ని గంటల తర్వాత కొన్ని పక్షులు దగ్గరున్న చెట్టు పై వ్రాలాయి. కిచకిచమని శబ్దం చేయటం ఆరంభించాయి. నానా నిశ్శబ్దంగా ఆ పక్షుల కిలకిలలను వింటున్నాడు. నానాకు పక్షుల భాష అర్థం చేసుకుంటాడని బాబాకు తెలుసు. "నానా పక్షులు ఏమంటున్నాయి" అని బాబాను అడిగాడు.

బాబా శక్తి ఏమిటో తెలుసు కాబట్టి డెంగ్లీ నిశ్శబ్దంగా వున్నాడు. పక్షులు చెప్పేది అటుండనీ బాబాకు గతం, వర్తమానం, భవిష్యత్ తెలుసు. బాబా డెంగ్లీని అడిగితే డెంగ్లీ" షిరిడీలో 9 మంది ఈరోజు చనిపోతున్నారంటున్నాయి" అని చెప్పాడు.

వెంటనే బాబా టాంగాను తీసుకొని షిరిడీ తిరిగొచ్చారు. గ్రామస్థులు అంతా శని దేవతకు ప్రసాదాన్ని ఆనందంగా తయారుచేస్తున్నారు. వాళ్ళ వద్ద పెద్ద రాగి పాత్ర వుంది. గ్రామస్థులు అందరూ ఆ ప్రసాదాన్ని తీసుకోవడానికి సిద్ధము అయ్యారు.

**ప్రసాదాన్ని నేల పై పారవేయమని భాగోజి షిండేకు బాబా చెప్పుట**

బాబా నేరుగా ద్వారకామాయి కెళ్లి భాగోజి షిండేను తక్షణం రమ్మనమని ఒక వార్తాహరున్ని పంపించాడు. భాగోజి వెంటనే వచ్చేశాడు. అతడు వస్తూనే బాబా "భాగోజి తక్షణమే శని మందిరానికెళ్ళి చేసిన ఆ ప్రసాదాన్ని నేల పై పారవేయండి" అన్నారు. ఆ మాట విని భాగోజి దిగ్భ్రాంతి చెందాడు. బాబా ఆజ్ఞాపించాడు కాబట్టి అలాగే చేశాడు త్వరగా ఆ పనిని నిర్వర్తించి ద్వారకామాయికి తిరిగి వచ్చి బాబా పాదల చెంత కూర్చున్నాడు.

అనుకున్నట్లే గ్రామస్థులందరు ద్వారకామాయికి పరిగెత్తికెళ్ళి భాగోజి చేసిన అపవిత్ర చర్య పై బాబాకు ఫిర్యాదు చేశారు. దాంతో బాబా ప్రశాంతంగా "నేను చెప్పినట్లే చేశాడు మీరు వెళ్ళి ప్రసాదంలో ఏముందో చూడండి" అన్నాడు. గాభరాపడి అక్కడికెళ్ళి గరిట తీసుకొని ప్రసాదాన్ని కలియబెట్టగా అందులో చచ్చిన తేలు కనపడింది. భయంతో వణికిపోతూ ద్వారకామాయి కొచ్చి బాబాకు సాగిలపడిపోయారు. మొత్తం గ్రామాన్ని కాపాడినందుకు బాబాకు వారు ధన్యవాదాలు చెప్పారు.

*లీల 28*

## బాబా చిత్ర పటంలో వాసుదేవ్ సదాశివజోషి నరసింహస్వామిని దర్శించుట

సాధువులను, సద్గురువులను దర్శించటం జోషి గారికి చాలా ఇష్టం. అతనికి సాయి మహరాజుని కలిసే అదృష్టం కలిగింది. చిదంబర్ కేశవ్ అలియాస్ అన్నా సాహెబ్ గాడ్గిల్ గంగాపూర్లో అన్నదాన కేంద్రాన్ని

ప్రారంభించాడు. షోలాపూర్లో ధాన్యము దినుసులు కొన్నాడు. అక్కడే జోషిని కలిశారు. ఒకే మనస్తత్వము కలవారు గనుక ఇరువురు మంచి మిత్రులయ్యారు.

కొద్ది రోజులు షిరిడీలో వుండాలనుకున్నాననిగాడ్గిల్ నుండి జోషికి ఒక ఉత్తరం వచ్చింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అతన్ని షిరిడీలో కలిశాడు. షిరిడీకి రానుపోను 10 రూపాయలవుతుంది అని కూడా చెప్పాడు. ఖర్చు పెట్టవలసిందే ఖర్చు పెడితే శ్రీమన్నారాయణడు తిరిగి మిలియన్ రూపాయలిస్తాడు అని రాసాడు. ఆ ఉత్తరానికి స్పందించి వెంటనే షిరిడీకి బయలుదేరాడు.

షిరిడీ చేరిన వెంటనే సాఠెవాడలో అతనికి వసతి దొరికింది. అచట అన్ని వసతులు కల్పించినందుకు గాడ్గిల్ ని చూసి జోషి సంతోషపడ్డాడు. తర్వాత బాబా దర్శనం చేసికొని పరమానందభరితుడయ్యాడు. సాఠెవాడకు తిరిగి వచ్చిన తర్వాత, జోషి, వాడాలో 40 x 50 అంగుళాలున్న ఫోటో ను చూశాడు. ఆ ఫోటోకు ప్రతిరోజు రెండుసార్లు హారతినిస్తారు. మరొక ఫోటోగ్రాఫ్ దీక్షిత్ వాడాలో వుంది. అక్కడ కూడా ప్రతిరోజు రోండుసార్లు హారతినిస్తారు. సాఠెవాడలో వున్న చిత్రపటం అతన్ని ఆకట్టుకుంది. కళ్ళార్పకుండా చూడటం ప్రారంభించాడు.

సాయంకాలం హరతి ఇచ్చే సమయంలో బాబా పటంలో నరసింహస్వామిని దర్శించాడు. ఏకాగ్రతతో ఆ రూపాన్ని చూస్తూ తన్నుతాను మరచిపోయాడు. హరతి అయిపోయింది అయినా ఆ మైకంలో నే వుండి పోయాడు. గాడ్గిల్ అతన్ని ఊపి తన వెంట, వాడాకు రమ్మని అడిగాడు. ఈ లీల వరుసగా మూడు రోజులు జరిగింది. తన్నుతాను నియంత్రించుకోలేక ఆ విషయాన్ని తన

మిత్రులకు చెప్పాడు. అటువంటి లీలు బాబా చేస్తుంటాడని వారు అతనితో అన్నారు.

అయితే ఆ లీల అతనిపై చెరగని ముద్రవేసింది. తన మనసంతా కలియదిప్పినట్లయింది. ప్రతి వస్తువులో పరమాత్మను చూడటం ఆరంభించాడు. స్వార్ధరహితంగా ప్రార్థించినందున పరమాత్మ తనకు కావలసింది తనకు ఇచ్చాడు అని తెలుసుకున్నాడు. అలా షిరిడీ యాత్ర ఫలవంతమయింది.

***ప్రస్తావన : సాయిలీల చరిత్ర చైత్య శాఖము 1845 అంకం***

***1 సంవత్సరం (1923)***

**ఇంటికెళ్ళటానికి బాబా అనుమతిని జోషి కోరుట**

పరమానందభరితుడైన జోషి ఇంటికి వెళ్ళాల్సి వుంది మంచి ఆతిధ్యమిచ్చినందుకు సారెకు ధన్యవాదాలు తెలియజేశాడు. బాబా అనుమతి లేనిది షిరిడీని విడచివెళ్ళటం అసాధ్యమని సారె చెప్పాడు. బాబాను ఏదైనా కోరుకొమ్మని స్వచ్ఛంద సేవకులు అతనికి సలహా ఇచ్చారు. " ఎ ఉద్దేశం లేకుండా కేవలం బాబా దర్శనం కోసమే నేను ఇక్కడికొచ్చాను కాబట్టి ఏదీ అడగదలచుకోలేదు. చాలా సేపైన తర్వాత బాబాను కలిసే అవకాశం కలిగింది. నా కోరిక ఫలించింది" అని చెప్పాడు. సేవకులు తనను తన కంపెనీని దీవించమని అడగండి అని సలహా ఇచ్చారు. ఆ కంపెనీని సత్యన్నారాయణ కంపెనీ అని పిలుస్తారు. వారి మాటల అతన్ని ఒప్పించలేక పోయాయి. *"మాంవా నారాయణాంనీచటణీ బాకరీస్ కాహీ కమే కెలె ఆహె కాయ, త్యాంచీ ఇఛ్యా నసతా తుమ్హే బళజబరీ కా కరతా"*

ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు వాసుదేవ్ గాడ్గిల్ అతని బంధువులు బాబాను దర్శించుకునేందుకు వెళ్ళారు. అతని స్నేహితులు అతని వ్యాపారాన్ని దీవించమని బాబాను అడిగారు. అయితే పేరు చెప్పలేదు అపుడు బాబా వారితో "శ్రీమన్నారాయణుడు అతనికి చట్నీ, బకరీ ఇవ్వలేదా? అతనికి ఏ కోరిక లేకుండా ఎందుకు అడగమని బలవంత పెడుతున్నారు. అతనికి ఏ కోరికలేదు. జోషి మనసులో ఏమున్నది అని బాబా చెప్పేటప్పటికి ఆ బృందం అంతా ఆశచర్యపోయింది.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845.*

*అంకం 1 సంవత్సరం (1923)*

**బాబా జోషీ కి బర్ఫీ, ఉప్పు, బఠాణీలు ఇచ్చుట**

ఇంటికెళ్ళటానికి జోషి బాబా అనుమతి కోరినప్పుడు బాబ *"నిరపెక్షి జివాంనా యెణ్యాచీ వ జాణ్యాచి పరవానగీచి జరురీ నాహీ త్యానీ వాట్లే త్యా వెళీ యావె వ వాటెలత్యా వెళీ జావె"* "ఏ కోరిక లేకుండా వున్నవాడు బాబ అనుమతి కోరనవసరం లేదు. నీవు కోరుకున్నప్పుడల్లా రావచ్చు, పోవచ్చు" అన్నారు. అపుడు బాబా ప్రతి ఒక్కరికి బర్ఫీ ముక్కనిచ్చారు. మిగతా బృందంవారంతా బర్ఫీ ప్రసాదం మూడు ముక్కలు ఇంటి వారందరికి సరిపోవు, అందువల్ల జోషి 8 అణాలు విలువ చేసే బర్ఫీని షాపు నుండి కొనాలని అనుకున్నాడు. షిరిడీలో ఏ షాపులో కొన్నా అది బాబా ప్రసాదమని భావించేవాడు.

బర్ఫీ కొనటానికి బయలుదేరుతుండగానే ఒక వ్యక్తి ప్లేటు నిండా బర్ఫీ పెట్టుకొని పోతుండటం చూశాడు. ఆ వ్యక్తి గాడ్గిల్ స్నేహితుడైన జోషీకిమ్మని బాబా నన్ను పంపారని చెప్పాడు. అందువల్ల ఆ ప్రసాదాన్ని అందరు పంచుకున్నారు.

"షిరిడీలో ఆదివారం సంత పొరుగు గ్రామస్థులు తమ ఉత్పత్తులను అమ్మటానికి సెంట్రల్ మార్కెట్ కి తెస్తారు. బృందమంతా ఉప్పు బఠాణీలు కావాలనుకున్నారు. వాటిని మార్కెట్ కెళ్ళే ఒక గ్రామస్థురాలి దగ్గర కొన్నారు. అవి రుచిగా వున్నందున గాడ్గిల్ ఒక రూపాయి ఇచ్చి మరిన్ని మార్కెట్ నుంచి తెమ్మన్నారు. సాఠె దారిలో కలిసి ఎక్కడ కెళుతున్నావని అడిగాడు" జోషికి, అతని బృందానికి బఠాణీలు కొనటానికి వెళుతున్నానని" సమాధానమిచ్చాడు.

ఈ మాటలు అన్న వెంటనే ద్వారకామాయిలో కూర్చున్న బాబా రెండు గంపల బఠాణీలు తీసుకొని గాడ్గిల్ కి ఇతర స్నేహితులకు ఇమ్మని" చెప్పారు. "మిగతావి ఇక్కడ కూర్చున్న భక్తులకు పంచండి" అన్నాడు. ఏవరో భక్తుడొకరు ఇంత క్రితమే రెండు బస్తాల బఠాణీలు తెచ్చాడు. బాబాకు సమర్పించాడు. ఆ బృందమంతా బాబా వారి సర్వవ్యాపకత్వం సర్వజ్ఞతను తెలుసుకొని ఆశ్చర్యపడ్డారు. జోషి అతని బృందం వారి కళ్ళలో ఆనందాశ్రువులను నింపుకొని షోలాపూరు తిరిగి వచ్చారు.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845.*

*అంకం 1 సంవత్సరం (1923)*

**ఫోటోగ్రాఫర్ కు తన ఫోటోను తీసుకొనమ్మని బాబా ఆనతినిచ్చుట.**

జోషి ఎంతో ప్రశాంతతతో, సంతోషంతో షోలాపూరుకు తిరిగి వచ్చాడు. బాబాపై అతని భక్తి ద్విగుణీకృతమైంది. అక్కడే వున్న V.S. ఫోటోగ్రాఫర్ను కలిశాడు. అతడు కూడా బాబా భక్తుడే. ఈ ఫోటోగ్రాఫర్ బాబా ఫోటోను తీసి ఇంతక్రితమే జోషికిచ్చాడు. ప్రతిరోజు ఆ ఫోటోగ్రాఫుని పూజించి ప్రార్థించేవాడు.

ఒకరోజు జోషి ఫోటోగ్రాఫర్ ను షిరిడీ వెళ్ళమని, తన కోసం బాబా ఫోటోను తీయమని అడిగాడు. ఫోటో గ్రాఫర్ షిరిడీలో ఉండటానికి సదుపాయాలు కల్పించమనిగాడ్గిల్ కు ఉత్తరం వ్రాసి ఫోటోగ్రాఫర్ కిచ్చాడు. దారి ఖర్చులకు సరిపోయే డబ్బును కూడా ఇచ్చాడు.

ఫోటో గ్రాఫర్ షిరిడీ వెళ్ళి బాబా దర్శనం చేసుకున్నాడు. బాబా సమక్షంలో కూర్చున్నాడు. కొద్దిసేపైన తర్వాత బాబా *"అరె తులా సత్యానారాయమ కంపనీచె జోశీ బువాంనీ పోటో గెణ్యాస్ పాఠివిలె అహెనా, మగా బసలాస్ కాం తులా పాహిజె తసా ఫోటో గ"* "అరె ఫోటోగ్రాఫ్ తీసుకొని రమ్మని జోషి నిన్ను పంపించాడు కదా? ఇక్కడెందుకు కూర్చున్నావ్ నీకిష్టమైన రీతిలో ఫోటో తీసుకోమని సంతోషంగా కూర్చున్నారు. లేచి నిలబడి మరొక ఫోటో తీసుకోమన్నారు.

నాలుగు రోజుల తర్వాత ఫోటో గ్రాఫర్ వెళ్ళేటప్పుడు బాబా *"తు ఫోటొచీ కింమత వాజవీ పెక్షా జాస్త ఘెఊ నకొ, బాకీ తూ సత్యానారాయన కంపనిచ్యా జోశీ బువాంచా పట్టిశర్యు ఆహెస్ తె తురా కింమత కధీ హీ జాస్త దె ఊ దెనార్, నాహీత్ వ త్యాంచ్యి అశిర్వాదనె తుఫే కల్యామ హొణార్ అహెత్"* "ఈ పోటోలను అమ్మేటప్పుడు అసలు ధర కంటె ఎక్కువకు అమ్మకు. నీవు జోషి బువా (సత్యనారాయణ కంపెనీ) శిష్యుడివి. లాభానికి అమ్మవద్దు. జోషి బువా వల్ల నువ్వు ఆధ్యాత్మికోన్నతి పొందగలవు. మోక్షం పొందగలవు" అన్నారు.

అపుడు బాబా అతడు వెళ్ళటానికి అనుమతినిచ్చాడు. అతడు షోలాపూర్లో "బిక్ష సంస్థ" పేరుతో రిజిష్టరు చేసుకున్నాడు. ఆ ఫోటోగ్రాఫ్ కోసం ఎన్నో ఆర్డర్లు వచ్చాయి. షిరిడి యాత్ర ఖర్చులన్ని వచ్చాయి. ఇది ఫోటోగ్రాఫ్ విషయంలో బాబా లీల.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845.*

*అంకం 1 సంవత్సరం (1923)*

*లీల 29*

# యమ్.బి రేగె తన గురువును కలుసుకొనుట

రేగె చిన్నతనం నుండి ఆధ్యాత్మిక దృష్టి కలవాడు. అతని ఇంటి దేవత గోవా శాంత దుర్గ. ఆమెను పూజించుకునేవాడు. అతని ఉపనయనం తర్వాత విష్ణువును ఎంతో భక్తితో, ఏకాగ్రతతో ప్రార్థించేవాడు. దీనితో పాటు యోగ, ధ్యానాచరణ చేసేవాడు.

1910లో అతనికి శరీరంతో సంబంధం లేని అనుభవాలు స్వప్న దృశ్యాలు కలుగుతుండేవి. మొదటి అనుభవములో తాము పరుండినపుడు శరీరంతో సంబంధం లేకుండునట్లుగా గమనించాడు. అతని ముందు విష్ణువు నిలబడ్డాడు. గంట తర్వాత విష్ణువతో పాటు మరొకరిని చూశాడు. విష్ణువు అతనితో "ఈ వ్యక్తి నీ గురువు. ఇతన్ని ఆశ్రయించు" అని చెప్పాడు.

ఇక మూడవ అనుభవం అతడు శూన్యంలో ప్రయాణిస్తున్నాడు ఒక గ్రామం గుండా వెళ్తున్నాడు. ఆ గ్రామం షిరిడీ అని చెప్పాడు. ఆ వ్యక్తిని అడిగాడు" ఇక్కడ సాయిబాబా అనే వ్యక్తి ఉన్నారా"? ఆ వ్యక్తి ఔనని బదులిస్తూ అతన్ని మసీదుకు తీసికెళ్ళాడు.

రేగె 1910లో మొదటసారి షిరిడీని దర్శించాడు. ద్వారకామాయి కెళ్ళాడు. బాబా రెండు కాళ్ళు చాపుకొని కూర్చొని వున్నాడు. రేగె బాబా పాదాలపై తన తల పెట్టాడు. ముందు తిరస్కరించినప్పటికి

అతన్ని దగ్గరికి రమ్మని సైగ చేసి పిలిచారు. రేగి వెళ్ళి బాబా పాదాలపై తన తల పెట్టాడు.

బాబా అతన్ని కౌగలించుకొని "నీవు నా బిడ్డవు క్రొత్త వాళ్ళు మన చుట్టూ వున్నప్పుడు పిల్లలను దూరంగా పొమ్మంటాము. ఆ మాటల్లోని అంతరార్థం గ్రహించి బాబాకు తనపై గల ప్రేమను తెలుసుకున్నాడు. అప్పటి నుండి రేగె వీలయినప్పుడల్లా షిరిడీ దర్శిస్తుండేవాడు.

*లీల 30*

## రాధాకృష్ణమాయి మాతను రేగే కలియుట

బాబా రేగేను రాధాకృష్ణమాయి మాత వద్దకు వెళ్ళి అక్కడే వుండమన్నాడు. ఆమెను గురించి ఒక పుస్తకమే వ్రాయవచ్చు ఎన్ని విశ్లేషణాలు ఉపయోగించినా ఆమె గొప్పతనాన్ని చెప్పలేము. రేగే వ్రాసిన ఒక ఉత్తరము నుండి నేను ఇచట ఉదహరిస్తున్నా.

నా మొదటి సందర్శన చేసినపుడే బాబా గారు నన్ను మాత రాధాకృష్ణమాయి దగ్గరికి వెళ్ళమన్నారు. ఆమెను బాబా తన తల్లిగా భావించేవాడు అలాగే తనకు కూడా తల్లియే అని అన్నాడు. ఆమెతో నా సమావేశము చాలా ఫలవంతమైనది. నా ఆధ్యాత్మిక జీవిత ప్రగతికి ఆమెకు నేను ఎంతో రుణపడి వున్నాను. తంత్ర విద్యలో రామకృష్ణ పరమహంసకు శిక్షణనిచ్చిన యోగిని వలె ఆమె యోగమాయ అనటంలో ఏ సందేహము లేదు.

మాతరాధాకృష్ణను బాబా రామకృష్ణ అని పిలిచేవారు, గోపికల మధుర భక్తి వలె ఆమె మధుర భక్తి నాకు ఆదర్శము. ప్రపంచంలో ఆమెకున్న వస్తుసంపద ఒక దూది పరుపు. ఒక దుప్పటి, ఒక జత ధోతీలు ఏకనాధుని భాగవతం ఒక గ్లాసు. ఆమె దగ్గర కృష్ణుని విగ్రహముండేది. కృష్ణుణ్ణి "చబ్బీ" అని పిలుచుకునేది. రామకృష్ణ పరమహంస రామ్ లాలా అని పిలుచుకున్నట్లు చబ్బీని పిల్లవాణ్ణి చూసుకున్నట్లు చూసుకునేది. ప్రేమతో పూజించుకునేది. ఆమె సమయమంతా గురువుగారు మరియు, చబ్బీ సేవలో గడిపేది. అప్పుడప్పుడు భజనలు చేసేది. అపస్మారకంలోకి వెళ్ళేది. పారవశ్యంలోకి వెళ్ళిపోయేది.

షిరిడీలో నేను కలుసుకున్న భక్తులకు భక్తిని గురించి వారి వారి స్వంత అభిప్రాయాలు వుండేవి. ప్రతి ఒకరు తమ అభిప్రాయమే సరైనది ఇతరులవి కావని వాదన కూడా జరిగేది. తిరుపతి, మధుర, ద్వారక, పండరీపురంలోని విగ్రహాల వలె గురువు గారికి మంచి దుస్తులు, ఆభరణాలు, పల్లకి, రథం వుండాలని మాత భావించేది. దాసగణు, దాభోల్కర్ లాంటి చాలా మంది భక్తులు గురువు గారు ఒక ఫకీరు, ఆయనకు ఇవన్నీ విరుద్ధమని భావించేవారు.

ఒకసారి బాబాకు వెల్వెట (Velvet) కోటును ధరింపజేశారు. అయితే బాబా వేసుకోవటానికి తిరస్కరించారు. ఈ సంఘటనతో భక్తులకు వారిపై నమ్మకం ఏర్పడి వారి భావమే సరియైనదని భావించారు."

ఆ మాతకు ధన్యవాదాలు. ఆమె వల్లనే నేటి వరకు చావడి

ఊరేగింపు, రథయాత్ర, పల్లకి సేవ కొనసాగుతూనే వున్నాయి.

**దాసగణుమాయి మధుర భక్తిని గుర్తించుట**

రేగే తన ఉత్తరంలో చెప్పినదానిని నేను ఉదహరిస్తున్నా. "దాసగణు ఒక గొప్ప భక్తుడు. తన కీర్తనలలో గోపికల ప్రేమను ఉటంకించటం మనం తెలుసుకోవచ్చు. కృష్ణ భగవానునికి సమంజసమైనది ఫకీరుకు కాకపోవచ్చు అని అనుకునే వాడు. నేను నా ఇంటికే పరిమితమైనందున, తల్లితో వుండడం వలన, దాసగణు దూరాన వున్నందున బాబా మహా సమాధి చెందేవరకు నాకు అతనిని గురించి తెలియదు. అతడు ఇండోర్ కొచ్చి నాతోనే వుండేవాడు. అప్పుడు కన్నీటితో "బాలా సాహెబ్ నీవు చాలా అదృష్టవంతుడివి. మధుర భక్తిలో అత్యున్నత శ్రేణిలో వున్న భక్తునివి" అని అన్నాడు. నేను మీరాబాయి పైన, జానాభాయి పైన, గోపికల పైన కీర్తనలను ఆలాపిస్తాను అపుడు కళ్ళ నుండి ఆనందాశ్రువులు జలజల రాలుతాయి. అయితే నిజ జీవితంలో రాధా కృష్ణమాయి మధుర భక్తిని మెచ్చుకొనక వుండలేను అని అన్నాడు."

**రేగే యోగాచరణ**

1911లో నేను యోగాచరణ చేయాలనుకున్నా. అందు నాకు మరొక గురువు లేరు కాబట్టి గురువు గారిని ప్రవేశ పెట్టాలనుకున్నా. ద్రోణాచార్యుని ప్రతిమను దగ్గరుంచుకొని ఏకలవ్యుడు శస్త్ర విద్యలు నేర్చుకున్న గాధను దృష్టిలో వుంచుకొని గురువు గారి ఫోటో ముందు కూర్చుని ఆసనాలను, ప్రాణాయామాన్ని ప్రారంభించాను. శ్వాసను

నియంత్రించి సంవత్సర కాలంలో ఐదు, ఆరు హృదయ స్పందనలను నిలబెట్టేవాడిని. ఒకసారి 1912లో యోగాచరణను గురించి మాట్లాడుతూ మాత తన నెలసరి ఋతువును ఆపుచేయటంలో సఫలీకృతురాలనయ్యానని చెప్పింది.

**మాయి గారికి దృఢ సంకల్పం, ఏనుగు బలం వుండేది**

"రాధా కృష్ణ మాతకుండే సౌష్ఠవము సామాన్యమైనదే. 5 అడుగులు పొడవుండేది. అయితే మాత్రం దృఢకాయుని దృఢ సంకల్పం బలం వుండేది. పెద్ద పెద్ద కడవల్లో ఫర్లాంగు దూరంలో వుండే  బావి నుండి నీరు తెచ్చేది. సహాయం అవసరమైనా ఎవరి సహాయం గైకొనేది కాదు. ఒకసారి ఆమె నా ఛాతీ మీద కొట్టి" నీవు సంసారివి. నీ ఛాతి డొల్లనా" అని అడిగింది.

"నా కంటె తాను బలంగా వున్నానని చెప్పింది. నేను పసివాడినే అని సమాధానమిచ్చాను. నేను తిరస్కరిచినప్పటికి బలబలాలు తెలుసుకుందాం రా అని అనింది. రహతా వెళ్ళే రోడ్డు మధ్యాహ్నం నిర్మానుష్యంగా వుంటుంది. ఒకరినొకరం వీపున ఎక్కించుకొని పరిగెడతామంది. మొదట ఆమెను నా వీపున ఎక్కించుకొని రెండు ఫర్లాంగులు పరిగెట్టాను. ఆమె తృప్తిపడినట్లు చెప్పింది.

ఆమె నన్ను వీపున ఎక్కించుకొని రెండు ఫర్లాంగులకు మించి పరిగెత్తింది. నీ కంటె బలంగా నేనూ లేనా అంది. అనుమానమే లేదన్నాను. ఆ తరువాత నన్ను వీపు నుండి దిగమంది. నా తల్లి వీపు ఎక్కినందుకు సంతోషంగా వుందన్నాను. తన వీపునుండి తోసి పారేస్తానని భయపెట్టింది. ఒక తల్లి తన బిడ్డను పారేస్తే లోకం

నవ్వుతుంది అన్నా.

ఆధ్యాత్మిక మార్గంలో నన్ను ఆమె వీపు మీద మోసుకెళ్తాననే వాగ్దానాన్ని ఆమె నుండి పొందాను. ఈ విషయాన్ని గురువు గారు ముందే తెలియజేశారు. మాత ఆశ్రమానికి వెళ్ళాలనుకున్నప్పుడు బాబా నన్ను పిలిచి ఏం చేస్తున్నారని అడిగారు. జరిగిన విషయమంతా చెప్పాను మాత వాగ్దానాన్ని కూడా చెప్పాను. అప్పుడ గురువు గారు ఆమె తప్పక నిన్ను తన వీపు పై మోసుకెళ్తుంది. అలాగే నేను కూడా అని అన్నారు. అపుడు నన్ను యోగా చరణ మానేయమని ఆదేశించారు. ఇంకెవరు అవసరం లేదు. భక్తిని ప్రకటించండి. మనో వాక్కాయ కర్మలు ఒక్కటిగా వుండనీ అని అన్నారు. (ఈ మాటలు అంటూ తల, హృదయము, చెయ్యి, ఒక్కలాగే)వుండాలని చెప్పారు."

**మాతకు బహిరంగ ప్రచారము గిట్టదు**

రాధా కృష్ణమాయికి ప్రచారం గిట్టదు. మాతకు తెలియకుండా ఒక బాంబే పెద్దమనిషి కొన్ని మాత ఫోటోలు తీశాడు. అతడు టాంగాలో షిరిడి నుండి వెళ్ళేటప్పుడు ఒకరు మాతకు ఆవిషయం తెలియజేశారు. టాంగా వెంట ఒక మైలు దూరం పరిగెత్తి కెమెరా లాక్కొని నాశనం చేసింది.

**పి.ఆర్. అనస్ది మరియు మాత**

1914 డిశంబరు నెలలో పి.ఆర్. అవస్ది నాతో కలిసి షిరిడీకి వచ్చాడు. చిన్నతనంలోనే ఒక సాధు పుంగవురాలు నుండి మంత్రోపదేశం పొందాడు. ఆమె జీవించి వుందో లేదో తెలియదు. H.S.దీక్షిత్ అతని మిత్రుడు. అతడు బాబా దర్శనానికి వెళ్దామన్నాడు.

బాబా దర్శనానికి వెళ్తే గురుద్రోహమవుతుందని భావించాడు. మాస్టరు గారితో నాకున్న సంబంధాన్ని తెలిసికొని అతడి మనోస్థితిని గరించి చెప్పాడు. బాబా గొప్ప గురువు భగవంతునితో సమానమని అతనితో నేను చెప్పాను. బాధ్యత నేను తీసుకునేటట్లయితే నా వెంట రావటానికి అతడు ఒప్పుకున్నాడు. ఈ వ్యక్తి ఎవరు అని నన్ను బాబా అడిగారు. అలా అడిగేసరికి అవస్డి చాలా గాభరాపడ్డాడు.

మరుసటి రోజు మాత మల్లెపూలు కట్టి నాకందిస్తూ "వీటిని తీసుకెళ్ళి వీటి గుట్టు విప్పమని బాబాను" అడగమంది. బాబా వాసన చూసి తిరిగి ఇచ్చేస్తూ మాతను తప్పక చేయమనే వార్తను తెలిపాడు.

ఆ సమయంలో అవస్డి ఆకస్మికాలోచనలో పడ్డాడు. మాకు తెలియకుండా నైవేద్యం నుండి పిండం చేశాడు. ఆ పిండాన్ని బాబా అంగీకరిస్తే తాను బాబాను గురువుగా భావిస్తానని గురుద్రోహం చేసినట్లు కాదని నిశ్చయించుకున్నాడు.

"అతనితో కలిసి నైవేద్యంతో మసీదు కెళ్ళాను. ప్లేటు క్రింద తన చేతిలో పిండం వుంది. బాబా "ఆ పిండం నాకివ్వు అన్నాడు" పిండం తీసుకొని వాసన చూసి చేరవలసిన చోటుకే చేరింది" అన్నాడు. మేము మాత ఆశ్రమానికొచ్చాము. గుమ్మంలో అడుగుపెడుతూనే అవస్డి పరుగెత్తి మాత పాదాలపై పడ్డాడు. ఆమెను అనర్గళంగా అరగంట సేపు కీర్తించాడు. పరిసరాలను గమనించలేదు. మాతగారు పారవశ్యతలో వున్నారు. తరువాత అతడు మాత స్థానంలో తన మొదటి గురువును చూశానని నాతో చెప్పాడు.

**మాస్టర్ గారికి సేవ చేయుటలో బాధ అడ్డంకి కాదు**

1914 లో గురు పూర్ణిమ కార్యక్రమానికి హాజరయ్యేందుకు నా శక్తి, సామర్థ్యాలపై అనుమానం వుండేది. మాత గృహములోనే ఆహారం వండుకోవాలి అయితే నేను అచట వంట చేసుకోకపోతే మరొక చోట చేసుకోవచ్చని ఆమె చెప్పింది. గురుపూర్ణిమ రోజున బాబా భిక్ష నుండి అదనపు కోటా తీసుకుంది. నేను వస్తున్నానని తెలుసుకొని వంట ప్రారంభించింది.

"సుగంధ ద్రవ్యాలను నూరటానికి వారికి ఒక బండ కావలసి వచ్చింది. ఆ బండ తలుపు గుమ్మం ముందు ఉంది. మాత, నేను ఎంతో కష్టపడి కావించాము. పురందర్ సహాయం చేయటానికి వచ్చాడు. ఆ బండ తిరిగింది. అపుడు నా చేయి నుజ్జు అయ్యింది. మాతా గారు నన్ను తన వైపుకు లాక్కున్నారు. అయినా ఆమె కుడిచేతి చూపుడు వేలు రెండుగా నలిగిపోయింది. ఆమె ఒక బట్టను నూనెలో ముంచి వ్రేలుకు చుట్టి వంటలో సహాయం చేయటం కొనసాగించింది.

"వంట అయిన తర్వాత నన్ను పిలిచి వ్రేలు నొప్పిగా వుంది. అడవికి వెళ్ళి అరవాలని వుంది అని నాకు చెప్పింది. ఇరువురం కలసి వెళ్ళాం. అడవిలో అరగంట సేపు అరచింది. తిరిగివచ్చి మా పని మేము చేసుకున్నాం. ఆమెకు శరీరం పై ఎంత నియంత్రణ. సుఖ దుఃఖాలపై ఎంత ఉదాసీనత గురువు గారి సేవలో ఎంత నిమగ్నత.

**మాత గతించుట**

"గత ఉత్తరంలో లెండీబాగ్ నుండి బాబా వస్తున్నాడనే సంఘటనను చెప్పినట్లు నాకు గుర్తుంది. మాత మసీదు నేలను కడిగి

పారవశ్యంలోకి వెళ్ళిపోయింది. బాబా ఆమె వీపును తట్టి విచారించవద్దని చెప్పాడు.

ఈ సంఘటన జరిగిన తర్వాత రెండు నెలలకు మాత గారు పరమపదించారు. షిరిడీకి వెళ్ళాను. ఎక్కడ వుండాలో తెలియటం లేదు. నేరుగా మసీదుకు వెళ్ళాను. బాబా నన్ను దీక్షిత్ వాడకెళ్ళి అక్కడ వుండమన్నారు. శ్యామా, ఇతర భక్తులు వచ్చి విచారించవద్దని ఓదార్చారు.

"బాబా మమ్మల్ని పిలిచి ఏం మాట్లాడుకుంటున్నారని అడిగారు. ఈ అవివేకులకు ఏమి తెలుసు" ఆమె నీకు నాకు మాతయే. ఆమె కర్మ నుండి విముక్తి కాదలచుకుంది. నేను ఆమెకు మాట ఇచ్చాను. ఒక రాత్రి ఆమె నా వద్దకు వచ్చి తాను వేచి వుండాల్సిన పని లేదని ఇక్కడకొచ్చాను" అని అంది (అలా చెప్పి బాబాగారు కఫ్నీ ఎత్తి తన హృదయాన్ని చూపించారు) నీవు కోరినప్పుడల్లా ఆమెను ఇక్కడ చూడవచ్చు. నా దివ్యమాత గురువు గారిలో లీనమయింది. ప్రజలు వాళ్ళ ఇష్టమొచ్చినట్లు భావించనీ. ఆమెకు ఎంత ఋణ పడి వున్నానో మరచిపోలేను. రేగే ఇలా చెప్పి తన ఉత్తరాన్ని ముగించాడు. శ్రీ మహాల్సాపతి, శ్రీ H.S. దీక్షిత్ గారికి ఆమె పై ఎంతో గౌరవము నేను మంచి సాంగత్యంలో వున్నట్లు భావించాను".

"రాధా కృష్ణమాయి తన ఆత్మార్పణతో, కఠినమైన శ్రమతో బాబా సంస్థానాన్ని నేడు ఎలా వుందో అలా మార్చగలిగింది. ఇపుడు సాయి భక్తులు పల్లకి, రథం ఊరేగింపుల వైభవాన్ని తిలకించవచ్చు. "చోప్ దార్ల", "లాల్ కరీ" ప్రదర్శనలను తిలకించవచ్చు.

*ప్రస్తావన : రేగే ఈ ఉత్తరాన్ని 1968 సెప్టంబర్ 3వ తారీఖున వ్రాశాడు. రాధాకృష్ణమాయి గురించి శ్రీధర్ అడిగిన ప్రశ్నలకు ఇది జవాబు.*

**రాధా కృష్ణమాయిని గురించి కొన్ని వాస్తవాలు**

రాధాకృష్ణమాయి వృత్తాంతం గురించి బి. విదేవ్ చక్కగా వ్రాశాడు. 1905లో నానా సాహెబ్ చందోర్కర్ తో పాటు పండరిపురం నుండి షిరీడికి ఆమె వచ్చిందని చెప్పాడు. ఆమె పేరు సుందరబాయ్ క్షీరసాగర్. ఆమె బాల్యంలోనే విధవరాలయింది. షిరిడీకి వచ్చేటప్పటికి ఆమె వయసు 25 సంవత్సారాలు. పిన్న వయసులోనే అనగా 35వ సంవత్సరంలో ఆమె మరణించింది.

ఆమె బాబాకు పూర్తిగా ఆత్మార్పణ చేసుకుంది. పాండురంగ విఠల్ కున్న వైభవమే బాబాకు వుండాలని కోరుకుంది. బాబాకు గొడుగు పట్టు సామూహిక పూజ ఆమెయే ప్రారంభించింది.

బాబా చావడిలో నిదురించినపుడు యూనిఫామ్ ధరించిన చోప్దార్లు బిగ్గరగా జయజయ ధ్వానాలు చేసేవారు. భజనలు చేసేవారు. మేళతాళాలు మ్రోగేవి. గుర్రం, తాజ్, జెండాల ఊరేగింపు మాయి కృషి వల్లనే జరిగేవి.

సామూహిక పూజలకు ఆమెయే బాధ్యురాలు ఉదయం రాత్రిహారతులు సకాలంలోనే జరిగేవి. ఒక పురుషుడు 25 సంవత్సరాలలో చేయలేని పనిని ఆమె షిరిడీలో 8 సంవత్సరాలు చేయగలిగింది. ఆమె యొక్క సేవ, పట్టుదల వల్ల ప్రస్తుతమున్న సంస్థానమునకు ఒక రూపునిచ్చింది. బాబాకు అవసరమయినవి

రేయింబవళ్ళు పని చేసి సమకూర్చింది. ఇతర భక్తులతో ఆ పనినే చేయించింది. ఆమెకు ఎంతో గౌరవముండేది ఎవరు ధైర్యంగా అవిధేయత ప్రకటించేవారు కారు.

బాబా సమక్షంలో ఆమె తలపై చీర కొంగు కప్పుకొనకుండా వుండేది కాదు. అలాగని బాబా సన్నిధానంలో ద్వారకామాయి మెట్లు ఎక్కేది కాదు. బాబాపై ఆమెకున్న గౌరవానికి ఒక చిహ్నం గత జన్మలో బాబా తన భర్త అని భావించేది. "నా గత జన్మలో ఆమె నాకు సామీప్యంగా, సన్నిహితంగా వుండేది. కాని మా ఇద్దరి మధ్య శారీరక సంబంధం వుండేది కాదు" అని బాబా శ్యామాతో అన్న మాటలను శ్యామా చెప్పాడు. అన్ని వేళలా మాయి దగ్గర ఒక చిన్న కృష్ణుని విగ్రహం వుండేది. ఆమె స్నానానికి వెళ్ళినా విగ్రహం కూడా వెళ్ళేది. అందువల్లనే ఆమెను రాధాకృష్ణ మాయి అని పిలిచేవారు.

ఆమె కృషి వల్లనే ఫకీరుగా వుండే బాబా రాజయోగిగా మారాడు. ప్రతిరోజు బాబాకు గోవింద పాన్ బీడా పంపేది. బీడా శంఖు ఆకారంలో వుండేది. నోట్లో పెట్టుకోవడానికి సులభంగా వుంటుంది.

బాబాకు తాంబూలమంటే చాలా ఇష్టం. అన్ని వేళల నములుతూ వుండేవారని డాక్టర్ గవాంకర్ పేర్కొన్నాడు. బాబా బీడాలను ఎక్కువగా నమిలేవారు. కొండాజి లాల్ భాయ్ షేక్ అనే ఒక ముస్లిం భక్తుడు బాబాకు వందల కొద్ది బీడాలను సమకూర్చేవాడు. అతడు అహ్మద్ నగర్ జిల్లా షేవ్ గాంవ్ తాలూకా రిక్తోషి గ్రామంలో వుండేవాడు. బాబా అప్పుడప్పుడు బీడా భక్తులపై విసరి తినమని చెప్పేవారు. బాబా కూడా బీడా వేసుకొని మంచినీరు త్రాగేవారు.

రాధాకృష్ణ మాయి షిరిడీ వచ్చిన తర్వాత ఆమె బాబాకు బీడాలను సమకూర్చేది. బాబా మధ్యాహ్న భోజనం తర్వాత తాంబూలాన్ని ఆమె పంపేది. ఆ అలవాటును సంస్థానం వారు నేటికి పాటిస్తున్నారు.

**మాయి లాంతరు వెలిగించుట**

బాబా చావడికి దినం మార్చి దినం వెళ్ళేవారు. ఆమె ద్వారకామాయిలో లాంతరు వెలిగించేది సాయంకాలం స్నానం అయిన తర్వాత తెల్లని చీర ధరించి, ముఖాన్ని కొంగుతో కప్పుకొని ద్వారకామాయికి వెళ్ళేది. అచట ఐదు వత్తులున్న లాంతరు వెలిగించి గర్భగుడిలోకి పోయే మెట్ల పై వుంచేది. ఆమె ధరించిన చీర బాబా కొని ఇచ్చినందు వల్ల భద్రంగా దాచుకొనేది. ప్రతిరోజు బాబా తన భిక్ష నుండి ఆహారాన్ని ఆమెకు పంపేవాడు. ఆమె దీన్ని ప్రసాదంగా గైకొని జీవించేది.

*ప్రస్తావన : సాయిలీల చరిత్ర వైశాఖ శకము 1852*

*అంకం. 1,2,3. సంవత్సరం 14 (1938)*

## *లీల 31* బాబా యే దత్తాత్రేయుల వారు

ఒకసారి మోరేశ్వర్ గారి పెద్ద కుమారుడు తీవ్రంగా జబ్బు పడ్డాడు. ఆ సమయంలో ఒక తెలంగె పెద్ద మనిషి వారితో వుంటున్నాడు. వారి పేరు శాస్త్రి బువా. ఇతడు దత్తాత్రేయుని భక్తుడు. ఈయన బాబా కుటుంబీకుల భక్తిని అంగీకరించేవాడు కాదు. ఇతడు జబ్బు పడ్డ పసివాణ్ణి

గురించి ఆందోళన చెందేవాడు. అందువల్ల అతడు బాబా భక్తిని విడనాడమని ప్రధాన్ ను అడిగాడు. తన బిడ్డ ఆరోగ్యం కాపాడుకొనుటకు దత్తాత్రేయ స్వామిని వేడుకొమ్మని చెప్పాడు. బాబా ఎవరో కాదు సాక్షాత్తు దత్త ప్రభువేయని ప్రధాన్ చెప్పాడు.

శాస్త్రి బువా ఒక పరీక్షను ప్రతిపాదించాడు. ఈ పసివాడు 5 నిమిషాల లోపున గ్లాసు పాలు త్రాగితే బాబానే దత్త ప్రభువని నమ్ముతాను. రేపటి కల్లా పసివాడు కోలుకోకుంటే షిరిడీ వెళ్ళి బాబా దర్శనం చేసుకొని రూ.125 దక్షిణ ఇస్తానన్నాడు". అలాగే జరిగింది.

5 నిమిషాల లోపే పిల్లవాడు పాలు అడిగాడు. సంతోషంగా త్రాగాడు. మరుసటి రోజు నుండి కోలు కోవటం ఆరంభించాడు. పసివాడు పూర్తిగా కోలుకున్నాక, శాస్త్రి బువా తన మాట ప్రకారం షిరిడీకెళ్ళి బాబాకు రూ.125లు దక్షిణ సమర్పించాడు. అక్కడే వున్న శ్యామా బాబాతో "బాబా ఈ ఉదయం ఇతడు రూ.125లు ఇచ్చాడు. 5 రూపాయలు ఇమ్మని ఎందుకు అడుగుతున్నావ్ అన్నాడు. ఈ ఉదయం ఇచ్చిన రూ. 125 లు దత్త ప్రభువుకిచ్చాను. నేనెక్కడ తీసుకున్నా అన్నాడు బాబా. ఆ మాటలు విని శాస్త్రి బువా ఆశ్చర్యపడ్డాడు. గౌరవంగా 5 రూపాయలు బాబా చేతిలో పెట్టాడు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845*

*అంకం 5 సంవత్సరం 1*

లీల -32

# శాంతారాం, బల్వంత్, నాచ్నే మరియు పులి

1915 మార్చి 31వ తారీఖున నాచ్నే అతని తోటి మిత్రుడు శాంతారాం పాన్సె ఇంటికి తిరిగి వస్తున్నారు. తమకిచ్చిన అధికారిక పనిని ముగించుకొని వస్తున్నారు. వారు వచ్చే మార్గంలో దట్టమైన అడవి వుంది. వారికుండే ఒకే ఒక వాహనము ఎద్దులబండి. రాన్సెట్ కనుమ చేరేటప్పటికి రాత్రి చాలా పొద్దు పోయింది. ఈ అడవిలో పులులు ఎక్కువగా వుంటాయని ప్రతీతి.

పూర్తిగా చీకటి పడేటప్పటికి బండి వెనుకకు మరలటం ఆరంభమైంది. మొదట కారణము తెలియలేదు. ఎద్దులు ఎందుకు వెనుకకు మరలుతున్నాయో వారికి ఆశ్చర్యమేసింది. రోడ్డు ఒక ప్రక్కకు జరిగి పడిపోయి దారికి అడ్డంగా బండ రాళ్ళు పడ్డాయి. ఇది వారు గమనించారు. ఏమాత్రము బండి ఒరిగితే, ఎద్దులతో సహా బండి డొంకలో పడిపోయేది.

అప్పుడు పాన్సె తన ముందున్న దానిని వేలుతో చూపించాడు. నేరుగా పులి కళ్ళలోకి చూశాడు. రాళ్ళ మీద నుండి పులి మరొక ప్రక్కకు దుముకింది. ఎద్దులు ఏ కొద్దిగా ప్రక్కకు తిరిగినా అందరు మృత్యువాత పడేవారు. వారు బండి దిగి బండిని వెనుకకు మరలకుండా ఆపగలిగితే వారంతా పులికి ఆహుతి అయి వుండేవారు.

పరిస్థితిని గమనించిన పాన్సె బండి దిగి చక్రాలకు రాతిని అడ్డంగా పెట్టాలనకున్నాడు. దీనివల్ల బండి వెనుకకు మరలకుండా

ఆగిపోతుంది. కళ్ళెపు పగ్గాన్ని నాచ్నేకిచ్చి మరొక ప్రక్కకు బండి దిగాడు.

అనుకోకుండా నాచ్నే బిగ్గరగా గొంతెత్తి అరిచాడు "బాబా" పరుగెత్తి వచ్చి మమ్ము కాపాడండి అన్నాడు. పాన్సె కూడా అతనితో కలిశాడు. పులి భయపడి అక్కడి నుండి జారుకున్నది. బాబాయే రక్షకుడని నాచ్నే నమ్మకంతో పిలచినందున ప్రమాదము తప్పిపోయింది.

బాబాకు, నాచ్నే కుటుంబానికి వున్న ఋణానుబంధం గట్టిది. వారి ఆరోగ్యాన్ని, సంపదను, ఆధ్యాత్మిక ప్రగతిని బాబా చూసుకునే వాడు. నాచ్నే షిరిడీని దర్శించినపుడు బాబా వెండి పాదుకలనిచ్చారు.

నాచ్నే వాటిని ఇంటికి తీసికెళ్ళి పూజ మందిరంలో ఒక మెత్త పై పెట్టాడు. బాబాకు ఇచ్చే గౌరవ మర్యాదలను పాదుకులకు ఇచ్చేవాడు. ధానేలో వీరి తర్వాత వంశీకులు ఈ ఆచారాన్ని పాటిస్తూ పాదుకులకు పూజ చేస్తున్నారు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845***

***అంకము 5 సంవత్సరము 1***

## *లీల 33* విష్ణు పంత్ పితలే షిరిడి తీర్థయాత్ర

విష్ణు పంత్ పితలే తన కుటుంబంతో బొంబాయిలోని విల్లే పార్లే అని బొంబాయి శివార్లలో నివసించేవాడు. అతడు తలాతిగా పనిచేసేవాడు. షిరిడీకెళ్ళి బాబా దర్శనం చేసుకోవాలని తీవ్రమైన కోరిక వుండేది. 1917లో మొదటి పారి షిరిడీ సందర్శించాడు. జాగ్రత్తగా అన్ని సదుపాయాలు చేసుకున్నాడు. పండ్ల మార్కెట్ అంతా తిరిగి కావలసిన పచ్చి మామిడి కాయలు తీసుకున్నాడు. మధురమైన మామిడి పండ్లు అమ్మే వ్యాపారిని చూశాడు. మామిడి పండ్లు మచ్చలు లేని పచ్చికాయలు కాబట్టి ఒక బుట్ట పండ్లు కొన్నాడు. మాగిన పండ్లు కొంటే షిరిడీకి చేరేలోపల చెడిపోతాయనే తలంపుతో మాగని పండ్లు కొని షిరిడీకి బయలుదేరాడు. ఈ మాగని పండ్లు షిరిడీ వెళ్ళేటప్పటికి మాగుతాయనుకున్నాడు.

కోపర్గావ్ చేరుకొని అక్కడినుండి షిరిడీకి పయనమయ్యాడు. బాబా తన భక్తులతో ద్వారకామాయిలో ఆశీనుడై వున్నాడు. అకస్మాత్తుగా ద్వారకామాయి మామిడి పండ్ల సువాసనతో నిండిపోయింది. మామిడి పండ్లు ఎక్కడున్నాయా అని ఆశ్చర్యపడుతూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు బాబా ఏమి చెప్పనందు వల్ల వారు వేచి చూస్తున్నారు.

**విష్ణుపంత్ బాబాకు మధురమైన మామిడి పండ్లను సమర్పించుట**

విష్ణుపంత్ షిరిడీ చేరి సామానును, మామిడి పండ్లను ఒక గదిలో పెట్టి దుమ్ముతోనే దర్శనానికి వెళ్ళాడు. స్నానం చేయలేదు.

ప్రయాణపు దుమ్ము అతనిపై ఇంకా వుంది. బాబా అతనిని స్వాగతించి "నా కోసం ఏమి తెచ్చావు" మామిడి పండ్లు ఎక్కడ" అని అడిగాడు. విష్ణుపంత్ సిగ్గుపడి "బాబా పండ్లు మాగలేదు కాబట్టి గదిలో వుంచాను" అన్నాడు వెళ్ళి తీసుకురా వాటి సువాసన తగలలేదా" అని సమాధానమిచ్చారు. విష్ణుపంత్ గదికెళ్ళి పండ్లబుట్ట తెచ్చి బాబా ముందుంచాడు. బుట్టను తెరుస్తూనే పండ్లన్ని మాగి తినటానికి సిద్ధంగా ఉన్నాయి. "

**విష్ణుపంత్ బాబాకు 15 రూపాయలు దక్షిణ ఇచ్చుట**

విష్ణుపంత్ సంతోషంగా 3 రోజులు షిరిడీలో వున్నాడు. తిరుగు ప్రయాణానికి 15 రూపాయలు ఉంచుకున్నాడు. బయలుదేరే రోజున బాబా ఫోటోగ్రాఫ్ ఒకటి కొన్నాడు. బాబా ఫోటోను తాకి దీవిస్తాడనే ఆశతో దానిని ద్వారకామాయికి తీసికెళ్ళాడు. బాబా అతణ్ణి పిలచి, "15 రూపాయలు దక్షిణ ఇమ్మని అడిగారు. విష్ణుపంత్ వెంటనే ప్యాకెట్ నుండి 15 రూపాయలు తీసి బాబాకు దక్షిణాగా ఇచ్చాడు. బాబా ఫోటోను అడిగారు. విష్ణుపంత్ ఫోటోను బాబాకు అందించాడు. బాబా దాన్ని తీసుకొని ఒక్క క్షణం దాన్ని హత్తుకున్నారు.

విష్ణుపంత్ చాలా సంతోషపడ్డాడు. అయితే తిరుగు ప్రయాణానికి డబ్బులు లేవని అయోమయంలో పడ్డాడు. టాంగా మాట్లాడుకునే దానికి డబ్బులు లేనందున కోపర్గామ్ వరకు నడచుకుంటూ వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. అరమైలు నడిచాడో లేదో ఒక టాంగా వచ్చి అతని ముందు ఆగింది. డ్రైవర్ "ఏమి చేస్తున్నావ్. ఈ ఎండకు నడచుకుంటూ పోతున్నావా నీవు గ్రామస్థునివిలా లేవే" అని

అడిగాడు. దానికి విష్ణుపంత్ "నేను తలాతిని ప్రక్క గ్రామానికి వెళ్తున్నాను" అని సమాధానమిచ్చాడు తన దగ్గర డబ్బులేదని చెప్పలేదు. అపుడు డ్రైవర్" రమ్ము. వచ్చి సీట్లో కూర్చో" అన్నాడు. నిన్ను కోపర్గావ్ కు తీసికెళ్తాను" అని అన్నాడు. స్టేషన్ వద్ద టాంగా దిగి సామాను తీసుకొన్నాడు ధన్యవాదాలు తెలుపుదామని చూసేసరికి డ్రైవర్, టాంగా మాయమయ్యాయి.

స్టేషన్లోకి వెళ్ళి ఎవరైనా తెలిసినవారు కనిపిస్తారేమోననే ఆశతో కలియజూశాడు. కాని ఎవరూ కనబడలేదు. చివరకు ట్రైన్ వచ్చేసింది. టికెట్ లేకుండా ప్రయాణించటానికి నిశ్చయించుకున్నాడు, ఫలితం ఏమైనా కాని, ప్రక్క స్టేషన్లో టికెట్ కలెక్టర్ కంపార్ట్ మెంట్ లోకి ప్రవేశించాడు. ఇతన్ని చూసి "నమస్కార్ పితలే సాహెబ్" అన్నాడు. విష్ణుపంత్ అతన్ని గుర్తు పట్టలేదు. తనను గుర్తు పట్టాడు కాబట్టి టికెట్ అడుగుతాడని అనుకున్నాడు. చాలా కలవరపడ్డాడు. అయితే ఏమీ జరగలేదు. ఏ సమస్య లేకుండా బొంబాయి చేరుకున్నాడు.

మరుసటి రోజు ఒక పెద్ద కారు తన గుమ్మం వద్దకు వచ్చి నిలబడింది. ఒక పెద్ద మనిషి లోనికి వచ్చి "మీరు తలాతి విష్ణుపంత్ పితలేనా"? అని విచారించాడు. అతనికి దిక్కు తోచలేదు. "తలాతివేనా అని ఎందుకు డుగుతున్నాడు. ఏదో ఇబ్బంది వచ్చింది" అని భావించాడు. ఆ పెద్ద మనిషి "నా పేరు టాటా. సహారాలో భూమిని కొన్నాను. నా వద్ద చాలామంది ఉద్యోగస్థులున్నారు. అయితే వారు మరాఠీ నుండి ఇంగ్లీషులోకి, ఇంగ్లీషు నుండి మరాఠీలోకి తర్జుమా చేయలేరు. నీవు ద్విభాషా ప్రవీణుడవని విన్నాను అని చెప్పాడు. ఆ మాటలకు నివ్వెరపడి ఔనని తలూపాడు. ఆ పెద్దమనిషి

"తలాతిగా పని చేస్తే నెలకు 35 రూ.లు సంపాదిస్తావు. నా దగ్గర పని చేస్తే నెలకు 150 రూపాయాలు ఇస్తాను..." అన్నాడు.

అపుడు విష్మపంత్ " మీకు తర్జుమా చేసిస్తాను అయితే మీతో పని చేసేందుకు నాకు రెండు రోజుల సమయమివ్వు" అన్నాడు "సరే" అని ఆ పెద్దమనిషి వెళ్ళిపోయాడు.

విష్ణుపంత్ ఇబ్బందిలో పడ్డాడు పెన్షన్ తో కూడుకున్న ప్రభుత్వ ఉద్యోగం వదిలేసి ఇతని దగ్గర పని చేస్తే మాట నిలబెట్టుకుంటాడా అతడి పని అయిపోయిన తర్వాత నన్ను తొలగిస్తే ఏలా" అనుకున్నాడు. నిద్రలేని రాత్రి గడిపాడు. బాబ 15 రూపాయలు తీసుకుని పదింతలు తిరిగి ఇస్తున్నాడా అనే ఆలోచన కలిగింది. రెండు రోజుల తర్వాత, టాటా గారి కార్యదర్శి ఉత్తర్వులు తెస్తూ, వచ్చే లాభాల గురించి వివరంగా తెలియపరిచాడు. బాబా ఫోటోగ్రాఫ్ ని హత్తుకున్ని ఫోటోకు నమస్కరించి, చేయవలసిన చోట సంతకం చేశాడు.

## బాబా 15 రూ. దక్షిణగా తీసికొనిపదింతలు ఇచ్చాడు.

*ప్రస్తావన : వారి వంశస్థులు మనుమడైన మనోహర్ పితలేచెప్పిన వివరణ*

**అతని వారసులుః**

అమోల్, శ్రద్ధాపితలే, ఇరువురు డాక్టర్లు, ముంబాయిలో ప్రాక్టీసు చేస్తున్నారు. తీరిక సమయములో సమాజ సేవలో గడుపుతున్నారు.

ముంబయి నుండి షిరిడీకి పల్లకి వెంట నడచి వచ్చే వేలది భక్తులకు చికిత్స చేయుటమే, వారి విలువైన సేవ. ఈ సేవ శ్రీ రామనవమికి ముందు ఒనరించేవారు.

భక్తులకు ఇటువంటి ప్రథమ చికిత్స వొనరించే ధోరణి కొద్ది సంవత్సరాల క్రితమే ఆరంభమైంది.

*లీలీ 34*

## నాస్తికుడైన కేశవ్ ఆర్.ప్రధాన్

బాబా లీలలు మన అవగాహనకు అందనివి. బాబా దయ మనపై వర్షించిందంటే అసాధ్యం సుసాధ్యమవుతుంది. రహతా, నిగోజ్, రుయీాకి వెళ్ళేటప్పుడు తప్ప సశీరీరంగా షిరిడిని వదలి వెళ్ళరు. ఈ లీలలో యుర్క్మాల్ గ్రామానికి వెళ్ళేవాడు. ఈ గ్రామము భివపురి రోడ్డు దగ్గరుంది.

కేశవ్ ఆర్ ప్రధాన్ పక్కా నాస్తికుడు. అయితే అతని మిత్రుడు బాబాకు పరమ భక్తుడు. ప్రధాన్ ముంబయిలో ఒక పార్శీ పెద్ద మనిషి నడిపే బిల్లు కలెక్షన్ ఏజన్సీలో పనిచేసేవాడు. అతడు ఉద్యోగ రీత్యా బిల్ కలెక్షన్ కోసం మన్మాడ్, నాసిక్, కోపర్గావ్‌కు వెళ్ళవలసి వచ్చేది. అతని మిత్రుడు తరచుగా షిరిడీ వెళ్ళేవాడు. ప్రధాన్ మిత్రుడు ప్రధాన్ ని తన వెంట షిరిడీకి రమ్మనేవాడు. అలా వీలు కాకున్న తన అధికారిక పర్యటనలోనైనా షిరిడీకి రమ్మని ప్రోద్బలం చేసేవాడు

అయితే ప్రధాన్ అతని అభ్యర్థనలను పెడ చెవిన పెట్టేవాడు.

ప్రధాన్ న్ను ఊరించి, బలవంతం చేసిన తర్వాత చివరకు మిత్రుని అతని వెంట వెళ్ళటానికి ఒప్పుకున్నాడు. ప్రయాణానికి ముందే అతని మిత్రునితో "నేను మసీదులోకి అడుగుపెట్టను" అన్నాడు మిత్రుడు సరేననటంతో ప్రధాన్ అతని వెంట షిరిడీకి పయనమయ్యాడు.

**ప్రధాన్ ద్వారకామాయిలో హారతికి హజరగుట**

షిరిడీ చేరిన వెంటనే ఒక గది బాడుగకు తీసుకొని అక్కడ వున్నారు. వెంటనే మధ్యాహ్న హారతి వేళ అయింది. అతని మిత్రుడు ద్వారకామాయికి వెళ్ళాడు. ప్రధాన్ ని గదిలోనే వుంచాడు మధ్యాహ్నం 12 గంటలకు ఆరతి మొదలయింది. ఘంటా నాదం సర్వత్రా వ్యాపించింది. వాతావరణంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఘంటా నాదం ప్రధాన్ గది వరకు వినపడింది. అతనిలో అలజడి మొదలయింది. వెంటనే దివ్య స్మృతిలోకి వెళ్ళిపోయాడు. ఆ తరువాత లేచి నిలబడి నాదానికి అనుగుణంగా చిందులు వేయసాగాడు. ఏమిటో అని అర్థం చేసుకునే లోపల, ఆ దిశగా నడవటం ఆరంభించాడు. ద్వారకామాయిలో ప్రవేశించి భక్తుల మధ్య నిలబడ్డాడు.

హరతి అయిపోయిన తర్వాత భక్తులందరు ఒకరొకరే బాబా దర్శనానికి వెళుతున్నారు. ప్రధాన్ ఒక మూల కూర్చొని గాఢమైన ఏకాగ్రతతో బాబాను చూడటం ఆరంభించాడు. ఎంత ప్రయత్నించినప్పటికి బాబా దివ్య స్వరూపము నుండి తన దృష్టని

మరల్చ లేకపోయాడు. అక్కడే కూర్చొని మంత్ర ముగ్ధుడై బాబాను తిలకించసాగాడు.

**ప్రధాన్ బాబాకు దక్షిణ సమర్పించుట**

ద్వారకామాయి ఖాళీ అయిపోయిన వెంటనే బాబా చేతితో ఊపి, రమ్మని సైగ చేశారు. మైకంలోనే బాబా దగ్గరికెళ్ళి కూర్చున్నాడు. నవ్వుతూ చేతిని చాచి దక్షిణ అడిగారు బాబా. ప్రధాన్ తన ప్యాకెట్లోకి చేయి పెట్టి ఏజన్సీకి సేకరించిన మొత్తం సొమ్ము రూ.2,500లు దక్షిణగా సమర్పించారు. అదే మైకంలోనే గదికి తిరిగొచ్చాడు. మామూలు స్థితికి వచ్చేటప్పటికి తాను చేసిన దానికి దిగాలు పడ్డాడు. యజమానికి చెల్లించే డబ్బు అటుండనీ, ఇంటికి వెళ్ళేందుకు కూడా డబ్బు లేదనే ఆలోచనలో పడ్డాడు.

అయినా టాంగాలో కోపర్ గాంవ్ కు బయలుదేరాడు. డబ్బు లేదు కాబట్టి బంగారు ఉంగరం తీసి టాంగా డ్రైవర్ కి ఇచ్చాడు. ఆ ఉంగరాన్ని అమ్మమని డ్రైవర్ ను అర్థించాడు. వచ్చిన దాంట్లో బాడుగ తీసుకోమన్నాడు అనుకోకుండా ఒక పెద్ద మనిషి అచ్చట ప్రత్యక్షమయయాడు. ఆ పెద్ద మనిషి టాంగా డ్రైవరుకి ప్రధాన్ బాడుగను చెలించాడు. అంతేకాక బొంబాయికి టిక్కెట్ కొని ప్రయాణ సదుపాయాలు సౌకర్యవంతంగా చేశాడు. ప్రధాన్ నుని ట్రైన్లో కూర్చుండబెట్టి గుంపులో మాయమయ్యాడు. ఆ పెద్ద మనిషి ప్రధాన్ కు నోట మాట రాలేదు. ఆ పెద్ద మనిషి ఔదర్యానికి అచ్చెరు పొందాడు.

**బాబాకు ఇచ్చిన దక్షిణ రెండింతలుగా మార్చిన లీల**

ప్రధాన్ ఇల్లు చేరుకున్నాడు కాని యాజమన్యానికి డబ్బు ఎలా చెల్లించాలా అన్న బాధ అతన్ని కృంగ దీస్తోంది. అతడు ధనవంతుడు కాదు. ఎలా చెల్లించాలి? యజమానికి ఏ వివరణ ఇవ్వాలి అనే దిగులుతో జబ్బు పడ్డాడు. జబ్బుతో రాలేక పోతున్నానని యజమానికి కబురు పంపాడు. యజమాని అతని సెలవును మంజూరు చేశాడు. పూర్తిగా కోలుకున్న తర్వాతన రమ్మని చెప్పాడు. తనకు కావల్సిన సొమ్ము కంటె రెండింతలు వచ్చిందని సొమ్మును గురించి విచారించవద్దని కూడా చెప్పాడు. ఇది విని నిర్ఘాంతపోయాడు. పెద్ద మనిషి తనకు సహాయం చేయటం, చెల్లించాల్సిన సొమ్ము వసూలు చేసి ఇవ్వటం బాబా లీలలని ప్రధాన్‌కి అర్థమయ్యింది. అప్పటి నుండి నాస్తికుడైన ప్రధాన్ బాబాకు పరమ భక్తుడయ్యాడు.

**భీవ్ పురికి బాబా వెళ్ళుట**

పైన జరిగిన సంఘటన ప్రధాన్ పై ప్రభావం చూపించింది. అప్పటి నుండి తరచుగా షిరిడీ సందర్శించేవాడు. దర్శనం అయిన తర్వాత యుక్రూల్ (భీవ్ పురి) కి రమ్మని, బాబను అర్థించే వాడు ప్రతిదర్శనంలోను అర్థించేవాడు.

1916లో బాబాను సందర్శించి తన ఇంటికి రమ్మనమని అర్థించాడు. బాబా తన ప్రతిమను ప్రధాన్ కిచ్చి "భీవ్ పురికి తిరిగి వెళ్ళు, అచట గుడి కట్టించు, అందులో ఈ ప్రతిమను పెట్టి పూజ సేవలన్ని ప్రారంభించు. మరీ ఇచటకు రావలసిన పని లేదు అదే నీ

షిర్డీ" అని అన్నారు.

బాబా ప్రతిమను భీవ్ పురికి తెచ్చాడే కాని బాబా ఆజ్ఞను పాటించలేదు. ప్రధాన్ షిరిడీని సందర్శించినపుడు బాబా అడిగారు. నేను నీ ఇంటికి వచ్చినపుడు నీవెందుకు ఇక్కడికి వచ్చావు భీవ్‌పురినే నీ షిర్డీ". ఆ మాట విన్న ప్రధాన్ కొద్ది రోజులకే గుడి కట్టి, ప్రతిమను ప్రతిష్ఠించి పూజః పునస్కారాలు చేయటం ఆరంభించాడు.

"తన ఇంటికి ఆనుకొని గుడి కట్టాడు. ఆ గుడి నిర్మలంగా, అందంగా వుంది గుడి చుట్టూ పచ్చదనం వుంది. గుడి ముందు, ఎడమ వైపు రావి చెట్టు దాని ప్రక్కన మర్రి చెట్టు వుంది.

ఒక అర్ధరాత్రి గుడి తలుపులు తెరచుకున్నట్లు విన్నాడు. ఎవరా అని తను, తన కుటుంబ సభ్యులు వెళ్ళి చూశారు చూసి నిశ్చేష్ఠులయ్యారు. బాబాలోనికి ప్రవేశించటం తలుపులు మూసుకోవటం చూశారు ఉదయం 3 గం.లకు తలుపులు మళ్ళీ తెరుచుకున్నాయి. బాబా వెళ్ళిపోయారు. ఈ సంఘటనను ప్రధాన్ తన మిత్రులకు, బంధువులకు చెప్పాడు వారు కూడా వచ్చి చూశారు ఆశ్చర్యపోయారు.

ప్రధాన్ 1939లో మరణించాడు. మరణించే ముందు గుడి బాధ్యతను తన కుమారులకు, అల్లునికి అప్పగించాడు. ఆ గుడి చాలా ప్రసిద్ధి చెందింది. భక్తులు విరివిగా వస్తున్నందున గుడి విస్తరించాలని ప్రణాళికను రూపొందించారు. డబ్బులు లేనందు వల్ల ఆ ప్రణాళిక ఆగిపోయింది. పరిష్కారం కోసం నారాయణ పండిట్ అనే భక్తుడు సచ్చరిత్ర పారాయణ ప్రారంభించాడు. పారాయణ నాల్గవ రోజున

బాబా కలలో కనపడి "ధుని ఎక్కడ? ధుని లేకుండా ఇది షిరిడీ ఎలా అవుతుంది" అని చెప్పారు. బాబా ఆజ్ఞ అయిన వెంటనే పరిష్కారం కూడా దొరికింది. దేవ్ బాబా ధునిని వెలిగించాడు. ఆ ధుని ఖర్చంతా కుమార్ సేన్ సామ్రాట్ భరించాడు.

ఈ యొక్క దేవాలయము తప్పకుండా దర్శించవలసినదే.

*లీలీ 35*

## దేవ్ బాబా లియాస్ అనంత్ ప్రభు వాల్వాల్కర్

"నా కుమారుల్లో ఒకరు ఆమెకు పుట్టబోతున్నారు. కాన్పుకు ఏ సమస్య ఉండదు" అని అన్నారు బాబా. ఇది దబోల్కర్ కు ఇచ్చిన వాగ్దానము. అతడు షిరిడీని సందర్శించినపుడు, అతని కుమార్తె గర్భం వల్ల వింతగా ప్రవర్తిస్తుంటే బాబా సహాయం కోసం దబోల్కర్ అక్కడి కెళ్ళాడు. అందువల్ల 1918 ఏప్రిల్ 13వ తారీఖున బాబా ఆశీస్సులతో దేవ్ బాబా పుట్టాడు.

అతని జీవిత చరిత్ర గురించి బాబా "ఋణానుబంధం" గ్రంథంలో ఇవ్వబడింది దేవ్ బాబా యుక్త వయస్సు నుండే తన దివ్యత్వాన్ని ప్రదరిస్తూ వచ్చాడు. బాబా అతనికి చాలా సిద్ధులను ప్రసాదించారు. వాటిని చాలా వివేకంతో ప్రదర్శించేవాడు. ప్రజల జీవితాల్ల జరగబోయే సంఘటనలను ఊహించటంలో మంచి దిట్ట అతడు. ప్రజలు ఎదుర్కోబోయే ఆపదలను నివారించటంలో, అతడు ముఖ్య కారకుడు అయ్యాడు. అంతేకాకుండా అతడు దయామయుడు. అవిటి వారికి, రోగస్థులకు సహాయం చేసేందుకు ఇష్టపడే వాడు.

అతని ఒకానొక తత్త్వము ఇతరుల జబ్బులను తను స్వీకరించటం. ఎప్పుడు ఈ పని చేసినా బాగా జబ్బు పడేవాడు. గర్భవతులకు ప్రసవ సమయంలో ఇబ్బందులొస్తే ఎంతో ఉపశమనం కలిగించేవాడు. ఆ సమయంలో దేవ్ బాబా శరీరం గర్భవతి శరీరం వలె కనిపించేది. ఇతరుల జబ్బులను గైకొనటం వల్ల అతని పాదాలు ఉబ్బి, వాచి భరించరాని బాధను అనుభవించేవాడు.

ఒకవైపు అతడు గంటల తరబడి ప్రసవ వేదన అనుభవిస్తే సంబంధిత గర్భవతికి సుఖ ప్రసవమయ్యేది. ఆమె ప్రసవం తర్వాత కూడా దేవ్ బాబా ఒకటి రెండు రోజుల విశ్రాంతి తీసుకునేవాడు.

*ప్రస్తావన : శంకరి రజ్జన్ ఆప్టే, బొంబాయి వారు*
*దేవ్ బాబా బాబాచాయ చాయేత్ పేరుతో రాసిన గ్రంథము*

*లీల 36*

## దత్తాత్రేయ దేశ్‌పాండే నిమోంన్కర్

దత్తాత్రేయ దేశ్ పాండే నిమోంన్కర్ నిమోన్ గామ్ అనే గ్రామం నుండి వచ్చిన వాడు. అతని పూర్వీకులు ఇదే గ్రామం నుండి వచ్చిన వారు. వారిని "నిమోంకార్లు" అని పిలిచేవారు. వారు "దేశ్ పాండే" కులానికి చెందినవారు. నిమోన్ గామ్ గ్రామం షిరిడీకి 20 కి.మీ. దూరంలో వుంది. అతని తాత నానా సాహెబ్ నిమోంన్కర్ దేశ్ పాండే

మాధవరావుకు పిన తండ్రి (శ్యామా). శ్యామా తని పూర్వీకులు కూడా నిమోన్ గామ్ గ్రామమం నుండి వచ్చిన వారే. శ్యామా 2 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు వారు షిరిడీకి వచ్చారు. బల్వంతరావ్ (శ్యామా తండ్రి) నానా సాహెబ్ ను బాబా దర్శనానికి తీసుకొచ్చాడు. ఆ తరువాత నానా అక్కడే వుండిపోయాడు. షిరిడీయే తన నివాసమైంది.

నానా సాహెబ్ మేనల్లుడు దత్తాత్రేయ 1917 డిశంబర్లో జన్మించాడు. ఆ నెలలో పూనాలో ప్లేగు విలయ తాండవం చేస్తోంది. అందువల్ల సోమనాథ్ (నానా సాహెబ్ కుమారుడు) తన 2 సంవత్సరాల కుమారుడైన గోపాల్ రావ్ తో నిమోన్ గావ్ గ్రామానికి వెళ్ళటానికి నిశ్చయించుకున్నాడు. దారిలో బాబా దర్శనం కోసం షిరిడీలో ఆగారు. దర్శనం అయిన తర్వాత వెళ్ళేటప్పుడు బాబా "బిడ్డను కాపాడుకో" అని ఊదీనిచ్చారు. తన కుమారుడు గోపాల్ రావ్ ను సోమ్ నాథ్ దీవించారు కాబట్టి, వానికి ఊదీ ఇచ్చారు.

వారు నిమోన్గావ్ గ్రామాన్ని చేరుకున్నారు. దత్తాత్రేయ మరణ గుమ్మం వద్ద వున్నట్లు గమనించారు. దత్తాత్రేయ 12 సం.రాల పిల్లవాడు. నీలంగా శీతలంగాను వున్నాడు. శ్వాసకోసం ఆరాటపడుతున్నాడు. దత్తాత్రేయను రక్షించేందుకే బాబా ఊదీ ఇచ్చాడని అతనికి అర్థమైంది. ఊదీ కోసం వెతికాడు. కాని కనపడలేదు. ప్రయాణంలో పొగొట్టుకున్నాడు. సోమనాథ్ ఆ పిల్లవాణ్ణి తీసుకుని, రక్షించమని బాబాను వేడుకున్నాడు. బాబా ఆ బాబును రక్షించాడు. 15 నిమిషాలలో జ్వరం తగ్గి మామూలు స్థితికి వచ్చాడు. శ్వాస ఆడటం మొదలయింది. పరిస్థితి మెరుగుపడింది. అందువల్ల ఆ పిల్లవాడికి "దత్త" అని పేరు పెట్టారు.

దత్తాత్రేయ తెలివైన వాడు. మరాఠీ మాధ్యమంలో 7వ తరగతి వరకు చదువుకున్నాడు. గ్రామములో అన్ని కార్యక్రమాలలో పాల్గొనేవాడు. ఎన్నికలలో పాల్గోనడానికి పౌర బాధ్యతగా ఓటు కూడా వేశాడు. ఎన్నో ఎకరాల భూమిని స్వంతం చేసుకొని వ్యవసాయంతో జీవించేవాడు.

**తన విస్తృతమైన కుటుంబంతో నిమోన్ గావ్ గ్రామంలో నివసిస్తున్నాడు.**

*ప్రస్తావన : దత్తత్రేయ స్వతహాగా వివరించినది.*

*లీల 37*

# బాబా పటం, పాదుకలను బొట్టు భయ్యా పారూల్కర్ స్వీకరించుట

బొట్టు భయ్యా బాబాకు పరమభక్తుడు. అతనంటే బాబాకు చాలా ఇష్టం. రాధాకృష్ణ రావ్ అనే ఒక కళాకారుడు (బొంబాయి) 7-6-1914లో బాబా పటాన్ని గీశాడు. శోభాయమానమైన బాబా రూపమంటే అతనికి పిచ్చి ప్రేమ. దీక్షిత్, కాకా మహాజని అది చూసిన ప్రతి భక్తుడు చాలా ఇష్టపడ్డారు. బాబాను చూస్తూనే కోపంగా వుంటాడని భక్తులందరికి తెలుసు. అందువల్ల ఆ పటాన్ని ద్వారకామాయిలో వుంచి తెల్లటి బట్ట కప్పారు.

బాబా హుషారుగా వుండేటప్పుడు ఆ ఫోటోను చూపిస్తామనుకున్నారు. మధ్యహ్నా హారతి ప్రశాంతంగా జరిగింది.

బాబా ఏ విషయంలోను కోపంగా లేరు. హారతి తర్వాత బాబా నవ్వుతూ వున్నారు. అపుడు శ్యామా బాబాతో, "దేవా ఒక కళాకారుడు నీ చిత్రపటాన్ని గీశాడు. నీకు చూపించాలనుకున్నాం అన్నాడు శ్యామా మాట ముగించక ముందే బాబా "ఫోటో ఎక్కడ నా ముందుకు తీసుకురండి నా పటాన్ని ఎందుకు గీశాడు వెంటనే తీసుకురండి" అని గర్జించారు.

భక్తులు ఆ ఫోటోను తెచ్చి బాబా ముందుంచారు. బాబా కళ్ళు త్రిప్పి సటకా (Baton) తీసుకొని దానిని కొట్టబోయారు. అయితే వెంటనే నెమ్మదించారు. శ్యామా బాబాతో "బాబా" ఫోటోను ఏమి చేస్తున్నావు అని అడిగారు. భక్తులందరు నిశ్చేష్ఠులై కాచుకొని వున్నారు. బాబా నాలుగు దిక్కులు చూసి, భక్తులందరిని చూసి తన ప్రక్కనే వున్న బొట్టు భయ్యాతో మృదువుగా "ఈ ఫోటోను నీవెంట తీసికెళ్ళు, పట్టిందల్లా బంగారమవుతుంది" అన్నారు. అ పటం 2 ½ x 3 ½ అంగుళాల కొలతలు గలది. బొట్టు భయ్యా దానిని ఇంటికి తీసికెళ్ళి పూజింపనారంభించాడు.

**బాబా బొట్టు భయ్యాకు పాదుకలనిచ్చుట**

ఒకానొక సందర్భంలో పూనా భక్తుడు బాబాకు పాదుకలను సమర్పించాడు. ఆ రోజు బాబా పాదుకలను ధరించి లెండీబాగ్ కు వెళ్ళారు. ఇలా పాదుకలతో వెళ్ళటం అసాధారణమైన విషయం. లెండీ బాగ్ నుండి తిరిగి వచ్చి పాదుకలను తీసి, పాదాలను శుభ్రం చేసికొని పవిత్రమైన ద్వారకామాయిలోకి వెళ్ళారు. అపుడు బొట్టు భయ్యాకు పాదుకలనిచ్చారు.

ఆ చిత్రపటం, పాదుకలు ఇంకా వీరి వంశస్థుల వద్ద వున్నవి. హార్దాలోని తమ గృహములో ఆ పటాన్ని, పాదుకలను ప్రతిరోజు పూజిస్తున్నారు.

*లీల 38*

## లాకెట్

తాత్యా సాహెబ్ నూల్కర్ 1911లో షిరిడీలో సమాధి చెందాడు. ఆ సమయంలో అతని వయస్సు 48 సంవత్సరాలు. అతని తల్లి జానకీబాయి ఒక లాకెట్ చేయించింది. అందు ఒకవైపు బాబా ప్రతిమ మరొకవైపు తాత్యా ప్రతిమ వుంది. ఆమె దానిని పోస్టు ద్వారా షిరిడీకి పంపింది. శ్యామా సంరక్షణలో వుంచింది. బాబా దానిని తాకి దీవిస్తాడని ఆమె ఉద్దేశ్యం. పార్సిలు ద్వారకామాయికి చేరింది. శ్యామా దానిని స్వీకరించాడు. దాంట్లో ఒక ఉత్తరం కూడా వుంది. అది మరాఠీలో వుంది. పార్శల్ అందుకున్న తర్వాత శ్యామా ఆ తల్లికి బదులుత్తరం వ్రాశాడు. ఆ ఉత్తర సారాంశం ఇది.

**షిరిడి 20-12-1912**

**హృదయ పూర్వక నమస్సుమాంజలులు**

నిన్నటి రోజు అనగా గురువారం 19వ తారీఖున మీరు పంపిన లాకెట్ పార్సిలుని సాయి మహారాజుకి పోస్ట్‌మాన్ అందజేశాడు. సాయి మహారాజ్ దానిని తీసికొని, ఆ పెట్టెను తన ముఖం చుట్టూ త్రిప్పి ముద్దు పెట్టుకున్నాడు. అపుడు బాబా నాతో "ఇందులో ఇద్దరు

వ్యక్తులున్నారు" అని చెప్పి ఆ పార్సిలునాకందించారు. పార్సిల్ తెరుస్తూనే అందులో బాబా ఫోటో, తాత్యా ఫోటో, ఉత్తరం ఉన్నాయి. ఉత్తరం చదివి వినిపించి లాకెట్ ను బాబాకు అందజేశాను. ఆ లాకెట్ ను చేతికి 15, 20 నిమిషాలు కట్టుకొని హారతికి వచ్చిన ప్రతి భక్తునికి చూపించారు. అపుడు బాబా ఈ వ్యక్తి తనతో పాటు నన్ను తీసికెళ్ళాడు" అన్నారు. బాబా ఏ మాటలన్నారు వాటిని వ్రాసి మీకు పంపుతున్నాను. భద్రపరచేందుకు లాకెట్ ను నాకిచ్చారు.

**మీకు నా శుభాభినందనములు**

**సాయిదాస్**

**మాధవ రావ్ దేశ్ పాండే**

తాత్యా సాహెబ్ పై బాబాకున్న ప్రేమను, గౌరవాన్ని ఈ సంఘటన తెలియజేస్తుంది. బాబా తాత్యాను తనతో సమానునిగా భావించాడు. అతని ఆధ్యాత్మికాభివృద్ధిని అంగీకరించారు. తాత్యాసాహెబ్ తనలో లీనమయ్యాడని కూడా తెలియజేశారు.

బాబా తాత్యాకు ఎన్నో వస్తువులనిచ్చారు. నాణెలను తన కఫ్నీని కూడా ఇచ్చారు. ఇవి ప్రాపంచికమైనవి. ఇవి ఆధ్యాత్మికంగా అతనికి సద్గతిని ప్రసాదించాయి.

*ప్రస్తావన : తాత్యా సాహెబ్ నూల్కర్ మనుమడు రఘునాధ్ వి. నూల్కర్ ఈ ఉత్తరాన్ని, ఈ విషయాన్ని, లెఫ్ట్ నెంట్ కల్నల్.యమ్.బి నింబాల్కర్కి అందించారు. ఇది సాయిలీల పత్రిక మే. జూన్ 1991 లో వారు ఈ వ్యాసాన్ని ప్రచురించారు.*

## *లీల 39* సీతా దేవి రామచంద్ర తర్కడ్

ఈ భక్తురాలిని గురించి వ్రాయటం అసాధ్యమైన పని. అయినా బాబా ఆ భక్తురాలి పై కురిపించిన ప్రేమాదరణల గూర్చి చెప్పేందుకు ప్రయత్నిస్తున్నాను.

ఆ భక్తురాలి మొదట పేరు కృష్ణాబాయి కుసుమాం బర్కరీ. ఆమె ధనవంతురాలు, సంస్కారవంతురాలు మరియు విద్యా వంతురాలు. ఆమె భర్త కూడా ధనవంతుడే. అతడు జౌళి పరిశ్రమలో నిపుణుడు. ఖటావ్ మిల్లు కార్యదర్శి. రామచంద్ర తర్కడ్, ఆమె వివాహమైన తర్వాత జీవితంలోని సకల సౌఖ్యాలు ఆమెకు లభించాయి. ఇవేవీ ఆమెకు సంతోషాన్నివ్వలేదు. ఆమెకు తీవ్రమైన మైగ్రేన్ వుండేది. ఆమె కుటుంబపు రెండు వైపులా డాక్టర్లుండేవారు. అందరు చికిత్స చేశారు. అయితే ఏ మాత్రం నివారణ కాలేదు. వెంటనే అన్ని రకాల తల నొప్పులు ఆరంభమయ్యాయి. తలనొప్పి తీవ్రతరమయింది.

**సీతాదేవి పీర్ మౌలానా సాహెబ్ ను దర్శించుట**

ఆమె ముఖం పై నిరంతరం బాధ వున్నట్లు కనపించేది. ఆమె పనిమనిషి పీర్ మౌలానా సాహెబ్‌ని సంప్రదించమని సలహా ఇచ్చింది. అతను ఎందరి బాధలనో నివారించాడు. ఆ సమయంలో తన తలనొప్పి నివారణకు ఆమెకు ఏదైనా చేయాలనిపించింది.

సీతాదేవికి ఆమె కుమారుడైన జ్యోతేంద్ర పై నమ్మకం ఎక్కువ. అతనికి ధైర్యమెక్కువ. ఒక ప్రణాళికను రూపొందించారు. పీర్

మౌలానా సాహెబుకు బంద్రా మసీదు దగ్గర ఒక దర్గా వుండేది. ఆ రోజులలో ఒక హిందూ స్త్రీ. ముస్లిమ్ పీర్ కు వెళ్ళటం అసాధ్యమైన పని. అందుకే విస్తృత ప్రణాళికను రూపొందించారు. జ్యోతేంద్ర తన తల్లికి ఒక బురఖా తెచ్చి ధరింపజేసి కారులో దర్గాకు తీసికెళ్ళాడు.

**ఋణాను బంధాలు విచ్చుకోవడం ప్రారంభమయ్యాయి.**

పీర్ ఆమెకు ఏ విధంగాను సహాయం చేయలేకపోయాడు. "నేను నీకు సహాయం చేయలేను. కాని షిరిడీలో మా సోదరుడు సాయిబాబ సహాయం చేయగలడు. అతని వద్దకు వెళ్లండి" అన్నాడు. అలా ఋణాను బంధాలు విచ్చుకోవడం ఆరంభమయ్యాయి. మరల జ్యోతేంద్ర తన తల్లిని ఆదుకున్నాడు. అక్కడ వున్న ఇరానీయుల రెస్టారెంట్లో షిరిడీని గురించి వాకబు చేశాడు. తనకు కావలసిన సమాచారాన్నంతా రాబట్టాడు. ఇక మిగిలిందల్లా షిరిడీకి పయనమవటమే. ఇది కష్టమైన పని ఎందుకంటె అతని తండ్రి ప్రధాన సమాజవాది (విగ్రహారాధన పై విశ్వాసం లేనివాడు)

సాధువులు, బాబాల దగ్గరికి పోవడమేమిటి. చివరకు తండ్రి అనుమతించాడు. అయితే జ్యోతేంద్రకు "షిరిడీ ఎక్కడవుంది. పోతే ఎక్కడ వుండాలి" అన్న ప్రశ్నలు తలెత్తాయి. ఏమయి తేనేమి సాధ్యమైనంత సమాచారాన్ని రాబట్టాడు.

ఒక శుక్రవారం సాయంకాలం జీవితమే మారిపోయే ప్రయాణం ఆరంభమయింది. శనివారం ఉదయానికల్లా షిరిడీ చేరుకున్నారు. స్నానం చేసి సీతాదేవి, జ్యోతేంద్ర ద్వారకామాయికెళ్ళారు. బాబా ధుని

వైపు ముఖం పెట్టి తన స్థానంలో ఆశీనుడై వున్నాడు.

శ్రీమతి తార్కాడ్ శిరసును వంచి బాబా పాదాలను స్పృశించింది. ఒకరినొకరు చూసుకున్నారు. ఆమెకు కళ్ళు మూత పడ్డాయి. బాబా చూపు తీక్షణమైనది. ఆ చూపు ఆమె అంతరాంతరాలలోకి చొచ్చుకొని పోయింది. ఇది దృష్టి మార్గము (భగవంతుని శక్తి మార్పిడి జరిగింది)

బాబా "అమ్మా వచ్చావా నా బంద్రా సోదరుడు నిన్ను నా వద్దకు పంపాడు. నిజమేనా అమ్మా ఇక్కడకు వచ్చి కూర్చో నీకు విపరీతమైన తలనొప్పి వుంది. అవునా అని బాబా అలా మాట్లాడుతూ తన అరచేతిని ఊది వున్న ప్లేటులో పెట్టి, ఊది తీసుకొని ఆమె నొసట పై బలంగా కొట్టాడు. అదే సమయంలో ఆమె తలను గట్టిగా పట్టుకొన్నారు. *"ఆవె ఆతాపాసున్ ఆపల్యా అంతాపర్యత్ హె తుజె డొకె కధీచ్ దుఖణార్ నాహి ధ్యాచీ పీడ్ ఆతా సంపలీ"* అలా చేస్తూ అన్నారు. "ఆయీ జీవితాంతం నీ తల నొప్పి నిన్ను బాధించద. నీ బాధ అంతమై పోయింది. అంతవరకు ఆమ్మ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. తలనొప్పి ఆమెను వదలి వెళ్ళింది. బాధ, ఆందోళన ఆమె ముఖము నుంచి కనుమరుగయ్యాయి. దాని స్థానే ఆనందచాయలు ద్యోతకమయ్యాయి.

ఇక్కడ రెండు సంఘటనలు జరిగాయి. మొదటిది దృష్టి మార్గము ద్వారా ఆమెను తీవ్రంగా చూసి తన దృష్టిని ఆమెలో ప్రవేశింపజేశారు. రెండవది శక్తి మార్గము. ఆమె నొసలును విభూతితో కొట్టటం. తలను పట్టుకొని నొక్కడం, నొప్పిని తల నుండి తరిమేయటం. ఇది శక్తి మార్గం. అపుడు సీతాదేవి, జ్యోతేందర్‌ను చూసి బాబా పాదాలను

స్పృశించమని అడిగింది.

సీతాదేవి అంటే బాబాకు ఎంతో ఇష్టం, ఎంతో గౌరవము ఆమె యవ్వనవతి అయినప్పటికి బాబా ఆమెను "ఆయా" అని పిలిచేవారు. ఆమె అమాయకత్వాన్ని చూశారు. ఆమె అందరి మాదిరి, కుక్కను గాని, పందిని గాని అసహ్యించుకొనేది కాదు. ఆమె ఆకలిగొన్న కుక్క, పంది లాంటి జంతువులకు ఆకలి తీర్చటమనే కథ సాయి సచ్చరిత్ర 9వ అధ్యాయంలో ఇవ్వబడింది.

ఆమెను వర్ణించటానికి మాటలు చాలవు. ఆమె తత్వాన్ని ఎవరు అర్థం చేసుకోలేరు. అనుభూతి చెంది తెలుసుకోవాల్సిందే.

**జ్యోతింద్ర ఒక ఫకీరును కలియుట**

యుక్త వయసులోనే జ్యోతింద్ర షిరిడీ వచ్చాడు. ఇతడు బాబాను దర్శించక ముందు బాబా చూపిన అద్భుత లీల ఇచ్చట ఇవ్వబడింది.

మెట్రో సినిమా హాలు దగ్గర గల ఇరానీ హోటల్లో మధ్యాహ్న భోజనం చేయటం, అతని దైనందిక చర్య. ఒకరోజు హోటల్ లో భోంచేసి సెయింట్ జేవియర్ స్కూలుకు రావటానికి రోడ్డు దాటుతుండగా ఒక ఫకీరు ధర్మం చేయమని వెంట పడ్డాడు. ఆ ఫకీరు ధవళ దుస్తులు ధరించి వున్నాడు. భిక్ష అడుగుతూ వస్తున్నాడు. వెంటనే జేబులో చేయి పెట్టి ఒక పైసా నాణెం ఇచ్చారు. ఇచ్చి వెళుతుండగా ఫకీరు అతన్ని ఆపి అన్నాడు. "ఈ పైసా 1894 సం. నాటిది నాణెం మధ్యలో రంధ్రం ఉంది. ఒక విద్యార్థి పైసా ధర్మం చేయటం పెద్ద మొత్తం కదా" అని దానికి జ్యోతేంద్ర ఏం ఫరవాలేదు.

ప్రతిరోజు తనకు పోకేట్ డబ్బు 4 అణాలు వస్తుంది అని చెప్పాడు. ఫకీరు నవ్వి. " అల్లా భల్లా కరేగా (అల్లా మంచి చేస్తాడు) అంటూ వెళ్ళిపోయాడు.

ఆ తరువాత తల్లి తలనొప్పి నివారించటానికి తన తల్లితో సహా షిరిడీ వెళ్ళాడు. తల్లి  బాబాకు నమస్కరించమని అడిగింది అపుడు బాబా "నన్ను గుర్తు పట్టలేదా అని అడిగాడు. జ్యోతేంద్ర గుర్తు పట్టలేదు అని అన్నాడు. అపుడు బాబా" అరే నా వైపు నేరుగా చూడు గుర్తు చేసుకునేందుకు ప్రయత్నించు అనగా జ్యోతేంద్ర బాబా ఒకరినొకరు చూసుకున్నారు. బాబా చూపుతో జ్యోతేంద్ర పూర్తిగా మారిపోయాడు. గుర్తు చేసుకోవటానికి ప్రయత్నిస్తుంటే బాబా తన జేబులో నుండి రాగి నాణెం తీసి చూపించగా అతనికి అప్పుడు గుర్తుకు వచ్చింది.

**మిగతాది అంత వారు చెప్పినదంత ఒక గొప్ప చరిత్ర**

*ప్రస్తావన : శ్రీసాయి తర్కడ్ స్వానుభవం*

*లీల 40*

# అతివృష్టి నుండి జ్యోతేంద్ర ప్రాణాన్ని బాబా కాపాడుట

షిరిడీలో ప్రవేశించాలంటే చిన్న సెలయేరు పై కట్టిన చిన్న వంతెను దాట వలసి వుంటుంది. ఇప్పుడు దానిని లక్ష్మీనగర్ అంటున్నారు. సంవత్సరమంతా ఆ యేరు ఎండి పోయివుంటుంది. వర్షాకాలంలో నిండి వుంటుంది. ఆ రోజుల్లో, పారిశుద్ధ్యం గాని మరుగు దొడ్ల సౌకర్యాలు గానిలేవు. గ్రామస్థులు, భక్తులు ఆ ప్రదేశాన్ని మరుగు దొడ్డిగా ఉపయోగించేవారు ఆ రోడ్డు పై రద్దీ తక్కువగా వుంటుందని ఉషోదయానికి ముందే వెళ్ళేవారు.

ఒక సందర్భంలో వర్షాకాలంలో జ్యోతేంద్ర షిరిడీలో వున్నాడు. జ్యోతేంద్ర తెల్లవారు ఝామునే సెలయేట కెళ్ళి తరువాత గదికెళ్ళి స్నానం చేసి కాకడ హారతికి హాజరయ్యే అలవాటు వుండేది. ఆ రోజు చిన్నగా చినుకులు పడుతున్నాయి. గొడుగు, టార్చిలైట్ తీసుకొని బయటికెళ్ళాడు. కొద్దిసేపటి తర్వాత ఒక వ్యక్తి గట్టిగా ఆ వైపు నుండి "నీటి వెల్లువ వస్తోంది సురక్షిత ప్రాంతానికి పరుగుపెట్టు" అని అరవటం విన్నాడు.

**బాబా నన్ను చావు నుంచి రక్షించు**

జ్యోతేంద్రకు గ్రామ్య భాష తెలిసినా, "లోంధా" అన్న మాట అర్థం కాలేదు. అయినా అతని స్వరాన్ని బట్టి అర్థం చేసుకొని సురక్షిత ప్రాంతానికి పరుగు తీశాడు. అతడు నిలబడి టార్చ్ లైటు వేసి ఏమి

జరుగుతోందో చూశాడు. చూసి భయపడ్డాడు. ఒక పెద్ద గోడలాగ నల్లటి రంగున్న నీరు అతని పై పడబోతోంది. మృత్యు దేవత అతన్ని తేరిపార జూస్తోంది. అతడు మునిగిపోవటం ఖాయం. కళ్ళు మూసుకొని జల సమాధి నుండి కాపాడమని బాబాను వేడుకున్నాడు. "బాబా నేను చనిపోతున్నాను నన్ను రక్షించు" అని అన్నాడు. కొద్ది సేపైన తర్వత తాను కొట్టుకు పోలేదు. బ్రతికే వున్నానని తెలుసుకున్నాడు. కళ్ళు తెరచి చూస్తే నీరు మాయమయింది. అతడు పొడి నేల పై నిలబడి ఉన్నాడు. ఆ వైపు, ఈ వైపు నీరు ప్రకాశిస్తు వుంది. మృతినొందిన మేకలు, పాములు, చెట్ల కొమ్మలు కొట్టుకొని పోతున్నాయి. ఇది అలా జరుగుతుంటే జ్యోతేంద్ర బాబా నామాన్ని జపిస్తూ వున్నాడు. *"బాబా మెలొ మలా వాచవా"*

బాబా దయ వల్ల తాను బయట పడ్డానని తెలుసుకున్నాడు. మనసులోనే బాబాకు ధన్యవాదాలు తెలియజేశాడు. నీరు వెనుకకు మరలుతుందనే ఆశతో వేచి వున్నాడు. ఆ తరువాత మోకాలి నీటిలో కాళ్ళీడ్చుకుంటూ నదిని దాటి గదికి చేరుకున్నాడు. గదికి చేరుకున్న వెంటనే జరిగిందంతా తన తల్లికి చెప్పాడు. అతడు చెప్పింది తల్లి అపనమ్మకంతో వినింది. కుమారుని రక్షకుడెవరో ఆమెకు తెలుసు. వెంటనే బాబా దగ్గరికెళ్ళి ధన్యవాదాలు చెప్పమని చెప్పింది. జ్యోతేంద్ర పూజా ద్రవ్యాలతో పాటు, కృతజ్ఞతా భావము నండిన హృదయంతో ద్వారకామాయికి వెళ్ళాడు. గర్భ గుడి మెట్లెక్కాడో లేదో బాబా "రే భావు ఉషోదయత్పూర్వమే సహాయం కోసం నానామన్ని ఏ కరువు పెడుతున్నావు మృత్యువంటే భయపడ్డవా" అని అన్నారు బాబా పాదాలను గట్టిగా పెన వేసుకొని "బాబా" మీరు అంతర్యామి. నా లాంటి సామాన్యునకు చావంటే భయమే. ఆ సమయంలో మీరొక్కరే

నాకు దిక్కు అని సహాయం కోసం కేక వేశాను" అన్నాడు. దానికి బాబా *"భావు ఉట, అరె వెడ్యా మే తులా శిర్డీలా జె ఒడూన్ ఆణతొ తె కాయ అరె మరణ్యాసారి ? భాఊ ఆపణ అసె సహజాసహజీ నాహి మరాయచో ఆపల్యాలా అజూన్ ఖుప కార్య కరాయచ అహే"* భావూ, లే అరె నేను షరిడీకి రప్పించానా అందువలన చనిపోతావా. నీవు చనిపోవటం లేదు నీవు చేయవలసిన పని చాలా వుంది" అని సమాధానమిచ్చారు.

*ప్రస్తావన : శ్రీ సాయి తో తర్కడ్ స్వానుభవం*

*లీలీ 41*

# బాబా చిత్ర పట రూపంలో వచ్చి తర్కడ్ గృహంలో ఉండుట

సాయి సచ్చరిత్రలోని 9వ అధ్యాయంలో రామచంద్ర తర్కడ్ అతని కుమారుడు జ్యోతేంద్ర గారి గాథ ఇవ్వబడింది. శ్రీ గంధం గుడిలో బాబా చిత్ర పటాన్ని పూజించుటకు జ్యోతేంద్ర తన తండ్రి నుండి ఎలా వాగ్దానం తీసుకున్నాడు. ఈ చర్యను ఎలా పాటించాడు. ఉదయం 5 గంటలకు మేల్కొని స్నానం చేసి, పూజ చేయటం, శ్రీ గంధాన్ని బాబా నొసలుకు పట్టించడం / దిద్దటం, అగరు వత్తులు వెలిగించి కలకండను నైవేద్యంగా పెట్టటం, దైనందిన చర్యకు విఘాతం కలుగుతుందని తల్లి వెంట షిరిడీకి వెళ్ళుటకు అయిష్టత చూపటం లాంటి సంఘటనలు ఇందు ఇవ్వటం జరిగింది.

రామచంద్ర తాను ప్రతిరోజు పూజ చేస్తానని నైవేద్యం పెడతానని పదే పదే వాగ్దానం చేశాడు. ఆ తరువాతనే భోజనం చేస్తానన్నాడు.

తండ్రి చేసిన వాగ్దానానికి సమ్మతించిన వాడై తల్లి వెంట షిరిడీకి వెళ్ళదలచాడు. అయితే ఒకరోజు తండ్రి బాబాకు నైవేద్యం పెట్టటం మర్చిపోయాడు. షిరిడీలో బాబా జ్యోతేంద్ర తల్లితో ఏం చేయాలమ్మ ఈ రోజు బంద్రాలో నేను ఇంటికెళ్ళాను. అక్కడ తినటానికి త్రాగటానికి అన్నం లేదు, గంజి లేదు. ఆకలితో తిరిగి రావలసి వచ్చింది" అన్నాడు (ఓవి 107)

**ఫోటో రూపంలో బాబా తర్కడ్ ఇంటికి ఎలా వెళ్ళారు?**

సాయి సచ్చరిత్ర 40వ అధ్యాయంలో బాబా దబోల్కర్ ఇంటికి విగ్రహ రూపంలో వెళ్ళినట్లు తర్కడ్ ఇంటికి ఫోటో రూపంలో వెళ్ళాడు. ఒకరోజు ఉదయం జ్యోతేంద్రకు, తన తండ్రికి ఒకే విధమైన కల వచ్చింది. ఇరువురు బాబా చందనపు గుడిలో కూర్చున్నట్లు కల కన్నారు. వెంటనే లేచి ఆ రూపాన్ని గీశారు. వారివురు అల్పాహారం తీసుకునే వేళలో కలిసినపుడు వారి కల గురించి చర్చించుకున్నారు. ఇరువురి కల ఒకే విధంగా వుండటంతో ఆశ్చర్యపడ్డారు. వారు గీచిన చిత్ర పటం కూడా ఒకేలా ఉంది.

సాధ్యమైనంత త్వరగా ఆ గుడిని చూడాలని నిశ్చయించుకున్నారు. వారు బయలుదేరి శ్రీ గంధపు కలపను తెచ్చారు. ఒక వడ్రంగిని పిలిపించి గుడి ఆకారాన్ని చూపించి ఆ విధంగా చెక్కమన్నారు. వడ్రంగి బంద్రాలోని వారి ఇంటి మిద్దె పై చెక్కడం ఆరంభించాడు. అది పూర్తి చేయటానికి సంవత్సరం పట్టింది. పూర్తి యిన తర్వాత 9 అడుగుల ఎత్తు, 2 అడుగుల 5 అంగుళాల వెడల్పు, వెడల్పులతో వున్న విగ్రహాన్ని నిలబెట్టారు. ఇప్పుడు

అందమైన బాబా ఫోటోగ్రాఫ్ కావాలి. బాబా ఫోటో తీసుకోవడానికి అనుమతించారని వారికి తెలుసు. మరి ఏమి చేయాలి?

తండ్రి కొడుకు ఇరువురు చోర్ బజార్లో పచార్లు చేస్తున్నారు. ఒక షాపు యజమాని తన షాపుకు రమ్మని సైగ చేశాడు. వారి వెంట వెళ్ళి వారి కోసం ఒక ప్యాకెట్ తన వద్ద వుందని చెప్పాడు. జ్యోతేంద్ర అతని తండ్రి అనుమానంగానే షాపులో ప్రవేశించారు.

అపుడు అద్భుతమైన లీల జరిగింది. ప్యాకెట్ ను గురించి షాపు యజమానిని ప్రశ్నించారు. ఆ షాపు యజమాని వారితో కొద్ది రోజుల క్రిందట సాధువుగా కనిపించే ఒక పెద్ద మనిషి నా షాపుకు వచ్చాడు అతడు" ఒక శుక్రవారం రోజు తండ్రి కొడుకు ఇరువురు ఈ మార్గంలో వస్తారు వారిని సులభంగా గుర్తు పట్టవచ్చు. తండ్రి టోపీ ధరించి వుంటాడు. కుమారుడు నల్లటి గాంధీ టోపి ధరించి వుంటాడు. " అని చెప్పారు. అతడు ఈ ప్యాకెట్ ను నాకిచ్చి సర్వీస్ ఛార్జీల క్రింద రూ.50 లు ఇచ్చాడు. ప్యాకెట్ ను దయచేసి తీసుకోండి" అన్నాడు వారు ఇంకా అనుమానంగానే ఉన్నారు. షాపు యజమానిని ఆ ప్యాకెట్ తెరవమన్నారు. తిప్పి చూసే సరికి వారికి మాటలు రాలేదు. అది రాతి పై కూర్చున్న బాబా ఫోటోగ్రాఫ్.

వారివురు షాపు యజమానికి ధన్యవాదాలు తెలియజేశారు. కష్ట పడిందానికి కొంత డబ్బు ఇవ్వబోయారు. అయితే అతడు తిరస్కరించాడు. ఆ పోటోను వారు గుడిలో పెట్టారు.

ఇంకొకసారి షిరిడీ వెళ్ళినపుడు ద్వారకామాయికెళ్ళారు. ఆ సమయంలో ఒక ప్రాంతీయ వ్యక్తి బాబా ఫోటో తీసుకునేందుకు

ప్రయత్నిస్తున్నాడు. బాబా వాడితో *"అరె పొటో పొటో కాయ కరతొస్ మఘ్యా భా ఊంచ్య గరీ జాఊన్ పహోమీ తిథే జివంత బసలెలా ఆహే"* అరె మా బువా ఇంటికెళ్ళి చూడు నేను సజీవంగా కూర్చోని వున్నాను అని అన్నారు. జ్యోతేంద్ర వెంటనే లేచి బాబా పాదాలు పట్టుకొని మనసులో నేను మరచిపోలేని వరమిమ్మని బాబాను ప్రార్థించాడు.

*ప్రస్తావన : శ్రీ సాయితో తర్కడ్ స్వానుభవం*

*లీల 42*

# మలన్ బాయికి సాయి జీవితం ప్రసాదించుట

షిరిడీ నేల పై కాలిడుతూనే నీ బాధ మటుమాయం అవుతుంది. ఈ షిరిడీ ఫకీరు దయామయుడు. అతడు వ్యాధిని, బాధను నివారించగలడు అని నారాయణ గ్రామానికి చెందిన భీమజీ పాటిల్ అన్నాడు బాబా. (సాయి సచ్చరిత్ర 13వ అధ్యాయం 72, 74 ఓవిలో ఈ గాథ వుంది). భీమాజి క్షయ వ్యాధితో బాధపడుతున్నాడు. ఎన్నో చికిత్సలు చేసినప్పటికి అవన్ని విఫలమయ్యాయి. అతడు నానా తో పాటు షిరిడీకి వచ్చాడు.

బాబా మాటను పాటించినట్లైతే ఎటువంటి వ్యాధి అయినా జబ్బైనా నయం కావల్సిందే. ఇచట ఊపిరితిత్తుల క్షయ వ్యాధిని గురించిన లీల ఒకటి గమనించవచ్చును.

మలన్ బాయి దామోదర్ రంగనాథ్ జోషి దేవిగాంకర్ యొక్క

కుమార్తె. ఆమె ఊపిరితిత్తుల క్షయ వ్యాధితో బాధపడుతుండేది. ఆ జబ్బు జ్వరంతో ఆరంభమయింది. నెలల తరబడి కొనసాగింది. చివరకు ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయి. పూర్తిగా బలహీనమయింది. కూర్చోలేదు. ప్రక్కకు తిరగలేదు. చాలా మంది వైద్యులు చికిత్స చేశారు కాని ప్రయోజనం లేక పోయింది. మందులతో విసిగిపోయింది. చివరకు ఆమె తండ్రి బాబా ఊదిని ఇవ్వటం ఆరంభించాడు. ఊదితో పాటు మందులు కూడా ఇచ్చేవాడు. షిరిడీకి తీసికెళ్ళమని నిరంతరంగా ఆమె తండ్రిని అడిగేది. ఒకరోజు ఆమె తండ్రితో "నీవు బాబా దర్శనానికి నన్ను తీసికెళ్ళకపోతే నేను ఎప్పటికి కోలుకోలేను" అంది.

ఆమె పరిస్థితి పూర్తిగా దిగజారిపోయింది. అంత దూరం తీసికెళ్ళటం సమస్యగా మారింది. చివరకు ఆమె తండ్రి ఈ విషయమై డాక్టర్ సలహ తీసుకోవాలని నిశ్చయించుకున్నాడు. డాక్టర్లందరు ఏకగ్రీవంగా" ఇది ఆమె చివరి కోరిక ఆమె అవసావ దశలో వుంది. షిరిడీకి తీసికెళ్ళండి" అన్నాడు.

ఆమె తండ్రి, బంధువులను కూడా తమతో పాటు రమ్మని కోరాడు.

**మలన్‌బాయి షిరిడీ వెళ్ళుట**

అందరూ షిరిడీ వెళ్ళి బాబా దర్శనం చేసుకున్నారు. ఆ తరువాత బాబా తిట్ల పురాణంతో కేక వేయటం ఆరంభించారు. *"తిలా దెంగడ్యావర్ టాక్ వా మడక్యాతలె పాణీ పాజున్ పడూ దె"* కొద్ది సేపటి తర్వాత బాబా "ఆమెను దుప్పటి పై పరుండబెట్టండి. మట్టి కుండలోని నీటిని

త్రాగించండి. కొద్దిసేపు అలాగే పండుకోనీయండి." అన్నారు. మలన్ బాయిని దీక్షిత్ వాడాకు తీసికెళ్ళారు. బాబాపై పూర్తిగా విశ్వాసం వున్నందున, ప్రతిదీ సంతోషంగా చేయటానికి ఒప్పుకుంది. ఒకవారం రోజులు అలా చేసింది. ఒకరోజు ఉదయం ఆమె చనిపోయింది. ఆమె తాత, ఇతర బంధువులు ఏడ్వటం ఆరంభించారు. ఒకరినొకరు ఓదార్చుకుంటున్నారు. మగవారంతా అంత్యక్రియలు ఏర్పాటుకు వెళ్ళారు. సాఠెసాహెబ్ వారిని ఓదార్చటానికి శాయశక్తులా ప్రయత్నించాడు.

భక్తులందరు కాకాడ హారతికి ద్వారకామాయిలో గుమిగూడారు. అయితే బాబా లేవలేదు. లేచేటప్పటికి తీవ్రమైన కోపంతో వున్నారు. పెక్కు సార్లు సటకాతో నేల పై కొట్టారు. అదే సమయంలో తిట్ల వర్షం కురిపించారు. అపుడు లేచి కోపంతో దీక్షిత్ వాడాకెళ్ళాడు. మలన్ బాయి వున్న గది వైపు సటకాను ఊపుతూ తిడుతున్నారు.

ఆ సమయంలో మలన్ బాయి అవయవాలు కదిలాయి. ఆవులించడం ఆరంభించింది. ఆమె ఎక్కడుండేది ధృవీకరించుకునేందుకు చుట్టూకలయ జూసింది. అపుడు ఆమె లేచి కూర్చుంది. ఆమె బంధువులు దిగ్భ్రాంతి చెందారు. అయోమయంలో పడ్డారు. ఏమి జరిగిందని ఆమెను ప్రశ్నించనారంభించారు.

**నా బాబాకు యముడు జోడి కాదు**

ఆమె ఈ లీలను గురించి చెప్పింది. "నన్ను ఒక వికారమైన నల్లటి వ్యక్తి తీసుకెళ్ళాడు. అతడు చాలా మొరటు వ్యక్తి. అతడు నన్ను పట్టి లాగి ఈడ్చుకుంటూ తీసుకెళ్తున్నాడు. సులభంగా అతని వెంట

వెళ్ళలేక పోయే దాన్ని. ఈ వ్యక్తి నుండి కాపాడమని బాబాను పిలిచితిని. అపుడు బాబా నా దగ్గరికొచ్చి ఆ నల్లటి వ్యక్తిని చావు దెబ్బకొట్టాడు. ఈ యముడు నా బాబా కు సరైన జోడీ కాదు. అందువల్ల అతడు నన్ను వదలిపెట్టాడు. నేను ఎక్కడ సౌకర్యంగా పడుకొని వున్నానో అచటికి బాబా నన్ను తీసుకువచ్చారు."

చావడి ఎలా కనపడింది, బాబా ఎచట కూర్చునే వారు, ఎచట నిద్రించేవారు అని ఆమె చెపుతూనే వుంది. విన్న ప్రతి ఒకరికి మాటలు రాలేదు. మలన్ బాయి చావడి చూడలేదు అయినా ఆమె వర్ణన అద్భుతం. ఊహించని రీతిలో జరిగిన సంఘటనతో అందరూ బాబాకు కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలిపి ఇల్లు చేరుకున్నారు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1845*

*అంకం 5. సంవత్సరం 1 (1923)*

*లీల 43*

# ఒక ముస్లిం పెద్ద మనిషి యొక్క ఋణానుబంధం

ఒక ముస్లిం పెద్ద మనిషి ఒకసారి బాబా దర్శనానికొచ్చాడు. దర్శనం తర్వాత తనకు సహాయం చేయమని బాబాను అర్థించాడు. అతడు బాబాతో "డైనమైటును, మండించి పేల్చటానికి నాకు లైసెన్సు రావటం లేదు. లోతైన బావి త్రవ్వటానికి ఈ సాధనాలు అవసరం, పరికరాలు అవసరం. కలెక్టరు గారిని ఎన్నిసార్లు వేడుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. మీరొక్కరే నన్ను కాపాడేది. కావున మిమ్ములను వేడుకుంటున్నాను. దయచేసి నాకు సహాయం చేయండి" అని అన్నాడు. అపుడు బాబా ఆ పెద్ద మనిషితో నానా రానీ నీకు లైసెన్సు ఇప్పించమని చెపుతానులే" అని చెప్పారు.

కొన్ని రోజుల తర్వాత నానా సాహెబ్ షిరిడీకి వచ్చాడు. అది తెలుసుకొని ముస్లిం పెద్ద మనిషి కూడా వచ్చాడు. అతడు బాబాతో "బాబా నానా వచ్చాడు. నా లైసెన్సు గురించి కలెక్టర్ గారితో మాట్లాడమని చెప్పండి" అని అన్నాడు. అతడు అడిగినట్లే బాబా చేశాడు. బాబా ఏమి చెప్పింది నానా విన్నాడు. నానా బాబా తో బాబా ఆ పెద్ద మనిషి లైసెన్సు కోసం రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నారు. కలెక్టరు రెండుసార్లు తిరస్కరించారు. కావున అతనికి లైసెన్సు రాదు" అని చెప్పాడు.

"లైసెన్సు ఇవ్వండర్రా, అతనికి రాదు అని చెప్పకండి" అని బాబా అనటంతో నానా "బాబా రెండుసార్లు అతని దరఖాస్తును ఇద్దరు

అధికారులు పరిశీలించి త్రోసిపుచ్చారు. అతనికి లైసెన్సు వచ్చే అవకాశమే లేదు అన్నాడు. నేను కలెక్టరు గారితో మాట్లాడితే ఏ కారణం చెప్పాలి అనటంతో బాబా నీవు ఆఫీసర్తో మాట్లాడు ఈసారి లైసెన్సు ఇస్తాడులే" అని అతనితో అన్నారు.

ఇదే విషయాన్నే బాబా చెపుతూనే వున్నారు. ఈ పెద్ద మనిషి చాలా కాలం క్రిందట ఒక పెట్టె నా దగ్గర వుంచాడు. దానిని తిరిగి ఇచ్చేయమంటున్నాడు. ఉంచుకోవలసిన అవసరం లేదు. తిరిగి ఇచ్చేయటమే మంచిది కారణం లేకుండా ఎందుకు ఉంచుకోవాలి అన్నాడు బాబా దానికి నానా, బాబా నీవు చెప్పింది నిజమే అతనికి లైసెన్సు రాదని నాకు తెలుసు. మూడవసారి కూడా రాదు" అన్నాడు. చివరకు నానా సరేలే మీరు అడుగుతున్నారు కాబట్టి ఆఫీసర్తో మట్లాడతాలే అని అన్నాడు. మరల బాబా నానాతో నీవు సిఫారసు చేస్తే అతనికి లైసెన్సు వస్తుంది" అని అన్నారు.

**ముస్లిం పెద్ద మనిషిని మరల దరఖాస్తు చేసుకోమని నానా అడగటం**

మూడవసారి దరఖాస్తు చేసుకోమని ముస్లిం పెద్ద మనిషికి నానా చెప్పాడు. విషయం విచారణకు వచ్చినపుడు తేదీ, సమయం చెప్పమని అని అన్నాడు. ఎక్కడ నిలబడి నిరిక్షించాలో కూడా చెప్పాడు. ఆ పెద్ద మనిషి వారు చెప్పనట్లే చేశాడు. ఆ రోజు సాయంకాలం విచారణ ప్రారంభమయింది. ఆ పెద్ద మనిషి చేతిలో ధరఖాస్తు పట్టుకొని ఆఫీసర్ ముందు నిలబడ్డాడు. రెండు సార్లు కాదన్న వానికి లైసెన్సు ఇవ్వవలసిన అవసరం ఏముందని ఆఫీసర్ నానాను అడిగాడు. విషయమంతా ఆఫీసరుకు నానా తెలియజేశాడు.

"ఇక్కడున్న పెద్దమనిషి లైసెన్సు ఎందుకు కావాలో చెబుతాడు" అని ఆఫీసర్ తో నానా అన్నాడు. ఆ పెద్ద మనిషినే లైసెన్సుకు కావలసిన వివరాలను తెలియజేయమన్నాడు ఆఫీసర్.

**ముస్లిం పెద్ద మనిషి అప్పు తీర్చేందుకు ఒప్పుకున్నాడు.**

పెద్దమనిషి ఆఫీసర్ తో "అయ్యా ప్రభుత్వం నుండి రూ.500 లు రుణం తీసుకొని నా పొలానికి ఉపయోగించాను. అపుడు ఫలానా తారీఖులలో వడ్డీ చెల్లింపులు చేయలేదని నోటీసు వచ్చింది. అప్పు తీర్చాలనుకున్నాను. కాని డబ్బు లేదు. బావి త్రవ్వటానికి అంతే డబ్బు కావాలి. పైరుకు నీరు పెట్టటానికి బావి కావాలి. అపుడు మంచి దిగుబడి వస్తుంది. వచ్చిన పంట డబ్బుతో ప్రభుత్వ రుణం తీరుస్తాను. అందువల్ల బావిని త్రవ్వితే రాళ్ళు పడ్డాయి. వాటిని పేల్చేందుకు లైసెన్సు కావాలి. అవి నా ప్రగతికి అడ్డుగా ఉన్నాయి. అందుకే మూడవసారి దరఖాస్తు చేసుకున్నాను అని అన్నాడు. ఆఫీసరు అతని వివరణతో తృప్తి పొందాడు. ప్రభుత్వ రుణం తీర్చేందుకే లోను కావాలంటున్నాడని లైసెన్సు మంజూరు చేయుటకు అక్కడికక్కడే తన సిబ్బందికి ఆజ్ఞలు ఇచ్చారు. లైసెన్సు సిద్దమయిన వెంటనే సంతకం చేసి ఆ పెద్ద మనిషికి అందజేశారు. అప్పటికప్పటికి ఆ పని జరిగేటప్పటికి ఆ పెద్ద మనిషి సంతోషంగా ఇంటికెళ్ళాడు.

"బాబా సహాయం కోసం అతడు ఎక్కడినుండి వచ్చాడు బాబాకు పెట్టెను ఎందుకిచ్చాడు బాబాకు ఎప్పుడిచ్చాడు పెట్టె ఎక్కడుంది. బాబా ఎక్కడ పెట్టాడు. బాబా తిరిగి ఇస్తాడు" అనే ప్రశ్నలు నానా మనసును తొలవటం ఆరంభించాయి. బాబాకు ప్రతి జీవి గురించి

తెలుసునని నానాకు తెలుసు. ఇక్కడ ఆ పెద్ద మనిషి ఆఫీసర్ ముందు ఏమి చెప్పినది తెలుసు. ఇక్కడ పెట్టె అంటే సత్కార్యము. గత జన్మలో బాబాకు సన్నిహితంగా వుండేవాడు మరియు సత్కార్యము చేశాడు. కాబట్టి దాని ఫలితము లైసెన్సు రూపములో ఈ జన్మలో అడుగుతున్నాడని నానాకు అర్థమైంది.

*ప్రస్తావన : సాయిలీల శ్రావణ శకము 1848*

*అంకం 5 సంవత్సరం (1928)*

*లీల 44*

## బాబా ఆమె ఇంటికి వచ్చి పెట్టెను ఊదితో నింపుట

ఒక పెద్దావిడ ఉండేది. ఆవిడ ఎవరికి తెలియకుండా వుండేది. తెలిస్తే గర్వం వస్తుందని ఆమె అభిప్రాయం. ఆమె తన కుటుంబంతో సోదరుని కుటుంబంతో కలిసి వుండేది. అందువలన వారిది పెద్ద కుటుంబం. ఆమెకు దాదాపు 70 సంవత్సరాలు వుండేవి. ఆమె ఆధ్యాత్మికంగా, ధార్మికంగా ఉండేది. ఆమె వివిధ పూజలు ఒనరించటం, గ్రంథ పఠనం చేయటం దైనందిన చర్యగా వుండేది. ఆమె కుటుంబ సభ్యులు అందరూ బాబా గారి భక్తులు ప్రతిరోజు ఆమె బాబాను ప్రార్థించి హారతి ఇచ్చేది.

ఒకసారి ఆమెకు జబ్బు చేసింది. పరిస్థితి చేయి దాటి పోతోంది / విషమిస్తోంది. ఆమె ఎక్కువ సమయం విశ్రాంతిలో వుంటున్నా

అప్పుడప్పుడు పచార్లు చేస్తుండేది. త్వరలోనే చనిపోతానని ఆమె అనుకుంది. బాబా ఊదీని నొసలుకు పట్టించుకోవాలని కొంత ప్రసాదంగా తీసుకోవాలని కోరుకునేది. పెట్టెలో నుండి ఊదీ తీసి తన నుదుటికి పట్టించమని కోడలికి చెప్పింది. పెట్టెలో ఊది లేదని కోడలు అత్తకు తెలియజేసింది. ఆమె నిరాశ చెందింది. సోదరుని దగ్గర ఊదీ వుంటుంది కాబట్టి అతన్ని సంప్రదించింది. అయితే అతడు ఊర్లో లేడు. అతని నుండి ఊదీ తీసుకోవాలంటే కొద్ది రోజులు పడుతుంది. పట్టు విడవకుండా రోదిస్తూ "నా నుదుట ఊదీ ఎందుకు పట్టించవు. కొంత నా నోట్లో వేయవచ్చు కదా. నేను త్వరలో నే చనిపోతున్నాను. ఇది నా చివరి కోరిక అని బాబాను వేడుకుంది. ఆమె తిరిగి పూజ గదికి వెళుతూ "బాబా నేను చనిపోయో ముందు నాదొక చిన్న కోరిక నీ ఊదీనాకివ్వాలి అంతే" అని పలికింది. ఈ మాట అని ఆ మాట అని మౌనం దాల్చింది.

**చాలా ఆనందంతో ఇలా గట్టిగా అరిచింది.**

12 గంటల వేళ బాబా ముందు ద్వారం గుండా ఇంట్లోకి ప్రవేశించటం ఆమె చూసింది. ఉద్రేక పడ్డ ఆమె కోడలితో చూడు బాబా వచ్చారు. ఆసనం వేయి. పాదాలను స్పృశించి పూజ చేయి" అని అంది. కుటుంబంలోని మిగతా వారు బాబాను చూడలేక పోయారు. ఆమె జబ్బుతో భ్రమపడుతోంది" అని అనుకున్నారు. వారంతా బాబాను గౌరవించనందుకు ఆమె ఆందోళన పడింది. కొద్దిసేపు కళ్ళు మూసుకుంది. అమితానందంతో ఆమె చూడండి బాబా నా పెట్టెలో ఊది పెట్టి వెళ్ళిపోతున్నారు. దర్శనం చేసుకోండి " అని బిగ్గరగా అరచింది. మిగతా వారికి బాబా కనపడలేదు. ఆమె

భ్రమ పడుతోందని అనుకున్నారు.

ఆమె తనకు ఊదీ ఇమ్మని వారిని మొండిగా అడిగింది ఆమె నెమ్మదించలేదు. వారిని తొందర పెట్టటం ఆపలేదు. చివరికి కోడలు ఆమెను నెమ్మదిపరచుటకు వెళ్ళి ఊది పెట్టెను తెచ్చింది. పెట్టె ఖాళీగా వుందని ఆమెకు తెలుసు. ఆమెను తృప్తిపరచేందుకు పెట్టెను తెరచింది. పెట్టె నిండుగా ఊది వుండటం చూసి ఆమె దిగ్భ్రాంతి చెందింది. అత్తగారి నుదుట పై ఊది దిద్దింది. అత్తగారు నెమ్మదిగా కోలుకుందని చెప్పనవసరం లేదు. ఆమె సత్యం పలుకుతోందని అందరూ అర్థం చేసుకున్నారు. అయ్యో బాబా గారి దర్శనం, చేసుకోలేకపోయామే అని అందరు నిరాశపడ్డారు.

అచంచల విశ్వాసం, సంపూర్ణ శరణాగతి ఈ కథ నీతి. అప్పటి నుండి, అందరూ బాబా ఎల్లవేళలా తమతోనే వున్నాడనుకున్నారు.

***ప్రస్తావన : సాయిలీల భద్రపద శకము 18.***

***అంకం 10 సంవత్సరం 4 (1926)***

*లీల 45*

# బాబు దీక్షిత్ బాబు భాటె మంచి స్నేహితులు

బాబూ దీక్షిత్ కాకా సాహెబ్ పెద్ద కుమారుడు. అతని పేరు రామకృష్ణ. కాకా సాహెబ్ షిర్డీని స్వంత ఊరిగా చేసుకున్నాక, తన కుటుంబాన్ని షిరిడీకి తెచ్చుకున్నాడు. బాబా సాహెబ్ కూడా షిరిడీకి వచ్చాడు. అతడి నడిమి కొడుకును కూడా బాబు అని పిలుస్తారు. ఇద్దరు పిల్లలు షిరిడీలోని మరాఠీ స్కూలుకు వెళ్ళారు. ఇరువురు ఒకే వయసు వారు కాబట్టి, ఒకే తరగతిలో చేరారు. ఇరువురు కలిసి హోమ్ వర్కు చేసుకోవటం వల్ల మంచి స్నేహితులయ్యారు. బాబా చావడిలో నిద్రపోయే రోజులలో ఈపిల్లలు జరీ టోపిలు ధరించేవారు. బాబా చోప్దార్లుగా నటించేవారు ఒక కర్ర పట్టుకొని చావడి దగ్గర నిలబడేవారు. నమస్కారాలు (లాల్ కర్రి) చేసేవారు. "ఇప్పుడు విశ్రాంతి తీసుకోండి" అని హాయిగా అనేవారు.

బాలా భాటే ఒక మామలత్ దార్ (ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి) బాబాతో సంబంధం ఏర్పడిన తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. షిరిడీనే తన ఇల్లుగా చేసుకొని బాబా సేవకు అంకితమయ్యాడు. అతని స్నేహితులు పెన్షన్ కోసం ధరఖాస్తు చేసుకోవడానికి అతన్ని బలవంతం చేశారు. అయితే తనికి ఎక్కువ డబ్బు రాలేదు, ఎందుకంటె అతడు చేసిన సేవ స్వల్పకాలం మాత్రమే. అతడు అతని కుటుంబం బీదరికంలోనే జీవిస్తున్నారు. బాలా తన కాలాన్ని గ్రంథ పఠనంలోనే గడిపేవాడు. తద్విదంగా అతని ముఖంలో విద్యుత్ కాంతి తొణికిసలాడింది. దీక్షిత్ బాలా భాటేను చాలా ఇష్ట

పడేవాడు. ఇరువురు కలసి భాగవతం చదివేవారు. ఇరువురు బాబాకు ప్రియభక్తులుగా వుండేవారు.

దీక్షిత్ విద్యావంతుడే కాదు. బాలా పిల్లలను చూసుకున్నవాడు, అంతేకాదు బాలా మరణం తర్వాత అతని కుటుంబాన్ని చూసుకున్న వాడు.

ఆ ఇరువురి పిల్లల చదువులు షిరిడీలో పూర్తయిన తర్వాత పై చదువులకు నగరానికి వెళ్ళాల్సి వచ్చింది. కాకా బాలా భాటెతో సంప్రదించిన తర్వాత ఇద్దరి పిల్లలను ముంబాయికి భార్యతో పంపించాడు. అక్కడ స్కూలు చదువులు అయిన తర్వాత బెనారస్ హిందూ కళాశాలకు పంపించారు. బాలా భాటే B.A. చేయాలని ఎంచుకుంటే దీక్షిత్ B.Sc లో చేర్పించాడు. ఇరువురు మేధావులు, కష్టపడి చదివేవారు అందువల్ల మంచి శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

భాటె M.A. చేసి న్యాయ విద్యను అభ్యసించాలనుకున్నాడు. అయితే అనుకోకుండా అతని తండ్రి మృతి చెందాడు. తల్లి, సోదరుని సంరక్షణా బాధ్యత అతని భుజ స్కంధాల పైన పడింది. అందువల్ల పై చదువులు చదవాలనే అభిప్రాయానికి స్వస్తి చెప్పి ఒక బ్యాంకులో ఉద్యోగిగా చేరాడు. కాకా దీక్షితు అంటే భాటే కు కృతజ్ఞతా భావం కలిగి వుండేవాడు. అతనికి ఎంత మాత్రం బరువు కాకూడదని తలపోశాడు. బ్యాంకు వారు అతనికి 100 రూ.ల జీతం ఇచ్చేవారు. ఆ వంద రూపాయలతోనే తల్లిని, సోదరున్ని సంరక్షించుకుంటూ సోదరుడిని చదివించేవాడు.

కాకా దీక్షిత్ దాతృత్వము దయాగుణం అతని కుటుంబానికి

మించి వుండేవి. ప్రతి ఒకరు అతనిని, అతని భార్యను ప్రేమతో బాబా, సాయిబాబా అని పిలిచేవారు. బాబు భాటెను తమ స్వంత కుమారునిగా ఆదరించేవారు. తమ పిల్లలకు ఏమిచ్చినా, భాటేకు కూడా ఇచ్చేవారు. అది ఆహారం, గానీయండి, దుస్తులుగా నీయండి. వారి ఇల్లు విల్లేపార్లెలో తేళ్ళతో ఉపద్రవముగా వుండేది. పాములు కూడా తరచు నేల పై ప్రాకుతూ వుండేవి. అందువల్ల ఇనుప మంచాలనుకొని వారిద్దరికి ఇచ్చారు.

బాబు భాటే శ్రమజీవి. నిజాయితీపరుడు. బాధ్యత నెరిగినవాడు. తమ్మునికి పాఠశాల విద్య ముగిసిన వెంటనే ఉన్నత చదువులు చదివించాలనుకున్నాడు. ఒక కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో చేర్పించాడు. ఆ సమయంలో బాబు భాటే విద్యుక్త ధర్మం పై నాసిక్ వెళ్ళాడు. అక్కడ కలరా సోకి మరణించాడు.

*ప్రస్తావన : సాయిలీల మార్గశిర శకము 185*

*అంకం 6-9 సంవత్సరము 12*

*లీల 46*

## నానా ఒక ముస్లిం వనితను చూచుట

ఈ లీల, శ్రీసాయి సచ్చరిత్ర 49వ అధ్యాయంలో ఇవ్వబడింది. పూర్తి వివరాలు ఈక్రింద పేర్కొనడం జరిగింది.

ఒకసారి నానా సాహెబ్ చందోర్కర్ షిరిడీ వెళ్ళటం

తటస్థించింది. ద్వారకామాయి గర్భగుడిలో బాబాతో పాటు కూర్చొని సంభాషిస్తూ ఉన్నాడు. క్రింద సభా మంటపంలో ఇద్దరు ముస్లిం వనితలు బాబా దర్శనం కోసం కాచుకొని వున్నట్లు చూశాడు. వారు చాలా సేపు నుంచి వేచి వున్నారు. పైకి రావటానికి సంకోచిస్తూ ఉన్నారు. "నేను చాలాసేపు నుంచి ఇక్కడ కూర్చోని వున్నాను. వారు బాబా దర్శనం కావాలనుకుంటున్నారు. నేను ఇక్కడ ఉన్నాను కాబట్టి సిగ్గుతో పైకి రాలేక పోతున్నారు" అని అనుకున్నాడు.

అతడు వెళ్ళటానికి లేస్తూ వుంటే బాబా ఎక్కడికెళుతున్నావ్ ఎందుకు నన్ను వదలి వెళుతున్నావ్" అని అడిగాడు. అతడు వెళ్ళిపోవటానికి గల కారణం చెప్పాడు. అపుడు బాబా "కూర్చో ఎక్కడికి పోవద్దు. నీవు పోవటానికి కారణం లేదు. ఆ స్త్రీలకు దర్శనం చేసుకోవాలనే ఆతృత, అవసరం వుంటే పైకి వస్తారు. వారికి సిగ్గు వుంటే దర్శనానికి ఎందుకు రావాలి" అనిఅనటంతో మారు మాట్లాడక కూర్చున్నాడు.

వారు బురఖా ధరించిన స్త్రీలు. వారు ఇంకొంచెం సేపు వేచి వున్నారు. నానా ఇంకా కూర్చోని వున్నప్పటికి వారు పైకి వచ్చారు. వచ్చిన వెంటనే బాబా పాదాల పై తల పెట్టి నమస్కరించుకున్నారు. అలా నమస్కరిస్తూ, బురఖా తెర తొలగించారు. వారిలో ఒకావిడ పెద్దావిడ. ఆమె ముందు బాబాకు నమస్కరించింది. యుక్త వయసులో వున్న స్త్రీ ముసుగు తీసి నమస్కరించింది. నానా అనుకోకుండా ఆమె వంక చూశాడు. ఆమె చాలా అందంగా వుంది. అపుడు నానా "ఇంకొకసారి ముసుగు తీస్తే మరొక్కసారి చూడవచ్చు కదా" అని అనుకున్నాడు.

నానాకు మదిలో ఆ తలంపు వచ్చిందా లేదో బాబా అతని తొడపై గట్టిగా చరిచాడు. దర్శనం అయిన తర్వాత ఆ స్త్రీలు కొద్దిసేపు కూర్చోని వెళ్ళిపోయారు వారు వెళ్ళిపోయిన తర్వాత బాబా నానాతో నేను నీ తొడ పై ఎందుకు చరిచానో నీకు తెలుసా? అన్నాడు. అపుడు నానా "బాబా మీరు అన్ని తెలిసిన సద్గురువు. నీ నుండి ఏదీ దాచలేను, దొంగలించలేను. మీకు బాగా తెలుసు. నేను మీ ప్రక్కన వుండగా నా మది ఎలా వ్యామోహంలో పడిందో అర్థం కావటం లేదు" అని అన్నాడు.

అపుడు బాబా మానవ స్వభావాన్ని గురించి దాని వ్యామెహం గురించి వివరించారు. బాబా నానాతో "నానా నీవు మనిషివే కదా మానవుని మనసు వ్యామెహంతో నిండి ఉంటుంది. అది పదే పదే జనిస్తూనే వుంటుంది.

అందంగా చెక్కిన దేవాలయాలు ఎన్నో ఉన్నాయి. ఒకదాన్ని మించి మరొకటి అందంగా వుంటుంది. మనం ఈ దేవాలయాలకు వెళ్ళినపుడు శిల్పకళా సౌందర్యం పై దృష్టి పెడతామా లేక బాహ్యా ముఖ భాగం పై దృష్టి పెడతామా. మనం దేవాలయం లోనికి ప్రవేశించి అందంగా చెక్కిన దేవతా విగ్రహం పై దృష్టి పెడతాము. మరి విగ్రహం పై దృష్టి పెట్టినపుడు ఆ విగ్రహంలోని దివ్యత్వాన్ని తిలకిస్తాము.

అపుడు బ్రహ్మ దేవుని నైపుణ్యాన్ని చతురతను ప్రశంసించకుండా ఉండగలమా? ఎంతో సువిశాలమైన, అందమైన విశ్వాన్ని ఎలా ఎంత నైపుణ్యంతో సృష్టించాడా అని అనుకుంటాం. ఈ విశ్వంలోని

ప్రతి అణువులోను భగవంతుడు ఉన్నాడని తెలుసుకోవాలి. ఆ అణువు అందంగా వుండనీ, అంద విహీనంగా ఉండనీ.

నానా, ఒక అందమైన వ్యక్తిని చూసినపుడు, దేవుడు ఆ వ్యక్తి లోపల ఎలా వున్నాడో ఆలోచించాలి. దీనివల్ల నీవు మనసు బెదరకుండా అందాన్ని ప్రశంసించగలవు. ఇది విన్న తర్వాత అదే ముస్లిం స్త్రీని మరొకసారి చూడాలనుకోవు.

ఎప్పటికి ఇది గుర్తుంచుకో ప్రపంచంలో జీవించు. ఇప్పటిలాగే ఈ వ్యామోహాలను బలహీనపరచే మార్గాల కోసం ప్రయత్నం చేయి నీ అధ్యాత్మిక లక్ష్యం వైపు నీ మనసును మరలించుము.

అందువలన సాధారణ జీవితం గడపటానికి వ్యామోహాలు పెట్టుకోవద్దని ఒక మంచి వివరణ ఇచ్చారు.

*ప్రస్తావన : సాయిలీల శ్రావణ శకము 1848*

*అంకం 6 సంవత్సరం 4*

## *లీల 47* ముస్లిములతో సంబంధాన్ని వద్దని తన కుటుంబాన్ని గోపీనాథ్ యన్.చందోర్కర్ వారించుట

నానా చందోర్కర్ డిప్యూటీ కలెక్టర్ తన తండ్రి కూడా డిప్యూటీ కలెక్టరే. అతని తండ్రి పేరు గోపీనాథ్, నానా చందోర్కర్. నానా ఉన్నప్పుడే తన తండ్రి అదే కార్యాలయములో పని చేశాడు.

సీనియర్ చందోర్కరు గురించి చెప్పేటప్పుడు అతనిని దఫ్తాదార్ (ఆఫీసరు) అని పిలిచేవారు. వారున్న భవనాన్ని దఫ్తార్ అని వారి ఇంటిని దఫ్తాదార్ వాడ అని అనే వారు. జూనియర్ చందోర్కర్ను నానా సాహెబ్ అని పిలిచేవారు.

నానా సాహెబ్ మంచి విద్యావంతుడు. అతడు విస్తృతంగా పర్యటించాడు. పాఠశాల, కళాశాలలో చదివేటపుడు, ఉద్యోగం చేస్తున్నప్పుడు అతడికి చాలామంది ముస్లిం స్నేహితులు ఉండేవారు. వారి తండ్రి సంకుచిత స్వభావం కలవాడు. ఒకసారి ఒక ముస్లింతో విబేధం ఏర్పడింది. అందువల్ల తన కుటుంబాన్ని ఏ ముస్లిముతోను సంబంధం, వద్దని వారించాడు. అతని ఆజ్ఞలను కుటుంబమంతా శిరసావహించింది.

ఆ సమయంలో నానా ఊర్లో లేడు. డ్యూటీ మీద వెళ్ళిపోయాడు. నానా సత్సంబంధం వల్ల అతని తండ్రికి కూడా ముస్లిం స్నేహితులుండేవారు. గోవింద్ పంత్ కూడా వారిని అంగీకరించాడు. కాని విబేధాల వల్ల అతడు ఈ ఆజ్ఞను జారీ చేశాడు. నానా తిరిగొస్తూనే ఏమి జరిగింది చెప్పారు.

నానా తండ్రికి విధేయుడుగా వుండేవాడు. తండ్రి ఏమి చెప్పినా చేసేవాడు. ఇప్పుడు నిర్ఘాంతపోయాడు. తండ్రి మాటను శిరసావహిస్తే చాలా మంది ముస్లిం స్నేహితులను పొగొట్టుకొనవలసి వస్తుంది. తండ్రి మాటను శిరసావహించక పోతే, తండ్రికి అవమానకరమవుతుంది. చివరకు తన సమస్యలన్నింటిని తండ్రి ముందు ఉంచాలని నిశ్చయించాడు. తండ్రి ఏమి చెపుతాడో

వినాలనుకున్నాడు. అయితే బాబా తన అసమానమైన రీతిలో సమస్యను పరిష్కరించారు.

**గోవింద్ పంత్ మనసును కట్టడి చేసి బాబాను పూజించుటకు నానాకు అనుమతినిచ్చుట.**

తండ్రితో సమావేశం కావాలని అడిగాడు నానా. వారిద్దరు కలుసుకున్నపుడు నానా తండ్రితో "నా సమస్యలన్నింటిని నీ ముందుంచుతున్నాను. ముస్లిం స్నేహితులతో మాట్లాడక పోవటం సమస్య కాదు అయితే నాకు ఒక పెద్ద ఆటంకం ఏర్పడింది.

శ్రీ సాయి బాబా ఆత్మ సాక్షాత్కారం నొందిన ముస్లిం సాధువు. అతడు అహ్మద్ నగర్ జిల్లా కోపర్గావ్ తాలూకా లోని షిరిడీ గ్రామంలో నివసిస్తుంటాడు. బాబా నా గురువు, నేను తరచు అతన్ని కలుసుకునేందుకు వెళుతుంటాను. నేను నీ ఆజ్ఞను పాటిస్తే అతన్ని కలుసుకునేందుకు వీలుకాదు. నా ఆధ్యాత్మిక ప్రగతికి ఆటంకం ఏర్పడుతుంది. నీ గురువు శ్రీ సమర్థ శకరాం మహరాజ్ అని నాకు తెలుసు. అతడు బ్రాహ్మణుడు. ఇది నా పెద్ద సమస్య అన్నాడు.

దానికి తండ్రి ప్రశాంతంగా "శ్రీ సాయి బాబా నీ గురువు అయితే అతని దగ్గరకు నీవు వెళ్ళవచ్చు. శకరాం మహరాజ్ బ్రాహ్మణుడైనా అతడు నాకు గురువు. నీకు కాదు. కావున నీ గురువు వద్దకు నీవు వెళ్ళవచ్చు" అని బదులిచ్చాడు. అది విని నానా ఆశ్చర్యపడ్డాడు. అమితానంద భరితుడయ్యాడు. కన్నీళ్ళు చెక్కిళ్ళ పై నుండి జాలు వారాయి. తన తండ్రి మనసును మార్చినందుకు బాబాకు లోననే ధన్యవాదాలు తెలియజేశాడు. ఎప్పుడు ఈ మార్పు జరిగిందోనని

ఆశ్చర్యపడ్డాడు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1848***

***అంకం 6 సంవత్సరం (1923)***

నానా సాహెబ్ షిరిడీకి ఎప్పుడు వెళ్ళినా బాబా అతనికి పిడికిలి నిండా ఊది ఇచ్చేవారు. ఈ ఊదిని సురక్షితంగా దాచి రోగగ్రస్థులైన భక్తులకు ఊదీనిచ్చేవాడు. అతడెక్కడికి వెళ్ళినా ఊది పెట్టెను తీసికెళ్ళేవాడు. అలాగే ఒక చిన్న బాబా ఫోటోను కూడా తీసికెళ్ళేవాడు. అయితే ఎపుడూ ఏ హాని సంభవించలేదు. ఆ పెట్టె, ఫోటో పూణెలో వుండే తన మనవడు ప్రబాకర్ దగ్గర వుంటోంది.

## *లీల 48* భక్తులంతా నా పై నడుస్తున్నారు

గురు పూర్ణిమ రోజున బాబా దర్శనం చేసుకోవాలనే ఆత్రుతతో భక్తులంతా షిరిడీకి గుంపులు గుంపులుగా వస్తున్నారు. కొందరు చుట్టు పట్ల ప్రాంతాల నుండి, మరి కొందరు దూర ప్రదేశాల నుండి వస్తున్నారు. కొందరు నడచి వస్తున్నారు. కొందరు టాంగాలలో వస్తున్నారు. మరికొందరు ఎద్దుల బండిలో వస్తున్నారు. ఇంకొందరు రైళ్ళలో వస్తున్నారు. ప్రత్యేక ఆశీర్వాదాలను ఆశిస్తూ వస్తున్నారంతా. బాబాకు బహుమతిగా పూలు, పూలమాలలు, పండ్లు, తీపి పదార్థాలు, శాలువలు తెస్తున్నారు. మరికొందరు పుస్తకాలు తెస్తున్నారు. బాబా వాటిని స్పృశించి పవిత్రమొనరిస్తే చదివి లబ్ధి పొందాలనే కోరికతో

ద్వారకామాయికి వస్తున్నారు.

మరికొందరు బాబా చిత్ర పటాన్ని తెస్తున్నారు. బాబా ఆ పటాన్ని స్పృశించి తిరిగి ఇస్తే పూజించు కోవచ్చనే ఆశతో తెస్తున్నారు. వచ్చిన వారంతా బాబా దర్శనం కోసం పరుగులు పెడుతున్నారు. గర్భ గుడిలోకి ప్రవేశించాలనే ఆతురతతో ఊపిరాడనంతగా సభా మంటపం భక్తులతో క్రిక్కిరిసి పోయింది.

అకస్మాత్తుగా జ్యోతేంద్ర వైపు తిరిగి బాబా జ్యోతేంద్రతో "బావు భక్తులంతా నా పై నడుస్తున్నారయ్యా వాళ్ళ తొక్కిసలాటతో నా ఒళ్ళు హూనమవుతోంది. వెళ్ళి నన్ను రక్షించు" అన్నాడు. ఆ మాట విని జ్యోతేంద్ర ఆశ్చర్యపడ్డాడు. బాబా తన మాములు స్థానంలో ఇనుప కమ్మీల వద్ద కూర్చున్నారు.

బాబా జ్యోతేంద్రను మెల్లిగా లాగి ఒక వైపు చూపిస్తూ "బాపూ ఎవరో ఈ ఫోటోను క్రింద పడవేసుకున్నారు. అందరు దానిపై నడుస్తున్నారు. వెళ్ళి నన్ను రక్షించు అన్నారు. నేను వెళ్తే త్రోక్కిసలాటలో నన్ను నుసిచేస్తారు అని అన్నారు. ఏమీ కాదులే అనటంతో జ్యోతేంద్ర ఆ దిశగా వెళ్ళాడు. చివరకు సభా మంటపానికి చేరుకున్నాడు. అక్కడ నేల పై బాబా ఫోటోను చూశాడు. భక్తుడెవరో క్రింద పడ వేసుకున్నాడు. మిగతా భక్తులు బాబాను దర్శనం చేసుకోవాలనే ఆత్రుతతో దాని పై నడచి వెళ్తున్నారు. ఆ ఫోటో తీసుకొని బాబాకిచ్చాడు. బాబా దానిని భద్రపరచమని తిరిగి ఇచ్చేశాడు. అది తర్కడ్ ఇంట్లో నేటికి పూజలందుకుంటోంది.

***ప్రస్తావన : జ్యోతేంద్ర కుమారుడు వీరెంద్ర తర్కడే వివరించిన విధంగా***

*లీల 49*

# పని జరిగే చోట తన సిబ్బందిని రక్షించమని బాబాను కోరుట

జి.బి మన్‌కర్ వృత్తిరీత్యా ఇంజనీరింగ్ కాంట్రాక్టర్ ఆ రోజుకు అతడికి అప్పగించిన పని క్రేన్ సహాయంతో ఒక భారీ యంత్రాన్ని నిలువునా నిలబెట్టటం. అతడు, అతని సిబ్బంది పని జరిగే చోట వున్నారు. ఎత్తవలసిన యంత్రం 375 హార్స్ పవర్ గల యంత్రం. దానిని లాగే ఫ్లై పుల్లీ 12 టన్నుల బరువుంది. క్రేను కు ఉపయోగించే పరికరము అంత బరువు ఎత్తలేదని అతనికి తెలియదు.

క్రేన్కు ఫ్లై పుల్లీని బిగించారు. పైకి ఎత్తేటప్పుడు క్రేన్ విరిగిపోతున్న శబ్దం అతడికి వినపడింది. అతని గుండె గుభేలుమంది. పూర్తిగా భయపడ్డాడు. ముచ్చెమటలు పట్టాయి. క్రేన్ విరిగిపోయి వుంటే కూలీలంతా మృత్యు వాత పడేవారు. గొంతెత్తి బిగ్గరగా అరచాడు. "బాబా వచ్చి ప్రతి ఒక్కరిని రక్షించు" అని అతని నోట వెంట మాటలు రాగానే ఆ చోటంతా సువాసనలతో నిండిపోయింది. బాబా వచ్చాడని అతనికి తెలిసిపోయింది. మనసంతా అమితానందంతో నిండిపోయింది.

రాబోయే విపత్తును గురించి సిబ్బందికి ఏ మాత్రం తెలియదు. రోజా పూల సువాసన ఎక్కడ నుంచి వస్తోందో తెలియక ఆశ్చర్యపడ్డారు. "అగరొత్తులను ఎవరు అంటించారు అని వారు అడిగారు. కృతజ్ఞతా భావము నిండిన హృదయంతో మన్‌కర్" నా బాబా వచ్చాడు" అని అన్నాడు. అతని మాటలను విని వాళ్ళు ఆశ్చర్యపడ్డారు. అతడు తన తండ్రిని పిలిచాడు. బాబా అని తండ్రిని

లేక పెద్ద వారిని సంబోధిస్తుంటారు. సిబ్బంది అంతా చుట్టూ కలియజూశారు. అయితే మన్‌కర్ తండ్రి అక్కడ లేడు, తన తండ్రి ఎక్కడ అని వారు మన్‌కర్ అడిగారు మన్‌కర్ నవ్వి బాబా అంటే అర్థం శ్రీ సాయి బాబా" అని చెప్పాడు.

ఆ తరువాత చేయవలసిన పని సునాయసంగా జరిగిపోయింది. యంత్రాన్ని ఎత్తిదించవలసిన చోటున ఉంచారు. మన్‌కర్ పొందిన అనుభూతిని మాటల్లో వ్యక్తపరచలేము. అతడు ఒక ప్రక్క ఏడుస్తున్నాడు. మరొక ప్రక్క నవ్వుతున్నాడు. బాబా రాకతో ఒక గొప్ప విపత్తు తప్పిపోయింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1825 అంకం 5 సంవత్సరం*

*లీల 50*

## కెప్టెన్ విర్‌హటె బాబా ఆశీర్వాదం పొందిన రూపాయి నాణెం పొందుట

శ్రీ సాయి సచ్చరిత్ర 29వ అధ్యాయంలో కెప్టెన్ విర్‌హాటె అతని రూపాయి కథ ఇవ్వబడింది. ఇంకొన్ని వివరాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి.

డాక్టర్ హాటె బాబాకు అకుంఠిత భక్తుడు. కొంతకాలం షిరిడీలో ఉన్నాడు. తరువాత తన నివాసమైన గ్వాలియరు కు తిరిగి వెళ్ళాడు. ఒకరోజు సల్లు రామ్ అతని వద్దకు వచ్చి తన కుమారుడు కొద్ది సేపటి

క్రితం తప్పి పోయాడని తెలియజేశాడు. అతడు, అతని భార్య, కోడలు అంతా వెదికారు. కాని ప్రయోజనం లేకుండా పోయింది. కనుగొన లేకపోయారు. డాక్టర్ హాథే అతనికి షిరిడీ వెళ్ళమని "చెపుతూ" బాబా వాడి ఆచూకీ తెలియజేస్తాడని సలహా ఇచ్చాడు. సల్లూరామ్ ఒక శపథం చేశాడు. "నా కుమారుడి ఆచూకీ బాబా నుంచి వింటే నేను షిరిడీకి వెళతాను" అన్నాడు.

కొద్ది రోజుల తర్వాత తన కుమారుడి నుండి ఒక ఉత్తరం వచ్చింది. తల్లిదండ్రుల కోపానికి భయపడి ఇల్లు వదలి రహస్యంగా సైన్యంలో చేరినట్లు ఆ ఉత్తర సారాంశం. అతడిని ఈజిప్టుకు పంపించారు. ఇపుడు ఇంటికి తిరిగి వస్తున్నానని వ్రాశాడు. ఈ విషయం హాటెకి చెప్పగా అతడిని షిరిడీ వెళ్ళమని కూడా చెప్పాడు. సల్లూరామ్ ఒప్పుకున్నాడు. కాని షిరిడీ వెళ్ళక తన కుమారున్ని కలిసేందుకు బాంబే వెళ్ళాడు.

సల్లూరామ్ అతని భార్య, కోడలు అతన్ని స్వాగతించటానికి బాంబే వెళ్ళారు. కుమారున్ని చూస్తూనే సల్లూ రామ్ సంతోషపడ్డాడు. అయితే కుమారుని పరిస్థితి చూసి కలవర పడ్డాడు. ఆ అబ్బాయికి తీవ్రమైన జ్వరంతో బాగా చిక్కిపోయాడు. వెంటనే కుమారున్ని గ్వాలియర్లోని డాక్టర్ హాటె దగ్గరకు తీసికెళ్ళాడు. డాక్టరు గారు అతనితో "నిన్ను షిరిడీకెళ్ళమని పదే పదే చెప్పాను" కాని నీవు వెళ్ళలేదు. నీ కుమారున్ని తీసికొని షిరిడీ వెళ్ళి బాబా పాదాల ముందు పెట్టు. త్వరగా కోలుకుంటాడు" అని చెప్పాడు. ఈ సారి సల్లూరామ్ డాక్టరు గారు చెప్పనట్లే చేశాడు.

వారు వెళ్ళే ముందు డాక్టరు గారు నల్లూరాముకి ఒక రూపాయి ఇచ్చి "ఈ రూపాయిని బాబా చేతిలో పెట్టు. అతడు తిరిగి నీకిస్తారు. దానిని నా పూజా గదిలో బాబా ప్రసాదంగా పెట్టుకుంటాను. తీసుకురావటం మరచిపోవద్దు" అని అన్నాడు. సల్లూరామ్ ఒప్పుకొని కుటుంబంతో సహా షిరిడీ వెళ్ళాడు వెళ్ళే ముందు సిఫారసు ఉత్తరం ఇమ్మని డాక్టరు గారిని అడిగాడు. డాక్టరు గారు అవసరం లేదని చెప్పాడు.

వారు బాబా దర్శనం చేసుకున్నారు. కుమారుడు కోలుకోవటం ఆరంభించాడు. అపుడు బాబా చేతిలో రూపాయి పెట్టాడు. బాబా తిరిగి ఇచ్చేస్తూ "ఈ రూపాయిని దీని యజమానికి ఇవ్వు అని అన్నారు".

సల్లూరామ్ కుటుంబం గ్వాలియర్ వచ్చేశారు. డాక్టరు గారితో జరిగిందంతా చెప్పారు. బాబా దీవించి ఇచ్చిన రూపాయిని డాక్టరు గారికిచ్చేశారు. డాక్టరు గారు తీసికొని తనది కాదని భావించాడు. సల్లూరామ్ ఇంటికొచ్చాడు. భార్యకు ఆ విషయం గురించి చెప్పాడు. ఆమెలోనికెళ్ళి భద్రంగా దాచిన రూపాయి నాణాన్ని తెచ్చి ఇచ్చింది. మరుసటి రోజు డాక్టరు గారు సల్లూరాముకి ఇచ్చిన నాణెం. బాబా ప్రసాదంగా తిరిగి వచ్చేసింది. సల్లూరామ్ క్షమించమని అనటంతో డాక్టరు గారు పొరపాటున జరిగిందని తలచి క్షమించాడు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1846 అంకం 3 సంవత్సరం 2***

*లీల 51* **కెప్టన్ దారువాలాను శత్రు దాడి నుండి బాబా రక్షించుట**

సాయి సచ్చరిత్ర 15వ అధ్యాయం 67వ "ఓవీ" లో బాబా, చందోర్కర్ తో నేనిక్కడ శరీరంతో వున్నా మీరు ఏడు సముద్రాల ఆవల వున్నా, నీవు అక్కడ ఏమి చేస్తున్నా, నాకు తక్షణమే తెలుస్తుంది. మీరెక్కడున్నా, భక్తి విశ్వాసాలతో నా ముందు చేతులు చాచినా మీ భక్తి విశ్వాసాలను బట్టి రేయింబవళ్ళు మీ వెనకాలే వుంటాను అని అన్నాడు.

బాబా మాటలు ప్రతి భక్తుని విషయంలో నేటికి యదార్థమవుతున్నాయి. ఒక భక్తుని రక్షించేందుకు ఏడు సముద్రాలు దాటి రక్షించిన లీల ఇది.

1905లో రష్యన్లకు, జపనీయులకు యుద్ధం జరుగుతోంది. కెప్టన్ జహాంగీర్ ఎఫ్.దారువాలా తన ఓడల సమూహంతో సముద్రం ఒడ్డున ఉన్నాడు. శత్రువుల దాడితో మూడు ఓడలు తప్ప అన్ని మునిగి పోవటం చూసి చాలా భయపడ్డాడు. మిగతా మూడు ఓడలులో వున్న ప్యాసింజర్లు సిబ్బందికి కూడా అదే గతి పడుతుందని భావించాడు. మంచి కెప్టన్ అయినందున మిగతా ఓడలను సురక్షిత ప్రదేశానికి దాటించాలనుకున్నాడు.

అతని జేబులో బాబా ఫోటో ఉంది. ఆ ఫోటో తీసి తమ్ము రక్షించమని బాబాను వేడుకున్నాడు. అతడు "హక్, హక్" అని కేక వేశాడు. బాబా తో పాటు కూర్చున్న భక్తులంతా బాబా ఆపాదమస్తకం తడిసి ముద్దవటంతో చాలా దిగ్భ్రాంతి చెందారు. నీళ్ళు ప్రవాహమై

పారాయి. ద్వారాకామాయి అంతా నీటి మడుగు అయింది. ఒక గంట సేపు భక్తులంతా బకెట్లతో నీళ్ళను తోడి వేశారు. అపుడు వారు, బాబాకు ధరించటానికి వేరే కఫ్నీ ఇచ్చారు.

బాబా తడిసి పోవటాన్ని గురించి నిశ్శబ్దంగా వున్నారు. ఏమీ చెప్పలేదు. ఒక భక్తుడు ఆ నీటిని తీర్థంగా పుచ్చుకున్నాడు. పూర్తి ఉప్పగా ఉన్నాయి. అదే సమయంలో బాబా ఓడలను సురక్షిత ప్రాంతానికి లాగినట్లు దారువాలా చూశాడు ఈ సంఘటన జరిగిన 3వ రోజున దారువాలా నుండి బాబాకు ఒక టెలిగ్రాం వచ్చింది, తమ్ము రక్షించినందుకు ధన్యవాదాలు తెలియజేశాడు. "

కెప్టన్ దారువాలా బాబాకు పరమ భక్తుడు. బాబా వ్యవహారాలలో అమితాసక్తిని కనబరచేవాడు. ద్వారకామాయికి సంబంధించిన సభా మంటప మరమ్మత్తులకు రెండు వాయిదాలలో రూ.2,200 లు బాబాకు విరాళంగా ఇచ్చాడు. ఇది నా చిన్ని ఉడుతా భక్తి అని విన్నవించుకున్నాడు.

## *లీల 52* పూనా యువతి బాబా నుండి కొబ్బరికాయ పొందాలని ఆశించింది

సాయి సచ్చరిత్ర 36వ అధ్యాయం 150 ఓవిలో బాబా శ్యామాతో కొబ్బరికాయలు పిల్లలనిస్తాయా ఎంత మూఢ నమ్మకం. ప్రజలకంత వేలంవెర్రియా అన్నారు. శ్యామా ఔరంగ బాద్కర్ తరపున విన్నవించుకుంటున్నాడు. ఆమెకు కొబ్బరికాయ ఇస్తే గర్భవతియై

పసివాడికి జన్మనిస్తుందన్నాడు. అపుడు బాబా 12 నెలలో ఆమె ఒక బిడ్డకు జన్మనిస్తుంది" అని అన్నారు.

**ఇది మరొక కొబ్బరికాయ లీల**

పూనాలో ఒక యువతి ఉండేది వివాహమై చాలా సంవత్సరాలైనప్పటికి ఆమెకు పిల్లలు లేరు. ఆమె చాలా దుఃఖించింది "బాబా నాకు కొబ్బరికాయ ఇస్తే పిల్లలు కలుగుతారు" అని అనుకుంది ఆమె ఎన్నిసార్లు షిరిడీ వెళ్ళాలని ప్రయత్నించినా ఏదో ఒక సమస్య వచ్చి ప్రయాణం రద్దు అయ్యేది. దీని వల్ల మరింత దుఃఖపడింది. బాబా నుండి కొబ్బరికాయ పొందినట్లైతే తన కోరిక నెరవేరుతుందని మనఃస్ఫూర్తిగా తలచింది. ఎన్నోవిధాలుగా షిరిడి వెళ్ళటానికి ప్రయత్నించింది. కాని ఆమె కోరిక నెరవేరలేదు.

ఒకరోజు రాత్రి బరువైన హృదయంతో నిద్రకు ఉపక్రమించింది. ఆ రాత్రి బాబా కలలో కనిపించాడు. ఆమెకు కొబ్బరికాయ ఇచ్చారు. కల చెదరిపోయింది. ఆమె లేచి చూస్తే దిండు దగ్గర కొబ్బరికాయ కనపడింది. దాన్ని తీసుకొని అంది" కొబ్బరి తిన్న తర్వాత మగ పిల్లలు పుడితే పిల్లవాణ్ణి తెచ్చి నీ పాదాల వద్ద ఉంచుతా అని శపథం చేసింది.

బాబా దయ వల్ల మగపిల్లవాడు కలిగాడు. బాలుడు రెండు నెలల వయసులో ఆమె షిరిడీకి వచ్చి పిల్లవాణ్ణి బాబా పాదాల చెంత ఉంచింది. బాబా దయాగుణానికి ఆమె ధన్యవాదాలు తెలియ జేసింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1846*

*అంకం 1 సంవత్సరం 2 (1924)*

*లీల 53*

# విఠల్ యొక్క తాత గారికి బాబా చూపును ప్రసాదించుట

విఠల్ యశ్వంత్ దేశపాండ్ తన తల్లిదండ్రులతోను అమ్మ తాతలతోను ముంబాయిలోని దాదర్లో నివసిస్తున్నాడు. ఒక విషాదగాధ అతన్ని బాబా పాదాల చెంతకు తెచ్చింది. అతని తాత అకస్మాత్తుగా జబ్బు పడ్డాడు. క్రమేణా చూపు కూడా పోయింది. అన్ని రకాల మందులు చికిత్సలు డాక్టర్లు, వైద్యుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. క్రమేణా పూర్తిగా గుడ్డివాడయ్యాడు. విఠలుకు తాత అంటే చాలా ఇష్టం. అతనికి సహాయం చేసేందుకు ఇంట్లో తిరుగాడుతుండేవాడు.

గోవిందరావ్ మన్ కర్ అనే ఒక సత్పురుషుడు బంద్రాలో వుండేవాడు. అతడు సాయిబాబా భక్తుడు. అతడు విఠల్ తాతను కలిసి షిరిడీ వెళ్ళి బాబా దీవెనలందుకుంటే నయమవుతుందని సలహా ఇచ్చాడు. ఆ సత్పురుషుని మాటలు అతనిపై ప్రగాఢ ముద్ర వేశాయి. షిరిడీ వెళ్ళటానికి నిశ్చయించుకున్నాడు. అప్పటికి అప్పుడు ప్రయాణానికి రంగం సిద్ధం చేసేవాడు. కాని ఏదో ఒక కారణం వల్ల ఆ ప్రయాణం వాయిదా పడేది.

**విఠల్ తాతను షిరిడీకి తీసికెళ్ళుట**

1916లో విఠల్ గారి వయస్సు 12 సంవత్సరాలు. అతని మామయ్యకి సమయం లేనందున విఠల్ తాత గారిని షిరిడీ తీసికెళ్ళుటకు నిశ్చయించుకున్నాడు. వెళ్ళే ముందు తల్లిదండ్రులు

తాతను జాగ్రత్తగా చూసుకొమ్మని విఠలుకు సలహా ఇచ్చారు. షిరిడీ చేరుకొని ద్వారకామాయికి వెళ్ళారు. బాబాను దర్శించి అతడి పాదాలకు సాష్టంగ నమస్కారం చేశాడు. బాబా 6 రూపాయలు దక్షిణ ఇమ్మన్నారు. జేబులో చేయి పెట్టి చూస్తే 10 రూపాయల నోటు ను బాబాకిస్తే బాబా అంగీకరించలేదు. 5 రూపాయల నోటును కూడా బాబా అంగీకరించలేదు. చిల్లర ఇవ్వలేదు. విఠల్ మళ్ళీ ప్రయత్నిస్తే బాబా 6 రూపాయలే ఇమ్మన్నారు.

విఠల్ తాత గారిని సభా మంటపానికి తెచ్చి ఒక మూలన కూర్చోబెట్టాడు. చిల్లర తీసుకు రావడానికి బయటకెళ్ళాడు కాని ఎక్కడ దొరక లేదు. నిరాశ చెంది తాతకి ఏమౌతుందోనని దుఃఖించటం ఆరంభించాడు.

### ఒక శ్రేయోభిలాషి అతనికి సహాయం చేయుట

అకస్మాత్తుగా ఒక దృఢకాయుడు విఠల్ ముందు నిల్చున్నాడు. అతడు ధవళవస్త్రధారియై తలకు తలపాగా చుట్టుకొని, పాదాలకు పునా పాద రక్షలు ధరించి, నుదుట చందనపు తిలకం దిద్దుకొని వున్నాడు. అతడు "బాబూ ఎందుకు ఏడుస్తున్నావ్" అని అడిగాడు. అందుకు విఠల్ తన్ను బాబా 6 రూపాయలు దక్షిణ ఇమ్మన్నాడు. నా వద్ద చిల్లర లేదు. బాబా మొండిగా 6 రూపాయలే కావాలంటున్నాడు. ఎంత ప్రయత్నించినా చిల్లర దొరక లేదని చెప్పాడు. ఆ హితుడు విఠలుకు చిల్లర ఇచ్చాడు.

విఠల్ ద్వారకామాయికి పరుగెత్తికెళ్ళి బాబా పాదాల చెంత

రూ.6 లు పెట్టాడు. అపుడు బాబా "భయపడకు బిడ్డా అల్లా మంచే చేస్తాడు. నీవనుకున్న పని ముగిసినట్లే అన్నారు. విఠల్ ఆశ్చర్యపడ్డాడు. ఒక ప్రక్క కలవరపడ్డాడు. తాను ఎందుకు వచ్చింది బాబాకు చెప్పలేదు. బాబా కూడా అడగలేదు. బాబా ముందు నిలబడ్డాడు. తదేకంగా చూస్తూ బాబా అవే మాటలను పునరావృతం చేశారు. ఆ మాటలు వింటూనే తాతగారు కూర్చున్న మూలకు వెళ్ళాడు. తాతగారు అక్కడ లేరు. సభా మంటమంతా వెదికాడు కాని తాతగారి జాడ కనపడలేదు. తాతను పిలుస్తూ గ్రామమంతా పరుగెత్తినా తాత గారు కనపడలేదు.

నిరాశ చెంది భయంతో ఏడవడం ఆరంభించాడు. తాత గారు క్రింద పడ్డాడా, గాయమేమైనా అయిందా అని తలపోశాడు ఆ సమయంలో "ఆ ధవళ వస్త్రధారి తన ముందున్నాడు. ఇప్పుడెందుకు ఏడుస్తూన్నావ్ అని అడిగాడు. వెక్కి వెక్కి ఏడుస్తూ జరిగిందంతా చెప్పాడు. అపుడు ఆయన మీ తాత గారు సాఠెవాడ మెట్ల పై కూర్చున్నాడు చూడు" అని అన్నాడు ఆ దిశగా చూపిస్తూ పరిగెత్తి చూస్తే తాతగారు సంతోషంగా చెరకును తినటం గమనించాడు.

తికమక పడ్డ విఠల్ తాత "ఆ చోటును ఎందుకు వదిలావు నిన్ను అక్కడ కూర్చోపెట్టాను కదా ఒకవేళ క్రింద పడి గాయమయుంటే ఎలా. ఇక్కడికి ఎలా వచ్చావ్ అడిగాడు నీవు చిల్లర కోసం వెళ్ళినపుడు నాకు చూపురావటం ఆరంభమయింది స్పష్టంగా చూడగలిగాను అందుకే ఇక్కడకొచ్చాను" అనటంతో విఠల్ హమ్మయ్యా అని అనుకున్నాడు.

**బాబా దక్షిణ అడుగుట**

ఆరు రూపాయలు దక్షిణ బాబా నొక్కి అడగటంతో విఠల్ ఇచ్చేశాడు. అరిషడ్వర్గాలనే ఆరుమంది శత్రువులను బాబా కర్పించమని దీనర్థం. ఈ అరిషడ్వర్గాలు మన జ్ఞానేంద్రియాలపై పడి బ్రతుకుతుంటాయి. సాయి సచ్చరిత్ర 16వ అధ్యాయంలో ఈ అరిషడ్వార్గాలను గురించి వివరించటం జరిగింది.

ఇంటికి తిరిగొచ్చేటపుడు తన టోపీని పొగొట్టుకున్నాడు. ఆ విషయం తాతగారితో చెప్పేందుకు భయపడ్డాడు. చివరకు దాదర్ చేరుకున్నారు. వీరి రాకకోసం తల్లిదండ్రులు నిరీక్షిస్తూ వున్నారు. ప్రక్కకు తిరిగి చూసేటప్పటికి తాతగారు లేరు. లగేజి తీసుకొని తల్లిదండ్రుల దగ్గరికొచ్చాడు. తాత, మనవడి యాత్ర గురించి ఆ తృతగా వారు ప్రశ్నించారు. ఏదో గొణుగుతూ చెపుతుంటే తాతగారు క్రొత్త టోపీ తీసుకువచ్చాడు. విఠల్ అమితానందభరితుడయ్యాడు. తాతగారు చూడగలడు అన్న దానికి సాక్ష్యం దొరికినట్లైంది. ఎవరు ఆ పెద్ద మనిషి, తాతగారిని ఎలా తెలుసు? అని ఆశ్చర్యపడిపోయాడు.

*ప్రస్తావన : సాయిసాగర్ దీపావళి అంకం. సంవత్సరం 2001.*

విఠల్ షిరిడీని తరచు సందర్శించేవాడు. బాబా మహా సమాధి నొందిన తర్వాత మూడు పెద్ద పండుగలకు షిరిడీ వెళ్ళాలనుకున్నాడు. బాబా అనుమతి లేకుండా విఠల్ షిరిడీని వీడి వెళ్ళలేదు. దీనిని అసాధారణ రీతిలో పాటించేవాడు. షిరిడీ వదలి వెళ్ళాలనుకున్నపుడు సమాధి మందిరానికి వెళ్ళి బాబా పాదుకల పై కొబ్బరికాయ పెట్టి తలను పాదుకలకు ఆనించి "బాబా నీ అనుమతితో ఇంటికి

వెళ్తున్నాను" అనేవాడు.

ఒకసారి విఠల్, మరియు ఇద్దరు భక్తులు (దాము అన్నారాస్నే, శకరంషిండే) బాబా అనుమతి లేకుండా షిరిడీని వదలి వెళ్ళాలనుకున్నారు. దాము అన్న ఒక సమావేశానికి హాజరు కావలసి వున్నందున వారు హడావిడిగా వున్నారు. వారు వెళ్ళే వాహనం షిండేకారు. షిండేనే డ్రైవ్ చేస్తున్నాడు. వారు నగర్ దరిదాపుల్లోకి చేరుకుంటానే ఒక చర్మకారుడు సైకిల్ పై వారి వాహనం ముందు ప్రత్యక్షమయ్యాడు. ఒక పెద్ద ప్రమాదం సంభవించింది. ఆ చర్మకారుడు సైకిల్ పై నుండి క్రింద పడి తలకు పెద్ద గాయమైంది. అతడు స్పృహ కోల్పోయాడు. వాడికి త్రాగించటానికి మంచి నీరు కూడా లేదు యితే బాబా ఊదిని వాడికిచ్చారు. కోల్పోయిన స్పృహ తిరిగి వచ్చింది. అతడిని హస్పిటలుకు తీసికెళ్ళారు. తొడ ఎముక విరిగిందనే విషయం బయట పడింది. ఆ తరువాత పూర్తిగా కోలుకోని హస్పిటల్ నుండి విడుదల అయ్యాడు.

ఇది భక్తులందరికి ఒక గుణపాఠమైంది. బాబా అనుమతి లేకుండా షిరిడీ వదలి వెళ్ళకూడదు అన్న విషయం అందరికి బోధపడింది అప్పటి నుండి విఠల్ షిరిడీని వదలి వెళ్ళలేదు.

***ప్రస్తావన : సాయిసాగర్ దీపావళి అంకం. సంవత్సరం 2001***

*లీల 54*

# చంద్రాభాయి బోర్కర్ బాబాకు భక్తురాలు

చంద్రాభాయ్ భర్తకు నాసిక్ సమీపంలోని ఆస్వాలి అనే చిన్న కుగ్రామానికి బదిలీ అయ్యాడు. ఒకరోజు ఆయన తీవ్ర జ్వరంతో పని నుండి తిరిగివచ్చాడు. భర్త రామచంద్ర బార్కర్ను చూసి చాలా విచారించింది. దగ్గర్లో బాబా గారి ఊదీ వుండేది. ఆమెకు బాబా పై అమిత విశ్వాసముండేది. బాబా గారి ఊదీ సర్వ రోగ నివారిణియని ఆమెకు తెలుసు. సాధ్యమైనంత సౌకర్యాన్ని, భర్తకు కల్పించి అతడి ప్రక్కనే కూర్చుంది. జ్వరం 103F డిగ్రీలలో ఉంది. రాను రాను / క్రమేణా పెరుగుతూ వుంది. దాదాపు ఉదయం 2 గంటల వేళ ఆయన నిద్రలోకి జారుకున్నాడు. భర్త పాదాల చెంత ముడుచుకొని ఒక కునుకు తీసింది.

**రాబోయే ప్రమాదాన్ని గురించి ఫకీరు హెచ్చరించుట**

రాత్రి 3 గంటల వేళ ఆమెకు ఒక చక్కని కల వచ్చింది. ఆ కలలో ఒక వృద్ధ ఫకీరును చూసింది. అతడు ఆమెతో భాయీ విచారించకు. కొద్ది సేపట్లో బాగా చెమటలు పడతాయి. ఈ ఊదీని శరీరమంతా పట్టించండి. జ్వరం తగ్గు ముఖం పడుతుంది. ఏమైనా అతన్ని 11 గంటల తర్వాత ఇంటి నుండి బయటకు పంపండి అన్నాడు. ఆ మాట చెప్పి మాయమయ్యాడు. ఆమె ఆ ఫకీరు మాటలను పాటించింది. ఆ సమయంలో భర్తకు బాగా చెమట పట్టింది. ఆ చెమటను ఆమె తుడిచి వేసింది. ఊదీని శరీరమంతా

పట్టించింది. అపుడు ఆమె తన కల గురించి భర్తకు చెప్పింది. అయితే భర్తకు బాబా పై విశ్వాసం లేదు.

ఆమె సలహాను పెడ చెవిని పెట్టి ఇంటికి దగ్గరలో నున్న రైల్వే స్టేషనుకు వెళ్ళాడు. ఆ సమయంలో ముంబాయికి వెళ్ళే ప్యాసింజర్ ట్రైను వచ్చేసింది. ఆమె ఇంటి నుండే తన భర్త స్నేహితునితో పట్టాలపై నిలబడి మాట్లాడుతుండటం చూసింది. భర్త నిలబడిన పట్టాల పై మన్మాడ్ నుండి వచ్చే మెయిల్ బండి స్టేషనుకు వస్తోంది. ఆ వచ్చే ట్రైయిన్ గురించిన విషయమే మరచిపోయాడు. ఆ ట్రైను భర్తను ఢీకొట్టినట్లు చూసింది. "బాబా" అని గట్టిగా అరచి స్పృహ లేకుండా పడిపోయింది.

**మృత్యువాత నుండి ఆమె భర్తను బాబా కాపాడుట**

కొద్దిసేపైన తర్వాత స్టేషను నుండి ఆమె ఇంటికి ఒక పోర్టర్ వచ్చాడు. భర్తకు ఒకటి రెండు ఎముకలు విరిగినట్లు చెప్ప భర్తను ఇంటికి తెచ్చుకోమన్నాడు. భర్త ప్రాణాలను కాపాడినందుకు ఆమె బాబాకు ధన్యవాదాలు తెలియజేసింది. పనివాడితో పాటు ఫ్లాట్ ఫారం మీదకు వెళ్ళింది. ఆ ప్రమాదాన్ని చూసిన జనం ట్రైను అతని మీదుగా పోకుండా ఖాళీగా వున్న మధ్య ట్రాక్ పైకి నెట్టి వేయడం చూసి ఆశ్చర్యపడ్డారు.

చంద్రభాయి భర్తను తెచ్చి మంచము పై పరుండ బెట్టింది. భర్త తీవ్రమైన నొప్పితో అపుడపుడు స్పృహను కోల్పోతున్నాడు. ఆ స్థితిలో అతడు "నేనెక్కడ ఉన్నాను. ఒక ఫకీరు మెల్లిగా మా ఇంట్లోకి

చొరబడ్డాడు" అన్నాడు. చంద్రభాయి భర్తతో "ఆ ఫకీరు మన బాబా అతడే మన రక్షకుడు కాని నీకు అతని పై విశ్వాసం లేదు. నా కల చెప్పిన తర్వాత కూడా నీవు బయటికి వెళ్ళకుండా ఉండాల్సింది. ఆయన హెచ్చరించాడు. కాని నీవు లక్ష్య పెట్టలేదు. ఏమైనా నీ ప్రాణాలను కాపాడాడు. నీకు ప్రాణం పోయి వుంటే నేను ఏడుస్తూ ఉండే దానిని పదే పదే షిరిడి వెళదామని వాగ్దానం చేస్తున్నావు. ప్రతిసారి ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోతున్నావు. ఈసారైనా నీవు కోలుకున్నాక వాగ్దానం నిలబెట్టుకో" అంది. చివరకు భర్త వాగ్దానాన్ని నిలబెట్టుకుంటానన్నాడు. అపుడతడు "నీ బాబా ఇపుడు షిరిడీలో ఉన్నాడా అని అడిగాడు. దానికి చంద్రభాయి అవును అతడు షిరిడీలో ఉన్నాడు. నాతోను ఉన్నాడు లేకున్న ట్రైన్ నీ మీదుగా పోయి వుండేది" అని సమాధానమిచ్చింది.

చద్రభాయికి స్పష్టంగా కాలు విరిగిందని తెలియటంతో కాలికి చికిత్స చేసింది. బాబా ఊదీని పౌడర్లో కలిపి కాళ్ళకి పట్టించి కట్టు కట్టింది. మరుసటి రోజు రైల్వే హాస్పిటల్ నుండి డాక్టర్ వచ్చి పరీక్షించి ఎముక విరిగినట్లు ధృవీకరించాడు.

**భర్తకు చికిత్సను గురించి కఫ్నీ ధరించిన ఫకీరు సూచనలు ఇచ్చుట**

రాత్రి 11 గంటల వేళ చంద్రాబాయ్ ఒక కల కనింది. కలలో అదే ఫకీరు కనిపించి "ఏమైందమ్మ" కాలు విరిగిందా ఎండు కొబ్బరి తెచ్చి గాయం పై పెట్టి కట్టు కట్టమ్మా దానితో వాము, ఉప్పు, పసుపు, జిందలే (జొన్నలు) కలిపి గాయం పై వేడి గుడ్డతో కాపడం పెట్టండి" అని చెప్పాడు. చంద్రాభాయ్ అలాగే చేసింది. నొప్పి తగ్గింది. నెల చివరికల్లా గాయం పూర్తిగా నయమయింది. ఆమె చేసిన గృహ

చికిత్సకు డాక్టర్లు, స్నేహితులు, బంధువులు ఆశ్చర్యపడ్డారు. ఫకీరు ఆ విధంగా చేయమని సలహా ఇచ్చాడని వారితో చెప్పింది. అందువల్ల వారికి విశ్వాసం బాబా పై మరింత విశ్వాసం ద్విగుణీకృతమైంది.

*ప్రస్తావన : సాయిలీల మార్గదర్శి, శకము 1847*

*అంకము 9 సంవత్సరం (1925)*

**బాబా చంద్రాబాయికి ఊదినిచ్చి దీవించుట**

ప్రతి రోజు హారతి ముగిసిన తర్వాత బాబా ఆమెకు ఊదీ ఇచ్చి దీవించేవారు. ఆమె ఊదీని సేకరించి ఒక పెట్టెలో భద్రపరచుకొనేది. ఊదీ శక్తి సామర్థ్యాలు పూర్తిగా తెలిసినందున మితంగాను, వివేకంతోను ఉపయోగించేది. ఆ ఊదీని వ్యాధిగ్రస్థులకు, అవిటి వారికి భక్తులకు ఇచ్చేది. బాబా ఆమెకు పన్ను ఇవ్వగా దానిని తాయెత్తులో కట్టుకుంది. పంటిని రోజూ పూజిస్తూ ఉంది. ఒక సందర్భంలో బాబా చిత్రించిన తన ఫోటోను ఆమెకు ఇచ్చారు. ఎంతో భక్తి శ్రద్ధలతో దానిని పూజించేది. ఆ ఫోటో ఇప్పటికి విల్లే పార్లేలో వారి గృహంలో వుంది. వారి వంశస్థులు దానిని జాగ్రత్తగా చూసుకుంటున్నారు.

**బాబా ఆమెకు కుమారున్ని ప్రసాదించి ఆమె కోర్కెను మన్నించుట**

1918లో బాబా దర్శనానికి వెళ్ళినపుడు బాబా ఆమెతో "బాయి, నీ కోరిక ఏమిటి చెప్పు తీరుస్తాను" అన్నారు. సంకోచించకుండా ఆమె బాబాతో "బాబా మీరు అంతర్యామి మీకు తెలియందేముంది" అంది అప్పటికి ఆమె వయసు 48 సంవత్సరాలు కుమారుడు

కావాలని ఆశించింది. తన కొర్కెను తీర్చమని బాబాను ఎప్పుడూ అడగలేదు. ఆమె స్నేహితులు, కుటుంబీకులు, డాక్టర్లు ఆ వయసులో గర్భం ధరించటం అసాధ్యమని తేల్చి చెప్పారు ఆమెకు బాబా పై శ్రద్ధ, సబూరి గాఢంగా వున్నందు వల్ల బాబా గారికి అసాధ్యమన్నది లేదు అని తెలుసు. కాలం దొర్లిపోతోంది. మూడు సంవత్సరాల తర్వాత ఋతుస్రావం ఆగిపోయింది. 5 నెలల తర్వాత తన కడుపు ఉబ్బటం గమనించింది. ఉదయాన్నే వాంతులు చేసుకునేది. ఆ తర్వాత పాదాలు వాచాయి.

ఆమె గర్భంలో ఒక ట్యూమర్ ఉందని డాక్టర్ పురందరె నిర్ధారణ చేశాడు. వెంటనే శస్త్ర చికిత్స చేయించుకొని ఆ ట్యూమర్ను తొలగించుకోవాలని సలహా ఇచ్చాడు. చంద్రాబాయి శస్త్ర చికిత్సను తిరస్కరించి "పదినెలలు వేచి చూసి ఆ తరువాత నిర్ణయిస్తాను" అని చెప్పింది. 51 వ వయసులో గర్భం ధరించటం అసాధ్యమని డాక్టర్ పురందరే ఎంతో సహనంతో చెప్పాడు. లేదు గర్భం ధరిస్తానని మొండిగా చెప్పింది. ఆ సమయంలో ఆమె శారీరక స్థితి క్షీణించటం ఆరంభమయింది. దాదాపు 5 నెలలు బాబా ఊదీని, మంచి నీటిని మందుగా స్వీకరించింది.

ధనత్రయోదశి నాడు ఆమెకు కుమారుడు జన్మించాడు. బాబా నిర్యాణం అయిన 3 సంవత్సరాల 2 రోజులకు ఇది జరిగింది. ఆమె ప్రసవం అయ్యేంత వరకు ఇంటి పనులను నిర్వర్తించేది. డాక్టరు, నర్సు, మందుల సహాయం లేకుండా డాక్టరు, నర్సు అందరిని ఆశ్చర్య గొలుపుతూ ఆమెకు సుఖ ప్రసవమయ్యింది.

## లీల 55 ఏడు జన్మలగా ఆమె నా సోదరి

చంద్రభాయిను గురించి దీక్షిత్ తో బాబా అన్న మాటలు. "నేను ఎక్కడికెళ్ళినా నన్ను వెతుకుతూ వస్తోంది. గత ఏడు జన్మలుగా ఆమె నా సోదరి.

1918 జూలైలో ఆమె షిరిడీని సందర్శించింది. బాబా ఆమె వైపు తిరిగి, "భాయీ నన్ను చూడటానికి ఇక్కడికి రానవసరం లేదు. నీవెక్కడ వుంటే నేనక్కడ ఉంటాను" అన్నారు. బాబా ప్రేమాదరణాభిమానాలకు ఆమె ఉప్పొంగి కన్నీళ్ళు పెట్టుకుంది. బాబా నుండి ఊదీ పొందిన వెంటనే పంచాగ్ని వెళ్ళింది. ఆ ప్రదేశం, అందచందాలతోను ప్రశాంతంగాను వున్నప్పటికి ఆమెలో అలజడి నెలకొంది.

ఒకరోజు కాకా దీక్షిత్ నుంచి ఆమెకు ఒక ఉత్తరం వచ్చింది. ఆమెను గురించి బాబా తీవ్రంగా ఆలోచిస్తున్నాడని ఆ ఉత్తరంలో దీక్షిత్ పేర్కొన్నాడు. బాబా ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోంది, అని పేర్కొన్నాడు. వెంటనే ఆమె షిరిడీ వెళ్ళింది. బాబా మహా నిర్యాణం చెందేటప్పుడు అక్కడే వుంది. బాబా గారికి ఆఖరి నిమిషం లో నీరు త్రాగించే అదృష్టం దొరికింది. నిమోన్‌కర్ విషయంలో కూడా ఇలాగే జరిగింది. అపుడు బాబా బయ్యాజి భుజానికాను కొని సమాధినొందారు.

చంద్రాభాయి వంశస్థులు ముంబయిలోని విల్లేపార్లేలో ఇంకా నివసిస్తున్నారు. ఆమె ఇంటికానుకొని ఇష్ట దైవమైన బాబాకు ఒక

గుడి కట్టించింది. ద్వారకామాయిలో బాబా వున్నట్లే ఆ గుడిలో బాబా విగ్రహాన్ని పెట్టించింది. ఎంతో భక్తితో అక్కడ నేటికి నిత్య పూజలు జరుగుతున్నాయి.

ఆమె ఒకసారి షిరిడీ వెళ్ళినపుడు బాబా ఆమెకు ఒక చిన్న "సటకా" ఇచ్చాడు. దానికి ఇప్పటికి పూజలు జరుగుతున్నాయి.

*లీల 56*

## గ్వాలియర్ లో నానా సాహెబ్ చందోర్కర్ కుమారుని వివాహం

సాయి సచ్చరిత్రలోని 46వ అధ్యాయంలో ఈ లీల ఇవ్వబడి ఉంది. ఇందులో మరిన్ని వివరాలు ఇవ్వబడినవి. నానా సాహెబ్ కుమారుని వివాహం గ్వాలియర్లో జరగవలసి వుంది. వివాహానికి ఒక రోజు ముందే దీక్షిత్ అక్కడికి చేరుకున్నాడు. నానా దీక్షితుని స్వాగతించాడు. మరుసటి రోజు ఉదయం తమ మిత్రుడైన చింతామనరావ్ వైద్యుని యొక్క గురువు గారిని కలుసుకునేందుకు వెళుతున్నామని చెప్పాడు. వివాహానికి అతన్ని ఆహ్వానించాలని నానా కోరిక.

మరుసటి రోజు ఉదయమే, నానా, దీక్షిత్, శ్యామా ముప్పురు బయలుదేరారు. మొదట ప్రయాణం రైలులోను రెండవ ప్రయాణం ఎద్దుల బండిలోను చేయవలసి వుంది. వారు స్టేషనుకు చేరుకున్నారు. అక్కడి నుండి చివరి ప్రయాణం చేయవలసి వుంది. అక్కడ టాంగా

ఒకటే వుంది. వెళ్ళి టాంగాలో కూర్చున్నారు. వారెక్కడికి పోవాల్సింది చెబుతుండగానే డ్రైవర్ వారితో "నా గుర్రాలు మిమ్ములను అంత దూరం తీసికెళ్ళలేవు. దయచేసి దిగిపోండి" అన్నాడు. వారు మరొక టాంగా కోసం వెతికారు. అపుడు దీక్షిత్ తాము తిరిగి వెళ్ళి పోవటమే మంచిదని, వివాహానికి ముహూర్తం చాలా దగ్గరలో ఉందని నానాతో చెప్పాడు.

ఏమైనా నానా వెళ్ళాలని పట్టుబట్టాడు. "కాకా" ఇపుడు తిరిగి వెళ్ళటంలో కారణం లేదు నేను లేకుండా పెళ్ళి జరుగుతుంది. అంతే కాక గురూజీని ఆహ్వానించటానికి బాబా అనుమతి పొందాను. ఏమైనా గాని నేను వెళ్ళి ఆహ్వానిస్తాను" అన్నాడు. వారివురు అలా మాట్లాడుకుంటుంటే ఒక టాంగా వచ్చింది. వారు దానిలో పయనమయ్యారు.

రోడ్డు చాలా అధ్వాన్నంగా వుంది. వారు 5 మైళ్ళు పోవాలి అయితే అది 5 కోసుల దూరం అంటే 1 కోసు 2 మైళ్ళు. మొత్తం 10 మైళ్ళ దూరం వున్నట్లుగా వుంది. అని నానా అనుకొన్నాడు. ఏమైతేనేమి గుర్రాలకు విశ్రాంతినిస్తూ చివరకు గమ్యం చేరుకున్నారు.

గురూజీని దర్శనం చేసుకున్నారు. గురూజీ వారిని దీవించారు. వారికి ఊదీ ఇచ్చి. "ఇది భగవాన్ వారి ఊది" అన్నాడు. గురూజీని ఆహ్వానించి తిరుగు ముఖం పట్టారు. మధ్యలో దారి తప్పారు. ట్రైన్ తప్పి పోతుందనుకున్నారు కానీ కాలేదు. బాబా దయ వల్ల ట్రైను సకాలంలో ఎక్కారు. దారి మధ్యలో పండ్లు కనిపిస్తే ఆహారంగా స్వీకరించారు.

చివరకు వివాహ పందిరి చేరుకున్నారు. 15 నిమిషాల తర్వాత వివాహం జరిగింది.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1846*

*అంకము 3 సంవత్సరము 2 (1924)*

*లీల 57*

## కాకా దీక్షిత్ మిత్రునికి ధన సహాయం చేయుట

కాకా దీక్షిత్ సహజంగా దయామయుడు. ఒకసారి అతని మిత్రునికి డబ్బు అవసరమయింది. ఆ సమయంలో దీక్షిత్ దగ్గర డబ్బు లేదు. రావలసిన డబ్బు వచ్చినట్లైతే మిత్రుడుకి సహాయం చెయ్యాలి అని అనుకొన్నాడు మిత్రుడు డబ్బులు తీసుకుంటాడో లేదో, అతడు తిరస్కరించకుండా ఎలా ఇవ్వాలి అని తర్జనభర్జన చేశాడు.

డబ్బు అందిన వెంటనే ఆ డబ్బును ఒక కవరులో పెట్టాడు. ఒక ఉత్తరం వ్రాసి దానితో పాటు మిత్రునికి పంపాలనుకున్నాడు. అయితే బాబా తన అనుమతి లేకుండా డబ్బు ఎవరికి ఇవ్వవద్దు అన్నాడు. బాబా అనుమతి లేకుండా కాకా ఎప్పుడు ఏదీ చేసేవాడు కాదు.

కవరును, ఉత్తరాన్ని తీసుకొని ద్వారకామాయికెళ్ళాడు. అక్కడ బాబాతో ఈ ఉత్తరాన్ని పంపవచ్చునా అని అడిగాడు. బాబా "పంపు" అన్నారు. దీక్షిత్ పంపాడు. మిత్రుడు తిరస్కరించకుండా స్వీకరించాడు.

ఆ రోజు సాయంకాలం దీక్షిత్ తన మిత్రున్ని కలిశాడు. మిత్రుడు అతనితో "రెండు గంటల క్రితం" నీ ఉత్తరం అందుకున్నాను. బాబా

కనిపించి నా భార్యతో చెప్పారు. ఈ రోజు మీ ఇంటికి వస్తున్నానని చెప్పారు. నీ భర్తకు చెప్పు నా విషయంలో మూర్ఖంగా వుండవద్దని కూడా చెప్పారు" నీ ఉత్తరం స్వీకరించమని ఒక సూచన ఇచ్చినట్లైంది అని అన్నాడు.

*ప్రస్తావన : సాయిలీల జ్యేష్ఠ శకము 1846*

*అంకం 5 సంవత్సరం 2 (1924)*

*లీల 58*

## బిల్లులు ఫకీరును చూసి భయపడుట

1914లో గణపత్ గోందు కదమ్ తన కుటుంబంతో షిరిడీకి వెళ్ళుతున్నాడు. నాసిక్ మార్గంలో వారు ట్రైనులో వెళుతున్నారు. నాసిక్ కు రెండు స్టేషన్ల ముందు దృఢకాయులైన 15 నుండి 20 మంది భిల్లులు రైలెక్కారు. ట్రైను కదలుతుండగానే వారంతా కంపార్టుమెంట్లో ప్రవేశించారు. కదమ్ అతని కుటుంబము మాత్రమే ఆ కంపార్టుమెంట్లో వున్నారు. ఆ సమయంలో కదమ్, లక్ష్మణ్ ఆర్ పంగార్కర్ వ్రాసిన భక్తి మార్గ్ ప్రదీప్ అనే గ్రంధాన్ని పఠిస్తున్నాడు. అతని కుటుంబానికి గట్టిగా చదివి వినిపిస్తున్నాడు.

కొంతమంది బిల్లులు అతనికి దగ్గరగా కూర్చున్నారు. అతడు పఠించేది వారికి ఆసక్తి దాయకమైనదని అనుకున్నాడు. అందువల్ల కొద్దిగా స్వరం పెంచి పఠించసాగాడు. వారు ఐదారు నిమిషాలు

కూర్చున్నారు. ట్రైన్ కదలుతుండగానే వారు కంపార్టుమెంటు వదలి దిగిపోయారు. కదమ్ లేచి తలుపు దగ్గర కొచ్చి చూశాడు. వారు పరుగెత్తుతున్నారు. అతడు తిరిగి తన సీటు దగ్గరికొచ్చేటప్పటికి ఒక ఫకీరు అతని సీటు ముందు కూర్చున్నారు. ఆ ఫకీరును చూసి అతడు ఎప్పుడు కంపార్టుమెంట్లోకి ప్రవేశించాడని ఆశ్చర్యపోయాడు. కదిలే ట్రైయిన్ ఎలా ఎక్కాడు అని కొద్దిసేపు ఆలోచనలోపడ్డాడు. తల పైకెత్తి చూస్తే ఆ ఫకీరు లేడు. దిగ్ర్భాంతి చెంది అంతా వెతికాడు కాని అతడు కనిపించలేదు.

వారంతా షిరిడీ చేరుకొని ద్వారకామాయికెళ్ళారు. అక్కడ బాబా "మీరు క్షేమంగా షిరిడీ చేరుకున్నారు" అన్నారు. కంపార్టుమెంట్లో కనిపించిన ఫకీరు బాబాయేనని అతనికి స్ఫురించింది. ఆ బిల్లులు దోపిడీదారులు కదమ్ ను దోచుకోవాలనుకున్నారు. అందుకే కదమ్ ప్రక్కనే కూర్చున్నారు వారు ఫకీరుకు భయపడి పరుగులు తీశారు.

కదమ్ బాబా పాదాల పై తలానించి మమ్ములను రక్షించినందుకు ధన్యవాదాలు తెలియజేశాడు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాడ శకము 1846***

***అంకము 3 సంవత్సరం 2 (1924)***

*లీల 59*

# అత్యాశ గల మద్రాసు భజన మండలి

సాయి సచ్చరిత్ర 29వ అధ్యాయంలో మద్రాసు నుంచి వచ్చిన అత్యాశాపరులైన భజనమండలి గురించి ఇవ్వబడింది. భజనమండలిలోని వార్ల పేర్లు, అడ్రసులు, ఇతర వివరాలు లేకపోయినప్పటికి కొంత వరకు ఈ లీల వారిని గురించి విశదపరుస్తుంది.

అతడిని బహు స్వామి అని పిలుస్తారు. ఎందుకంటే అతని గురువు పేరు రామ్ బహు అతడు దక్షిణ కెనరావాసి. అతని అసలైన పేరు గోవింద స్వామి, అతడు మద్రాస్ ఎలక్ట్రిక్ ట్రామ్ వేస్ లో పని చేసాడు. అతడు తన కుటుంబంతో 1915 లో భారత దేశ యాత్రకు వెళ్ళడు వారు షిరిడీని 23.08.1915 లో దర్శించారు. వారు మధురంగా పాడి భజన చేశారు. వారికి బాబా రూ. 2 . రూ. 2 విలువ చేసే బర్ఫీ ఇచ్చారు. వారు బర్ఫీని 1 రూపాయి 12 అణాలకు అమ్మేశారు. ఈ వివరాలన్ని అతడు డైరీలో వ్రాసుకునేవాడు.

ఒకరోజు అతనికి బాబా స్వప్న దర్శనమయింది. (ఈ విషయం సచ్చరిత్రలో వివరంగా ఇవ్వబడింది) దర్శనం యిన తర్వాత అనుమానితుడైన లోభి బాబాకు భక్తుడయ్యాడు. డాక్టర్ పిళ్ళై అతనిని స్వప్న దర్శనాన్ని గురించి వ్రాయమన్నాడు. అలాగే వ్రాసి పిళ్ళైకి ఇచ్చాడు. రాధా కృష్ణమాయికి భజనలంటే ఇష్టమని తెలుసుకొని ఆమె ఇంట్లో భజన చేశాడు. ఆమె అతడికి మరాఠీలో సాయిబాబా జీవిత చరిత్ర గ్రంథాన్నిచ్చింది. దానిని అతడు భద్రపరచుకున్నాడు.

బహు స్వామి భార్య ఆది లక్ష్మమ్మఅమ్మాల్ కు మధ్యాహ్న హారతి సమయంలో బాబా ఆమెకు శ్రీరామ సాక్షాత్కారం ప్రసాదించారు. మండలిలోని మిగతా వారందరికి బాబా తన యదా స్థానంలో కూర్చున్నట్లే దర్శనమిచ్చాడు. అమితానంద భరితురాలై బాబాకు భోజనం, పాయసం ప్రసాదంగా చేసి పెట్టాలని నిశ్చయించుకుంది. 30.08.1915 తారీఖున ఆమె వాటిని తయారు చేస్తూ వాటిని స్వీకరించమని బాబాను ప్రార్థించింది. వాటిని ఆతృతగా ద్వారకామాయికి తీసికెళ్ళింది. ఆ ప్రసాదాన్ని దుర్గాబాయి చివరలో వుంచింది. బాబా కదలుతూ వెనుకకు వచ్చి ఆ ప్రసాదాన్ని మొత్తం తృప్తిగా స్వీకరించుచున్న దృశ్యం ఆమె హృదయాంతరాళాన్ని తాకింది. ఆమెకు బాబా పై భక్తి మరింత పెరిగింది.

*లీల ౬౦*

# మద్యం గ్లాసులో బాబా కనిపించి హెచ్చరించుట

ఒక భక్తుడు ముంబాయి గిర్‌గావ్ షాపింగ్ ప్రాంతంలో పచార్లు చేస్తున్నాడు. అతనికి ఒక అందమైన రాధాకృష్ణ చిత్రపటం "అక్కల్ కోట్ ఫైన్ ఆర్ట్స్ గ్యాలరీ" షాపు బయట వేలాడుతూ కనిపించింది. దాని అందానికి ముగ్ధుడై చాలాసేపు దాన్ని చూస్తూ నిలబడ్డాడు. షాపు యజమానిలోనికి రమ్మని పిలవటంతో షాపులోనికెళ్ళాడు. అతని ముందు గోడ మీద ఒక పెద్ద బాబా ఫోటోను చూశాడు. ఆ షాపు యజమాని బాబా భక్తుడనుకొని అతని అనుభవాలను చెప్పమని అడిగాడు.

**అల్కహాల్ కు లవాటు పడిన శాంతారామ్ ను దాని నుండి విముక్తి గావించుట**

గోండు జగన్నాథ్ నాయక్ అనే షాపు యజమాని 1913 లో షిరిడీకి వెళ్ళాడు. షిరిడీకి వెళ్ళిన కారణాన్ని వివరించాడు. "తన స్నేహితుడైన శాంతారామ్ మద్యానికి బానిస అయ్యాడు.. తన ఆరోగ్యం రాను రాను క్షీణిస్తోంది. అతడు షిరిడీ వెళ్ళి బాబా పాదాలను ఆశ్రయించాడు. అతడికి 3 రోజుల సెలవు వున్నప్పటికి బాబా అతడిని 6 రోజులు వుండమన్నారు. బాబా అతడికి ఊదీని ప్రసాదంగా ఇచ్చాడు. అతడు ఇంటికి తిరిగి వచ్చాడు.

"అతడు మద్యం బానిసత్వం నుండి విముక్తుడయ్యాడు మరెప్పుడు దానిని స్పృశించలేదు. " అని చెప్పారు.

**ఒక నగల వర్తకుడు కుటుంబంతో షిరిడీని దర్శించటం**

ఆ భక్తుడు మరొక లీలను గురించి కూడా చెప్పాడు. "ముంబయి లో ఒక నగల వర్తకుడు వుండేవాడు. అతడు ధనవంతుడు, పేరు ప్రఖ్యాతులు గలవాడు. ఒక సందర్భంలో అతని ఇంటికి వెళ్ళాను. తన కుమారుడు మద్యానికి అలవాటు పడ్డాడని చాలా బాధగా వుందని నాతో చెప్పాడు. అతని కుమారుణ్ణి చాలా మంది డాక్టర్లు పరక్షించి ఆల్కహాల్‌తోనే, త్వరలో చనిపోతాడని చెప్పారు. ఆ పిల్లవాడికి డాక్టర్లు హితబోధ చేశారు. కాని ఆ బాలుడు ఆల్కహాలు తీసుకోకుండా ఒక్క రోజు కూడా ఉండలేనని మృత్యువును సాదరంగా ఆహ్వానిస్తానని చెప్పాడు". నాయక్ వెంటనే తన మిత్రుడు శాంతారామ్ ను గుర్తుకు తెచ్చుకొని ఆ నగల వర్తకున్ని షిరిడీ వెళ్ళమని సలహా ఇచ్చాడు. నగల వర్తకుడు తన కుమారున్ని వెంటబెట్టుకొని నాయక్ తో సహా షిరిడీ

వెళ్ళాడు. ప్రయాణంలో ఆ బాలుడు త్రాగుతూనే ఉన్నాడు. మన్మాడ్ వద్ద ఆ బాలుడు ఎడతెరిపి లేకుండా వాంతులు చేసుకోనారంభించాడు. షిరిడీకి చేరుకున్న వెంటనే వాంతులు ఆగిపోయాయి. వారు బాబా ను దర్శించుకున్నారు. తండ్రి తన కుమారుణ్ణి మద్యం నుండి విముక్తి గావించమని బాబాను వేడుకున్నాడు. బాబా వారిని షిరిడీలో 4 రోజులు ఉండమన్నారు. బాలుడు ఆల్కహాల్ నుండి విముక్తి పొందాడు.

తిరుగు ప్రయాణంలో తండ్రి కుమారుణ్ణి మద్యం తీసుకుంటావా అని అడిగాడు. కుమారుడు వద్దన్నాడు. అప్పటి నుండి అతని ఆరోగ్యం పురోగతి చెందింది. రేయింబవళ్ళు మద్యం త్రాగి, నియంత్రణ తప్పి, ఎక్కడంటే అక్కడ అపస్మారక స్థితిలో పడిపోయే ఆ బాలుడు నేను సాధారణ స్థితికి చేరుకున్నాడు. ఆ మద్యం అలవాటు అంత సులభంగా వదలిపోయినందుకు కుటుంబమంతా అమితానందం పొందారు. పిల్లవాడు బరువెక్కటం ఆరంభించాడు. ముఖంలో పేలతనం పోయింది. ఉల్లాసంగా తయారయ్యాడు. సన్మార్గంలో పడి జీవితం పై నియంత్రణ సాధించాడు.

**ఆల్కహాల్ ను ప్రసాదంగా స్వీకరించుట**

వారి షిరిడీ సందర్శనం వైశాఖ మాసంలో జరిగింది. 3 నెలల తర్వాత భాద్ర పద మాసంలో నవ రాత్రి పండుగను 9 రోజులు ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత బంధు మిత్రులతో సంతోషదాయకంగా గడిపారు.

నవరాత్రి చివరి రోజున ఆల్కహాల్ ను ప్రసాదంగా స్వీకరించటం

వారి సంప్రదాయం. అపుడు తల్లి తండ్రులు కుమారునికి ఒక గ్లాసు ఆల్కహాల్ ఇచ్చారు. కుమారుడు తిరస్కరించాడు. బలవంతం చేస్తే అతడు మద్యం గ్లాసులో బాబా కనిపిస్తున్నాడు" కాబట్టి నాకు వద్దు అన్నాడు.

అపుడు బంధువులు బలవంతం చేసి "ప్రసాదంగా తీసుకోకపోతే దేవత కోపానికి గురి అవుతావు" అనటంతో ఆ బాలుడు రాత్రంతా మద్యం స్వీకరించి, బీడి వెలిగించి పడక పై పడ్డాడు. ఆ బీడి పడకకు అంటుకొని బాలున్ని కూడా దహించి వేసింది. అలా అతని జీవితం ముగిసింది.

*ప్రస్తావన : సాయిలీల శకము 1846 అంకము 9 మరియు 10 సంవత్సరం 5 (1928)*

*లీల 61*

## తల్లి బిడ్డను బాబా ఊది రక్షించుట

సాయి సచ్చరిత్రలో జామ్నేర్ అద్భుత లీల ఇవ్వబడింది. బాబా ఒకసారి నానా సాహెబ్ చందోర్కరుకి తన విభూతితో పాటు అడ్కర్ రాసిన హారతి పంపించారు. వాటిని రామ్ గిర్ బువా నానా కు అందజేశాడు. ఆ సమయంలో మీనా తాయి నొప్పులు పడుతోంది. ప్రాణం పోయే ప్రమాదంలో వుంది. ఊది అందిన వెంటనే ఆమె తల్లి ఊదీని నొసలు పై పట్టించింది. దానితో ఆమెకు సుఖ ప్రసవమైంది. ఇటువంటి లీల మరొకటి ఇచ్చట ఇవ్వబడింది.

ముంబాయి నుండి ఒక కాయస్థ ప్రభు భార్యతో పాటు షిరిడీకి వచ్చాడు. వారు కొన్ని నెలలు షిరిడీలో ఉన్నారు. అతని భార్య గర్భవతి. ఏ సమయంలో నైనా ప్రసవం కావచ్చు. ఒక రాత్రి 10 గంటల వేళ ఆమెకు భరించరాని నొప్పులు వచ్చాయి. ఆ తల్లికి శరీరం చల్లబడిపోయింది కాళ్ళు చేతులు ఆడటం లేదు.

షిరిడీ చిన్న గ్రామం కాబట్టి హాస్పిటలుకు తీసుకోలేక పోయారు. అక్కడ నర్సులు గాని, మంత్రసానులు గాని లేరు. పొరుగున వున్న ఇద్దరు స్త్రీలు ఆమెకు సహాయం చేయడానికి వచ్చారు. శిశువు గర్భంలో అడ్డంగా వుందని తెలుసుకున్నారు. వారు అలా చెప్పటంతో అందరికి భయమేసింది. నొప్పులు తీవ్రమయ్యాయి. తల్లి బిడ్డ చనిపోతుందనుకున్నారు.

అక్కడ వున్న స్త్రీ బాబా ఊదీని నీటిలో కలిపి త్రాగించింది. బాబాను ప్రార్థించింది. 5 నిమిషాల తర్వాత ఆమె శిశువును ప్రసవించింది. అయితే బొడ్డుతాడు శిశువు మెడ చుట్టూ చుట్టుకుంది విడిపోయింది. చివరకు శిశువు శ్వాసించటం ఆరంభించాడు. తల్లి ప్రాణం రక్షింపబడింది. తల్లి ఎంతో సంతోషపడింది. ఎందుకంటె ముంబాయి డాక్టర్లు తల్లి బిడ్డ బ్రతకరని చెప్పారు. అలా చెప్పటంతో ఇంటిల్లు వారు షిరిడి సాయిని ఆశ్రయించి తల్లి బిడ్డను కాపాడుకున్నారు.

*ప్రస్తావన : సాయిలీల జ్యేష్ఠ శకము 1845*

*అంకం 3 సంవత్సరం 1 (1923)*

*లీల 62*

# ఊది మంచినీటితో ప్రాణాంతక వ్యాధిని డాక్టర్ తల్వాల్కర్ నయం చేయుట

డాక్టర్ తల్వాల్కర్ అమరావతి వాసి అయితే ఇండోర్లో తన ప్రాక్టీసును ఏర్పరచుకున్నాడు. అతడు షిరిడీని మొదట 1927లో దర్శించాడు. అప్పటి నుండి షిరిడీకి తరచు వెళ్ళేవాడు. బాబా దర్శనం చేసుకొనేవాడు. ఒకసారి షిరిడి వెళ్ళినపుడు బాబా అతనికి ఊది నిచ్చాడు. అది తన ప్రాణాన్నే కాపాడింది. ఆ ఊదీని అతడు మితంగాను, వివేకంగాను, వినియోగించేవాడు.

బాబా దయవల్ల అతని ప్రాక్టీసు బాగా పుంజుకుంది. ఇతర డాక్టర్లు తమ రోగులను చికిత్స చేసే సమయంలో ఏదైనా కష్టమొస్తే తల్వాల్కర్ని సంప్రతించమని చెప్పేవారు. డాక్టర్ తల్వాల్కర్ గారు మొదట బాబాకు పూజ చేసి ఆ తరువాత హాస్పిటల్ కు వెళ్ళి చికిత్స చేసేవాడు ఇది అతని దైనందిక చర్య.

ఒకసారి డాక్టర్లు తమ రోగిని డాక్టర్ తల్వార్కర్ ను సంప్రతించమని చెప్పారు. అతడు ఇంటి నుండే కాల్ చేశాడు. రోగి మృత్యు ముఖ ద్వారం లో వున్నాడని తల్వార్కర్ కు అర్థమైంది. అతడు బంధువులను ఓదార్చాడు. డాక్టరు ఇంటికొచ్చి బాబా ఫోటో ముంది నిలబడి "బాబా రోగి అన్ని రకాల మందులు వాడి విఫలుడయ్యాడు. ఈ రోగిని కాపాడే వారు మీరొక్కరే" అని ప్రార్థించాడు.

ప్రార్థన చేసిన తర్వాత రోగికి బాబా ఊదీ ఇస్తే అంతా ఆయనే చూసుకుంటాడులే అన్న తలంపు అకస్మాత్తుగా తట్టింది. అపుడు అతడు ఒక పన్నాగము పన్నాడు. అతడు ఒక ఖాళీ బాటల్ తీసుకొని దానిని నీటితో నింపి దానిపై మోతాదు గుర్తులు వేశాడు. 3 పాకెట్లు ఊదీని మెడిసన్ కౌంటర్ దగ్గర పెట్టాడు. బంధువులు కౌంటర్ దగ్గరకొచ్చినపుడు డాక్టరు గారు అతనితో ఈ మందు రోగిని మెరుగుపరుస్తుంది. మూడు గంటలకొకసారి ఒక ప్యాకెట్ మందును కలిపి రోగికి ఇమ్మన్నాడు. సాయంకాలం వచ్చి రోగి పరిస్థితిని తెలుపమన్నాడు. ఆ రోజు సాయంకాలం బంధువులు వచ్చి రోగి పరిస్థితి మెరుగుపడిందని చెప్పాడు. అపుడు డాక్టర్ తల్వాంకర్ మామూలు మందులు ఇచ్చాడు. క్రమేణా రోగి కోలుకున్నాడు. పూర్తిగా కోలుకున్నాక రోగి, డాక్టరు గారి ఆఫీసుకొచ్చి కొంత పైకం అదనంగా కలిపి బిల్లు చెల్లించాడు. డాక్టరు అదనపు సొమ్మును తిరస్కరిస్తూ "నేను నిన్ను మృత్యువాత నుండి బయటపడవేయలేదు. ఎవరో దయతలచి నిన్ను కాపాడారు. ఆ భగవంతుని ప్రణాళికలో నేను ఒక సాధనము మాత్రమే. బాబా ఊదీనే ఆ పని చేసింది. కాబట్టి నీవు తప్పక షిర్డిని దర్శించుకో" అని అన్నాడు.

కొన్నాళ్ళ తర్వాత డాక్టరు గారే ఆ రోగిని షిరిడీకి తీసుకొచ్చాడు. కృతజ్ఞత భావం గల ఆ రోగి హుండీలో పెద్ద మొత్తం దక్షిణగా వేశాడు. వారు పూజ గావించి హారతికి హాజరయ్యారు. అపుడు డాక్టర్ రోగితో వీరు సాయి బాబా నీకు పునర్జన్మనిచ్చినవారు. నా మందులు నీకు పని చేయలేదు. బాబా ఊది, వారి దయ మాత్రమే నీపై పనిచేశాయి" అన్నాడు.

ఈ నిజ సంఘటన 1937లో జరిగింది. అయితే బాబా డాక్టరు గారికి ఇచ్చిన ఊది 1917నాటి ఊది.

*ప్రస్తావన : నిర్వాణి చా శకము*

*లీల 63*

# కవాజిపాటిల్ బాబా సలహాను అలక్ష్యం చేసి విపత్తు నెదుర్కొనుట

కవాజిపాటిల్ ముంబయిలోని అంధేరిలో నివసించేవాడు. తన తండ్రి జ్ఞాపకార్థం ఒక గుడి కట్టించాలని అతని ప్రగాఢ కోరిక. ఆ గుడిలో వాణి దేవి విగ్రహాన్ని ప్రతిష్ట చేయమని ఒక పరిచయస్థుడు సలహా ఇచ్చాడు. ఇద్దరు కలిసి వెళ్ళి విగ్రహాన్ని ఎంపిక చేసుకున్నారు. బేరసారాలు కూడా ముగిశాయి.

కవాజిపాటిల్ బాబా సలహా కోసం షిరిడి వెళ్ళాడు. ప్రతి విషయము బాబాకు చెప్పాడు. అపుడు బాబా "వద్దు క్రొత్త విగ్రహాన్ని ప్రతిష్టించవద్దు. మీ పూర్వీకులు పూజిస్తున్న విగ్రహాన్ని ప్రతిష్టించు" అన్నారు. అతని పరిచయస్థుడు క్రొత్త విగ్రహాన్ని ప్రతిష్టించమని చెప్పి ఒప్పించినందున అతడపుడు డోలాయమానంలో పడ్డాడు. కవాజి బాబా అదే ప్రశ్న పదే పదే అడిగాడు. బాబా కూడా పదే పదే అదే సమాధానం ఇచ్చాడు. కవాజి బాబాను అదే ప్రశ్న అడుగుతూ విసిగించాడు. చివరకు బాబా కవాజీతో "కొత్త విగ్రహం

ప్రతిష్ఠించవద్దు. మీ పూర్వీకులు పూజించే విగ్రహాన్ని ప్రతిష్ఠించమని పదే పదే చెప్పాను గదా" అన్నారు. ఇపుడు నీకిష్టమొచ్చినట్లు చేయి. జరగబోయే పర్యవసాలను భరించవలసి వుంటుంది.

కవాజి ఇంటికి తిరిగొచ్చి విగ్రహా ప్రతిష్టాపనకు అన్ని సదుపాయాలు చేసుకున్నాడు. పరిచయస్థుడు వచ్చిన రోజున ప్లేగు వ్యాపించింది. చాలామంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. అది చూసి పరిచయస్థుడు తన గ్రామానికి పరిగెత్తికెళ్ళాడు. ఆ పరిచయస్థునిపై కవాజకి నమ్మకం సడలింది. కవాజ తనంత తానే మరొక దేవతా విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు నిశ్చయించుకున్నాడు. దేవత ప్రతిష్ట జరిగిన తర్వాత కవాజి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. పూర్తిగా జబ్బు పడ్డాడు. మృత్యు ముఖ ద్వారం వద్ద ఊగిసలాడుతున్నాడు. బాబా దయ వల్ల చివరికి కోలుకున్నాడు. బాబా పై నమ్మకం బాగా బలపడింది. షిరిడీ వెళ్ళి తన తలను బాబా పాదాల పై మోపాడు. అపుడు కూడా బాబా "మీరు పూజించే విగ్రహాన్నే ప్రతిష్ఠించు", ఇపుడున్న విగ్రహాన్ని తొలగించు" అన్నారు. బాబా సలహాను పాటించి సుఖశాంతులు పొందాడు. కృతజ్ఞతగా బాబా దివ్యత్వం, దయాగుణం పై ఒక భజన వ్రాశాడు.

*ప్రస్తావన : సాయిలీల కార్తిక శకము 1847*
*అంకం 8 సంవత్సరం 6 (1929)*

*లీల 64*

# అగుల్ కరీమ్ ఖానును షిరిడీలో బాబా 10 రోజులు వుంచుట

బాబా సామాన్య ప్రజలతో నిర్మల హృదయంతో సంభాషించేవారు. మురళీగాన నాట్యాన్ని, అభినయాన్ని తిలకించేవారు. పాటలను, గజల్సు వింటూ మెచ్చుకోలుగా తల ఆడించేవారు అయినప్పటికి అతని సమాధి చెదిరేది కాదు"

*ప్రస్తావన : సాయి సచ్చరిత్ర అధ్యాయము 4. ఓవి 49*

బాబా తరచు పాదాలకు చిన్ని గజ్జెలు కట్టి అమితానందంతో నాట్యంచేసేవారు. ప్రతిభను ప్రశంసిస్తూ హృదయ పూర్వకంగా స్పందించేవారు. ప్రఖ్యాత హిందుస్థాన్ సాంప్రదాయ గాయకుడి గురించి ఒక లీలగా క్రింద చెప్పబడినది. అతన్ని బాబా షిరిడీలో 10 రోజులు ఉండమన్నారు.

ఏ సంగీత విద్వాంసుడైనా, గాయకుడైనా లేక ప్రతిభ గల ఏ వ్యక్తి యినా బాబా దర్బారులో ప్రదర్శన ఇవ్వటం ఆచారం. బాబాకు సంగీతమంటే చాలా ఇష్టం. దానిపై అతనికి విశేష జ్ఞానముండేది. అగుల్ కరీమ్ ఖాన్ ప్రతిభ గల గాయకుడు. కిరణ్ఘురానా నుండి హిందూస్థాన్ సంప్రదాయ సంగీతంలో పట్టభద్రుడయ్యాడు. ఇతడి స్వరం ఘంటానాదంలా వుండేది. అతడు వివేక వంతుడైనందున, వారి పేరు ప్రఖ్యాతులు దూరప్రాంతాలకు వ్యాపించాయి.

1914లో ఖాన్ సాహెబ్ కు అమల్నేర్ లో ప్రోగ్రామ్ ఉండేది.

అక్కడికి అతన్ని ఆహ్వానించినవాడు ప్రతాప్ షేఠ్. ఆ ప్రోగ్రామ్ కి శ్రీమాన్ బుట్టి, ఇతర భక్తులు హాజరయ్యారు. వారు అతన్ని షిరిడీకి ఆహ్వానించారు. షిరిడీని దర్శించాలనే ఉద్దేశ్యముతో అతను ఇతర ప్రోగ్రాములన్నింటిని రద్దు చేసుకున్నాడు. ఖాన్ సాహెబ్ గారికి సాధువులన్నా, సన్యాసులన్నా అమిత గౌరవము బాబాను దర్శించుకోవటానికి ఇది ఒక మంచి అవకాశమనుకొన్నాడు.

అతడు, అతని శిష్య బృందం, ఇతర సంగీత విద్వాంసులు షిరిడీ చేరుకున్నారు. వారంతా కోతెపాటిల్ గృహంలో విడిది చేశారు. సాయంకాలం ద్వారాకామాయిలో భజన ప్రారంభమయ్యేటప్పటికి ఖాన్ సాహెబ్ గాయకులతో పాటు కూర్చున్నాడు. ఆ తరువాత బాబా దర్శనం చేసుకున్నాడు. బాబా అతడిని దీవించి అతని క్షేమ సమాచారాలు, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అపుడు బాబా అతన్ని మరాఠీలో ఒక భజన చెయ్యమన్నారు. "హేచి దాన్ దే గాదే వా" అనే భజనను వీనుల విందుగా మధుర స్వరంలో శ్రావ్యంగా ఆలాపించాడు. భగవంతుడు నాకు సంగీతమనే వరం ప్రసాదించినందుకు నిన్నెప్పటికి మరువను దేవా. *హెచి దాన దెగా దేవా..* (పిల్లో రాగంలో గల తుకారాంగారి అభంగ్) బాబా కళ్ళు మూసుకొని ఎంతో శ్రద్ధతో ఆ భజనను ఆనందించారు, ఆస్వాదించారు. అపుడు బాబా ఒకరు ఇవ్వలేని వరాన్ని నీవు కోరుకున్నావు. షిరిడీ వదలి వెళ్లేందుకు తొందరపడకు. నీ కుటుంబాన్ని గురించి విచారించకు అంతా సవ్యంగా వుంటుంది అన్నారు. కోతె పాటిల్ వైపు తిరిగి బాబా వీరికి షిరిడి తరహాలో మర్యాద చేయండి అని పలికారు.

మరుసటి రోజు ఖాన్ సాహెబుకు తన భార్య నుండి టెలిగ్రామ్

వచ్చింది. కూతురు గులాబ్ తీవ్రమైన జబ్బుతో వుంది ఇంటికి రమ్మని ఉన్న ఆ టెలిగ్రామును ఖాన్ సాహెబ్ బాబాకు అందజేశాడు. బాబా అతడి కుటుంబాన్ని షిరిడీకి రప్పించమని అడిగారు. తల్లి, బిడ్డలిద్దరు షిరిడి వచ్చారు. మృత్యు ముఖంలో వున్న తన కూతురును ఎత్తుకొని వెళ్ళి బాబా పాదాలపై ఉంచాడు.

బాబా తన చిలుము నుండి కొంత బూడిద తీసుకొని బెల్లం కలిపి దానిని నీటిలో కలిపి త్రాగమని అమ్మాయికిచ్చారు. ఈ చికిత్స జరిగిన రెండు రోజుల తర్వాత ఆ అమ్మాయి తన కాళ్ళపై నిలబడింది. ఖాన్ సాహెబ్ ను తన కుటుంబాన్ని బాబా 10 రోజులు షిరిడీలో పెట్టుకున్నారు.

ఆ పది రోజులలో ఖాన్ సాహెబ్ ఇతర భక్తులను "బాబాకు ఏ భజనలంటే ఇష్టం" అని అడిగాడు. వాటిని తెలుసుకొని కంఠస్థం చేసి, ప్రాక్టీసు చేసి బాబా ముందు పాడటానికి సిద్ధంగా ఉన్నాడు.

గాయక బృందం, శిష్యబృందం అంతా కలిపి 20 మంది. తాహరాభాయి, శ్రీమతి కోతె పాటిల్ ను తాను ఇంటి వంటలో సహాయం చేయవచ్చునా అని అడిగింది. అపుడు ఆమె "మీరు చెప్పింది బాగుంది. కాని మీ బాగోగులు చూసుకొమ్మని బాబా ఆదేశించారు. మీరు ఇష్టంగా ఏమి తింటారో చెప్పండి. మీకు ఎలా చేస్తే తినగలరో చెప్పండి" అని అడిగింది. రాత్రి తహరాబాయి కొన్ని భజనలు చేసి "గాలియాన్ లో టంగా" అనే దానితో ముగించింది. ఆమె భజనలు విని బాబా చాలా సంతోషపడ్డారు.

ఖాన్ సాహెబ్ పూనాలోని తన సంగీత పాఠశాల గురించి

ఆదుర్దా వుండేది. ఖాన్‌ను వెళ్ళటానికి అనుమతినిస్తూ, "పోవటానికి తొందర పడుతున్నావు కాని పూనాకు వెళ్ళకు, వరహాద్ కు వెళ్ళు ప్రత్తి చెట్టులు మంచి కాపులో ఉన్నాయి" అన్నారు అపుడు బాబాకి ఇష్టమైన భజనలను హృద్యంగా ఆలాపించాడు.

– *జొ కా రంజలె గాంజలె త్యాసి మణ్మజెజొ ఆపులె*

– *ఇస తన్ ధన్ కీ కౌన్ బఢాఈ*

*దెఖతె నౌహొ మెం మిట్టీ మేలాఈ* అనే భజనను ఖాన్ సాహెబ్ శ్రావ్యంగా ఆలాపించాడు.

బాబా అతడిని దీవించి, వీపు తట్టి ఒక వెండి నాణెం ఇస్తూ "ఈ నాణాన్ని ఖర్చు చేయవద్దు ఎల్లప్పుడు నీ జేబులో ఉంచుకో" అన్నారు. అతడు 5 రూపాయలు తారాభాయికిచ్చి తన ట్రంకులో పెట్టుకోమన్నారు బాబా పెద్ద మొత్తంలో "పేడా" లను తీసికొని ఆమె "ఊటి" (Ooti) లో పెట్టారు. ఊటిని నింపడం మహారాష్ట్రలో ఆచారం. గౌరవప్రదంగా స్త్రీలు తమ తలను చీర కొంగుతో కప్పుకుంటారు. ఆమె కడుపుకు చుట్టుకున చీర కొంగును తన రెండు చేతులను క్రింద ఉంచి బాబా దీవెనలనందుకుంది. (గురువు కొబ్బరి కాయ గాని లేక మరేదైనా ఇస్తుంటారు) ఇక్కడ సద్గురు సాయి బాబా ఆమె ఊటిలో నిండుగా "పేడా"లను ఉంచారు.

బాబా భక్తుడైన వాడు ఇలా బాబా దీవెనలను పొందుతుంటాడు.

***ప్రస్తావన : సత్సాగర్ దీపావళి విశేష్ అంకం.***

***సెప్టెంబరు మరియు అక్టోబరు 2001.***

*లీల 65*

# కిర్లోస్కర్ నాటక మండలికి చెందిన గణపత్ రావ్ బోడాస్ షిరిడీని దర్శించుట

గణపత్ రావుకు సాధువులన్నా, సన్యాసులన్నా ఇష్టం లేదు. ఎవరైనా తన స్నేహితులు అటువంటి వారిని కలిస్తే వారిని హేళన చేసేవాడు. ఒక సందర్భంలో అతడు కొద్ది సేపు అహ్మద్ నగర్ లో అగవలసి వచ్చింది. అనుకోకుండా షిరిడీని దర్శించాలనే బలమైన కోరిక కలిగింది.

అతని స్నేహితుడు బాలా సాహెబ్ మిర్ కర్ కోపర్ గాంవ్ లో మామలత్ దార్. అతన్ని సంప్రతించి షిరిడీకి వెళ్ళాలనే తన కోరికను తెలియజేశాడు. ఆదివారం రోజు ఆ ఇరువురు షిరిడీ వెళ్ళారు.

ఇరువురు ద్వారకామాయికి వెళ్ళి బాబా పాదాలకు ప్రణమిల్లారు. బోడాస్ బాబాకు ఒక కొబ్బరికాయ ఇచ్చారు. బాబా దక్షిణ అడిగాడు. అలాగే తన చిలుమును పొగాకుతో నింపమన్నాడు. అలా బాబా అడిగితే భక్తుడు గౌరవంగా భావిస్తాడు. బోడాస్ దక్షిణగా ఒక రూపాయి బాబా ముందుంచాడు. బాబా తనదైన ధోరణిలో అతని బాగోగులు విచారించాడు. అపుడు బాబా జనం తమలో తాము పోట్లాడుకుంటుంటే ఒక్కడు ఏమి చేస్తాడు" అని అన్నారు. బోదాస్ తన అసిస్టెంటుతో పోట్లాట పెట్టుకున్నాడు కాబట్టి అలా ప్రశ్నించాడు. మధ్యాహ్న భోజనానికి ఉండమని చెప్పారు బాబా.

బోదాస్ భోజన శాలకు వెళ్ళాడు. అక్కడ ఒకరు దక్షిణ ఎంత

ఇస్తావు అని అడిగాడు. "బాబా దక్షిణ అడిగితే నీ పర్సు ఖాళీ అవుతుంది" అన్నాడు. ఆ మాట నచ్చినందున అతడు చెప్పినట్లే చేయాలని నిశ్చయించాడు. అతడు వెళ్లే సమయం ఆసన్నమవుతూనే అనుమతి కోసం బాబా దగ్గరికెళ్ళాడు. బాబా అనుమతినిచ్చి దక్షిణ అడిగాడు. అవకాశాన్ని చేజార్చకుండా బాబా అడిగిన వెంటనే దక్షిణ ఇచ్చేశాడు. పర్సు ఖాళీ అయింది. బాబా అతడిని దీవించి, ఊదీ నొసటన పెట్టి నీవు నాకు దక్షిణ ఇచ్చినట్లే, శ్రీమన్నారయణుడు నీకు విశేష సంపదనిస్తాడు" అని అన్నారు.

షిరిడీ దర్శనం తర్వాత బోదాస్ ప్రఖ్యాత నటుడయ్యాడు. పేరు ప్రఖ్యాతులతో పాటు సంపద కూడా వచ్చింది. షిరిడి యాత్ర తర్వాత తాను డబ్బులో మునిగి పోయానని, బాబాకు ఇచ్చిన దక్షిణ వెనుకకు తిరిగి వచ్చిందని పేర్కొన్నాడు.

*ప్రస్తావన : సాయి సాగర్ దీపావళి విశేష్ అంకం*

*సెప్టెంబర్ మరియు అక్టోబరు 2001*

*లీల 66*

## బరోడాకు చెందిన బాయి సాహెబ్ షిరిడి సందర్శించుట

1904వ సంవత్సరం రోజున రాజ కుటుంబానికి చెందిన బాయి సాహెబ్ బాబా దర్శనానికి వచ్చింది బాయీ సాహెబ్ పరివారంలో ముంబయిలో ప్రఖ్యాత గడించిన డాక్టరు సర్‌ఫిరోజ్ షామెహతా, సర్ బాలచంద్ర బట్వాడేకర్ మరియు వారి సిబ్బంది ఉన్నారు.

వారు చాలా బహుమతులు తెచ్చారు. వాటిలో ఒక పళ్ళెం నిండా వెండి నాణాలు, మరొక పళ్ళెం నిండా మేలిమి బంగారు వున్నది. వాటిని బాబా ముందు ఉంచారు. అయితే బాబా వాటిని చూడనుకూడా లేదు. స్పర్శించటం మాట దేవుడెరుగు. ఆ బహుమతులను తిరిగి ఇచ్చేశాడు బాబా.

ఆ సమయంలో మహల్సాపతి బాబాతో కూర్చుని వున్నాడు. వారి ఆ బహుమతులను అతనికిచ్చారు. బాబాను సంప్రతించకుండా మహల్సాపతి ఎవరి వద్ద ఏదీ గైకొనడు. అపుడు బాబా *"ఆపల్యాలా గివేశీ కాయ కర్తవ్యకి ఆపల్యాలా ఆపలీ గరిబేవ చాంగలీ"*

"ఆ మేలిమి బంగారంతో ఏమి చేస్తాము. మన పేదరికం మనకు బాగానే వుంది" అన్నారు. వచ్చిన పరివారం బహుమతులివ్వకుండానే తిరిగి వెళ్ళిపోయారు.

***ప్రస్తావన : సాయిసాగర్ దీపావళి విశేష అంకం సెప్టెంబర్, పత్రిక అక్టోబరు 2001***

*లీల 67*

## M.B. రేగే బాబా పై ఇచ్చిన కొన్ని అంతర్గత నిజాలు

1968 సెప్టెంబర్ 3వ తారీఖున రేగే వ్రాసిన ఉత్తరం నుండి నేను ఉదహరిస్తున్నా.

"మీ ప్రశ్నలకు సమాధానాలు సంక్షిప్తంగా ఇస్తాను. మొదటిది బాబా వర్చస్సు – అతడు గోధుమ వర్ణంలో ఉండేవాడు. అయితే

అతని ముఖంలో వర్ణించలేనంత వెలుగుండేది. అపుడపుడు ముఖం చుట్టూ ఒక కాంతి వలయం కనపడేది. రెండవ విషయం బాబా ఎత్తు, అతడు దాదాపుగా 56 అడగుల 10 అంగుళాలు వుండేవారు. మూడవ విషయం బాబా దినచర్య. అతని దైనందిన చర్యలలో ఉదయాన్నే వరండాలో కూర్చొని ముఖం చేతులు కడుక్కునే వారు. తరువాత తన ఆసనం పై కూర్చొని పొగాకు పీల్చేవారు. తరువాత ప్రజలు దర్శనానికి వచ్చేవారు. ఒక గంట తర్వాత లెండీకి వెళ్ళేవారు. ఈ మార్గం గ్రామం గుండా వుండేది. రాధా కృష్ణమాయి లెండీకి వెళ్ళే రోడ్డును ఊడ్చేది. ఊడ్చిన రోడ్డులో ఎవరు నడవకుండా చూసేది.

"లెండిలో ఒక లోతైన కాలువ వుండేది. కొందరు బాబా వెంట వచ్చే వారు. మరికొందరు బాబా తిరిగి వచ్చునపుడు కాచుకొని వుండేవారు. లెండీలో ఒక గంట వుండేవారు. తిరిగి వచ్చేటపుడు పాదాలను ప్రక్షాళనం చేసికొని బిక్షకెళ్ళేవారు. నా సందర్శనలలో బాబా వెంట వెళ్ళేవాణ్ణి. నాకు తెలిసినంత వరకు లెండీకి దినానికి ఒక సారి వెళ్ళేవారు.

నాలుగవది బాబా ఆహారపుటలవాట్లు. బాబా మాంసాహారం తినటం నేనెప్పుడు చూడలేదు. 1911 నుండి 1918 వరకు భక్తులు పదార్థాలను తయారు చేసి నైవేద్యంగా పంపినప్పటికి, బాబా స్పృశించే వారు కారు. భిక్ష నుండి వచ్చిన ఆహారాన్నే స్వీకరించేవారు. సచ్చరిత్రలో పేర్కొన్న వాటిని సవరించేందుకు నేను ఒప్పుకోను. నాకు తెలిసినంత వరకు అల్పాహారం ఎప్పుడూ స్వీకరించలేదు. అతని భోజనం హారతి తర్వాత స్వీకరించే మధ్యాహ్న భోజనం మాత్రమే."

**బాబా ఆసనము**

బాబా ఆసనాన్ని గురించి కాకా దీక్షిత్ ఇలా పేర్కొన్నారు. ఇంత క్రితం ద్వారాకామాయి నేల అంతా మట్టితో కూడి చెమ్మగా ఉండేది. తరువాత నేలను చదును చేశారు. అప్పుడు చలికాలం, చలి తీవ్రంగా వుండేది. ఏదైనా మార్పుకు సులభంగా బాబా ఒప్పుకునేవారు కాదు. కాని ఆ రోజున రాళ్ళు వేసే వరకు బాబా చావడిలో పడుకున్నారు. దీక్షిత్ ముంబాయి నుండి పనివారిని, తాపీ వారిని తెప్పించాడు. రాత్రంతా నూనె దీపం వెలుతురు లో వారు పని చేశారు. ఆ పనిని చాటుగా ముగించారు.

రాళ్ళు చాలా చల్లగా వున్నందున వాటిపై నిలబడటం సాధ్యం కాలేదు. బాబా ఉషోదయాత్పూర్వమే లేచి ద్వారకామాయికి వస్తారు. ఒంటరిగా తన ఆసనం పై కూర్చుంటారు. బాబా ఆసనం పై కూర్చుంటే చల్లదనంగా వుంటుంది కదా అని దీక్షిత్ భావించాడు. అందువల్ల బాబా కూర్చునే చోట దూది పరుపు వేశాడు. దానిపై బాబా ఉపయోగించే సంచిని వేశాడు. బాబ పరుపును చూసి దాన్ని తీసేయమన్నారు. తన సంచి పైనే కూర్చున్నారు.

బాబా సాధారణ ప్రత్తి పరుపు అంగీకరించరని వెంటనే వారు బయలు దేరి సంచి బట్టతో పరుపు చేశారు. బాబా దాన్ని తిరస్కరించలేదు.  ఆ రోజు సాయంకాలం పర్యవేక్షణ తరువాత వారు వేసిన పరుపును తీసేయమని చెప్పారు. అందువల్ల ప్రతి సాయంకాలం దీక్షిత్ పరుపును తన వాడకు తీసికెళ్ళి మరుసటి రోజు ఉదయాన్నే

తెచ్చేవాడు. అందువల్ల గోనె సంచినే తన పరుపు ఆసనంగా స్వీకరించారు.

*ప్రస్తావన : సాయిలీల మార్గశిర శకము*

*1857, సంవత్సరం 12 (1936)*

*లీల 68*

# ద్వారకామాయిలో శ్యామారావ్ జయకర్ గీసిన బాబా చిత్ర పటం

ఈ అందమైన, పేరొందిన బాబా చిత్ర పటము ద్వారకామాయి భంగిమలో ఉంటుంది.

సంప్రదాయంగా తల్లి బిడ్డను సంరక్షిస్తుంది. తండ్రి దినమంతా పనిచేసి ఇంటికొస్తే పిల్లవాడు తండ్రి దగ్గరికి పరిగెత్తి పోతాడు. బయట ఆడుకునే పిల్లవానికి దుమ్ము పట్టినా, ముక్కు కారుతున్నా, తండ్రి వాడి తల్లిని పిలచి పిల్లవాడిని శుభ్రం చేయమంటాడు. తల్లి దుమ్ము పట్టిన పిల్లవాణ్ణి ప్రేమతో హృదయానికి హత్తుకొని శుభ్రం చేస్తుంది. పిల్లవాడు పరిశుభ్రమై, మంచి దుస్తులు ధరిస్తూనే తండ్రి "ఈ పిల్లవాడు నావాడంటాడు"

ఈ సాదృశ్యంతో ద్వారకామాయి భంగిమను వాఖ్యానించవచ్చు. బాబా మెట్ల కమ్మీ ప్రక్కన కూర్చునేవాడు. అతని ఆకృతి త్రికోణాకారంలో బిల్వ పత్ర శిఖరములో ఉంటుంది. బాబా తల్లిలా

పిల్లలను పిలచి వారికి ఆశ్రయమిస్తాడు. కాకడహారతి "శాంతి, క్షమలకు మీరు మేరు పర్వతము సంసార సముద్రాన్ని దాటడానికి మీరు నావ వంటి వారు" అని అంటుంది.

బాబా ఎడమ చేయి కమ్మీ పై ఉంటుంది. వ్రేళ్ళు స్పష్టంగా ఉంటాయి. ప్రతి వ్రేలు ముద్రాభంగిమలో ఉంటాయి. 1.త్రిగుణాలైన సత్వ, రజస్సు, తమస్సు 2. త్రిశరీరాలైన స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు 3. అరిషడ్వార్గాలతో కూడిన ఇంద్రియాలు 4. ప్రాణ, అపాన, ఉదాన, వ్యాస, సమాన మనే పంచ వాయువులు 5. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశాలైన పంచకోశాలు.

ఎడమ చేతి మధ్య వ్రేలు, ఉంగరపు వ్రేలు, చిటికెన వ్రేలును లోనికి త్రిప్పిన, అవి మనసు, బుద్ధి, చిత్తాన్ని తెలియజేస్తాయి. ఇవన్నీ లోపల జీవాత్మలోనే వుంటాయి. చూపుడు వ్రేలు బయట వుండి క్రిందికి చూపిస్తూ ఉంటుంది. ఇది అహన్ని తెలియజేస్తుంది. ఇది దయగల మాతను తెలియజేస్తుంది. మాతను తెలియజేస్తూ మాతలా "దయతో" మీ తప్పులతో, ప్రాపంచిక కోరికలతో వచ్చేయండి. మిమ్ములను జోలపాడి ఊపటానికి నా ఒడి ఎప్పుడు సిద్ధంగా వుంటుంది" అంటుంది. కుడి కాలును మోకాలు దగ్గర వంచినపుడు బిడ్డ అక్కడ పరుండుతాడు. భూమికి ఆనించి ఎడమ కాలు ఆమె దృఢ సంకల్పాన్ని తెలియజేస్తుంది. మాతలా బాబా "మిమ్ములను ఆదరిస్తారన్న నా వాగ్దానం దృఢమైనది. మీరు నా వైపు ఒక అడుగు వేస్తే, నేను మీ వైపు 10 అడుగులు వేస్తాను" అని అంటున్నారు.

బొటన వ్రేలు పరబ్రహ్మను తెలియజేస్తుంది. అది తన వైపే ఉంటుంది. జీవాత్మ యొక్క అన్ని కల్మశాలను, అవలక్షణాలను, ఈ పరబ్రహ్మమే లేక సద్గురు మాత్రమే ప్రక్షాళనం చేయగలదు. ఈ అందమైన చిత్ర పటం వీటన్నింటిని తెలియజేస్తుంది.

*లీల 69*

## డాక్టర్ కేశవ్ బి.గవాంకర్ బాబా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలియజేయుట

బాబా దివ్యత్వన్ని గురించి అతడి లీలలను గురించి ఎన్నో సంపుటాలు వెలువడ్డాయి. బాబా షిరిడీలో ఫకీర్ లాగే జీవించారు. బాబాకు కొంటె చేష్టలు చేయడం, నాట్యం చేయడం, పాటలు పాడటం, హాస్యాలాడటం లాంటి మానవతా లక్షణాలుండేవి. వీటి వల్ల భక్తులకు సులభంగా అందుబాటులో ఉండేవారు. భక్తులు గ్రామీణులు కావచ్చు, లేక లాయర్లు కావచ్చు. ఇచట కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇవ్వబడ్డాయి.

**బాబా హృదయ పూర్వకంగా నవ్వటం, చిలిపి చేష్టలాడటం**

తాత్యా, మహల్సాపతి, బాబా ద్వారకామాయిలో నిద్రిస్తున్నపుడు, బాబా లేచి మహల్సాపతి పాదాలను తాత్యా ఎద పైన లేక తాత్యా పాదాలను మహల్సాపతి ఛాతీ మీద పెట్టెవాడు. వారు లేచి చూచి ఎవరు ఈ పని చేశారని బాబాను అడిగేవారు. బాబా హృదయ పూర్వకంగా నోరార నవ్వుకునేవారు.

**శరీర మర్దన**

ఎపుడైన భక్తుడు తన శారీరక బలం వల్ల విర్రవీగుతున్న ఎడల బాబా వాడిని పిలచి తనకు శరీర మర్దన చేయమని అడిగేవారు. అటువంటి వారిలో ముఖ్యులు భయజి కోటే, శ్యామా, తాత్యాకోటే, మధుఫస్లే, అన్నా చించినీకర్, మోసీభాయి, దుర్గాభాయి. వారు చెమటలో తడిసి ముద్దయ్యేంత వరకు శరీర మర్దన చేయమని అడిగేవారు. వారు చేయి ఎత్తేందుకు కూడా బలం లేనపుడు అపుడు బాబా వారిని ఆపమని అడిగేవారు. అపుడపుడు ఇద్దరిని మర్దన చేయమని అడిగేవారు.

అపుడపుడు బాబా భక్తుల మధ్య తగాదా పెట్టేవారు. శ్యామా, రామ దాసీల తగాదా ఉదాహరణగా చెప్పుకోవచ్చు. బాబా తనకు కడుపు నొప్పిగా వుందని మందు తీసుకురమ్మని అబద్ధం చెప్పి రామ్ దాసి ను పంపించేవారు. రామ దాసి అటు పోతూనే విష్ణు సహస్రనామం పుస్తకం తీసి శ్యామాకిచ్చేవారు. రామదాసి తిరిగొస్తూ నే పుస్తకం కోసం శ్యామాతో పోట్లాడేవాడు.

ఒక్కొక్కసారి మోసీభాయి. అన్నా చంచినీకర్ ఒకేసారి బాబాకు మర్దన చేసేవారు. వారివురు ఒకరినొకరు దగ్గరకొస్తూ అన్నాచించినీకర్ మోసీభాయిని ముద్దు పెట్టుకోవాలను కుంటున్నాడు అనే వారు బాబా. దాంతో ఇరువురు పోట్లాడుకునేవారు.

**తాత్యాకోటే పాటిల్, బాబా మధ్య సంబంధం**

వీరిద్దరి మధ్య ఋణానుబంధాలు గాఢమైనవి, నిగూఢమైనవి, అర్థముకానివి.

సాయిసచ్చరిత్ర 42వ అధ్యాయం 65, 68 ఓవీలలో తాత్యాకోసం బాబా ప్రాణత్యాగం చేశాడని వుంది. తాత్యా కోలుకుంటూ బాబా నిర్యాణం చెందారు. ప్రపంచాన్ని వీడారు.

వారి సంబంధం మిత్రుల కంటె, తోబుట్టువుల కంటె గాఢంగా వుండేది. ఒకే చోట వారు కలిసి మెలిసి ఆడుకునే వారు, తినేవారు, నిద్రించేవారు. వారివురి చర్యలు కొన్ని ఈక్రింద ఇవ్వబడినవి.

వేసవికాలం షిరిడీలో చాలా వేడిగా వుండేది. బాబా తాత్యాను ప్రజ్వలించే ధుని ముందు నిద్రించమనేవారు. తాత్యా గాఢ నిద్రలో న్నపుడు బాబా అతడికి దుప్పటి కప్పేవారు. చెమట పట్టినపుడు తాత్యా లేచి చెమట తుడుచుకుంటూ ఎవరీ పని చేశారని అడిగేవాడు. బాబా పకపక నవ్వుతూ సమాధానమిచ్చేవారు.

బాబా తాత్యాను అపుడపుడు గిల్లేవారు. ఇలా ఎందుకు చేస్తున్నావని తాత్యా అడిగితే బాబా నవ్వేవారు.

తరచుగా బాబా తాత్యా శాలువను ద్వారకామాయి స్తంభం వెనుక దాచి పెట్టేవారు. తాత్యాను స్తంభం వెనుకకు తోసేసేవాడు. అతడి కళ్ళపై వ్రేళ్ళు పెట్టి కనపడకుండా చేశేవారు. తరువాత అమాయకంగా పక పక నవ్వేవాడు.

ఎటువంటి ఆట స్థలము లేని చిన్న మారు మూల గ్రామం షిరిడి. భయ్యాజీ అప్ప, మధు ఫప్లే ద్వారకామాయి కొచ్చి రాళ్ళతో ఆడుకునేవారు. బాబా వారికి దగ్గరగా నిలబడి వారి దృష్టిని మరలించేవారు. మెల్లగా, చాటుగా ఒకరి రాళ్ళపై పాదం పెట్టి అవి

కనపడకుండా పెట్టేవారు. ఒక రాయి కనపడకపోతే తరువాత తీసుకున్నారా అని బాబాను అడిగేవారు. బాబా అమాయకంగా "లేదురా" అనేవారు. ఆటగాళ్ళు రాయిని ఇమ్మని బతిమాలితే రాయిని యధాస్థానంలో వుంచేవారు. ఇటువంటి చేష్టలు చేస్తూ నవ్వుకునేవారు.

బాబా తరచుగా పుగడి ఆడేవారు (ఇరువురు ముంచేతులను అడ్డంగా పట్టుకొని చప్పట్లు కొట్టుకుంటూ చుట్టూ తిరుగుట)

**చదరంగపు ఆట**

అపుడపుడు బాబా తాత్యాతో చదరంగం ఆడేవారు. రాత్రి బాబా చావడిలో నిద్రిస్తే, గ్రామస్థులు గుమికూడి చదరంగం ఆడేవారు. రాత్రిళ్ళు బాబాకు అవసరమైన మంచి నీళ్ళ గ్లాసును, చదరంగపు బోర్డును రాధాకృష్ణమాయి చావడికి పంపించేది. రాత్రి పొద్దుపోయే వరకు ఆడుకునేవారు. అపుడపుడు వారి కేకలు, పోట్లాటలు వినిపించేవి.

చాలాసార్లు మీతో నేను కుస్తీ పట్టాను. చదరంగం ఆడేటపుడు మీతో మొరటుగా మాట్లాడాను. పోట్లాడాను. (ఇచట మీరు అంటే శ్యామా, తాత్యా) పైవి జ్ఞానేశ్వరిలోని11వ అధ్యాయం 548 పంక్తి నుండి గైకొనబడినది. అర్జునుడు, కృష్ణుడు కూడా కుస్తీ పోటీల్లో పాల్గొనేవారు. చదరంగం ఆడేవారు.

## కుస్తీపోటీలు

బాబాకు, మొహిద్దీన్ తంబోలికి మధ్య జరిగిన కుస్తీ పోటీ శ్రీ సాయి సచ్చరిత్రలో ఇవ్వబడింది. పోటీలో బాబా ఓడిపోతారు. ఆ ఓటమి అతడి జీవన శైలిని మార్చే మైలురాయి అయ్యింది. అప్పటి నుండి బాబా కఫ్నీ ధరించి ఫకీరు జీవితాన్ని అలవాటు చేసుకున్నారు.

బాబాకు కుస్తీ పోటీ అంటే ఇష్టం పోటీదారులను ప్రోత్సహించేవారు. బాగా కుస్తీ పట్టిన వారికి బహుమతులు ఇచ్చేవారు. తాత్యాకు ఇది తెలుసు కాబట్టి బాబాతో కుస్తీ పట్టేవాడు. తాత్యా తన చేతులను బాబా పిరుదుల క్రింద పెట్టి ఎత్తేవాడు. అపుడు బాబా "అరె కోత్యా (తాత్యా మారు పేరు) క్రిందపడిపోతావు జాగ్రత్త కండరాలు నొప్పి పట్టవచ్చు. అని హెచ్చరించేవాడు కాని అటువంటిది ఎప్పుడు జరగలేదు.

బాబా తాత్యా శరీరాన్ని మర్దన చేసేవారు. తాత్యా విశ్రాంతిలో వున్నప్పుడు బాబా వాడి పాదాల పై వేగంగా పడేవాడు. అపుడు బాబా చేతులు పట్టుకొని తమరు ఈ విధంగా చేయటం మంచిది కాదు అని తాత్యా వేడుకునేవాడు. దానికి బాబా నోరు మూసుకోరా నీకేమి తెలుసు అనేవాడు. ఇంకొక సారి బాబా తాత్యా చేతులు పెట్టుకొని నమస్కారం చేసేవాడు. "జయదేవ్ జయదేవ్" అనేవారు. తాత్యా సిగ్గుపడి అలా (పునరావృతం చేయకండని) చేయకూడదని ఫిర్యాదు చేసుకునేవాడు. తాత్యా సిగ్గుపడింది చూసి నమస్కరించి "అలేకుమ్ సలామ్" అనేవారు.

**బాబా అద్దంలో తన్ను తాను చూసుకొనుట**

తాత్యా బాబాతో చనువుగా ఉండేవారు. బాబా ఆ చనువును ఆనందించేవాడు. తాత్యా అపుడపుడు బాబా తల రుమాలును తీసివేసి తన కులస్థులు ధరించే తలపాగా బాబా తలపై పెట్టేవాడు. తరువాత భుజాలకు తన శాలువను కప్పేవాడు అద్దం తెచ్చి బాబాకిచ్చేవాడు. సాధారణ మనిషి వలె బాబా ముందుగా చూసుకొని బాగుంది అనేవారు. సైగలు చేసి చెప్పేవారు.

బాబా భుజాలు ఎగరేస్తూ ఆశ్చర్యంతో కళ్ళను పదే పదే మిటకరించేవారు. "కోత్యా నేను ఎప్పుడు ఇలాగే వుందునా నా జీవన శైలిని ఇలాగే మలచుకొందునా" అనేవారు. ఆ తరువాత తాత్యా తలపాగాను శాలువను తీసివేసి తన కఫ్నీని కాపీనాన్ని ధరించేవారు.

తాత్యా, బాబా చేతులతో కుస్తీ పోటీలు చేసుకునేవారు. బాబా కుడిచేయినుపయోగిస్తే, తాత్యా ఎడమ చేయిని ఉపయోగించేవాడు. తాత్యా వ్రేళ్ళను ముందు మెల్లిగా తర్వాత గట్టిగా అదిమేవారు. తాత్యా కూడా బాబా వ్రేళ్ళను మరింత గట్టిగా అదిమేవాడు. అపుడు బాబా "అరె కోత్యా నీవు నా వ్రేళ్ళను విరగగొట్టాలని ప్రయత్నిస్తున్నావా అంటూ పకపక నవ్వేవారు.

**ద్వారకామాయిలో బాబా నాట్యమాడుట**

అపుడపుడు ద్వారకామాయిలో సాయంత్రం 4,5 గంటల వేళ నాట్యమాడేవాడు. ఆ నాట్యంలో బాబా అభినయము అతిశయోక్తిగా వుండేది. కాళ్ళను, చేతులను మెడను విపరీత రీతులలో వంచేవారు.

కళ్ళను గుండ్రంగా త్రిప్పేవారు. ఇంకొకసారి నాలుకను చూపి ఎగతాళి చేస్తూ ఉల్లాసంగా నవ్వేవారు.

శ్రీ కృష్ణుని వలె ఒక పాదంతోను, మరొక పాదపు ముని వ్రేళ్ళ పై నాట్యమాడేవాడు. ఇలా తాత్యా కోసమే చేసేవారు ఎవరైనా ద్వారకామాయిలో ప్రవేశిస్తే ప్రశాంతంగా వుండేవారు. చిన్న పిల్లల్లా ఇరువురు గెంతేవారు.

**బాబా భక్తులను ముద్దు పేర్లతో పిలుచుట**

బాబా సంసారమంతా ద్వారాకామాయినే భక్తులు దర్శనానికి అక్కడికొచ్చేవారు. కొందరు ఆరోగ్యం కోసం, మరి కొందరు సంపద కోసం ఇంకొందరు సంతానం కోసం వచ్చేవారు. మరికొందరు బాబా దివ్యత్వాన్ని తిలకించేందుకు వచ్చేవారు.

బాబా భక్తులను ప్రేమ పూర్వకంగా ముద్దు పేర్లోతే పిలిచేవారు. వాటిని ఈక్రింద పేర్కొంటున్నా, నేను అన్నింటిని గుర్తు పట్టలేను. మీరు గుర్తు పట్టవచ్చు.

ముద్దు పేర్లున్న వారు, కాషా, అప్పా, శ్యామియ, (మాధవ రావ్ దేశ్ పాండే) గుడ్ ముఖియా, బాబూ రావ్, వామన్, కొండాజి, అండాజి, దాదా (కేల్కర్) మామషిపుర్దా, లంగ్దా కాకా, (దీక్షిత్) మోటాకాకా, ప్రధాన్, గణు (దాసగణు), అన్నా, హేమండ్ (దబోల్కర్).

ఇతరుల పేర్లు, భవూ, దాడివాలా, టక్కి, (సగుణ్ మేరు), హల్లాల్ కోర్, (అబ్దుల్లా), వేద మాస్టర్, బోడ్కా బ్రహ్మిన్, గోడే డాక్టర్,

భట్యాచకర్త, బమ్మనాచెపోర్టా, బడేబాబా, బాపు సాహెబ్ (జోగ్), తప్పు సాహెబ్ అర్ధ కొల్హాటి, మహోధ్యపాద్య, అర్ధగండు, బుటయా, అవదాస, రామ్ కృష్ణి, రాధా కృష్ణి, (చివరి మూడు పేర్లు రాధాకృష్ణమాయివి)

మావ్సి, దుర్గి, హేదంబి, (శ్రీమతిచిన్నీకర్), రాధామాయి, బైజామాయి, సాయి ఆయి, తాయి ఆయి, భీమా బాయి, సోనీ భాయి, పిళ్లై, నందా, ఫాండా, చింధిచోర్ (దేవ్) బాల్ బోడ్కా బుట్టి చెజవాయి మరియు ధబాజి గణ్ పత్ రావ్.

ఈ భక్తులలో ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రత్యేక పని చేసేవారు. ఒకరు మరొకరి పని చేయకూడదు, ఇది ఒక నియమం.

శ్రీ కృష్ణుడు కూడా గోపికలందరిని ముద్దు పేర్లోతోనే పిలిచేవాడు.

**బాబా మానవాకృతికి కొందరు భక్తులు స్పందించేవారు.**

బాబా సామాన్య మానవునిగా ప్రవర్తిస్తున్నందున కొందరు భక్తులు బాబాతో వాదించేవారు మరి కొందరు భయభక్తులు లేకుండా మాట్లాడేవారు. బాబా మహా సమాధి తర్వాత బాబాతో ఎలా ప్రవర్తించినది, ఎలా మాట్లాడినది గుర్తుకు తెచ్చుకొని శ్యామా బిగ్గరగా ఏడ్చేవాడు. "నా మాదిరే బాబా ఒక సామన్య మానవుడని భావించాను. అతనిలోని దివ్యత్వాన్ని, ఆధ్యాత్మిక సంపదను గుర్తించలేక పోయాను చాలా మొరటుగా ప్రవర్తించాను" అని అన్నాడు డాక్టర్ గవాంకర్ తో శ్యామా.

"తూ, రే" అనే పదాలను వాడి ఎగతాళి చేసేవాణ్ణి, తమాషా

చేసేవాణ్ణి.అతని పై కోపమొచ్చినపుడు స్వరం పెంచి పోట్లాడేవాణ్ణి. ఘోరమైన విషయమేమంటే అతణ్ణి అబద్ధాల కోరు అని, దొంగ అని యాచకుడని అవమానించే వాణ్ణి. భగవంతునితో మాట్లాడుతున్నానని తెలియక అవమానకరమైన పరుష మాటలన్నాను. ఎంతోమంది ప్రజలు దూర ప్రాంతాల నుండి వచ్చి అతనికి పాదాక్రాంతులై చెప్పుకుంటుంటే, నేను దగ్గరుండి కూడా గుర్తించక నిన్ను అవమానపరచాను. నా తప్పిదం ఎంతటిదంటే మూడు లోకాల్లో దేనితోను పోల్చదగినది కాదు. అయినా నన్ను ప్రేమించావు. గాఢంగా హత్తుకున్నావు. పసిబిడ్డలా నన్ను చూశావు. ఇదంతా గత స్మరణ దీనికి పరిష్కారమేమి?

సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపకుడైన ఆ భగవంతుణ్ణి ఈ లోకం మరి చూడగలదా, దయా మయుడైన నా దేవుడు నాతో పాటు నడచాడు, మట్లాడాడు, నవ్వాడు ఒక సామాన్య మనిషిలా శ్యామా ఒదార్చలేనంతగ దుఃఖించాడు. బాలషింపె షిరిడి చేరి ద్వారకామాయికి వెళ్ళినపుడు బాబాను ముద్దు పెట్టమని అడిగేవాడు బాబా బుగ్గల పై ముద్దు పెడితే అపుడు ఇంటికెళ్ళేవాడు.

***ప్రస్తావన : డా॥ గవాంకర్ వ్రాసిన***

***షిర్డి చే సాయిబాబా***

బాబాకు, శ్రీ కృష్ణునికి ఉన్న పోలికలు ఇక్కడ కొన్ని ఇవ్వబడ్డాయి. శ్రీ కృష్ణునికి గోవర్ధనగిరి ధారి అనే పేరు వచ్చింది. ఎందుకంటె తన చిటికెన వ్రేలుతో ఆ గిరిని ఎత్తాడు. వర్షంలో తలదాచుకోవటానికి వారికి ఒక పందిరి తయారయింది. షిరిడిలో కూడా గ్రామస్థులు తమ

పశువులతో వర్షంలో తలదాచుకోవటానికి ద్వారకామాయి గొడుగు క్రిందకు చేరారు. బాబా ద్వారకామాయి కొసకెళ్ళి వర్షాన్ని ఆగమని కేకేలేశారు. షిరిడీలో ని దేవుళ్ళు, దేవతలు సహాయం చేయకున్నా, ఆ పని బాబా చేశాడు. బాబా ఆజ్ఞను వరుణ దేవుడు కూడా శిరసావహించాడు. అపుడు ప్రచండ తుఫాను తగ్గు ముఖం పట్టింది.

*ప్రస్తావన : శ్రీ సాయి సచ్చరిత్ర*

*అధ్యాయము II*

బాబా రాతి మీద కూర్చున్నట్లే శ్రీ కృష్ణుడు రాతి పై నిలబడి వేణువు వాయించేవాడు. విఠలుడు ఇటుక పై నిలబడితే, బాబా ఇటుకను తలగడ చేసికొని నిద్రించేవారు. ఇరువురు అడవిలో తిరిగారు. బయజామా బాబాను వెతికి, తినిపించేది. తొలినాళ్ళలో ఇలా జరిగేది. తరువాత బాబా ద్వారకామాయిలో వున్నా అడవికి వెళ్ళేవారు. దానివల్ల గ్రామస్థులు అతడిని పిచ్చ ఫకీరు అని తలచారు.

## *లీల 70* రఘువీర్ భాస్కర్ పురందరే

పురిందరే రైల్వేశాఖలో ఒక గుమాస్తా గా పనిచేసేవాడు. అతడేమీ ధనవంతుడు కాడు. పోషించటానికి పెద్ద కుటుంబమే వుంది. బాబా పై అతని నమ్మకము గాఢమైనది, చెక్కుచెదరనిది. బాబాతో మొదటి సమావేశం జరిగిన తర్వాత బాబా పాదాలకు మనఃవాక్కాయ కర్మలతో శరణాగతుడయ్యాడు.

**శ్రీమతి పురందరే అతి కష్టం మీద బిడ్డను ప్రసవించుట**

అది 1916వ సంవత్సరం. అక్టోబరు మాసం. శ్రీమతి పురందరే తన తల్లి దండ్రుల ఇంటికి వెళ్ళింది. అక్కడ ఒక కుమారున్ని ప్రసవించింది. పిల్లవాడు ఆరోగ్యంగా కనిపించినప్పటికి శరీరం పై దట్టమైన వెంట్రుకలుండేవి. వాడి ముక్కు పెద్దగా వంకరగా వుండేది. వాడి వయస్సు 14 రోజులు మాత్రమే. తల్లి కుమారునితో ఇంటికి తిరిగి రావాలని నిశ్చయించుకుంది.

ఆమె ఆరోగ్యం బాగు లేనందున ఆమె తల్లిదండ్రులు ఇంటికి వెళ్ళ వద్దని పదే పదే చెప్పారు. ప్రసవం తర్వాత ఆమె కాళ్ళు వాచాయి. మరియు ఫిట్సు లక్షణాలు కనపడ్డాయి. వారి సలహా పాటించకుండా ఇంటికి తిరిగి వచ్చేసింది. మరుసటి రోజే తీవ్రంగా జబ్బు పడింది.

డాక్టర్ ఖడ్వాలే ఆమెను పరీక్షించాడు. ఆమె స్థితి చాలా ప్రమాదకరంగా వుందని భావించాడు. తన ఆస్పత్రిలో చేరమని సలహా ఇచ్చాడు. పురందరే డాక్టరు సలహాను లక్ష్యపెట్టలేదు. ఇంటివద్దే చికిత్స చేయమని అడిగాడు. ఆ రోజు సాయంకాలం దబోల్కర్, జోషిలు వారిని దర్శించటానికి వచ్చారు. అతని భార్య పరిస్థితి చూసి మనస్తాపం చెంది వెటనే హాస్పిటల్ కు తీసికెళ్ళమని చెప్పారు. పురందరేకు బాబా పై పూర్తి నమ్మకం. "బాబా ఆమెను రక్షించాలనుకుంటే ఏ చికిత్స లేకుండా రక్షించగలడు"ఆమెను రక్షించ లేకపోతే హాస్పిటల్లో చేరినా నిష్ప్రయోజనమే" అని సమాధానమిచ్చాడు పురంధరే. జోషి మాత్రము హాస్పిటలుకు తీసికెళ్ళాల్సిందేనని నొక్కి చెప్పాడు. చివరకు పురంధరే ఒప్పుకున్నాడు. ఉదయం ఆమెను హాస్పిటలుకు తీసికెళ్ళటానికి నిశ్చియంచుకున్నాడు.

**ఊదీతో బాబా శ్రీమతి పురందరే ఊదితో నయం చేయుట**

మరుసటి రోజు పురంధర్ తన భార్యను అయిష్టంగానే హాస్పిటలుకు తీసికెళ్ళాడు. ఆ రాత్రి అర్ధరాత్రి సమయం లో ఆమెకు బాబా నయం చేశారు.

మూసిన ద్వారం గుండానే బాబా పురంధర్ ఇంట్లో ప్రవేశించాడు. చేతిలో సటకా పట్టుకొని, భుజాన జోలి వ్రేలాడదీసుకొని, కఫ్నీ ధరించి మాములు మనిషి వలె వచ్చారు. బాబా నరసింహ స్వామికున్నంత కోపం, చూపు కలిపి సటకా తీసికొని పురంధర్ ని కొడతాడే అన్నట్లు సైగ చేసుకుంటూ వచ్చాడు. చూడకూడని దాన్ని చూసినట్లు తిట్ల వర్షం కురిపిస్తూ కేకలేస్తున్నారు.

శ్రీమతి పురంధరే పడుకొన్న చోటుకు వచ్చి నుదుట పై ఊదీ రాశారు. ఇది జరిగినపుడు ఆమె కేక వేసింది. "బాబా నా నుదుటి పై వేడి ఊదీ రాశారు. అందుకే మంటగా వుంది" నా ఒళ్ళంతా కాలి పోతోంది. చూడండి బాబా నా దిండు ప్రక్కన నిలబడి వున్నారు. నేను ఇపుడు కోలుకుంటాను, మరణించను ఆందోళన చెందనవసరం లేదు" అంది. మరుసటి రోజు దబోల్కర్, జోషి హాస్పిటలుకు తీసికెళ్ళటానికి వచ్చారు. గత రాత్రి జరిగిన లీల గురించి పురంధర్ వారికి చెప్పాడు. దబోల్కర్ నమ్మలేదు. జోషి నమ్మాడు కాబట్టి ప్రశాంతంగా వున్నాడు.

తల్లి పూర్తిగా కోలుకునేటప్పటికి పసివాడికి రెండు వారాల వయసు కూడా లేదు. పిల్లవాడిని షిరిడీకి తీసికెళ్ళి బాబా పాదల చెంత పెట్టాలని ఆతృత పడుతోంది.

*ప్రస్తావన : డా॥ కె.బి. గవాంకర్ వ్రాసిన*

*షిర్డి చే సాయిబాబా పుస్తకం*

**నేనెవరో బాబా తెలుసుకున్నారు**

బాబు 7 నెలల వయసుకు రాగానే పురంధర్ అతని కుటుంబం షిరీడీ వచ్చారు. బాబా ఆ బాబును తీసుకొని ఒడిలో పెట్టుకున్నారు. బాబును తడుతూ, రా భావు చాలా కాలం నుండి నన్ను వెతుకున్నాడు. చివరకు నన్ను కనుగొన్నాడు. " అన్నారు. ఒకరినొకరు కడుపులు ఒకరు పట్టుకొని ఆహ్లాదంగా నవ్వుకున్నారు.

పురంధరే కుమారుడు మూలా నక్షత్రంలో పుట్టాడు. తల్లిదండ్రులు చాలా దురదృష్టంగా భావించారు. బంధు మిత్రాదులు శాంతి హోమం చేయమని సలహా ఇచ్చారు. షిరిడీలో భక్తులు కూడా ఇదే సలహా ఇచ్చారు. కాని పురంధరేకు హోమం చేయటం ఇష్టం లేదు.

ఒకరోజు అన్నాచించి నీకర్ బాబాకు ఈ విషయాన్ని గురించి చెప్పాడు. పురంధరే మూర్ఖంగా వున్నాడు. శాంతి పూజ నొనరించుటకు తిరస్కరిస్తున్నాడు అని చెప్పటంలో బాబా"అన్నారు.

*ఆపన్ మి అసతాంనా త్యానె కాయ మ్హణూన్ శాంతీ కరావే ॥*

*త్యాలా జీకడె తికడె సాయి మౌలా దిసతో ॥*

*తో వెడా ఆహే అసా గరీబొంకా వాలీ అల్లా హై ॥*

నేను అతడి క్షేమ సమాచారాలు చూస్తుండగా శాంతి పూజ చేయుటకు అతడికేమి అవసరం. అతడు సాయి మౌలాను ఇక్కడ,

అక్కడ, సర్వత్రా చూడగలడు. భక్తి, ప్రేమలతో వెర్రి అయి పోయాడు. అటువంటి వ్యక్తికి నేనేమి చెప్పగలను. పేదలను అల్లా యే సంరక్షిస్తాడు" అని అన్నాడు.

పురంధరే దేవుడు సాయి. సాయి పై అతని నమ్మకం గాఢమైనది. చెక్కు చెదరనిది.

*ప్రస్తావన : డా॥ కె.బి. గవాంకర్ వ్రాసిన షిర్డి చే సాయిబాబా పుస్తకం నుంచి*

**పురందరే బాబా దర్శనం కోసం తపించుట**

క్రిస్మస్ సెలవులలో పురంధరే తన కుటుంబంతో స్వగ్రామానికి పోవాలని నిశ్చయించుకున్నాడు. అక్కడ తల్లి బిడ్డ విశ్రాంతి తీసుకోవచ్చు. ఇద్దరిని బంధువులు చూసుకుంటారు. తల్లికి ఇంటి వంట పనులుండవు. ఆమె బిడ్డ తో ప్రేమగా కాలం గడపవచ్చు అని అనుకున్నాడు.

వారు వెళ్ళే రోజున బాంద్రా స్టేషన్లో రైలెక్కవలసి వుంది. పురంధరే టిక్కెట్లు కొన్నాడు. రైలు ఇంక 20 నిమిషాలలో రావలసి వుంది. వారు అలా రైలు కోసం వేచి వుంటే, పురంధరేకు షిరిడీ వెళ్ళాలనే కోరిక జనించింది. బాబా దర్శనం చేసుకోవాలనుకున్నాడు. నిమిషాలు గడచే కొలది కోరిక బలపడుతోంది. తల్లికి ఆ విషయం చెప్పాడు. ఆమె వారిని ఊర్లో దిగబెట్టి షిరిడీ వెళ్ళమని చెప్పింది.

చివరకు రైలు స్టేషన్లో కి వచ్చింది. అందరు రైలెక్కారు. అప్పటికే పురంధరే స్వగ్రామానికి కాకుండా షిరిడీ వెళ్ళాలనే

నిశ్చయించుకన్నాడు. తన కుటుంబంతో "మీరు ఊరికెళ్ళండి. నేను ఇదే రైలులో షిరిడీ వెళతాను" అన్నాడు. వారి ప్రయాణానికి అన్ని సదుపాయాలు చేసి షిరిడీ వెళ్ళాడు.

పురంధరే కోపర్ గాంవ్‌లో దిగి టాంగాలో షిరిడి వెళ్ళాలనుకున్నాడు. వెంటనే టాంగా లభ్యమయింది. అయితే టాంగావాలా, హసన్ పురంధర్‌తో "బాబా, రాధాకృష్ణమాయి ఇద్దరికి బాగా  జబ్బు చేసింది అని అన్నాడు. వారు షిరిడీ చేరేటప్పటికి ఉదయం 9 గం.లు అయింది. నేరుగా ద్వారకామాయికి వెళ్ళాడు. అక్కడ బాబా చుట్టూ భక్తులు గుమికూడి వున్నారు. ప్రతి ఒకరు బాబా ఆరోగ్యాన్ని గురించి ఆందోళన చెందుతున్నారు.

పురంధరే గర్భ గుడిలో కి వెళ్ళాడు. అపుడు బాబా అతనితో "భావూ చివరకు వచ్చేశావు. 3,4 రోజుల నుండి నీ కోసమే ఎదురు చూస్తున్నా, నన్ను వదలొద్దు నీవు రాధాకృష్ణమాయి దగ్గర వుండు. అక్కడ ఇక్కడ తిరగకు" అన్నారు.

పురందరే బాబా పరిస్థితి చూసి ఆవేదన చెందాడు. బాబా తినటం మానేశారు అయినా తనదైనందిన చర్యలో మార్పులేదు. భక్తుల సహాయంతో భిక్షకి వెళ్ళేవారు. అలాగే లెండిబాగ్‌కి వెళ్ళేవారు. బాబా పరిస్థితి చూసి పురంధరే దుఃఖించాడు. బరువు కోల్పోయాడు. బలహీనమయ్యాడు.

ఒకరోజు పురంధరే బాబాతో "బాబా లెండీ బాగ్‌కి, భిక్షకు నిన్ను నేను మోసుకెళతాను" అన్నాడు. పురంధరే నియంత్రించుకో లేకపోతున్నాడు. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. బాబా అతన్ని ఓదారుస్తూ

ఏడవద్దు 4 రోజులలో బాగుంటాను. అల్లా నాకు ఈ జబ్బును ఇచ్చాడు. దీన్ని నేనే భరించాలి. ఏడవకు ఏందుకేడుస్తావు మంచి రోజులుంటాయి. అలగే చెడు వుంటాయి. నీకు భయమెందుకు అన్నారు.

*ప్రస్తావన : డా॥ కె.బి. గవాంకర్ వ్రాసిన షిర్డి చే సాయిబాబా పుస్తకం నుంచి.*

**మాయి జబ్బుకు కూడా పురంధరే ఆదుర్దా పడుట**

మాయికి ఇవ్వవలసిన మందుల గురించి పురంధరే బాబాను అడుగుతాడు. ఆమె రెండు రోజుల్లో కోలుకుంటుందని అన్నారు బాబా. మరుసటి రోజు ఉదయాన్నే పురంధరే బాబా వద్దకు పరిగెత్తికొచ్చాడు, వచ్చి బాబాతో "మాయి లేవటం లేదు ఆమె బలహీనంగా, జబ్బుతో ఉందనిపిస్తుంది. పరిస్థితి దిగజారిపోతోంది. ఆమెకు మందులివ్వండి. మందులిచ్చే వరకు నేనిక్కడ నుండి కదలను" అన్నాడు పురందరే.

అపుడు బాబా అతనికి ఒక చికిత్స గురించి చెప్పి, దానిని ఎలా చేసి ఇవ్వాలో చెప్పారు.

**రాధాకృష్ణమాయికి బాబా ఎలా నయం చేశారు?**

సాయి సచ్చరిత్రలో వామనరావ్ గోండ్‌కర్ ఇంటి పైకప్పును బాబా ఎక్కిన లీల గురించి ఇవ్వబడింది. మరిన్ని వివరాలు కూడా చేర్చబడ్డాయి.

ఆ రోజు మధ్యాహ్నం బాబా నిచ్చెన తెచ్చి గోండ్‌కర్ ఇంటి గోడకు ఆనించి ఎక్కాడు. మాయి ఇంటి పైకప్పు దాటి మరొక ప్రక్క

దిగాలనుకున్నారు. ఇది నిజంగా లీలనే. బాబా నడవటానికి కూర్చోవటానికి ఇద్దరు, ముగ్గురు అవసరమైనంత బలహీనంగా వున్నారు. అయినా ఎవరి సహాయం లేకుండా పైకప్పు ఎక్కేశారు. క్రింద భక్తులు చూస్తు నిలబడ్డారు. వారిలో తాత్యాపాటిల్ కూడా వున్నాడు.

బాబా తాత్యాను పిలిచి దిగటానికి సహాయం చేయమన్నాడు. తానేమి చేయాలో తాత్యా బాబాను అడిగాడు. బాబా తాత్యాతో "పది రూపాయలు, నేను ఎక్కినందుకు భయపడుతున్నా. నన్ను కొడతామని కొంతమంది బెదిరిస్తున్నారు" అని సమాధానమిచ్చాడు. ఈ సంఘటన తర్వాత రాధాకృష్ణమాయి కోలుకుంది.

*లీల 71*

## బాబా "రహీమ్ నజర్" చనిపోయిన వానికి ప్రాణం పోయుట

బాబా దయ వల్ల పోలీస్ కానిస్టేబుల్ అయిన దాసగణు ఒక కీర్తనాకారుడు అయ్యాడు. నారదీయ కీర్తన పద్ధతిలో దాసగణు ఎలా సుస్థిరం చేసుకొన్నది సాయి సచ్చరిత్రలోని 15వ అధ్యాయం వివరిస్తుంది. దాసగణు బాహ్య ప్రదర్శనకు, వేష ధారణకు బాబా అతడికి చీవాట్లు పెట్టాడు. ముఖ్యంగా కావలసింది, నిష్కల్మషమైన హృదయం గాఢమైన భక్తి ప్రేమ మాత్రమే.

దాసగణు స్వరం కంచుకంఠలా వుండేది. అతడిని కీర్తన వల్లనే బాబా కీర్తి మహారాష్ట్రమంతాటా విస్తరించింది. అతనికి ఒక అలవాటు

వుండేది. మొదట బాబా అనుమతిని పొందేవాడు. కీర్తన చేయవలసిన చోట ఒక స్టూలు పై బాబా ఫోటో పెట్టి పూజ చేశేవాడు. ఆ తరువాత కీర్తనలు పాడేవాడు.

ఒకసారి షిరిడీని సందర్శించినపుడు, షిరిడీకి దగ్గరున్న గ్రామానికి ఆహ్వానించారు. గ్రామానికి పోయే ముందు బాబా అనుమతికై వెళ్ళాడు. అపుడు బాబా "గణ్యా భావూను నీ వెంట తీసికెళ్ళు" అన్నారు. బాబా జ్యోతేంద్ర తర్కాడ్ ను భావూ అని పిలిచేవారు. భావూను తీసికెళ్ళటానికి దాసగణుకు సమస్యలేదు. అయితే బాబాతో అతని దినచర్యను విరమింప చేసుకోవడం ఇష్టం లేదు. భావూ ప్రతిరోజు ద్వారకామాయిలో పెట్రొమాక్స్ లాంతర్లు వెలిగించేవాడు తరువాత బాబాకు సేవ చేసుకునే వాడు. ఈ విషయాన్ని గురించి విచారించ వలసిన పని లేదు. లాంతర్లను ఎవరో ఒకరు వెలిగిస్తారు లే అని దాసగణుతో అన్నారు. భావూను తన వెంట తీసికెళ్ళమని ఆజ్ఞ జారీ చేస్తున్నట్లు చెప్పారు బాబా.

ఆ గ్రామం షిరిడీకి 8,9 మైళ్ళ దూరంలో వుంది. రవాణా సౌకర్యం లేనందున గ్రామానికి నడవవలసి వచ్చింది. వారు గ్రామానికి చేరుకునేటప్పటికి సంధ్యా సమయం యింది. నాలుగు మూలల లాంతర్లు వెలిగించి వ్రేలాడదీశారు. అపుడు దాసగణు బాబా ఫోటోను స్టూలు పై పెట్టి పూజ చేసి కీర్తన ఆరంభించాడు.

**మృతినొందిన వానిని పునరుజ్జీవింప చేయగలవా అని భిల్లు నాయకుడు బాబాకు సవాలు విసురుట**

గ్రామంలో గుమికూడిన వారంతా కీర్తనలలో నిండా మునిగిపోయారు. 8 మంది దృఢకాయులైన భిల్లులు రావటంతో

భజన బృందంలో అలజడి మొదలయింది. వారు పాడె పై ఒక శవాన్ని మోసుకొస్తున్నారు. భిల్లు ల నాయకుడు దాసగణును బెదిరిస్తూ కీర్తనలను ఆపమని అడిగాడు. అతడు బాబా ఫోటోలుని చూపించి "ఇతడెవరు" అని అడిగాడు. ఏమి జరిగింది అని తెలుసుకోకుండా బాబా దివ్యత్వాన్ని, గొప్పతనాన్ని దాసగణు మిన్నగా చెప్పాడు. అపుడు నాయకుడు" మీ దేవుడు అంత గొప్పవాడైతే మృతు నొందిన వానికి ప్రాణం పోయగలడా" అని అడిగాడు. బ్రతికించకపోతే అందరిని చంపుతానని బెదిరించాడు.

దాసగణు భిల్లు లందరిని ఆసీనులు కమ్మని మర్యాదగా చెప్పాడు. బాబా ఫోటో వైపు తిరిగి బాబా అభిప్రాయాన్ని అడిగాడు. ఇదంతా బాబా లీల అని భావూకు తెలుసు కాబట్టి దాసగగణును కీర్తనను ఆలాపించమని అడిగాడు. "దాసగణు మహ రాజ్ పాడండి. మీ పిల్లలను నిన్ను బాబా సంరక్షిస్తాడు అని మరీ చెప్పాడు. "అంతటితో ఆగక మరొకసారి అంతా బాబా పాదాలకు వదిలెయ్. అతడే మనల్ని రక్షిస్తాడు" అన్నాడు దాసగణు పాడటం ఆరంభించాడు. పరిసర ప్రాంతాలను కూడా మరచి భక్తి శ్రద్ధలతో నాట్యం కూడా చేయనారంభించాడు. భావూ మృతి నొందిన వాణ్ణి తీక్షణంగా చూస్తున్నాడు. మృతినొందిన వాడు కొద్ది సేపైన తర్వాత పాడె నుండి లేవటానికి కష్టపడి లేచి కూర్చున్నాడు.

అపుడు భావూ దాసగణు దగ్గరికెళ్ళి "మహరాజ్ కొద్ది సేపు కీర్తన ఆపు మన పని బాబా చేశాడు. వాడు బ్రతికాడు ఇపుడు మన ప్రాణాలకు ప్రమాదం లేదు" అన్నాడు.

భిల్లుల బృందం నాయకునితో సహా వచ్చి బాబాను గురించి

అడిగారు. అపుడు వారు తప్పక షిరిడీని సందర్శిస్తామని దాసగణుకు వాగ్దానం చేశారు.

ఈ సంఘటన తర్వాత బావూ, దాసగణు ద్వారకామాయికెళ్ళి బాబా పాదాల పై పడ్డారు. అపుడు బాబా "అరె గణ్యా నిన్నటి రోజు భావూ నీ వెంట రాకుండా వుండివుంటే నీ గతి ఏమయ్యేదో నీకు తెలుసునా" అన్నారు. ఇరువురు ఒకేసారి "బాబా ఇదంతా నీ లీల" అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల నుండి మమ్ము కాపాడుతూ నీ దీవెనలు మా పై వర్షింపజేస్తూ వుండాలని వేడుకున్నారు.

*ప్రస్తావన : శ్రీసాయి స్వానుభవ తర్కడాంచె*

*లీల 72*

# శ్రీ సాయి బాబా మందిర్ ట్రస్ట్ - కొహ్‌రాలె

అబ్దుల్ జాన్ పఠాన్ మనవడు ఆడమ్ జాన్ పఠాన్. అబ్దుల్ షిరిడి కొస్తే బాబా అతన్ని కొహ్ రాలెలో వుండమన్నారు. అతని వంశస్థుల ఇంకా అక్కడ నివసిస్తున్నారు.

తన తాత గారి జ్ఞాపకార్థం గుడి కట్టించాలని ఆడమ్ కు బలమైన కోరిక వుండేది. అతడు తన ప్రతిపాదనను గ్రామ పంచాయితీ ముందు పెట్టాడు. దానికి పంచాయితీ వారు అంగీకరించి కొంత భూమిని ఇచ్చారు. కొహ్ రాలె నిస్సారమైన రాతి ప్రాంతం అక్కడ నీరు లేదు. ఉన్న సరస్సు ఎండిపోయింది. అచట నేలను చదును చేసి నిర్మాణం చేయటం చాలా కష్టసాధ్యమైన పని.

కొహ్ రాలెలో ఆడమ్ గురు పూర్ణిమ ఉత్సవాన్ని జరప తలచి నందున ఆ కొహ్ రాలె యువకులంతా గుమికూడి రేయింబవళ్ళు కష్టపడి నేలను చదును చేశారు. గురు పూర్ణిమ 3 రోజులు మాత్రమే వుంది. అయినా అక్కడ మట్టి గుడిసెను నిర్మించారు. లోపల సిమెంట్ తో ప్లాస్టర్ చేశారు. పని పురోగతిలో వుండగా, సాయి సచ్చరిత్ర పారాయణ కొనసాగుతుండేది. చివరకు ఆ మట్టి గుడిసె ముఖ్యమైన ఆలయమయింది.

అపుడు సాదా రంగ ప్రవేశం చేశాడు. కొన్ని నియమ నిబంధనలు రూపొందించారు. విరాళాలు ధన రూపేణా, హృదయ పూర్వకంగా కృతజ్ఞతతో స్వీకరించదలచారు. ట్రస్టులో ఉన్న ఏ ఒక్కరు విరాళాలు అడగకూడదు. విరాళాలు ఇచ్చిన వారి పేర్లను ఫలలకం పై వ్రాయకూడదు. ఇచ్చిన వస్తువు పై కూడా వ్రాయకూడదు. బాబా యే దాత, గ్రహీతగా ట్రస్టు భావించింది. బాబా అనుమతి లేకుండా ఎవరు ఏదీ విరాళంగా ఇవ్వకూడదు అని సాదా నిర్ణయించారు.

**అచట బాబా పాదుకలు ఎలా ప్రతిష్ఠించబడ్డాయి?**

1998లో "అంబ్రోషియా ఇన్ షిరిడి" అనే గ్రంథ రచనకు విషయ సేకరణ చేస్తున్నపుడు, నరసింహ లాడ్జ్ దగ్గర బాబా పాదుకలున్నట్లు నేను చదివాను. ఈ విషయాన్ని అమృత్ రావ్ గోండ్కర్ కూడా ధృవీకరించాడు. (వామన రావు గోండ్కర్ గారి మనవడు) ఈ ఇంటి నుండి బాబా భిక్షను స్వీకరించేవారు.

సాదా, నేను ఆ పాదుకల కోసం వెతికాము అయితే ఆ ప్రాంత మంతా రాయి రప్పతో నిండిపోయి వుంది. ఒకరోజు మేము

ద్వారకామాయి నుండి తిరిగి వస్తున్నపుడు సాదా నరసింహా లాడ్జ్ గోడ వైపుకు చూపించి "ఇవే పాదుకలు అయి వుంటాయి ఎందుకంటే దీనిపై నిర్మాణం గుడి లాగుంది" అన్నాడు. అది విని నేను ఆశ్చర్యపోయాను ఆ పాదుకలు గోడలో పొదిగినట్లు వున్నాయి.

మేము రాయి రప్పను తొలగించాము. పాదుకలు కన్పించాయి. అగరొత్తులు వెలిగించి వాటికి పూజ చేశాము. లాడ్జ్ యజమాని లైట్లను సమకూర్చారు. ప్రక్కనున్న షాపు యజమానులు అగరొత్తులను వెలిగించారు.

**పాల్కీ రొడ్డును విశాలం చేయుట**

2004 మే నెల 6వ తారీఖున షిరిడి సాయి సంస్థాన్ యాజమాన్యం పాల్కీ రోడ్డు ను విశాలం చేయాలనే నిర్ణయాన్ని తీసుకొన్నారు. దానిని గ్రామస్థులు అడ్డగించారు. కాని పని ఆపలేదు. నరసింహ లాడ్జ్ ముందు భాగం పడగొట్ట వలసి వచ్చింది. ఆ భాగంలోని గొడలో పాదుకలు కప్పబడి వున్నాయి. అవి దెబ్బ తింటాయనో, పగిలి పోతాయనో ఆదుర్దా వుండేది అటువంటి దుర్ఘటన జరిగితే ఏమి చేయాలని పండితుడ్ని అడిగాము.

3 రోజులు చూస్తూ నిలబడ్డాము. చివరకు బుల్ డోజర్ వచ్చి గోడను కూల్చారు. ఒక టన్ను ఇటుకలు పాదుకల పై పడ్డాయి. ఆ రోజు సాయంకాలం ఆడమ్, నేను దగ్గరగా నిలబడ్డాము తరువాత జరిగిందానికి మాకు మాటలు రాలేదు. శకరం షిల్కే వంశస్థులైన ముగ్గురు యువకులు వచ్చి పాదుకలను మాకు అందజేశారు.

ఒక వ్యాను తెప్పించి పాదుకలను కొహ్ రాలెకు తీసికెళ్ళాం. వాటికి అభిషేకం చేసి ప్రతి దినం పూజ చేయడం ఆరంభించాం. పాదుకలను అలాగే వుంచలేము కాబట్టి వాటికి గుడి కట్టాలనుకున్నాం. వాటికి ప్రతిష్ఠ చేసి గుడి కట్టడానికి ముహూర్తాన్ని ఖాయం చేశాం. గురుపూర్ణిమ ఇంకా 3 నెలలుంది. రేయింబవళ్ళు పని కొనసాగుతోంది. 2004 గురుపూర్ణిమ రోజున బాబా పాదుకల రూపంలో అచటికి వచ్చాడు.

ఆ పాదుకలు వంద సంవత్సరాల నాటివి. అవి చేసినటువంటివి కావు రాతి పై చెక్కినటువంటివి. బాబానే అక్కడ నిలబడ్డాడా అన్నట్లున్నవి. శిల్పి బాబా పాదాలను రాతి పై కుదురుగా చెక్కాడు. అని బాబా వారి అసలైన పాదుకలు. పాదుకల ముందు ఒక చిన్న పల్లపు నిర్మాణం వుంది. ఆ ప్రదేశంలో బాబా నిలబడి పక్షులకు, కాకులకు, కుక్కలకు సేకరించిన భిక్షను వేసేవాడని అంటారు. ఖాళీ గిన్నెలో నీరు పోసేవాడు. ఒక సారి పళ్ళెంలోనే నీరు పోస్తే పక్షులు త్రాగేవి.

ఆ గుడి షిరిడీకి 10 కి.మీ దూరంలో వుంది. అక్కడికి రవాణా సౌకర్యం వుండదు. వెళ్ళదలచుకున వారు రాను పోను వాహనాన్ని మాట్లాడుకోవలసి వస్తుంది.

*లీల 73*

# మాధవ్ నాధ్ మహరాజ్

లక్ష్మణ్ భావు సాహెబ్ ప్రధాన్ సబ్ రిజిష్ట్రారుగా పని చేసేవాడు. అతడు చిత్ర కూట సంస్థానంలో గల మాధవనాధ్ మహరాజుని కలిసేందుకు వెళ్ళాడు. మాధవనాధ్ బాబా కు వర్తమానం అందజేస్తూ ప్రధాన్ ను షిరిడీకి పంపాడు. ఆ వర్తమానం ఇది" వర్తమానాన్ని గురించి ప్రత్యక్షంగా నాతో మాట్లాడడని బాబాకు చెప్పు"

బాబా తన భక్తులతో ద్వారకామాయిలో ఆ సీనులై వున్నారు. నాధ్ కుమారుడు వస్తున్నాడు. అతనికి మనం విందు సౌకర్యాలు ఏర్పాటు చేయ్యాలి అని బాబా అన్నారు. బాబా పొడుపు కథలు, నీతి కథలు చెప్పి వాటిని పరిష్కరించమంటారని అక్కడున్న భక్తులకు తెలుసు. సరిగ్గా అపుడే ప్రధాన్ ద్వారకామాయిలో అడుగు పెట్టాడు. వర్తమానాన్ని బాబాకు వినిపించి అది మాధవ నాధ్ తన ద్వారా పంపించాడని చెప్పాడు. బాబా అతన్ని తన దగ్గర కూర్చుండ బెట్టుకొని "గాడిద వీపున ఉన్నట్లు నా దగ్గర బంగారంతో నిండిన సంచులున్నాయి. దారిలో దొంగలు బంగారాన్ని దోచేశారు. ఈ కారణం వల్ల దొంగల పొరుగున బ్రతకటం చాలా కష్టం. ఇది నీకు జేరవేయటానికి నా సోదరుడు నిన్ను నా వద్దకు పంపాడు". ఈ రోజు మనందరికి నాధ్ ప్రసాదం లభ్యమవుతుంది" అన్నారు.

ప్రధాన్ కు భోజనం పెట్టారు. బాబా అతన్ని తన ప్రక్క నే కూర్చోబెట్టుకున్నాడు. ప్రధాన్ వెళ్ళటానికి బాబ అనుమతి కోరగానే బాబా "ఈ పాడు ప్రపంచంలో బ్రతకటం కష్టం. బాబా నాకిచ్చిన ఉపదేశమని నా సోదరునితో చెప్పు" అన్నారు. బాబా చెప్పింది ప్రధాన్ శ్రద్ధగా విని తిరిగి మాధవనాధ్ సంస్థానానికి వెళ్ళిపోయాడు.

**బాబా మాటలకర్థం**

"నేను" అన్నది పరబ్రహ్మం, బంగారు సంచులు జీవాత్మలో పొదిగిన జ్ఞానరాశులు, గాడిద అంటే మన లాంటి మూర్ఖులు మనమంతా వీపున ప్రాపంచిక వస్తు సముదాయ బరువును మోస్తున్నాం. మనం బ్రతుకులు వెళ్ళదీస్తుంటే దారిలో దొంగలు బంగారు లాంటి జ్ఞానాన్ని దోచుకుంటున్నారు. ఆ దొంగలు మన మాయ, మన అరిషద్వర్గాలు అని మన జ్ఞానాన్ని దోచేస్తాయి అందువల్ల మాయకు, ఆధ్యాత్మిక సాధనకు మధ్య సమతుల్యము కుదుర్చటం చాలా కష్టం" అన్నది బాబా చెప్పిన మాటల గూడార్థం.

*ప్రస్తావన : శ్రీ కె.బి గవాంకర్ వ్రాసిన*
*షిర్డి చే సాయిబాబా పుస్తకం నుంచి*

*లీల 74*

# పండరీపూర్ బుక్కాగా ఊదీ ప్యాకెట్ మారుట

శంకర రావ్ అనే భక్తుడు తన తల్లి వెంట పండరిపూర్ యాత్ర చేశాడు. అతడి తల్లి విఠలుని దర్శనం కోసం చాలా ఆతృత పడుతోంది. దారిలోనే షిరిడి వున్నందున బాబా దర్శనం చేసుకొని పండరీపురం వెళ్ళాలని నిశ్చయించుకున్నారు.

వారు ద్వారకామాయికి వెళ్ళి బాబా ముందు సాగిలపడి కూర్చున్నారు. బాబా వారితో "ఇంటికెళ్ళండి" అని ఊదీ ప్యాకెటుని

తల్లికిస్తూ అన్నాడు. తల్లి నిరాశ చెందింది. షిరిడీ కూడా పండరపురమని భావిస్తూ తనంత తాను ఓదార్చుకుంది.

ఇల్లు చేరుకున్న వెంటనే ఆమె ఊది ప్యాకెట్ తీసింది. ఆ ప్యాకెట్ నుంచి సువాసన లేనే బుక్కా (నల్లటి పొడురు) ప్యాకెట్లో కనపడేసరికి ఆశ్చర్యమేసింది. అది పండరీపూర్ నుండి వచ్చినట్లే కనపడింది. ఆ ప్యాకెటును శంకరరావుకు చూపించింది. "నీవు పండరిపురి యాత్ర చేశావు. అందుకే బాబా నీకు బుక్కా ఇచ్చాడు" అని తల్లితో అన్నాడు శంకరరావు.

*ప్రస్తావన : సాయిలీల మార్గశిర శకము*

*1857 అంకం 6 సంవత్సరం 12 (1935)*

*లీల 75*

## బాబాను మహాలీ వ్యామోహంగా ప్రేమించుట

రావు ఆమె మొదటి పేరు కాని అత్త గారు రాధే అని పిలుచుకొనేవారు. బాబా ఆమెను మహాలీ అని పిలిచేవారు.

ఆమె ప్రతి ధార్మిక క్షేత్రాన్ని సందర్శించిన తర్వాత చివరకు షిరిడీకొచ్చారు. ఆమె సందర్శించిన క్షేత్రాలు జెజురి, పండరిపూర్, ఆలంది, నెవెసా, చాంగ్ దేవ్, బాబ పై వున్న భక్తి ప్రేమల వల్ల ఆమె షిరిడీకి వచ్చి అక్కడే వుంటోంది.

ఆమె చిన్న వయసులోనే నామ్ దేవ్ అభిసావంత్ ని వివాహమాడింది. అతని పూర్తి పేరు నామ్ దేవ్ అభి సవంత్. ఆమె

ఎప్పుడు భర్తతో కాపురం చేయలేదు. బ్రహ్మ చారిణి గానే వుండేది. అందువల్ల ఆమెకు పిల్లలు లేరు. బంధువులెవరూ ఆమెను పట్టించుకోలేదు. ఖాసర్వాడి అని పిలిచే సంగామనేర్ లోని ఒక చిన్న గ్రామము నుండి వచ్చింది. ఆమె మరాఠా కులానికి చెందినది. వయసు 75 సంవత్సరాలు.

ఆమె వింత ప్రవర్తన వేష ధారణ చూసి గ్రామస్థులు ఆమెను పిచ్చిదన్నారు. ఆమె పొట్టిగా, లావుగా వుండేది. ఒక కర్ర సహాయంతో నడిచేది. ఆమె కురులను విరబోసికొని వుండేది. ఆ కురులు జడలు కట్టి వుండేవి. చదువు లేదు కాబట్టి ఆమె నిరాటంకంగా, అసంబద్దంగా మాట్లాడేది. మహాలీ తన పాదాలకు రెండు గుడ్డ పీలికలు చుట్టు కొని వుండేది. ఏ కారణం లేకుండగానే ఆమె ముఖం పై చిరునవ్వు చిందిస్తూ వుండేది. ఆమె ఎక్కడ కావాల్సి వస్తే అక్కడ కూర్చోనేది. నేల పై రోడ్డు పై వెల్లకిలా పడుకొనేది. ప్రతి పురుషుణ్ణి "బాబా" అని, స్త్రీని "ఆయి" అని పిలిచేది.

**హితులను ఆమె దీవించేది**

షిరిడీకి వచ్చే భక్తులు ఇచ్చే భిక్షతో మహాలి లో బ్రతికేది. ఆమె హితులైన పురుషులను చూసి "ఆకలిగా ఉంది తిండి పెట్టండి కూలీ ఇవ్వండి. నా క్షేమం చూడండి" అన్న మాటలు జనావళి వింటుండేవారు. అపుడు ఆమె భిక్ష నొసగిన వాణ్ణి దీవించేది. ప్రతిసారి అలాగే దీవించేది "మీరు జీవితాంతం వివాహితులైన భార్యాభర్తలుగానే వుంటారు. మీకు 5 మంది మనవళ్ళు ఉంటారు మీరు సంతోషంగా ఉంటారు. నా (సాయిబాబాను ఫాయిబాబా అని పిలిచేది) సాయిబాబా సంతోషంగా వుంటాడు. మిమ్ము దీవిస్తాడు

నాకు బట్టలు పెట్టండి. కూలీ ఇవ్వండి సరేనా" అనేది. అలా పదే పదే చెప్పేది. ఆమెకు తిండి, బట్ట ఇచ్చేది బాబా మాత్రమే అని అనుకునేది.

"గోదావరి కెనాల్ ప్రాజెక్టు" రాక ముందు షిరిడీలో నీటి కొరత వుండేది. అందువల్ల అక్కడ తోటలు, పూలు లభ్యమయ్యేవి కావు. అయినా మహాలీ అడవి కెళ్ళి అడవి పూలు తెచ్చి బాబాకు అర్పించేది. ఒకప్పుడు దండలు కట్టి బాబా కోసం తెచ్చేది. బాబా ఆ దండలను సంతోషంగా స్వీకరించి దినమంతా మెడలో ధరించేవారు. మరొకసారి అడవి నుండి పండ్లను తెచ్చి బాబాకు నైవేద్యంగా సమర్పించేది. ఆమెకున్న భక్తి, ప్రేమలకు ముచ్చట పడి ఆ పండ్లను సంతోషంగా స్వీకరించేవారు.

*త్యాంని మాఝే ముక ఘెతలా మ్హణాలె,*
*మ్హలె తుఝే మీ కల్యాణ కరీన్, తులా ఎక్*
*బెట్ దెఈన్, తుఘూ జే కోణీ రాగ్ కర్తీల్, త్యాచ్య*
*జవళ్ మీ రాహణార్ నాహీత్ ॥*
*మ్హళే తులా మే దాగీనె దెఈన్*
*రుపయా, దెన రుపవె, పాచ్ రుపమె,*
*రొజ పర్యత్ దెఈన్, వతుఘ్యా జవళ రాహీన్॥*

**ఆమె యొక్క అమాయక భక్తి ప్రేమలను బాబా అంగీకరించుట**

బాబా ఆమెను పిలిచి తన భిక్ష నుండి ఆహారం పెట్టేవారు. ఒకరోజు బాబా ఆమెకు స్వప్న దర్శనం ఇచ్చాడు. ఆ విషయం ఆమె ప్రతి ఒక్కరికి చెప్పింది. "బాబా వచ్చి నా బుగ్గల పై ముద్దు పెట్టాడు" మహాలీ నీ అధ్యాత్మిక పురోగతి కొనసాగునట్లు దీవిస్తున్నాను. నీకు

నా వ్రేలిని ఇస్తున్నాను. నిన్ను ఎవరు కోపగించుకున్నా వారితో సహాయంగా వుండను. మహాలీ నీకు నగలిస్తాను. డబ్బు ఇస్తాను. ఒక రూపాయి, రెండు రూపాయిలు, 5 రూపాయలు ఇలా ఇస్తూ పోతాను నేను నీతోనే ఉంటాను" అన్నాడు. ఆ తర్వాత నా ముందు నిలబడి "అన్ని వేళలా షాయి బాబా, షాయి బాబా అని పిలుస్తూ ఉండు" అన్నారు.

**ఆమె స్వప్నార్థము క్లిష్టమైనది**

దీవించటానికి బాబా "కల్సాని" (ఆశీర్వదిస్తున్నాను) అనే పదాన్ని వాడే వాడు. ప్రేమ భక్తి రహస్యమేమిటో ఆమెకు చెప్పారు. అది హద్దులు లేనిది. ఉద్దేశాలు ఆశించటం లేనిది, ప్రేమతో నిండిన భక్తియే, భక్తి రేయింబవళ్ళు ఒక్క నిమిషం ఆపకుండా ఇష్ట దైవపు ఆలోచనతో వుండటమే ప్రేమ భక్తి. మహాలీ విషయంలో బాబా నామము ఆమె పెదాల పై నిరంతరం తొణికిసలాడేది.

నగలు డబ్బు ఇవ్వడమంటే పుణ్యం మూట కట్టుకోవడం ఇదే అసలైన నగ, ఆభరణం.

ఒక రూపాయి అంటే అద్వైతం. జీవుడు ఒకటి నుండి మాత్రమే వచ్చాడు. ఆ ఒకరు శివ అది సత్యం లేక సాయి నుంచి వచ్చినదే.

రెండు రూపాయలంటే ద్వైతము. శివుడు తన సంతోషం కోసం పురుష, ప్రకృతిని సృష్టించాడు. వాసన ప్రకృతి అయింది అహం పురుషుడయింది.

5 రూపాయలంటే పంచతత్వం i.e. పంచ మహా భూతాలు.

మానవ శరీరము పంచభూతాత్మకము.

సాయిబాబా అన్న నామ జప మొక్కటే మహాలీకి తెలుసు. తాను నామ జపం చేస్తున్నానని తెలియకనే బాబా నామాన్ని నిరంతరం జపిస్తూ వుండేది. ఆమెను దీవించినది ఈ చిన్న అద్భుత నామ జపం వల్లనేనా.

నామ జపాన్ని ప్రేమ, భక్తి, విశ్వాసాలతో చేయాలి. నిరంతర నామ జపం వల్ల స్థూల శరీరం ఇంద్రియాలతో సహా జపం వైపుకు మరలుతుంది. అహం నియంత్రించబడుతుంది. అద్వైతం నిలిచిపోతుంది. నీవు, నేను అన్న భావన కనుమరుగవుతుంది. అరిషడ్వర్గాలు నియంత్రించబడతాయి. అపుడు జ్ఞానం ఆత్మ జ్ఞానం కలుగుతుంది.

ఈ భక్తురాలి వేషం చూసి పిచ్చిదనుకున్నారు. కాని ఆమె ఒక సన్యాసిణి.

*ప్రస్తావన : డా. కె.బి. గవాంకర్ వ్రాసిన*
*షిర్డి చే సాయిబాబా పుస్తకం నుంచి*

**బోధన పద్ధతి**

బోధ అంటే అర్థం సూచించటం లేక తెలియచెయ్యటం పద్ధతి అంటే ఆగమన శాస్త్రంలోని సోపానాలను పాటించటం.

పుస్తకంలోని ఈ భాగాన్ని బోధనపద్ధతి అని పిలుస్తారు. దీనినే బాబా ఆధ్యాత్మిక బోధనలు అని కూడా అంటారు. ఇది బోధ పద్ధతికి

సరైన అర్ధం కాదు. అయితే ఏమి అందజేస్తుందో దాన్ని ఇక్కడ చూద్దాం.

బాబా అసాధారణమైన ఆనందదాయకమైన రీతిలో జ్ఞానాన్ని అందజేస్తారు. అపుడపుడు భక్తున్ని ఒక నిరక్షరాస్యుని వద్దకు పంపిస్తారు. మరొకసారి ఫలానా భక్తుని నుండి ఫలానా మొత్తం దక్షిణగా తీసుకురమ్మని పంపిస్తారు. ఆ మొత్తానికి ఒక నిగూఢమైన అర్ధం వుంటుంది. కొన్ని లీలలు బోధనలు ఈక్రింద ఇవ్వబడ్డాయి.

బాబా తరచుగా నీతి కథల రూపంలో బోధిస్తుంటాడు. కథలు చెపుతుంటారు. గోష్టులు నిర్వహిస్తుంటారు. భక్తులంతా బాబాతో పాటు కూర్చున్నపుడు వాటిని చెబుతూంటారు. అవన్నీ అక్కడున్న ఒక భక్తుని ఉద్దేశించి చెప్పేవే. "షిరిడీ డైరీ" అనే పుస్తకంలో గణేష్ శ్రీ కృష్ణ కపర్దే ఈ నీతి కథలను టూకీగా వ్రాశారు. దురదృష్టవశాత్తూ వాటి గూడార్ధం మాత్రం ఇవ్వలేదు. బాబా తనకు యోగ దృష్టి ఇచ్చాడని, తన ప్రశ్నలకు సమాధానాలు వచ్చాయని అపుడపుడు చెబుతుండేవారు.

"ఏ విషయంలోనైనా నిన్ను అర్ధం చేసుకోవాలంటే నీతి కథల రూపంలో నాకు చెప్పకు" అని రేగే బాబాతో అనేవాడు. రేగే మేధావి. విద్యావంతుడు. ఆధ్యాత్మిక దృష్టి గల వాడు. పురాణాలను ఇతర మత గ్రంధాలను అధ్యయనం చేసినవాడు. బాబా చెప్పింది నాలాంటి మూర్ఖుడు అర్ధం చేసుకోకపోతే ఒక ఆధ్యాత్మిక గురువును ఆశ్రయించి తెలుసుకుంటాను అని అనేవాడు. ఈ పుస్తకం రెండవ భాగంలో కథలు, నీతి కథల ద్వారా చెప్పిన బోధనలున్నాయి.

*లీల 76*

# బాబాచి వైషవ దేవ్ చి షికవన్

**(బాబా వైషవదేవి లేక అగ్ని లేక మంటని తృప్తిపరచే విధానం చెప్పుట)**

1935 జూలై, 28వ తారీఖున బాలకృష్ణ వి.దేవ్ షిరిడీ వెళ్ళాడు. అతడు ద్వారకామాయిలో కూర్చొని వుండగా సగుణమేర్ నాయక్ వైషవ దేవ్ పూజ చేయటం చూశాడు. పూజను గురించి దేవ్ అతన్ని అడిగితే నాయక్ ఇలా సమాధానమిచ్చాడు. "1912లో నేను షిరిడి వచ్చాను. అపుడు నాకు ఉద్యోగం లేదు లేక స్వంత వ్యాపారము లేదు. 6 నెలల తర్వాత బాబా కు నైవేద్యం తీసికెళ్ళటం ఆరంభించాను"

"రెండు సంవత్సరాల తర్వాత నాకు ఒక కల వచ్చింది. నేను ధుని దగ్గర నిలబడ్డాను. అపుడు బాబా సగుణ్ రేపు ఉదయం అల్పాహారానికి మెత్తని అన్నం తీసుకురా" అన్నారు. మరుసటి రోజు ఉదయం వండిన అన్నం, పాపాడ్, పెరుగు తీసికొనివెళ్ళాను. ప్రతి రోజు 7 గంటలకు ఈ పదార్థమే బాబాకు తీసికెళ్ళేవాణ్ణి. అలా రెండు సంవత్సరాలు నాకు దినచర్యలో ఇది ఒక అంశం అయింది.

"ఒకరోజు ఉదయం బాబా ధుని దగ్గర నిలబడ్డడం చూశాను. బాబా నా వైపు తిరిగి" అన్నం పై నెయ్యి వేశావా అని అడిగారు. వేయలేదని చెప్పాను ఇప్పటి నుండి అన్నం పై నెయ్యి వెయి అని బాబా అన్నారు. బాబా చెప్పినట్లే చేశాను. బాబా స్వయంగా ప్లేటు నుండి ఒకటి రెండు ముద్దలు తీసి ధునిలో వేశారు. అపుడు బాబా ఇప్పటి నుండి నెయ్యి వేసిన అన్నం పట్టుకురా. కొంత ధునిలో వేసి మిగిలింది నాకిమ్ము" అన్నారు.

సగుణ్ మేర్ ఇంకా ఇలా చెపుతున్నాడు. "ఇది నా దిన చర్య అయింది. బాబా మహా సమాధి తర్వాత కూడా ఈ వైషవ దేవ్ పూజ కొనసాగిస్తున్నాను. ఇపుడు అల్పాహారం ఏమీ తీసుకురాలేదు. అయితే ద్వారకామాయిలో నైవేద్యం పెడతాను మధ్యాహ్నం నైవేద్యం తెచ్చి కొంత కొలంబో లోను మిగిలినది వీధి కుక్కలకు తినిపిస్తాను."

నైవేద్యం ఎలా అర్పించాలో సగుణ మేర్ ద్వారా బాబ మాకు బోధించారు. సగుణ్ మేర్ బాబాకు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించేవాడు. *మనావర్ తూప్ ఘాతల్యావాచూన్, అన్న శుద్ధ కెల్యావాచూన్ మ్హణజె వైంశ దేవ్ కెల్యావాచున్ బాబానా (పరమాత్మలా) న్యాహరీ కింవా నైవధ దేవు నయే ॥*

(బాబా ఉపదేశమేమనగా వండిన అన్నాన్ని శుభ్రం చేసి ఆ పైన నేతితో శుద్ధి చేయాలి. దీనిని అన్న శుద్ధి అంటారు. కొంత ధునిలోకి వెయ్యాలి. దీనిని వైషవ దేవ్ పూజ అంటారు. ఆ తరువాత దైవానికి సమర్పించాలి.

బి.వి. దేవుకి, సగుణ్ మేర్‌కి మధ్య సంభాషణ జరిగింది. దేవ్ ఈ వ్యాసంలో జ్ఞానేశ్వరి నుండి ఒక శ్లోకాన్ని ఉటంకిస్తున్నాడు. ఆ శ్లోకం 3వ అధ్యాయం, 24వ శ్లోకం 167, 168ఓవీలలో వుంది. దీని తర్జుమా ఈక్రింద ఇవ్వబడింది.

**ఓవి 167**

"నా లాంటి గొప్ప వారు ప్రపంచంలో ఎలా ప్రవర్తిస్తారో" అజ్ఞానులు గమనించటం ఒక సంప్రదాయంగా వస్తోంది. నేను నా విధులను సక్రమంగా నిర్వర్తించక పోతే, నా అనుచరులు

అజ్ఞానులవుతారు. వారి ఆచరణీయ జీవితం ప్రమాదంలో పడుతుంది"

**ఓవి 168**

"విధులను త్యజించకుండా చూడటం జ్ఞానుల యొక్క భాధ్యత అది వారి జీవితంలో కావచ్చు లేక వారి అనుచరుల జీవితంలో కావచ్చు. "

అందువల్ల సగుణమేర్ ఉన్నత తరగతికి చెందిన బ్రాహ్మణుడు కానప్పటికి బాబా అతనికి బోధించిన దానిని పాటిస్తూ ఇంకా వాటిని కొనసాగిస్తూ నే వున్నాడు. దీనినే బోధ పద్ధతి అంటారు.

*ప్రస్తావన : సాయిలీల మార్గ శిర శకము 1857*

*అంకం 9, సంవత్సరం 12 (1936)*

*లీల 77*

# భక్తుడు ప్రభు బాబా వారి ఫోటో గ్రాఫ్ తీయుట

ప్రభు ఒక ఫోటోగ్రాఫర్ ముంబయిలోని ఒక ప్రఖ్యాత స్టూడియో లో పని చేస్తున్నాడు. ఒక సందర్భంలో షిరిడీ సందర్శించి బాబా ఫోటో గ్రాఫ్ తీసుకోవాలనుకున్నాడు. బాబా అనుమతి లేకుండా బాబా పోటోగ్రాఫ్ తీసుకోవడానికి తన సరంజమా అంతా తెచ్చుకున్నాడు. బాబా ఫోటో తీశాడు.

ముంబయికి తిరిగి రాగానే ప్రింట్ డెవలప్ చేయదలచాడు. ఆ తరువాత చూస్తే తన గురువు ఫోటో పడింది. కాని బాబా ఫోటో పడలేదు. ఈ అనుభవంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాడు. అప్పటి నుండి గురు పాదాలపై భక్తి, విశ్వాసాలను పెంపొందించుకున్నాడు.

***ప్రస్తావన : డా. కె.బి. గవంకర్ వ్రాసిన***
***షిర్డి చే సాయి బాబా పుస్తకం నుంచి***

## *లీల 78* గోడ పడ గొట్టండి చాలు

ఒకానొక సందర్భంలో ఒక భక్త బృందం షిరిడీకొచ్చింది. బాబా దర్శనం చేసుకొని అక్కడ మూడు రోజులున్నారు. వారంతా బాబా ఫోటోగ్రాఫ్ తీసుకోవాలని తమ వెంట కెమెరా తెచ్చుకున్నారు.

బాబా ఫోటో తీసుకోవడానికి అనుమతించరని వారికి తెలుసు. బాబా అనుమతి ఇప్పించమని వారు శ్యామాను అభ్యర్థించారు. శ్యామా కూడా అందుకు ఒప్పుకున్నాడు శ్యామా. భక్త బృందం సాఠెవాడ దగ్గర వేచి వున్నారు. బాబా లెండీబాగ్‌కు వెళ్ళి తిరిగి వస్తుండగా శ్యామా "బాబ" వీరు నీ ఫోటో తీసుకోవాలనుకుంటున్నారు. ఒక నిమిషం నిలబడండి, " అన్నాడు అపుడు బాబా ఫోటో తీసుకోవద్దని వీరికి చెప్పు. గోడ పగులగొడితే చాలు అని అన్నారు. ఇలా చెప్పటంలో బాబా అర్థమేమంటే ఈ ఫోటో 3 ½ క్యూబిట్ వుండే బాబా మానవాకృతి ని మాత్రమే చూపిస్తుంది, కాని ఈ భక్తులు ఆమానవాకృతికి ఆవలనున్న నిర్గుణ రూపాన్ని చూసి తమ హృదయంలో భద్రపరచుకోవాలనేదే దానర్ధం.

*ప్రస్తావన : డా. కె.బి. గవాంకర్*

*వ్రాసిన షిర్డి చే సాయిబాబా గ్రంథం నుంచి*

సాయి సచ్చరిత్ర 35వ అధ్యాయంలో కాకా మహజని అతని మిత్రుల గాథ ఇవ్వబడింది. బాబా పాదాలకు నమస్కరించను. దక్షిణ ఇవ్వను అనే షరతు పై అతని స్నేహితుడు షిరిడి వచ్చాడు "నిన్ను నన్ను వేరు చేసే గోడను పగులగొట్టు. నీకు నాకు మధ్యనున్న ప్రాపంచిక గోడను తొలగిస్తే దివ్వత్వమనేది కనిపిస్తుంది" అని అన్నారు బాబా.

*లీల 79*

# బాబా గైసిస్‌ను 53 రూపాయల భిక్ష అడుగుట

ఒక రోజు ఆర్.బి. గైసిస్‌కు ఒక మంచి కల వచ్చింది. ఆ కలలో బాబా రూ.53 లు భిక్ష ఇమ్మని అడిగాడు. అతడు పేదవాడు అంత మొత్తం వెంటనే ఇచ్చుకోలేడు. ఎంతో జాగ్రత్తగా 63 అణాలు పొదుపు చేశాడు. ఇలా పొదుపు చేయటానికి 4 నెలలు పట్టింది. కాని పొదుపు చేసిన డబ్బు ఏదో ఒక దానిపై ఖర్చు పెట్టేశాడు.

ఒకరోజు అతడు దబోల్కరుని కలిసి తన కల గురించి చెప్పాడు. అంత మొత్తం పొదుపు చేయనందకు తన అశక్తతను తెలియపరచాడు. దబోల్కర్ ఆ కలను గురించి ఇలా వివరించాడు. "బాబా నీనుండి 53 నాణాలను ఆశించటం లేదు. ప్రతిరోజు గురుచరిత్రను పారాయణము చేయమని బాబా అడుగుతున్నారనిపిస్తుంది. గురుచరిత్రలో 53

అధ్యాయాలున్నాయి. 53 అధ్యాయాలను పారాయణచేయటమే బాబాకు నీవిచ్చే దక్షిణ.

గైసిస్ సచ్చరిత్ర పుస్తకాన్ని కొని పారాయణం చేయటం ఆరంభించాడు. ఆ రాత్రి తన ఇంటి గోడకు కన్నం పెట్టి దొంగలు ప్రవేశించారని కలగన్నాడు. భయపడి బిగ్గరగా అరిచాడు. అతని భార్య లేచి ఏమి జరిగిందని అడిగింది. తనకొచ్చిన కల గురించి భార్యతో చెప్పాడు.

గురు చరిత్ర పారాయణ చేయటం కుటుంబ సంప్రదాయమైంది. తరచు సప్తాహం కూడా చేసేవారు. ఆ రోజు ఉదయం తన కుమారుడు గురుచరిత్ర సప్తాహం చేస్తానని చెప్పాడు. వారి పూర్వీకుల సంప్రదాయాన్ని పాటించమని బాబా అడుగుతున్నట్లు వారికి అర్ధమైంది. అనగా గురు చరిత్రను ప్రతిదినము పారాయణ చేయటం లాగే శ్రీసాయి సచ్చరిత్రను పారాయణ చేయటం.

*ప్రస్తావన : డా. కె.బి. గవాంకర్ వ్రాసిన షిర్డీ సాయిబాబా పుస్తకం నుంచి.*

*లీల 80*

# వక్తిరేక్ ఙ్ఞాన్

నిగోజి కొలిమిలో పడిన కమ్మరి వాడి కూతురును బాబా రక్షిస్తాడు. ఈ లీలను గురించి సాయి సచ్చరిత్ర 7వ అధ్యాయంలో వివరించబడింది. బిడ్డని, నిరక్షించినపుడు బాబా చేయి బాగా కాలిపోయింది. కాలిన చేతికి చికిత్స, కట్టుగట్టిగా కట్టటమే. ఉదయాన్నే భాగోజిషిండేవచ్చి కట్టుకట్టాడు.

చాలామంది భక్తులు బాబాను మందులు తీసుకోమని డాక్టరుతో చూపించుకోమని వేడుకున్నారు. వారి అభ్యర్ధనలను బాబా పెడచెవిన పెట్టాడు. ఒకసారి అలా అభ్యర్ధించినపుడు బాబా "వేయి లేక రెండు వేల ఆవు పేడ పిడకలు తెచ్చి బాగా కాల్చి ఈ శరీరాన్ని ఆ మంటల పై వేయండి " ప్రక్కన నిలబడి తమాషా చూడండి. ఈ శరీరం కాలుతుందో లేదో" అని అన్నారు.

దీనిని వక్తిరేక్ జ్ఞానమంటారు. వక్తి అంటే మనిషి లేక వ్యక్తి. రేక్ అంటే ఖాలీ చేయటం లేక శుభ్రం చేయటం అనగా అరిషడ్వర్గాలను ఖాలీ చేయటం లేక ప్రక్షాళన చేయటం. "అహం" అన్నది భౌతిక ప్రపంచంలో చిక్కుకొని పోయింది. అసలైన "అహం"ను మరచిపోయాం. ఆత్మ సాక్షాత్కారం చేసుకొన్న వారు అటుప్రక్కన నిలబడి శరీరం కాలటం చూస్తారు. ఆ అనుభవాన్ని సాక్షిభూతంగా చూస్తుంటారు.

*ప్రస్తావన : డా. కె.బి. గవాంకర్ వ్రాసిన*
*షిర్డి చే సాయిబాబా పుస్తకం నుంచి*

*లీల 81*

## సగుణ్ మేరు నాయక్

బాబా బోధనలను పాటించే వారిలో సగుణ్ జీవితాన్ని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అతన్ని గురించి ఒకింత వ్రాయడం సబబు అనిపిస్తుంది.

సగుణ్ ధనవంతుడు. అతడికి వేల ఎకరాల భూమి ఉంది. పొలాలు, పశువులు ఉన్నాయి. స్వంత ఇల్లు వుంది. బాబాతో అతని

సమావేశము చాలా ఆసక్తిదాయకమైనది. అతడు మార్మగోవాలో నివసించేవాడు. పశువులను పచ్చికబయళ్ళకు తీసికెళ్ళి మేపుకొని, వాటికి నీటిని త్రాగించటానికి ఒక బావి వద్దకు తీసికెళ్ళటం అతని దైనందిన చర్య. ఇలా ఈ పని చేస్తున్నపుడు ఒక రావి చెట్టు క్రింద ఒక ఫకీరును చూడటం తటస్థించింది. ఆ ఫకీరు కఫ్నీ ధరించాడు. తల చుట్టూ ఒక బట్ట కట్టుకున్నాడు. సగుణుని చూస్తూనే కళ్ళతో సైగ చేసి దగ్గరకు రమ్మన్నాడు. సగుణుకు ఆ సైగ అర్ధం కాలేదు. తనకు బాబా దృష్టి పాతం ఇచ్చాడని కూడా తెలియదు. దృష్టి పాతమంటే కళ్ళ ద్వారా దివ్యశక్తిని పంపించటం అప్పటి నుండి తన కుటుంబంతో జీవించాలన్న కోరిక నశించింది.

**సగుణ్ పెక్కు తీర్ధయాత్రలను దర్శించుట**

గంగాపూర్, పండరిపురం, నర్సోబవాడి లాంటి పుణ్యక్షేత్రాలను, సగుణ్ దాదాపు సందర్శించాడు. నర్సోబవడిలో నాలుగు నెలలున్నాడు. అచట వాసు దేవానంద సరస్వతిని కలిశాడు. (సాయి సచ్చరిత్ర 51వ అధ్యాయంలో తెంబె స్వామిగా పేర్కొన్నారు). తెంబెస్వామి అతనితో "అరె నీవు ఆ పెద్దింటి (మోటా) బిడ్డవు కదా" అన్నాడు. (ఇచట బాబాను మోటా అనేవాడు) అక్కడ నుండి సగుణ్ హైదరాబాదు దక్షిణ ప్రాంతానికి వెళ్ళాడు. అతడు అపరిశుభ్ర సన్యాసి లాగా కనపడేవాడు కాబట్టి పోలీసులు వేధించటం మొదలు పెట్టారు. అతడు హాని చేసేవాడు కాదని తెలుసుకొని అతనికి ఉండటానికి ఒకచోటు చూపించారు. భోజనవసతులు కల్పించారు. చివరకు సగుణ్ షిరిడి చేరుకున్నాడు.

ఒకరోజు ఒక ధనవంతుడు షిరిడి దర్శించాలనుకున్నాడు. సగుణ్ అతని వెంట వెళ్ళాడు. వారు బాబా దర్శనానికి వెళ్ళినపుడు బాబా లెండీబాగ్ నుండి తిరిగి వస్తున్నాడు. అచట చాలామంది భక్తులు బాబా దర్శనం కోసం వేచి వున్నారు. సగుణ్ కూడా అక్కడే నిలబడ్డాడు. అయితే మిగతా వారికి కొద్ది దూరంలో నిలబడ్డారు. బాబా నేరుగా ఇతన్ని చూసి కన్నడంలో మూడు ప్రశ్నలు అడిగాడు. "ఎక్కడ నుండి వచ్చావు" ఏమి చేయబోతున్నావు. ఎక్కడికి వెళుతున్నావు? ఇది అతని పై తీవ్ర ప్రభావం చూపించింది. అతనికి తప్ప మరెవరికి అర్థం కాలేదు. షిరిడి విడిచి వెళ్ళకూడదని అప్పటికప్పుడు నిశ్చయించుకున్నాడు.

**సగుణ్ తన ఖర్చుల కోసం వ్యాపారం చేయుట**

"ఆకలి ఎవరినీ వదలిపెట్టదు." ఈ విషయం సగుణ్‌కు బాగా తెలుసు. షిరిడీలో వున్నపుడు రకరకాల వ్యాపారాలు చేశాడు అతడి వ్యాపార వివరాల్లోకి నేను వెళ్ళదలచుకోలేదు అయితే బాబా గారి "వాగ్విలాసము" మరియు దీవెనల గురించి వ్రాస్తాను. ద్వారకామాయి ముందు ఒక టీస్టాల్ తెరిచాడు. టీస్టాల్ తెరచిన రోజున ఒక ప్లేటులో లడ్డు, చివడ తెచ్చి బాబాకు అర్పించాడు. బాబా రెండింటిలోను కొంత తీసికొని "బాగుంది ఏదో ఒక పని చేసుకోవాలి సోమరిగా కూర్చోకూడదు. విచారించకు నేను నీ షాపులో వుంటాను" అని అన్నారు.

షాపుకు గుంపులు గుంపులుగా ప్రజలు రావటం ఆరంభమయింది. భోజన శాల తెరిచాడు. కాని బాబాకు ప్రసాదం

అర్పించటం మరచిపోలేదు. సగుణ్ మేర్ దయామయుడు. షిరిడీలో ఆకలితో ఎవరు నిద్రించకూడదు అన్నది అతని ధ్యేయం. ధనవంతుడు కాని, పేదవాడు కాని బాటసారి కాని, సాధువుకాని వారికి భోజనం పెట్టేవాడు. ఒకసారి బాబా అతనితో “బుకేల్యా జీవాచి బుక్ జాపావి. రిక్త హస్తే దారాతున్ కృపాల పాటవునయో” "నీ ఆకలినే ఎదుటివాని ఆకలిగా భావించు, నీ షాపు గుమ్మం నుండి ఎవరినీ ఖాళీ కడుపుతో పంపవద్దు" అన్నారు.

*భుకెల్యా జీవాచీ బుక్ జాణావీ,*

*రిక్తహస్తే దారాతూన్ కొణాలా పాఠవు నహే॥*

సచ్చరిత్ర ప్రచురించినపుడు ఆ పుస్తకాలన షాపులో పెట్టుకొని అమ్మాడు. చివరకు షోలాపూర్ కి చెందిన గిరిజె అనే ఫోటోగ్రాఫర్ ను పట్టుకొని బాబా ఫోటో కాపీలను తీసుకొన్నాడు. ఆ కాపీలకు ఫ్రేము కట్టించి అమ్మాడు.

**ఈ భక్తుడు గురించి కొన్ని వాస్తవాలు**

1908లో సగుణ్ షిరిడి వచ్చాడు. ఒకే ఇంట్లో 56 సంవత్సరాలున్నాడు. బాబాకు నైవేద్యం సమర్పించటం ఏ రోజు తప్పిపోలేదు. బాబా మహా సమాధి తర్వాత కూడా ద్వారకామాయికి నైవేద్యం తేచ్చేవాడు. కాని అల్పాహారం మాత్రం మానుకున్నాడు.

బాబా ఇతన్ని టక్కీ (మోసగాడు) అనిపిలిచేవారు. ఇలా ఎందుకు పిలుస్తున్నాడో బాబాకు మాత్రమే తెలుసు. బాబా మహా సమాధి తర్వాత కూడా వైషవ దేవ్ పూజ చేసేవాడు. బాబా భక్తులకు డబ్బు ఇచ్చేవాడు కాని సగుణ్ కు ఏమీ ఇవ్వలేదు. ఎప్పుడు ఫిర్యాదు

చేయలేదు. ఎందుకివ్వలేదని అడుగలేదు. అతడు నిష్కామ సేవ చేసేవాడు.

కష్టాలొచ్చినపుడు "ఏది మంచో, ఏది చెడ్డో బాబా ఇష్టం" అనేవాడు. అతడి జీవితం నిష్టకు, బాబా బోధన పద్ధతికి అద్దం పట్టే ఒక పుస్తకము.

*కసలిహీ అభిలాషా నకొ॥ జెవఢె మిళేల్ త్యాత్ సమాధాన్ మానూన్ రాహోవే॥ జెవఢె శక్య అసేల తెవఢె దుసర్యుచ్యా ఉపయోగీ పడావె ॥ ఉపయోగి పడతాంనా పరతఫేడిచీ ఈఛ్య నసావీ॥*

పైన పేర్కొన్న శ్లోకార్థం. "దేనిని ఆశించకు. ఇతరులు నీకివ్వాలని కోరుకోకు. 2.ఉన్న దానితో తృప్తిపడు. 3. నీ శక్తి కి లోబడి ఇతరులకు సహాయం చెయ్యి. 4. సహాయం చేసిన తర్వాత దేనిని తిరిగి ఆశించకు. 5. ఎవరైనా ఆకలిగా వుంటే నీ ఆకలి అనుకొని ఆహారం పెట్టు. 6. నీ షాపు గుమ్మం నుండి ఖాళీ కడుపుతో ఎవరినీ పంపవద్దు.

**సగుణ్ మృత్యువాత నుంచి బయటపడుట**

ఒకసారి సగుణ్ జబ్బు పడ్డాడు. దాదాపు మృత్యు ముఖంలో ఉన్నాడు. బాబా మహా సమాధి తర్వాత ఇది జరిగింది. గ్రామస్థులు చాలా ఆందోళన పడ్డారు. అతడు కోలుకునే అవకాశమేలేదు. కాని బాబా పై అతడి విశ్వాసం ఒకింత కూడా చెదరలేదు. జబ్బు నుండి కోలుకొని నడవగలిగినప్పుడు నేరుగా ద్వారకామాయికెళ్ళాడు. బాబా ఫోటో ముందు నిలబడి కన్నీటితో "నాథా, దేవా, బాబా నా కోసం నీవు ఎంత ఇబ్బంది పడ్డావు. నా కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నావు అని బిగ్గరగా ఏడ్వటం ఆరంభించాడు. అక్కడున్న ప్రతి భక్తుడు ఆ

మాటలు విని కన్నీళ్ళపర్యంతం అయ్యారు. అతడు తన 85వ ఏట షిరిడీలోనే సమాధి చెందాడు. దురదృష్టవశాత్తు అతనిని షిరిడీలో సమాధి చేయలేదు.

**బాబాను కలిసినపుడు సగుణ్‌కి పూర్తిగా అర్ధమైంది.**

ఒకసారి సగుణ్‌కి తన తల్లిని దర్శించాలనే గాఢమైన కోరిక వుండేది. బాబా అనుమతి కోసం అడుగగా బాబా "నీ తండ్రి, తల్లి, ప్రతి ఒకరు ఇక్కడే వున్నారు. *తుఘే ఆ ఈ బాప్ సర్వ ఇథేచ అహే, మీ తుఘీ సర్వ సోయ ఇఘే కెలీ అసతాంనా తులా కాళజీ కశాలా* ॥ ఆరె నేను నీ ఇంటికి పోయినపుడు నీ తల్లి నాకు బియ్యం, పప్పులు ఇచ్చింది. అకస్మాత్తుగా తన గ్రామంలో రావి చెట్టు క్రింద కూర్చున్న ఫకీరు బాబా యేనని అని అర్ధమైంది.

బాబాలో ఒకరైన అద్భుత భక్తుని సంక్షిప్త జీవిత చరిత్ర ఇది

***ప్రస్తావన : శ్రీ సాయి సాగర్ దీపావళి విశేష అంకము. సంవత్సరము 2001***

## *లీల 82* వామన్ చింతా మణి ముఖే

వామన్ చింతా మన్ ముఖే తన అనుభవాలను వివరిస్తూ సాయిలీలా మ్యాగజైన్లో 1921 జూలై 11వ తారీఖున ఒక ఉత్తరం పంపించాడు. అందులోని వివరాలు ఈక్రింద ఇవ్వబడినవి.

**ముఖీ గురువు కాకా పురాణిక్**

కాకా పురాణిక్, ముఖీ యొక్క మోక్ష గురువు అతడు దోసేశ్వరుకి

చెందిన రఘునాధ్ మహారాజ్. ముఖే తన గురువు నుండి ఉపదేశం పొందిన తర్వాత అతని మనోదృష్టి పూర్తిగా మారిపోయింది. ఆధ్యాత్మికత పై మరింత ఆసక్తిని కనబరచాడు. ఎంతో మంది సద్గురువులును సందర్శనం చేసుకోవటం ఆరంభించాడు. జ్ఞానేశ్వరిలో జ్ఞానేశ్వర్ తన గురువు పై గల భక్తి, ప్రేమలను నివృత్తినాధ్ చాలా అందంగా వివరించాడు.

జ్ఞానేశ్వర్ లా ముఖే కూడా తనకు ఒక గురువు వుండాలని ఆశించాడు. జ్ఞానేశ్వర్ తన గురువు పై చూపిస్తున్న భక్తి, ప్రేమలు తాను తన గురువు పై చూపించాలని అనుకున్నాడు. ఆ సమయంలో కాకాపురాణిక్ అతన్ని షిరిడీకి వెళ్ళమన్నాడు. బాబాను కలవమన్నాడు. అతని సలహా పాటించి షిరిడి వెళ్ళాలని నిశ్చయించుకున్నాడు. షిరిడీలో బాబాతో సమావేశము అతడు కోరుకున్న దానికంటె విశేషంగా జరిగింది. బాబా అతన్ని దగ్గర కూర్చోబెట్టుకొని దీవించాడు. ద్వారకామాయికి పోయే ముందు అతడు సగుణొపాసన (ఆరతి పుస్తకం) అనే పుస్తకం బాబా ఫోటో కొన్నాడు. బాబా వీటిని స్పృశించి పవిత్రమొనరిస్తే బాగుంటందని హృదయ పూర్వకంగా కోరుకున్నాడు. బాబాకు ఆ విషయం తెలుసు కాబట్టి "ఆ రెండింటిని అడిగాడు. ఆ రెంటిని స్పృశించి తిరిగి ముఖేకు అందజేశాడు. వాటిని అందుకోగానే బలీయమైన ప్రకంపనలు వెలువడ్డాయి. అతడు అమితానందభరితుడయ్యాడు.

**పింపుల్ గావ్ లోని అతని ఇంట్లో దొంగలు ప్రవేశించుట**

ముఖే వృత్తిరీత్యా లాయరు. నీ ఫాద్ తాలూకాలోని పింపుల్ గావ్ బస్వంత్ అనే చిన్న పట్టణంలో నివాసముండేవాడు.

1916లో పింపుల్ గావ్ లో ప్లేగు సోకింది. గ్రామాన్ని వదలివెళ్ళాడు. కొన్ని పొలాలు సంపాదించి అక్కడ ఒక బంగళా కట్టుకున్నాడు. ఎపుడైనా ప్లేగు మహమ్మారి సోకితే ఆ బంగళా లో వుండేవాడు, తన కుటుంబంతో సహా. ఆ రోజుల్లో ప్లేగు ఈ ప్రాంతాల్లో ప్రబలంగా సోకుతుండేది.

**అతడి విలువైన వస్తువులను దొంగలు దొంగిలించుట**

ఒకసారి అర్ధరాత్రి దాటిన తర్వాత నలుగురు దొంగలు అతడి ఇంటి పై దాడి చేశారు. ఇంటి ఉత్తరపు గోడను పగుల గొట్టారు. ఒక ఇటుక పొడవు దూరంలో కనపడకుండా బాబా ఫోటో వ్రేలాడుతుంది. బాబా ఫోటో ప్రక్కనే వున్న మంచం పై ముఖే గాఢంగా నిద్రపోతున్నాడు. ఒక దొంగ కన్నం ద్వారా లోనికి ప్రవేశించాడు. మిగతా వారు బయట వున్నారు. దొంగ మంచం క్రిందున్న ట్రంకు పెట్టె తీసుకున్నాడు. దానిని బయట వేచి వున్న దొంగలకు అందజేశాడు. ఆ ట్రంకులో రూ.250ల నోట్లు కొంత చిల్లర వుంది. అంత కంటె ముఖ్యమైన రూ.4000 ల ప్రామిసరీ నోటు ఆ ట్రంకులో వుంది.

మంచం ముందు మరొక ట్రంకు వుంది అందు రూ.3,500ల విలువ చేసే బంగారు నగలు రూ.500 విలువ చేసే వెండి వస్తువులున్నాయి. దొంగ ట్రంకును కదిలిస్తుంటే ప్రక్కనే నిద్రిస్తున్న అతని మరదలు మేల్కొంది. "దొంగలొచ్చారు" అని కేక వేయటం ఆరంభించింది. ఈ గందరగోళంలో కూడా ముఖే గాఢంగా నిద్రిస్తున్నాడు.

## బాబా ముఖేను లేపి దొంగతనాన్ని గురించి తెలియజేయుట

ముఖే గాఢ నిద్రలో వున్నప్పటికి బాబా నిద్రలో లేడు. బాబా అతడి కలలోకొచ్చి "లెమ్ము దొంగలు నీ ట్రంకు తీసుకెళుతున్నారు" అని చెప్పాడు. బాబా మాట విని పడకనుండి దుముకి "కొట్టండి దొంగలను" అని కేక వేయం ఆరంభించాడు. చివరికి వాచ్ మెన్, కూడా లేచి తాను కూడా అరవటం మొదలు పెట్టాడు. ఆ దొంగలు ప్రాణాలు రక్షించుకునేందుకు పారిపోయారు.

దొంగతనం జరిగేటపుడు బాబా ముఖేను లేపినందుకు బాబా ఫోటో ముందు సాగిలపడి బాబాకు ధన్యవాదాలు తెలియజేశాడు. ఆ తరువాత పొలలంలో పని చేసే ఒకరిని పోలీసు స్టేషనుకు పంపి దొంగతనం కేసును రిజిస్టరు చేసుకొమ్మని పోలీసు వారికి తెలియజేయమన్నాడు. పోలీసు వారు అతడింటికి వచ్చి ప్రతిదీ పరిశీలించారు. కావలసిన పేపరు పని చేసుకున్నారు. పోలీసు వారు వెళ్ళిపోయిన తర్వాత పొలములో పనిచేసే ఒక రైతు వచ్చి ట్రంకు పొలములో పడవేశారని తెలియజేశాడు. ఇంటికి ఫర్లాంగు దూరంలో వున్న ట్రంకును తిరిగి తెచ్చుకకున్నారు. ట్రంకు తెరచి చూస్తే డబ్బులేదు. ప్రామిసరీ నోట్లు, ప్రాపర్టీ పేపర్లు భద్రంగా వున్నాయి.

## ముఖేతో ఉండటానికి కోపర్గావ్ నుండి వచ్చిన బ్రహ్మచారి బువా

దొంగతనం జరిగి వారం తర్వాత బ్రహ్మచారిబువా అతని ఇంటికి వచ్చి కొద్ది రోజులు ముఖేతో ఉన్నాడు. సన్యాసులంటే అతడికి ఇష్టం కాబట్టి ముఖే చాలా సంతోషపడ్డాడు. అతడు సౌకర్యవంతంగా ఆనందంగా వుండటానికి ముఖే తగు జాగ్రత్తలు తీసుకున్నాడు.

బ్రహ్మచారి బువా అతడింట్లో మూడు రోజులుండి వెళ్ళిపోయే ముందు దొంగలింపబడిన వస్తువులను తిరిగి వసూలు చేసిస్తానని చెప్పాడు.

ఆ నలుగురు దొంగలు ఆ దొంగిలించిన వస్తువులను ఒక మర్వాడీకి అమ్మారు. తరువాత మరొక ఇంటిని దోచుకోబోయి పట్టుబడ్డారు. అదే సమయంలో మార్వాడి ఇంటిపై దాడి జరిగింది. దొంగిలింపబడిన వస్తువులు దొరికాయి. ప్రశ్నోత్తరాల తర్వాత మార్వాడి దొంగలను గుర్తించారు. వారు కూడా తప్పుఒప్పుకున్నారు. ముఖే గారిని పిలిపించి వస్తువులను గుర్తుపట్టమని చెప్పి అతడి వస్తువులను తిరిగి ఇప్పించారు. దొంగిలింపబడిన నోట్ల కట్టతో సహా ప్రతి వస్తువు తిరిగి వచ్చింది.

**ముఖే మంచి కల కనటం**

దొంగతనం జరిగిన కొద్ది రోజుల తర్వాత ముఖే, అతని కుటుంబం షిర్డీ దర్శించాలని నిశ్చయించుకున్నారు. ఆ రాత్రి అతడికి ఒక కల వచ్చింది. అతడు ద్వారకామాయిలో వుండి బాబా పాద సేవ చేస్తున్నాడు. బాబా అబ్దుల్ బాబాతో వున్నాడు. వారి ప్రక్కన ఒక ఫకీరున్నాడు. ఆ ఫకీరుకు మంచి ముఖ వర్చస్సుంది. అతని చుట్టూ కాంతివలయం కనపడుతోంది. ఫకీరును ఇంత క్రితం చూడలేదు కాబట్టి ముఖే ఇరకాటంలో పడ్డాడు.

సాయంకాలం రైలెక్కి మరుసటి రోజు ఉదయం షిరిడి చేరుకున్నారు. అతడు కుటుంబంతో ద్వారకామాయికెళ్ళారు. అయితే బాబా లెండీబాగ్ కి ఊరేగింపుగా వెళ్ళారు. బాబా రాక కోసం వారు గురు స్థాన్లో వేచి వున్నారు. కొద్దిసేపైన తర్వాత బాబా తిరిగి వచ్చారు. ముఖే బాబా పాదాల ముందు మోకరిల్లాడు. బాబా అతడిని తన

రూముకు వెళ్ళి తరువాత రమ్మని చెప్పారు. అక్కడున్న కాకా దీక్షిత్ ముఖేను తన అతిథిగా ఆహ్వానించాడు. కృతజ్ఞతతో ముఖే ఒప్పుకున్నాడు.

గంట తర్వాత అతడు ద్వారకామాయికెళ్ళాడు. అక్కడ అబ్దుల్ బాబా మంచి ముఖ వర్చస్సు వున్న ఫకీరుతో కూర్చునట్లు చూశాడు. ఆ ఫకీరును గురించి ఇతర భక్తులను అడిగాడు. ఆ ఫకీరు అబ్దుల్ బాబాగారి పూర్వపు గురువు అని తెలుసుకున్నాడు.

*ప్రస్తావన : సాయిలీల జ్యేష్ఠ శకము*

*1845 అంకం 6 సంవత్సరము 1 (1923)*

*లీల 83*

## బాబా తరచు రూయిగావ్ కు వెళ్ళుట

బాబా భౌతిక శరీరంతో షిరిడీని వదలి వెళ్ళటం అరుదు. అయినా రహతాకు వెళ్ళేవాడు. అక్కడ కుషాల్ చంద్, నగర సేఠ్ ఇంటిని సందర్శించేవారు. వారి ఇంటి పేరు సాంద్. వారు మార్వాడీలయినప్పటికి బాబాకు, కుషాల్ చందుల మధ్య రుణానుబంధం గాఢంగా వుండేది. సాయి సచ్చరిత్రలోని 8వ అధ్యాయంలో వివరాలు ఇవ్వబడినవి. బాబా వారికి ఒక చిన్న ఫోటోను ఇచ్చారు. ఆ ఫోటోను కుటుంబీకులంతా ఇంకా పూజిస్తూనే ఉన్నారు.

నానా సాహెబ్ డెంగ్లేని దర్శించటానికి బాబా నీమ్ గావ్ కు వెళ్లేవారు. ఆ సందర్శనను సాయిసచ్చరిత్ర 5వ అధ్యాయంలో మనోహరంగా వర్ణించబడింది.

బాబా తరచు రూయిగావ్ కు కూడా వెళ్ళేవారు. అది నీవ్ గాంవ్

కి అభిముఖముగా వున్నది. అక్కడ ఒక పురాతనమైన ఇదుంబర వృక్షం వుంది. దాని ముందర మారుతి మందిరము ఉన్నది. బాబా వీటిని దర్శించిన వివరాలు లభ్యం కాలేదు. అచట ఏమి చేసినది ఎవరికి తెలియదు.

**బాబా కథల రూపంలో బోధించుట**

బాబా చాలాకాలం ఎక్కువసార్లు నీతి కథలను బోధించేవారు. ఎవరిని ఉద్దేశించి చెపుతున్నారో వారికి మాత్రమే అర్ధమయ్యేది. ఇతర భక్తులు బాబా కథ చెపుతున్నాడని అనుకునేవారు.

*లీల 84*

# నీతి కథలు

**అంగడివాడు 3 కుండల నెయ్యి కలిగి వుండుట**

ఒక అంగడి వాడు వుండేవాడు అతని వద్ద 3 కుండల నెయ్యి వుంది. (మహాతార అంటే పెద్ద మనిషి ఇది తండ్రిని సంభోదించడానికి కూడా ఉపయోగిస్తారు) మహతార నాతో ఉన్నాడు అని అన్నాడు. అతడు "ఈ కుండలను నా ముందుంచితే ఒక తడవలోనే తినేస్తాను" అన్నాడు. ఆ సమయంలో షాపువాడి సోదరుడు భోజనానికి రమ్మని పిలిచాడు. షాపువాడు కుండలను లోనపెట్టి తాళం వేశాడు. అతడు "వేయించిన వేరుశనగ ఇస్తాను" అన్నాడు. నేను మహతారతోనే వున్నాను. ఇద్దరు ఇతర పిల్లలున్నారు. వారు వెనుక గోడను పగులగొట్టారు. వారు గోడపై ఒక దెబ్బ వేస్తే ఆ గోడ పడిపోయింది. వారు లోనికి వచ్చి రెండు కుండలలోని నేతిని తిన్నారు. నా మహతార నాకు సైగ చేశాడు. నేను మూడవ కుండలోని నేతిని తిన్నాను. షాపువాడు తిరిగి వచ్చాడు.

నేతి విషయం అతనికి చెప్పాను. షాపులో బంగారం లేదని షాపు వాడు తెలుసుకున్నాడు. వారు మా అందరిని చావడికి తీసికెళ్ళారు. అసలైన దొంగలు పట్టుబడడంతో నన్ను వదిలేశారు. అపుడు నా కడుపు గుడగుడ అంది. నేతిని మల రూపంలో విసర్జించాను. అపుడు మహతార నన్ను నయం చేశాడు. షాపువాడు నన్ను రెండు సంవత్సరాలుంచుకున్నాడు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845.*

*అంకము 5 సంవత్సరం 1 (1923)*

**గూడార్థము**

ఇక్కడ షాపు యజమాని పరబ్రహ్మ. అతడు 3 కుండలలో నేతిని నింపాడు. ఆ 3 కుండలు 3 కర్మలు. 1)సంచితము 2) ఆ గామి 3. ప్రారబ్ధము. సంచితమంటే ఒక వ్యక్తిగత జన్మలతో సంపాదించుకున్నది. వస్తు అంటే ఉన్నత స్థాయి ఆలోచనలు గల వ్యక్తి లేక ప్రతి వస్తువులోను పరబ్రహ్మ ఉన్నాడని తెలుసుకున్న వ్యక్తి. సాయి సచ్చరిత్ర 3వ అధ్యాయం ఓవి 85లో బాబా "విశ్వంలోని చేతనా చేతన వస్తువులకు ఉండే పేరు రూపము వాడే 8 మడతలు గల ప్రకృతిలో అలంకరింపబడి వుంటాను అది కూడా నా సృష్టే" అన్నాడు. ఆ గామి అంటే వ్యక్తి ప్రస్తుత చర్యల వల్ల సంపాదించుకునేది. ప్రారబ్ధమంటే పూర్వ జన్మల కర్మల ఫలితాలను ప్రస్తుత జీవితంలో అనుభవించటం.

మహతార అంటే సద్గురువు. అతడొక్కడే 3 కుండల నేతిని ఒకే తడవలో తినేయగలడు. అతడు ఆత్మ సాక్షాత్కారం పొందినవాడు. అతనికి ఏ కర్మ అంటదు. అతడు కర్మలకతీతము. సంస్కృతంలో

భుజ్ అన్న పదం భక్తికి ధాతువు. భుజ్ అంటే తినటం పరబ్రహ్మ ఆహారం, ప్రేమ, భక్తి శ్రద్ధలతో కూడుకున్నది.

ఏ వ్యక్తి అయినా పరబ్రహ్మ స్వరూపుడే. వ్యక్తులందరు పర బ్రహ్మపు తోబుట్టువులే. షాపు యజమాని సోదరుడు భోజనానికి రమ్మని పిలవడమంటే భక్తుడైన వ్యక్తి తన భక్తిన సమర్పించుకోవటం, కుండలను లోన పెట్టి తాళం వేయటమంటే వ్యక్తి యొక్క కర్మలను ఉంచటమని అర్థం. వేయించిన ధాన్యం వాయువును ఉత్పత్తి చేస్తుంది. మత్తు, విష, చెడు పదార్థాలను శరీరం నుండి తొలగిస్తుంది. వేయించిన ధాన్యం ఇవ్వటమంటే మాయను తొలగించి జ్ఞానాన్ని అందించటం. వ్యక్తి సద్గురువుతో వుంటే ఇది సాధ్యమవుతుంది.

ఇద్దరు పిల్లలు వివేకం, వైరాగ్యం. అజ్ఞానపు గోడను ఛేధించే వివేకం, వైరాగ్యం మాత్రమే. అపుడు అంతా బహిర్గతమవుతుంది. ఇదే ఆకాశతత్వం. అన్ని జీవరాశులు పృధ్వి, జల, అగ్ని వాయువు ఆకాశమనే పంచభూతాలతో ఏర్పడినంటువే. ఆకాశం తప్ప మిగతా నాలుగింటిని మనం అనుభవించగలము. అనుభూతి చెందగలము. దానర్థం శూన్యమే జీవిత స్తయమని అర్థం చేసుకోవాలి. ఇపుడు మనిషి సంచిత, అగామికర్మలను వివేక, వైరాగ్యాలు తినేశాయి. అపుడు సద్గురువు ఆ వ్యక్తికి సైగ చేస్తాడు. కృప చూపుతాడు, శిక్షనిస్తాడు. అపుడు ఆ వ్యక్తి ప్రారంభమైన నేతి కుండను ఆరగిస్తాడు.

తరువాత నేతిని గురించి చెప్పాడు. నెయ్యి అంటే పరబ్రహ్మతో ప్రత్యక్ష సంబంధము కలిగి వుండుట. "షాపులో బంగారు లేదు అంటే ప్రాపంచిక కోరికల పై వ్యామోహం లేకుండుట. వారు చావడికి

వెళ్ళారు, అంటే ఆత్మ పరిశీలన చేసుకొని ఆత్మ సాక్షాత్కారం పొందటం. దొంగలంటే అరిషడ్వర్గాలు. అవి పట్టుబడితే ఆత్మ విముక్తి నొందుతుంది. ఆత్మ బంధాలలో వున్నప్పటికి స్వతంత్రమైనదే.

"కడుపును బాధించటమంటే" బంధనాల నుండి ఆత్మను సాధనతో విముక్తిగావించడం. అపుడు ప్రారబ్ధం ప్రక్షాళనమవుతుంది. ముసలివాడు నన్ను నయం చేశాడు. అంటే వెన్నెల కాంతిలా చల్లదనముండే కృపా దృష్టిని వర్షింప చేయటం. "రెండు సంవత్సరాలు పెట్టుకున్నాడు" అంటే బాబా త్రేతాయుగంలోని రామునిగా, ద్వాపర యుగంలోని శ్రీ కృష్ణుని గా భాసిల్లటం.

ఇది బాబా చెప్పిన కథకు గూడార్థము. మీలో చాలామంది ఇంకొక విధంగా అర్థం చేసికొన వుండవచ్చు.

***ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845 అంకము***

***సంవత్సరము 1 (1923)***

**పసి బాలుడు పదే పదే ఏడ్చుట**

ఒక రైతు కుమారుడు వుండేవాడు. అతడు వాడాకు వచ్చాడు. అక్కడే పెరిగాడు. 12 సంవత్సరాలున్నాడు. ఆ తర్వాత ఏడవటం ఆరంభించాడు. అతడు తల్లిదండ్రుల వద్దకు వెళ్ళాలనుకుంటున్నాడు. అందుకే ఏడ్వనారంభించాడు. "చాలా వాడాలున్నాయి. "నీకిష్టమొచ్చిన వాడాలో వుండవచ్చు" అన్నాడు బాద్ షా అతనితో. అతడికి బాద్ షా ఒక ఓడనిచ్చాడు. కొద్ది సేపైన తర్వాత ఆ బాలుడు మళ్ళీ ఏడ్వనారంభించాడు. బాద్ షా అతడికి తన కుమార్తెనిచ్చాడు.

ఇరువురు వివాహం చేసుకున్నారు. భార్యకు పిల్లులు కలుగలేదు. బాద్ షా కారణం తెలిసికొని ఓదార్చాడు. అయినా వెళ్ళాలనుకున్నాడు. బాద్‌షా ధనవంతుడు కాబట్టి బంగారు కాసులు ఇచ్చాడు. రైతు కుమారుని వేరు రెహిలా. తన కులస్థుల అమ్మాయిని వివాహం చేసుకున్నాడు అయినా మళ్ళీ ఏడ్వడం ఆరంభించాడు.

బాద్ షా వాడి కోసం తన ప్రాణాలే ఇవ్వదలచుకున్నాడు. అతడికి తన వాడను, కుమార్తెను ఇచ్చాడు. అయినావాడు తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళాలనుకున్నాడు. సాంసారిక జీవితావసరము అతణ్ణి వీడలేదు. బాద్ షా గొప్పవాడు. అతడు ఎక్కువ బంగారాన్ని ఇచ్చాడు. బాద్ షా మాట వినివుంటే అతడు రాజ్యాన్ని కూడా పొందేవాడు.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845.*

*అంకం. 5 సంవత్సరము (1923)*

**గూడార్థము**

ఒక వ్యక్తి తన భౌతిక శరీరాన్ని వదలినా, అతని జీవాత్మ ఈ ప్రపంచంలో 12 రోజులుంటుందన్నది మన ప్రగాఢ విశ్వాసం.

ఏడ్చే ఆ పిల్లవాడు మన ఆత్మ. 12 సంవత్సరాలంటే 12 రోజులు. ఈ పండ్రెండు రోజులు ఆత్మ ఈ ప్రపంచంలో తిరుగాడుతూ ఉంటుంది. పరబ్రహ్మను కలిసి ఐక్యమవ్వాలని ఆత్మ దుఃఖిస్తూ ఉంటుంది. బాద్‌షా అనే పరబ్రహ్మ పెద్దవాడ ఇస్తానని ఆశపెడ్తాడు. మభ్య పెడతాడు. అందమైన వాడ అంటే అందమైన శరీరం. ఈ శరీరంలో హాయిగా వుండవచ్చునంటాడు.

బాద్ షా తర్వాత అతనికి సంపదనిస్తాడు ప్రాపంచిక సంపద నిచ్చినప్పటికి ఆత్మ దుఃఖిస్తూనే వుంటుంది. అపుడు తన కుమార్తెనిచ్చి వివాహంగావిస్తాడు. అదే మాయ. తన స్వంత సంకల్పము చే మాయను సృష్టించి వివాహము ద్వారా ఆత్మ ప్రాపంచిక జీవితంలోని మగ్నమగునట్లు చేస్తాడు.

అయినా ఆత్మదుఃఖిస్తుంది. అతని కుమార్తెకు పిల్లలు కలగరు అంటే భౌతిక ప్రపంచాకర్షణకు లోను కాలేదు అని అర్థం. అందువల్ల మరొక స్త్రీ ఏ వివాహమాడట ఇదే ఆత్మ సాక్షాత్కారం.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845 అంకము 5 సంవత్సరము 1 (1923)*

**నలుగురి అన్నదమ్ముల కథ**

నలుగురు అన్నదమ్ములుండేవారు. వారిలో ఇద్దరు ఒక గ్రామానికి వెళ్ళారు. వారు రైతులయ్యారు. అక్కడ ఒక తెలివైన స్త్రీని కలిశారు. ఆమె కబీరు కుటుంబానికి చెందినది. ఆమె నుండి పొలం, యంత్ర పరికరములను కొన్నారు. ఆమెతో ఒప్పందం చేసుకొని సంతకం పెట్టారు. ఆమె వెళ్ళిపోయింది. ఆమెను తమతో తీసికెళ్ళారు. వారు వారి గ్రామానికి వెళ్ళారు. నేను చిన్నవాడిని కాబట్టి వారితో వెళ్ళాను. వారి గ్రామంలో గ్రామస్థులు ఒక వాస్తవాన్ని తెలుసుకోదలచారు. వారిలో భయాన్ని కల్పించారు. ఇద్దరు ఆమెను తీసుకొని కొండ పై కెక్కారు. వారిని నేను అనుసరించాను. ఆ స్త్రీ కి ఇద్దరు పిల్లలు. ఆమె తన తల్లిదండ్రులను వెతికి కనుగొంది. కాని కొందరు "సోదరులను చంపి ఆమెను తీసికెళ్ళండి" అని అన్నారు.

ఆమె తల్లిదండ్రులు "వారికి ఇద్దరు పిల్లలున్నారు. ఉండనీయండి" అని అన్నారు.

***ప్రస్తావన : సాయిలీల చరిత్ర శకము 1845***

***అంకం 1 సంవత్సరము (1923)***

**గూడార్థము**

నలుగురు సోదరులు మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం. ఇద్దరు సోదరులైన మనసు, బుద్ధి తమ గ్రామానికి వెళ్ళారు. వారు అంతరంగ ప్రయాణం చేశారు. ప్రతి జీవి ఎవరైతే "నేను ఎవరు" అన్న శాశ్వత ప్రశ్నకు సమాధానం తెలుసుకునేందుకు సాధన చేస్తున్నవాడే. ఇరువురు సోదరులు వివేకవంతమైన స్త్రీని కనుగొన్నారు. ఆమె యేజ్ఞానం. ఆమె కబీరు కు చెందినదే. కబీరు ఆత్మ సాక్షాత్కారం చేసుకొన్నవాడు. ఆమె అతనికి చెందినదే వారు జ్ఞానం నుండి వ్యవసాయ యంత్రాన్ని, పని ముట్లను కొన్నారు. దానర్థం సాధన మార్గంలో సద్గురువు కృపను పొందారు.

సద్గురువు కృప వల్ల సాధన మార్గం దీవించబడితే అది నిత్యా నిత్య వివేక జ్ఞానికి దారి తీస్తుంది. వారు వారి గ్రామానికి వెళ్ళారు అంటే క్రమశిక్షణ అలవరచుకొన్నారు. మనసు, బుద్ధి, జ్ఞానంతో క్రమశిక్షణను అలవరచుకొని దైనందిన జీవితాన్ని గడవటం ఆరంభించారు.

అహం కూడా వారితో వెళ్ళింది. అసలైన అహాన్ని తెలుసుకోవాలనుకుంది. తెలుసుకోవాలసిన వాస్తవం ఎమంటే చిత్తం, అరిషడ్వర్గాలు మనసు, బుద్ధిని ప్రలోభ పెడతాయి. అవిక్రమశిక్షణలో

వున్నాయో లేదో అహాన్ని చూడమంటుంది.

మనసు, బుద్ధి, అహం క్రమశిక్షణతో కూడిన అంతరంగ ప్రయాణం చేసి, లేనటువంటి తప్పుడు నేను అనే అహానికి దారి తీస్తుంది. తప్పుడు అహం అని తెలిస్తే మనసులో భయం కలుగుతుంది. ఎందుకంటే నేను అనే దానికి గుర్తింపు ఇక లేదు కనుక.

యోగ మార్గంలో సహస్రార కుండలిని మేల్కొంటుంది. తన తల్లిదండ్రులు ఎక్కడన్నది తెలుసుకుంటుంది. జ్ఞానం సహస్రారకుండలిని తెలుసుకుంటుంది. తల్లిదండ్రుల స్థానం సహసా్రకుండలినీయే.

వారికి ఇద్దరు పిల్లలు మొదటిది భౌతిక ప్రపంచంతో అంటకాగని నిరుక్తం. రెండవది ఆత్మ సాక్షాత్కారం.

*ప్రస్తావన : సాయిలీల ఆషాఢ శకము 1845*

*అంకము 5 సంవత్సరం 1 (1923)*

ఈ కథ గుడార్థాన్ని కొంతవరకు చెప్పగలిగాను అని అనుకుంటున్నా మీరు ఇతర అర్థాలను కూడా తెలుసుకోవచ్చు.

**దక్షిణ**

**దక్షిణ అంటే యజ్ఞ రుసుము**

దక్షిణలో రకాలుః రెండు రకాల దక్షిణలు 1) వ్యవహారిక్ః ఇది వ్యాపార లావాదేవీలకు సంబంధించినది 2) అనుహారిక్ ఇది

ఆధ్యాత్మిక వ్యవహారానికి సంబంధించినది.

దేవుని వద్దకు, గురువుల వద్దకు, రాజు వద్దకు ఖాళీ చేతులతో వెళ్ళకూడదని శాస్త్రాలు బోధిస్తున్నాయి. సాధారణంగా ఒక కొబ్బరికాయనో, అరటి పండ్లనో, ఇతర ఫల పుష్పాలనో, కలకండనో, పేడాలనో సమర్పించటానికి తీసికెళ్తాము. ముఖ్యంగా డబ్బును సమర్పిస్తే, అది వ్యాపార లావా దేవీలకు సంబంధించిన దక్షిణగా భావించవచ్చు.

మనం గురువు వద్ద దీక్ష తీసుకొన్నపుడు అతడు మన చెవిలో ఒక మంత్రం చెపుతాడు. అపుడు అతనికి పాద పూజ చేసి దక్షిణ సమర్పిస్తాము. దీనిని ఆధ్యాత్మిక దక్షిణగా భావించవచ్చు.

బాబా ఎవరిని ముందుగా దక్షిణ అడగరు. అతడు ఫకీరులా జీవిస్తారు. ద్వారరకామాయి ఒక పాడు పడిన మసీదు. అతని వస్తు సామాగ్రి బహుకొద్ది మాత్రమే. అతని దగ్గర వుండే వస్తువులు, కూర్చుండుటకు ఒక సంచి, తలకు చుట్టుకునే దానికి ఒక బట్ట, ఒక కఫ్ని, ఒక లంగోటా, ఒక భిక్షా పాత్ర, త్రాగటానికి ఒక గ్లాసు, పంచ భూతాలను శాసించటానికి ఒక సటకా. ఇదే అతని సంసారం. అందువల్ల డబ్బు సేకరించవలసిన అవసరం లేదు.

కొన్ని ఇళ్ళ నుండి మాత్రమే భిక్షను స్వీకరించేవారు. అతనికి భిక్షగా వచ్చిన ఆహారాన్నే భుజించేవారు. తన చిలుముకు పొగాకును గ్రామం నుండి తెచ్చుకునేవారు. ధునికి కర్ర తెచ్చుకునే వారు. దీపాలకు నూనెను కొంతమంది షాపు యజమానుల నుండి తెచ్చుకునేవారు. కావున అతనికి డబ్బు అవసరం వుండేది కాదు.

గ్రామస్థులు అతన్ని లక్ష్య పెట్టేవారు వారు. అతడిని ఒక పిచ్చి ఫకీరుగా భావించేవారు.

**బాబా దక్షిణ అడగటం ప్రారంభించుట**

ఎప్పుడైతే బాబా దివ్యత్వము తేటతెల్లమైందో అప్పుడు భక్తులు ముంబాయి నుండి, ఇతర ప్రాంతాల నుండి షిరిడి సందర్శనకు రావటం ప్రారంభమైంది. గ్రామస్థులు కూడా బాబా దర్శనం కోసం వచ్చేవారు. బాబా కీర్తి దశ దిశలకు ప్రాకింది. షిరిడీలో ఒక మహానుభావుడు అవతరించారని ప్రజలు విని తండోపతండాలుగా రావటం ఆరంభించారు. అప్పటినుండి బాబా దక్షిణ అడగటం ఆరంభించారు.

దక్షిణ అడిగే పద్ధతి అసాధారణంగా వుండేది. ప్రతి ఒకరిని దక్షిణ అడిగేవారు కారు. భక్తుడెవరైనా దక్షిణ ఇస్తే ఒకసారి అంగీకరిస్తారు మరొకసారి తిరస్కరిస్తారు.

బాబా దక్షిణ అడిగితే ఇవ్వాలని చాలా మంది భక్తులు అనుకునేవారు. అయితే బాబా దక్షిణ అడగవచ్చును, అడగకపోవచ్చును.

ఒక వ్యక్తి దక్షిణ ఇవ్వటానికి మొగ్గు చూపకపోతే బాబా అడిగేవారు కాదు. అతడిచ్చినా స్వీకరించేవారు కాదు. దక్షిణను బాబా పాదాల ముందుంచితే, దానిని స్పృశించకుండానే తీసుకోమని చెప్పేవారు. ధనవంతుల నుండి కూడా దక్షిణ తీసుకునే వారు కాదు. బాబాకిష్టమైతే ప్రతి ఒకరిని, స్త్రీలను, పిల్లలను కూడా దక్షిణ

అడిగేవారు. ఉదా శ్రీమతి తర్కడ్. బాబా ఆమెను రూ.6 లు దక్షిణ అడిగారు అనగా 6 అరిషడ్వర్గాలు (సాయి సచ్చరిత్ర అధ్యాయం 9) పిల్లలను కూడా అడిగేవారు అనే దానికి ఉదాహరణ గవాంకర్. అతన్ని 2 పైసలు అడిగారు. (శ్రద్ధ, సబూరి), గవాంకర్ 2 పైసలిస్తే బాబా దానిని స్వీకరించారు.

**దక్షిణతో బాబా ఏమి చేస్తారు**

భక్తులు ఇచ్చిన దక్షిణలో కొంత భాగం తిరిగి ఇస్తూ, "ఇది నా డబ్బు, నీకు ఇస్తున్నాను. సురక్షితమైన చోట ఉంచు. పూజగదిలో పెట్టాలనుకుంటే ప్రతిరోజు పూజ చెయ్యి" అని చెప్పేవారు. ఒకప్పుడు భక్తుడు బాబాకు కొంత పైకమిస్తే, అంతే పైకం కావాలని మరీ అడిగేవారు. భక్తునితో పోట్లాడైనా రెండింతలు పైకం తీసుకునేవారు. డాక్టర్ గవాంకర్ బాబా గారి దర్శనానికి వెళ్ళినపుడు బాబాకు రూ 2/- లు దక్షిణ ఇచ్చాడు. బాబా అతనితో పోట్లాడి రూ 4 /- లు తీసుకున్నారు అంటే రెండింతలు తీసుకున్నారు.

ప్రతిరోజు రూ.200/- నుండి 300/- లు వసూలు చేసేవారు. దానిని తన ప్యాకెట్ లో పెట్టుకునేవారు. వచ్చిన దక్షిణలో ఒక్క అణా కూడా తనకోసం ఖర్చు పెట్టేవారు కారు. కొంతమంది భక్తులకు పది రూపాయల నుండి వంద రూపాయలు ఇచ్చేవారు. మిగిలిన డబ్బుతో జామ కాయలు, మామిడి పండ్లు, అరటి పండ్లు, చెరకు గడలు కొని పంచేవారు. కీర్తాంకరులు, భిక్షకులు, గారడి వాళ్ళు, మంత్రగాళ్ళు లబ్ధి పొందేవాళ్ళు. వారి నైపుణ్యాన్ని బట్టి పెద్ద మొత్తం ఇచ్చేవారు. సాయంకాలానికల్లా ఒక పైసా తన వద్ద ఉంచుకునేవారు కాదు.

బాబా దక్షిణ తీసుకున్నారంటే అందులో నేర్చుకోవలసిన ఒక పాఠం వుండేది. ఇచ్చే వ్యక్తిని పరీక్షించేవారు. ఇష్ట పూర్వకంగా ఇస్తూన్నాడా? లేక బాధపడుతూ ఇస్తున్నాడా? అని చూసేవాడు. వాడికి డబ్బు పై ఎంత వ్యామోహం ఉంది? మనసు మార్చుకునే అవకాశం ఉందా? దక్షిణను అడగటంలో వీటన్నింటిని చూసేవారు. తీసుకొన్న దానికి వందరెట్లు తిరిగి ఇచ్చేవారు. ద్రౌపదికి తినడానికి ఏమి లేకపోయినా కృష్ణుడు ఆమెను భోజనం పెట్టమన్నాడు. ఆమె ప్లేటులో వున్న ఒక గింజను ఇస్తే, ఆమె వేలకొలది సాధువులకు అన్నం పెట్టగలిగింది.

**గురుదక్షిణ**

రెండవ రకపు దక్షిణ గురుదక్షిణ. గురువు మంత్రోపదేశం చేస్తే శిష్యుడు దక్షిణ ఇస్తాడు. దక్షిణ డబ్బే ఇవ్వాల్సిన అవసరం లేదు. భక్తుడు పారాయణ చేస్తున్న గ్రంథం నుండి కూడా బాబా దక్షిణ అడిగేవారు.

**నిష్ఠ, సబూరి దక్షిణ**

సాయి సచ్చరిత్ర 18, 19వ అధ్యాయాలలో సాఠె, రాధాబాయి దేశ్ ముఖ్ దబోల్కర్ ల గాథ ఇవ్వబడింది. గురుకృప వివరించబడింది. ఇది గురుదక్షిణకు సరైన ఉదాహరణ.

1917 ప్రాంతంలో సాఠె అను భక్తుడు షిరిడీకి వచ్చాడు. అతడు షిరిడీకి రావటానికి కారణం వ్యాపారంలో తీవ్ర నష్టమొచ్చి మనఃశ్శాంతిని కోల్పోవటం. బాబాను చూసిన క్షణమే అతడు

ప్రశాంతవదనుడయ్యాడు బాబా పాదాలకు మోకరిల్లి ముద్దు పెట్టుకున్నాడు.

తనంత తానుగా గురుచరిత్ర సప్తాహం ఆరంభించాడు. భక్తి ప్రేమలతో ప్రశాంతంగా 7 రోజులలో పారాయణం ముగించాడు. ఆ రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో తాను తన భవనం పై భాగాన కూర్చొని గురుచరిత్ర పారాయణ చేయటం చూశాడు. అపుడు బాబా గురుచరిత్ర పుస్తకము చేత పట్టి వచ్చి ప్రక్కన కూర్చున్నారు. తాను పారాయణ చేసే భాగాన్ని బాబా వివరించారు. పిల్లవాడికి తల్లి వివరించినట్లు వివరించారు. అతని హృదయం సుఖ శాంతులతో నిండిపోయింది. మరుసటి రోజు తన కల గురించి దీక్షితు కి వివరించాడు. మరొక సప్తాహం చేయాలా? అని బాబాను అడగమని సాఠె అతన్ని అభ్యర్థించాడు.

దీక్షిత్ బాబాను అడిగితే బాబా "సాఠె మరొక సప్తాహం చేయాలి. గురు చరిత్ర పారాయణ వల్ల అతడి మనస్సు శాంతి నొందుతుంది. నిష్కల్మశమవుతుంది. ఆధ్యాత్మిక సంక్షేమం సురక్షితమవుతుంది. భగవంతుడు సంతోషపడతాడు. ప్రాపంచిక బంధపు సంకెళ్ళు విడివడతాయి" అని చెప్పాడు.

దబోల్కర్ బాబా పాదాల వద్ద కూర్చొని "సాథె 7 రోజుల గురుచరిత్ర పారాయణతోనే దీవించబడ్డాడు. నేను ఏ దీవెన లేకుండా 40 సంవత్సరాల నుండి గురు చరిత్ర పారాయణ చేస్తున్నాను" అతడి పారాయణ ఫలించింది నా పారాయణ ఫలించలేదు" అని అనుకుంటున్నాడు. ఈ ఆలోచన అతడి మనసులో మెదలగానే బాబా

అతన్ని శ్యామా ఇంటికి వెళ్ళమన్నాడు. దబోల్కర్‌ని శ్యామా నుండి దక్షిణ తీసుకు రమ్మని చెప్పి కొద్దిసేపు కూర్చొని పిచ్చాపాట మాట్లాడారు.

శ్యామా అతడికి రాధాబాయి దేశ్ ముఖ్ గాధ చెప్పాడు. రాధా బాయి ఒక వృద్ధ స్త్రీ. కొందరి భక్తులతో సంగమ నేరు నుండి షిరిడీకి వచ్చింది. ఆమె బాబాను చూడటంతోనే వారి నుండి గురుమంత్రం స్వీకరించాలని నిశ్చయించుకుంది. దీక్ష తీసుకోవాలన్న దృఢ సంకల్పంతో ఆమె ఆహారం, నీరు మానివేసి ఉపవాసముండేది. అలా మూడు రోజులు గడచి పోయాయి. ఆమె ఆరోగ్య విషయమై శ్యామా ఆదుర్దా పడ్డాడు. అపుడు శ్యామా బాబాతో "ఆ వృద్ధ స్త్రీ బాబా నుండి గురు మంత్రం స్వీకరించాలని దృఢ సంకల్పంతో వుంది. అంతవరకు ఉపవాసముంటానని నిశ్చయించుకుంది. ఆమె చనిపోయినా ఆమెకు ఏ బాధలేదు. ఒకవేళ ఆమె చనిపోతే అందరు నిన్ను నిందిస్తారు ఎందుకంటె ఆమెకు మంత్రోపదేశం చేయలేదు. కావున ఆమెను పిలిచి ఏదో ఒకటి చెప్పండి" అని అన్నాడు.

**రాధాబాయి దేశ్ ముఖ్ గాధ**

శ్యామా సలహా ప్రకారం బాబా, రాధా బాయితో "అమ్మా నాకు ఒక గురువున్నాడు. అతడు ప్రేమమయుడు. దివ్య పురుషుడు. అతడి దయ వల్ల నాకు కూడు, గూడు, గుడ్డ కొరత లేదు. అతడు నాకు సమస్తము సమకూర్చాడు. అతడు ప్రాపంచిక సంపదలను లెక్క చేయడు. అతడు ఒక ఆధ్యాత్మిక గురువు.

"ఉదయం నుండి రాత్రి వరకు అతనికి సేవ చేసుకుంటూ 12

సంవత్సరాలున్నాను. అతన్ని మనఃపూర్వకంగా ప్రేమించాను. దేనిని ఆలోచించేవాడిని కాను. నా గురువే నా ఆలోచన, నా సాధన. అతడు నా తలగొరిగి 2 పైసలు దక్షిణ అడిగాడు. అమ్మా ఈ రెండు పైసలు నాణాలు కాదు, అవి నిష్ఠ సబూరి. ఈ రెండు ఇష్ట పూర్వకంగా ఇచ్చేశాను. నా గురువు నా నుండి ఏమీ ఆశించలేదు. హాని, ప్రమాదాల నుండి నన్ను కాపాడుతూనే వున్నాడు. అతడు నాకు చెవిలో ఏ మంత్రోపదేశం చేయలేదు. అలాంటప్పుడు నీకెలా మంత్రోపదేశం చేయాలి.

నా గురువు గొప్పతనాన్ని వర్ణించుటకు నాకు మాటలు లేవు. సంతోషంగా, ఇష్టపూర్వకంగా ఆ 2 పైసలు (నిష్ట, సబూరి) ఇచ్చాను. అతడు లోభి కాదు. నిష్ట, సబూరి తప్ప నా నుండి దేనిని ఆశించలేదు. అతడి పాదాల వద్ద వున్నా, దూరంగా వున్నా, అతడి ప్రేమ కృపల లేమి వుండేది కాదు. నా గురువు తల్లి తాబేలు లాంటి వారు. తాబేలు సంతానం ఆ వల ఒడ్డున ఉన్న తన పిల్లలకు చూపులతోనే ఆహారమందించినట్లు నా గురువు నాకందిస్తున్నాడు.

అమ్మ ఈ కథను నీ హృదయంలో బంధించుకో. మంత్ర, తంత్రాలను పట్టించుకోవద్దు. రేయింబవళ్ళు నా ఆలోచన నా గురువే అమ్మ. నీ దృష్టిని నా పై మాత్రమే నిలుపు. నీవు నీ ఆధ్యాత్మిక గమ్యాన్ని చేరుకుంటావు" అన్నారు.

శ్యామా, దబోల్కరుకి ఈ కథ చెప్పగానే ద్వారకామాయిలో గంట మ్రోగింది. హారతికి హాజరు కావటానికి వెళ్ళారు. వారు చెప్పేదాన్ని వినాలని బాబా ఆతృతగా వున్నాడు. దబోల్కర్ బాబాకు కథ చెప్పాడు.

అతడు చెప్పటం ముగియగానే హారతి కూడా ముగిసింది.

అపుడు జోగ్ బాబాకు కలకండను ప్రసాదంగా సమర్పించాడు. బాబా దానిని దబోల్కర్కు ఇస్తూ, "ఈ కథను నీ హృదయంలో భద్రపరచుకో. అప్పుడు నీ మానసిక స్థితి కలకండ అంత తియ్యగా వుంటుంది. నీ ఆధ్యాత్మిక గమ్యాన్ని చేరుకుంటావు. వేల దీవెనలు నీకందుతాయి." అన్నారు.

ఈ లీలలో గురుచరిత్ర పారాయణ ద్వారా సాఠే గురు దక్షిణ ఇవ్వటం పేర్కొనబడింది. బాబా అతడికి స్వప్న దర్శనమిచ్చి దీవించాడు. ఆ స్వప్నంలో బాబా అతనికి ఆ అధ్యాయాన్ని గురించి వివరించారు. శ్యామా రూ.15 లుకు బదులుగా 15 నమస్కారాలు చేశాడు. బాబా తన మాటను అతని ద్వారా చెప్పించినందున అతనిని దీవించాడు. ఈ కథ నుండి తెలుసుకొన్న దబోల్కర్ గురుదక్షిణగా నిష్ఠ, సబూరిని ఇచ్చాడు. సంపూర్ణ గురు భక్తి మార్గ మేమిటో చూపించి అతన్ని దీవించాడు.

**కాశీరామ్ షింపి బాబాకు ప్రతిరోజు 2 పైసలిచ్చుట**

ఏ భక్తుడైనా గురుదక్షిణ ఇస్తున్నపుడు తాను దక్షిణ ఇస్తున్నానని గర్వపడకూడదు. తన శక్తిమేరకు దక్షిణ ఇవ్వగలడు. గురువు తానిచ్చే దక్షిణ పై ఆధారపడ్డాడని భావించకూడదు. దీనికి మంచి ఉదాహరణ కాశీ రామ్ షింపి ఇచ్చే దక్షిణ. మొదటి నుండి అతడు బాబా సాన్నిహిత్యంలోనే వున్నాడు. ఆ సమయంలో బాబా దక్షిణ అడగలేదు. ఎవరిని అతనికి దక్షిణ ఇమ్మని చెప్పలేదు. అయినా కాశీరామ్ ప్రతిరోజు బాబాకు 2 పైసలిచ్చేవాడు. ఏ కారణం చేతనైనా బాబా

అంగీకరించకపోతే నిరాశ చెందే వాడు దుఃఖించేవాడు. బాబా తిరస్కరించినపుడు కన్నీళ్ళతో కళ్ళు ఉబ్బేవి.

సర్వజ్ఞులైన బాబాకు కాశీరామ్ అహం దెబ్బ తినిందని తెలుసు. అప్పటి నుండి బాబా అతన్ని అన్నివేళలా దక్షిణ అడుగుతుండేవాడు. అతని దగ్గర డబ్బులు అయిపోయేంత వరకు అడిగేవాడు. ఒకరోజు కాశీరామ్ తన దగ్గర డబ్బు లేదని చెప్పాడు. షాపువాడి నుండి అరువు తెచ్చి ఇస్తున్నాడు. కొద్ది రోజుల తర్వాత షాపువాడు డబ్బు ఇవ్వటం తిరస్కరించాడు. అప్పుడు అర్థం చేసుకున్నాడు. బాబా తన స్వల్ప అవసరాలకు దక్షిణపై ఆధారపడలేదు. అహం తనని పూర్తిగా కమ్మేసిందని కూడా తెలుసుకున్నాడు. తన మాదిరి బాబా సాధారణ వ్యక్తి కాదని ముఖ్యంగా తెలుసుకున్నాడు. బాబా పరబ్రహ్మమని, అతడే ఇచ్చేవాడు, స్వీకరించేవాడు ప్రతి క్రియ అతని ద్వారానే జరుగుతోందని తెలుసుకున్నాడు. అప్పటి నుండి అదృష్టం తిరిగి వచ్చింది. ధనవంతుడయ్యాడు. అయినా వినయంగా వుండేవాడు.

ఒక సందర్భంలో కాశీరామ్ నేవ్‌సారి నుండి తిరిగ వస్తున్నాడు. అతడు బట్టలు అమ్మేందుకు వెళ్ళాడు. అతడి వ్యాపార వ్యవహారం ముగిశాక డబ్బుతో తిరిగి వస్తున్నాడు. కాశీరాం గుర్రం పై వచ్చేటప్పుడు కొందరు దుండగులు అతడి పై దాడి చేశారు.

అతడు ఒక్కడే అయినప్పటికి వారితో శక్త్యానుసారం పోరాడాడు అయినా వారి తీవ్ర దాడిని ఎదుర్కోలేక పోతున్నాడు. ఆ దుండగుల నాయకుడు గొడ్డలితో కాశీరామ్ తల పై బాదాడు. కాశీరామ్ స్పృహ కోల్పోయి క్రింద పడ్డాడు. కాశీరామ్ చనిపోయాడనుకొని నాయకుడు,

అతని బృందం వెళ్ళిపోయారు.

షిరిడీలో బాబా తిట్ల వర్షం కురిపిస్తూ కనిపించని వస్తువుల పై తన సటకాను ఊపుతున్నారు. కాశీరామ్ తరపున ఆ దుండగుల గుంపుతో బాబా పోరాడుతున్నాడు. అలా పోరాడి ఆ సద్గురువు కాశీరామ్ ప్రాణాన్ని కాపాడాడు. కాశీరామ్ తన గాయాల నుండి మెల్లిగా కోలుకున్నాడు.

**గజానన్ నావేర్కర్ జ్వరాన్ని బాబా స్వీకరించుట**

గురువు దక్షిణ తీసుకున్నాడంటే, భక్తుని ప్రాపంచిక, ఆద్యాత్మిక బాగోగులు చూసుకుంటాడని అర్ధం. అనగా భక్తుని పూర్తి బాధ్యతవహిస్తాడు.

ఒకసారి గజానన్ నావేర్కర్ అనే భక్తుడు తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నాడు. అతడు తన కుమారునికి రూ.500 లు దక్షిణను ఇచ్చి షిరిడీకి పంపాడు. అతడు ద్వారకామాయికి వెళ్ళి బాబాకు రూ.500/-లు ఇచ్చాడు. ఆ డబ్బును బాబా చేతితో స్పృశించిన క్షణమే బాబాకు తీవ్రమైన జ్వరమొచ్చి వణకడం ఆరంభించాడు.

బాబా ప్రక్కన కూర్చున్న భక్తుడు బాబా వణకడం చూసి అంత జ్వరం అకస్మాత్తుగా ఎలా వచ్చిందని అడిగాడు. అపుడు బాబా "నేను ఎవరి నుంచైనా దక్షిణను తీసుకున్నానంటే వారి బరువు బాధ్యతలు ప్రాపంచికమైనా, ఆధ్యాత్మికమైనా నేనే మోస్తాను" అని అన్నారు.

**శ్రీమతి పురంధరే**

పురంధరే షిరిడి వెళ్ళినపుడు బాబ పాద సేవ చేస్తుంటే అతని

భార్య బాబా ముందు కూర్చుంది. ఆమెను నేరుగా చూసి బాబా "తొందరగా వెళ్ళి నీ దగ్గరున్న డబ్బంతా నాకిచ్చేయి. నా వద్ద డబ్బులేదు" అన్నాడు. వెంటనే శ్రీమతి పురంధరే లేచి భర్త దగ్గర తాళం చెవులు తీసుకొని రూముకి వెళ్ళింది.

దంపతులు లక్ష్మి పూజ కోసం డబ్బును ఒక పెట్టెలో పెట్టారు. ఆ పెట్టెలో నున్న డబ్బంతా బాబా పాదాల ముందుంచి పెట్టెను ఖాళీ చేసింది. అపుడు బాబా "ఈరోజు మీ ఇంటి సొమ్మంతా దోచేసి నాకిచ్చావు. నీ భర్త కోపగించుకుంటాడని నీ మనసుకు తట్టలేదా అని అడిగారు. "నా పై ఎప్పుడు కోపగించుకోడు. అంతేకాక డబ్బు ఇచ్చింది మీకు. అతడు తెలుసుకొని మరింత సంతోషపడతాడు" నేను డబ్బును వేరే వారికి ఇచ్చి నా బాధపడేవాడు కాదు" అని సమాధానమిచ్చింది.

అపుడు బాబా ఆమెతో "నీ భర్త మంచివాడు. అతనిని ఎప్పుడు బాధించకు. అతడు నా మనిషి" అన్నాడు. ఆమె అమాయకంగా "బాబా నేనెవరికి చెందుతాను" అని అడిగింది.

"అరె నీవు కూడా నా దానివే. నీ జీవితానికి ఏ లోటూ లేదు భయపడకు ఇప్పుడు నీ మనసు ఎలాగుందో అలాగే ఉండనీ. అల్లా పేదల రక్షకుడు. అతడు చాలా సంతోషిస్తాడు నీ కుటుంబాన్ని పిల్లలను జాగ్రత్తగా చూసుకో. ఇప్పుడు ఊదీ తీసుకొని వెళ్ళు" అన్నాడు బాబా.

*లీల 85*

# దీక్షిత్ నుండి రూ.16.50 లు తీసుకురమ్మని బూటీకి చెప్పుట

ఒకరోజు దీక్షిత్, బూటె ఏకనాధ్ గారి "భాగవతాన్ని" పారాయణ చేస్తున్నారు. బాబా పారాయణ చేయమని సలహా ఇచ్చారు, కాబట్టి దీక్షిత్ ఆ పుస్తకాన్ని పారాయణ చేయటం దైనందిన చర్యగా గైకొన్నాడు. వారితో బాపు సాహెబ్ కలిసి "నేను ద్వారకామాయి నుండి వస్తున్నాను. మీ దగ్గర రూ.16.50 పైసలు తీసుకురమ్మని బాబా నాతో చెప్పారు" 16 ½ రూపాయలు మాత్రమే తీసుకురమ్మని బాబా నొక్కి చెప్పారు. నేను మీతో కూర్చొని పారాయణ చేసే భాగాన్ని వింటాను అని కూడా చెప్పాడు. మరీ మరీ 16 ½ రూపాయలు మాత్రమే తీసుకురమ్మని నొక్కి చెప్పారు" అన్నాడు.

ఆ సమయంలో బాబా గురు పూర్ణిమ రోజు ఇచ్చిన 1 రూపాయి మాత్రమే దీక్షిత్ దగ్గర వుంది. అపుడు దీక్షిత్ "బాపు సాహెబ్ 16 ½ రూపాయలకు బదులుగా నా సాష్టాంగ నమస్కారాలను తీసికెళ్ళండి. మేము భాగవత పారాయణ ఆరంభించపోతున్నాం. మాతో నీవు కూడా కలవవచ్చు" అన్నాడు. అందువల్ల బాపూ సాహెబ్ వారితో కూర్చొని వారి పారాయణను విన్నాడు.

*కాయేనా వాచె మన సేంద్రి మార్య*

*బుద్ధయాత్మ మాన వప్రకృతి స్వాభవత్.*

*కరోమి యదమతీ సకలమ్ పరానమాయి*

*నారాయణ యెతి సంప్రయాని*

దీక్షిత్ చదివిన శ్లోకానికి వివరణ ఇస్తే సబబుగా వుంటుంది. రిషభ్ కుటుంబలోని నవనాథులలో కవి ఒకడు. అతడు జనక రాజుకు బాగవత ధర్మ సూక్ష్మాలను విశదపరచాడు. జనక రాజు భవ సాగరాన్ని దాటటం ఎలా అని ప్రశ్నిస్తాడు. అపుడు కవి బాగవత ధర్మమేమిటో వివరిస్తాడు. హరినామస్మరణ మరియు గురు పాదాలకు సంపూర్ణ శరణా గతి చేయటం ఈ కలియుగంలో మన విముక్తి కి మార్గమని చెబుతాడు.

మనం చేసే కార్యాలన్ని జ్ఞానేంద్రియ, మనో బుద్ధులచే చేయబడతాయి. వీటన్నింటిని శ్రీమన్నారాయణునికి సంపూర్ణ శరణాగతితో అర్పించాలి. దీనిని సంపూర్ణగతి అంటారు" అని ఈ శ్లోకం చెపుతుంది.

ఈ శ్లోకం పై ఏకనాథ్ మహరాజ్ విజ్ఞానంతో కూడిన వివరణ వ్రాశాడు. దీక్షిత్ దానిని పదే పదే చదివాడు. దానినే బాపూ సాహెబుకి చెప్పాడు. అతడు చెప్పేది ముగించు లోపల ఎవరో వచ్చి బాపూ సాహెబ్ను ద్వారకామాయికి రమ్మని చెప్పాడు. ఆ శ్లోకం 16 ½ రూపాయలకు సంబంధించినదని దీక్షిత్ కు అర్ధమైంది.

నాలుక, మనసు, జ్ఞానేంద్రియ, కర్నేంద్రియాలు బుద్ధి, అహంకారం ప్రకృతి గుణాలకు సంఖ్యను ఇస్తే 15 ½ అయింది.

బాబా పదే పదే 16 ½ అని చెప్పాడు 16 కాదు. బాబా తప్పు చెప్పటం అసాధ్యం. అందువల్ల మరీ లెక్కించనారంభించాడు. వ్యక్తి చేసే కార్యాలకు అతడి స్వభావము, గుణమే ముఖ్య కారణం.

జీవితంలో చేసే కర్మలన్ని కర్మానుధారమైనవే అనగా ఒకరికి సహాయం చేయాలని ఒక వ్యక్తి మంచి కార్యం చేయవచ్చు. ఇటువంటి కర్మలు భగవదర్పితమై ఉంటాయి. భగవంతుడు వాటిని అప్పటికే అంగీకరించి వుంటాడు. కొన్ని కర్మలు మన స్వభావాన్ని బట్టి సహజసిద్ధంగా జరుగుతుంటాయి. వాటిని భగవదర్పితము చేయటం చాలా కష్టం. భగవంతుడే ఆ కర్మలను జరుగునట్లు చేస్తుంటాడు.

ఏ లక్ష్యం, ఉద్దేశ్యం లేకుండా చేసే కర్మ, దాని ఫలితం ఆశించకుండా వున్నట్లయితే ఆ వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలో వున్నట్లు లెక్క తాను చేస్తున్న కర్మలు భగవంతుని ఆదేశానుసారం జరుగుతున్నాయని, వాటి ఫలితార్ధంతో తనకు సంబంధం లేదని చెప్పే వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలో వున్నట్లే, భగవంతుడు మాస్టరు. అతని కనుసన్నలలో కర్మలు జరుగుతుంటాయి. నేను ఒక సాధనము మాత్రమే అని ఎవరు అనుకుంటారో, ఆ వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలో వున్నట్లే.

నాథ్ మహరాజ్ ఉదాహరణనిస్తూ ఈ విషయాన్ని మరింత విశద పరచాడు. ఒకసారి ఒక మునీమ్ ఒక కోటి రూపాయలకు ఒక వ్యాపార ఒప్పందం కుదుర్చుకున్నాడు. డబ్బు తనది కాదు తన యజమానిదని అతడికి తెలుసు. ఈ లావాదేవీలో అతడు ఒక సాధనము మాత్రమే. తన యజమాని కోరిక మేరకు ఆ ఒప్పందాన్ని కుదురించాడు. వ్యాపారంలోని జయము దాని నుండి వచ్చిన డబ్బు తన యజమానికి చెందినదే. ఈ కథలో యజమాని దేవుడు. మునీమ్ ప్రతి వ్యక్తి. వ్యాపార విజయము భగవంతుడిది (యజమానిది) అంత మొత్తం మునీముకి చెందనది కాబట్టి గర్వపడవలసిన పని లేదు.

కర్త భగవంతుడే అతడికి తిరిగి ఇచ్చేయ్యవలసిన అవసరం లేదు, అటువంటి వ్యక్తి నిజంగా ఆధ్యాత్మికతో వున్నట్లే.

## *లీల 86* దినకర్ మహదేవ్ సపత్నేకర్

1918 జూలై 14 వ తారీఖున దినకర్ జన్మించాడు. బాబా మహా సమాధి చెందక ముందే జన్మించాడు. కాబట్టి అతడు చాలా అదృష్టవంతుడు. అతని తల్లిదండ్రులు మహదేవ్, పార్వతీ భాయి అక్కల్ కోటలో నివసించేవారు. దినకర్ అక్కడే జన్మించాడు. సాయి సచ్చరిత్ర 48వ అధ్యాయంలో తన తండ్రి షిరిడీను దర్శించిన గాధ ఇవ్వబడింది. ఆ సందర్శనలో బాబా అతడిని తిట్టి బయటికి పంపించాడు.

ఒక సంవత్సరం తర్వాత వారు మళ్ళీ షిరిడి సందర్శించారు. బాబా వారిని దీవించాడు. వారికి 8 మంది పిల్లలు పుట్టారు. పెద్దవాడు మురళీధర్, తరువాత వాడు భాస్కర్ (వీరిని గురించి సాయి సచ్చరిత్ర 48 అధ్యాయం ఓవి 152లో పేర్కొన్నారు.) ఆ తరువాత వాడు దినకర్. వీరు రెండు నెలల వయసున్నప్పుడే తల్లి వీరిని బాబా పాదాల చెంత వుంచింది.

షిరిడి ప్రథమ దర్శనాన్ని గురించి దినకర్ ఆసక్తికరమైన కథను వివరించాడు. తల్లి దినకర్ను బాబా చెంత వుంచింది. బాబా దినకర్ను తీసికొని గాలిలోకి ఎగరేసి పట్టుకున్నాడు. ఆ తర్వాత ఏమి కాలేదు. పిల్లవాడు ఆనందంగా వున్నాడు. చూసిన మిగతా భక్తులు ఆశ్చర్యపోయారు.

**దినకర్ విద్య మరియు వృత్తి**

దినకర్ ఉన్నత విద్యావంతుడు. మరాఠీ, ఇంగ్లీషు మాధ్యమాలలో చదువుకున్నాడు. ఫెర్గూసన్ కళాశాల నుండి ఆంగ్లంలో మెట్రిక్యులేషన్ చేశాడు. తరువాత M.A.LLB చేశాడు. యుద్ధ కాలంలో ఆర్మీలో నియమింపబడ్డాడు. అతడు ప్లీడరుగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జడ్జిగా అన్ని వృత్తులలోను బాగా రాణించాడు. చివరకు 1981లో పూణె సింబాయాసిస్ కళాశాల నుండి న్యాయశాస్త్ర ఆచార్యులుగా పదవీ విరమణ చేశారు. 1942లో పండేరీపుర నివాసియైన విమ్లా కులూరర్ని వివాహమాడాడు. వారికి 4గురు పిల్లలు వారు కూడా వారి వృత్తిలో బాగా రాణించారు.

1913 తర్వాత సపత్నీకర్ తరచు షిరిడీని సందర్శిస్తూ వుండేవారు. బాబా దయ వారిపై నిండుగా వుండేది. బిడ్డ పుట్టిన ప్రతి సారి సపత్నీకర్ బాబా ఫోటోను భుజాలపై పెట్టుకొని ప్రార్థించేవాడు. బుగ్గల పై నుండి కన్నీరు జాలు వారగనే ప్రసవం సులభమయ్యేది. వేటలోను, అర్మీలోను మృత్యు కుహరంలో వుంటే బాబా కాపాడేవారు. వేట ఆనందం కోసం చేసేవాడు కాదు. పులి పశువులను కబళిస్తోందని గ్రామస్థులు వేడుకుంటే వేటాడి పులిని చంపేవాడు.

పూణెలో శివాజినగర్లో వుండేవాడు. అతడు పార్శ్యవాయువు, పక్ష వాతము మరియు విరిగిన తొడ ఎముకతో బాధపడినప్పటికి బాబాపై అతని విశ్వాసం సన్నగిల్ల లేదు.

***ప్రస్తావన : పై విషయము దినకర్ గారు స్వయంగా చెప్పారు.***

*లీల 87*

# డా. కేశవ్ భగవాన్ గవాంకర్

వసాయి దగ్గర గల ఆర్నాలా అనే ఒక చిన్న పట్టణం గవాంకర్ పూర్వీకుల జన్మస్థలం. వీరు గణపతి ఉపాసకులు. గణపతి మూర్తిచే దీవింపబడిన వారు. వాస్తవానికి మొత్తం కుటుంబమంతా ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నవారు.

గవాంకర్ తండ్రి భగవాన్ ఒక కాంట్రాక్టర్. ఇంధనానికి బొగ్గు, కలప అమ్మేవాడు. శిలాజాలలను సేకరించేందుకు అడవికి వెళ్ళేవాడు కాబట్టి శిలాజిత్ ఇంటి వద్ద వుండేవాడు కాదు. ఉమ్మడి కుటుంబంలో వుంటూ ఒకరినొకరు సంరక్షించుకునేవారు.

**గవాంకర్ పుట్టుక, బాల సారోత్సవము**

1828 వ సంవత్సరం ఏప్రిల్ మాసం 28వ తారీఖు శనివారం నాడు వైశాఖ శుక్ల పక్షంలో గవాంకర్ జన్మించాడు. అతని అంకుల్ విఠల్ కాకాకు విఠోభాఅన్నా పురంధరే అనే మంచి జ్యోతిష్యుడు బాగా తెలుసు. అతడు గవాంకర్ జాతకము వ్రాశాడు. ఆ జాతకం చూసి ఆశ్చర్యపడి కుటుంబానికి గవాంకర్ గొప్ప సన్యాసి అవుతాడని చెప్పాడు.

గవాంకర్ బాలసారకు మంచి ముహూర్తం నిర్ణయించారు. బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. అతని తండ్రి రామ్ అని పేరు పెట్టదలచాడు. అయితే ఇతరులు మధుకర్ అని పేరును సూచించారు. రామ అనే పేరునే అందరు అంగీకరించారు. పేరు పెట్టే దానికి బాలున్ని ఊయలలో పరుండబెట్టిన వెంటనే ఏడ్వడం ఆరంభించాడు. డాక్టర్ పరీక్షించి ఏమీ జబ్బు లేదని చెప్పాడు. అతడి అంకుల్ గవాంకర్ జాతకం చూసి బాలుడి

పేరు "కె" తో ప్రారంభిస్తే బాగుండునని చెప్పాడు. అంకుల్ బాలుడి చెవిలో కేశవ్ అని చెప్పాడు. "మేము నిన్ను కేశవ్ అని పిలుస్తాం అన్నాడు. అపుడు బాలుడు ఏడ్వడం నిలుపుదల చేశాడు.

**ఊయలకు నిప్పంటుకొనుట కాని కేశవుకు హాని జరగలేదు**

ఒక రాత్రి కేశవ్ ఊయలలో నిద్రిస్తున్నాడు. అర్ధరాత్రి గడచి పోయింది. అతని తల్లి మగత నిద్రలోనే పిల్లవాణ్ణి చూడాలనుకుంది. కాని కటిక చీకటి. లాంతరు వెలిగించాలనుకుంది, లాంతరు వెలిగించేటపుడు అగ్గిపుల్ల పిల్లవాడి పడక దుస్తుల పై పడింది. వెంటనే నిప్పంటుకుంది అయితే బాలుడికి ఏమీ కాలేదు. సురక్షితంగా ఉన్నాడు.

**కేశవ్ బాల్యతనం**

కేశవ్ బాల్యతనం సంతోషంగా గడచింది. అంకుల్ విఠల్ పంత్, భార్య తమ్మాబాయికి కేశవ్ అంటే చాలా ఇష్టం. తల్లిదండ్రులకు కేశవ్ అంటే ప్రాణం. ప్రియాతి ప్రియమైనవాడు. ఇతర పిల్లల వలె కేశవ్ ఆడుకునేవాడు, గుప్పిగంతులు వేసేవాడు.

"ఓం గణేశాయ నమః ఓం నమః సిద్ధా" అన్న మంత్రంలో విద్యాభ్యాసము ఆరంభించాడు. 7 ఏండ్ల వయసు నుండి పాఠశాలకు వెళ్ళటం ఆరంభించాడు.

**కేశవ్ పుపునకుహరంలో చీము చేరడంతో జబ్బుపడుట**

ఒకరోజు కేశవ్ జ్వరం, దగ్గుతో స్కూలు నుండి తిరిగివచ్చాడు. తల్లి పడకపై పరుండబెట్టింది. కొద్దిసేపైన తర్వాత చూస్తే జ్వరం ఎక్కువగా వుంది. డాక్టరును పిలిపించారు. పరీక్ష చేసి చూస్తే అతని ఊపిరితిత్తులలో

చీము పట్టిందని చెప్పాడు.

జబ్బు తీవ్రతరమవుతోంది టెంపరేచర్ 104 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎన్నో చికిత్సలు చేశారు. కాని ఏ మాత్రం మెరుగుపడలేదు. చాలా మంది డాక్టర్లు వచ్చి పరీక్షించారు. చివరకు డా.బద్‌కామ్‌కర్ మరియు డాక్టర్ రావులను పిలిపించారు. వారు శస్త్ర చికిత్స చేయాలన్నారు. విఠల్ కాకా అంకుల్ మరి కొందరి అభిప్రాయాలు తీసుకున్నారు. అందరు శస్త్ర చికిత్స చేయాలన్నారు.

డాక్టర్ బద్‌కాంకర్, విఠల్ కాకాను శస్త్ర చికిత్సకు సమ్మతి తెలపమని అడిగితే విఠల్ కాకా సమ్మతించలేదు. శస్త్ర చికిత్స వల్ల కేశవుకు తీవ్రమైన బాధ కలుగుతుందని చెప్పాడు. శస్త్ర చికిత్స చేసినా కోలుకుంటాడనే గ్యారంటీ లేదు. అలా మూడు నెలలు గడిచాయి. కుటుంబమంతా కేశవ్ కోలుకుంటాడనే ఆశ వదలుకున్నారు.

**బాబా కేశవ్ను రక్షించుట**

యశ్వంత్ రావ్ దబోల్కర్ తన మామ అన్నా సాహెబ్ దబోల్కర్ తో షిరిడి సందర్శించటం జరిగింది. బాబా ఊదీ, పాద తీర్ధంతో ముంబాయికి తిరిగొచ్చాడు. బాబా ఫోటో కూడా తెచ్చాడు. అతడు వెంటనే విఠల్ కాకా ఇంటికెళ్ళి తాను తెచ్చిన వస్తువులనిచ్చాడు. అపుడు కాకాతో "కాకా చాలా కాలం నుంచి కేశవ్ పై వివిధ చికిత్సలు చేశారు. కాని ప్రయోజనం లేకుండా పోయింది. బాబాను ఆశ్రయించు కేశవ్ కోలుకుంటే ఏదో ఒకటి చేస్తానని వాగ్దానం చేయి" అన్నాడు.

**విఠల్ కాకా కు ఆ సలహా నచ్చుట**

ఎంతో భయ భక్తులతో విఠల్ కాకా బాబా ఫోటోను టేబుల్ పై

పెట్టాడు. ఫోటోకు పూలదండ వేసి, దీపం ముట్టించి, దీపం వెలిగించి హారతి ఇచ్చాడు. చివర తన తలను బాబా పాదాల ముందుంచి, "దేవాది దేవా నిన్నెప్పుడు నేను దర్శించలేదు. నీ దయ కరుణల గురించి విన్నాను. నా మనవడు మృత్యు ముఖంలో ఉన్నాడు. నా ఈ ప్రార్థనతో వాడికి నయం చేయి. ఈ కొబ్బరి కాయను సమర్పిస్తున్నా. నా మనవడు కోలుకుంటే 5 పేర్ల పేడా సమర్పిస్తాము" అని వేడుకొన్నాడు.

ఊదీ, తీర్ధం తీసుకొని బాబా పాదాలకు తాకించి వాటిని కేశవ్ వద్దకు తీసికెళ్ళాడు. సమయంలో కేశవ్ స్పృహలో లేడు. అపస్మారకంలో ఉన్నాడు. తీర్ధాన్ని కేశవ్ నోట్లో పోశాడు. ఊదీని నొసట దిద్దాడు. బాబా ఫోటోను కేశవ్ ఛాతీ పై పెట్టాడు.

**తమ్మబాయికి బాబా కలలో కనిపించుట**

విఠల్ కాకా, తమ్మా బాయికి కేశవ్ పడక ప్రక్కన కూర్చోవటం అలవాటే. ఆ సమయంలో అర్ధరాత్రి దాటింది. తమ్మాబాయి కి కునుకు పట్టింది. ఆ కునుకులో ఆమెకు ఒక మంచి కల వచ్చింది. ఆ కలలో బాబా ఆమె ఇంటికి వచ్చి కొబ్బరి కాయను అడిగాడు. ఆ తరువాత కేశవ్ పడక దగ్గరకెళ్ళి శరీరం పై చేతితో నిమిరాడు. బాబా వెనుతిరిగి, "అల్లా మంచి చేస్తాడు" అని అన్నాడు. కల ముగిసింది బాబా వెళ్ళిపోయాడు.

తమ్మాబాయి నిద్ర నుండి లేచి కేశవుని పరీక్షించింది. కేశవ్ కు జ్వరం తగ్గింది. శరీరం చల్లగా వుంది. భయపడి బిగ్గరగా ఏడ్చింది. కేశవ్ చనిపోయాడనుకుంది. దీంతో మిగతా వారు మేల్కొన్నారు. ఏమి జరిగిందా అని వారంతా పరుగెత్తుకు వచ్చారు. మేడ పైన వైద్యం అందించే డాక్టరు గవాంకర్ క్రిందకి దిగి వచ్చాడు. కేశవ్ ను పరీక్షించాడు. నాడి సక్రమంగా వుంది. జ్వరం తగ్గిపోయింది. అతడు నెమ్మదయ్యాడు.

అందరిని నెమ్మదించమని, తాను నిద్రకు ఉపక్రమించాడు.

మరుసటి రోజు ఉదయం డాక్టర్ గవాంకర్ కేశవ్ చొక్కా తడిసి ఛాతీకి అతుక్కున్నట్లు గమనించాడు. చొక్కా విప్పి కేశవ్ కుడి చను మొన క్రింద ఒక చిన్న రంధ్రం చూశాడు. ఆ రంధ్రం నుండి చీము కారుతోంది. చను చుట్టూ అదిమాడు. రక్తంతో పాటు చీము బయటికి వచ్చింది. అది ఎండిపోయిన తర్వాత కేశవ్ మెల్లిగా కోలుకున్నాడు. స్కూలుకు పోవటం ఆరంభించాడు.

*ప్రస్తావన : ప్రభవ్ శ్రీ సాయిచే.*

*డా. కె.బి. గవాంకర్ యాంచే జీవన్ చరిత*

**కేశవ్ కుటుంబం బాబాను / సందర్శించుట**

క్రమేణా కేశవ్ ఆరోగ్యం కుదుట పడింది. ఇతర పిల్లల మాదిరి స్కూలుకు వెళ్ళటం, పిల్లలతో ఆడుకోవటం ఆరంభించాడు.

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నపుడు వాగ్దానం చేయటం సర్వ సాధారణమే కాని ఆ వాగ్దానాన్ని నిలుపుకోవటం కష్ట సాధ్యం. వాగ్దానాన్ని మరచి వుండవచ్చు కొన్ని పరిస్థితుల వల్ల నైనా వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోవచ్చు. కాకా విషయంలో ఇదే జరిగింది. 5 సంవత్సరాల తర్వాత 1918 జనవరి నెలలో కుటుంబం మొత్తం షిరిడి యాత్ర చేశారు. కేశవ్ తన చిన్న అంకుల్ రామచంద్ర పంత్, తమ్మాబాయిాల వెంట వెళ్ళాడు.

వారు ద్వారకామాయి వెళ్ళారు. చాలా మంది భక్తులు బాబాకు దిగువన నిలబడి వున్నారు. అందువల్ల కేశవ్ అతడి కుటుంబం వారి ప్రక్కన నిలబడ్డారు. బాబా వెనుతిరిగి కేశవ్ ను చూసి దగ్గరికి రమ్మని సైగ చేశాడు. అపుడు బాబా అరె ఎక్కడ నా పేడాలు అని అడిగారు.

రామచంద్ర పంత్ ముదుకెళ్ళి పేడా ప్యాకెట్ ను కేశవ్ కు ఇచ్చాడు.

వాగ్దానం ప్రకారం పేడాలు 5 షేర్లు ఉన్నప్పటికి మరికొన్ని జత చేశారు. బాబా కేశవ్ చేతి నుండి పేడా ప్యాకెట్ తీసుకున్నారు. బాబ 4 పేడాలు కేశవ్ కు ఇచ్చి మిగతావన్ని ఒకే తడవలో తినేశారు. ప్రక్కనున్న శ్యామా, "బాబా ఇదేమిటి పేడాలన్నీ నీవే తినేశావు" అన్నాడు. దానికి బాబా ఈ పిల్లవాడు 5 సంవత్సరాల నుండి నన్ను ఆకలితో మాడ్చాడు" అని సమాధానమిచ్చారు.

5 సంవత్సరాల క్రిందట కేశవ్ మృత్యు ముఖంలో వున్నాడు. కలలోనే బాబా కేశవ్ ను రక్షించారు. అని చెప్పాడు.

*ప్రస్తావన : ప్రభవ శ్రీ సాయి చా, అన్న సాహెబ్ గవాంకర్ యాంచే జీవన చరిత్ర*

**కేశవ్‌ను బాబా దీవించుట**

కేశవ్ షిరిడీని సందర్శించే ముందు అతనికి ఉపనయనం జరిగింది. అతడి పిలక జుట్టును, వదిలేసి గుండు గీశారు. కేశవ్ పిలక పట్టుకొని బలంగా లాగి అతడి తలను బాబ తన పాదాల వద్ద తాకించారు.

కేశవ్ ఒక అద్భుత కాంతిని / వెలుగును చూశాడు. అతడి వెన్నెముకలో వణుకుడు ఆరంభమయింది. అతడు ఒక దిక్కు వణుకుతున్నాడు. మరొక ప్రక్క కదులుతున్నాడు. అలా బాబ కేశవ్ ను దీవించారు.

**బాబా కేశవ్ నుంచి 2 పైసలు దక్షిణను అడుగుట**

బాబా కేశవ్ కళ్ళలోకి చూసి 2 పైసలు దక్షిణ ఇమ్మని అడిగారు. కేశవ్ ప్రక్కనే వున్న శ్యామా, కేశవ్ చేయి తీసుకొని బాబా వైపు చాచాడు. కేశవ్ బాబాకు దక్షిణ ఇస్తున్నట్లుగా ఉంది ఆ వైఖరి. బాబా తన కుడి చేతిని చాచాడు. శ్యామా కేశవ్ ను ఇచ్చాను అనమన్నాడు. బాబా

తీసుకున్నాను అన్నట్లు సైగ చేశారు. అ తరువాత తన కఫ్నీలో భద్రంగా పెట్టుకున్నట్లు సైగ చేశారు. వెంటనే కఫ్నీ తీసి కేశవ్ కు కప్పారు. అతడి శరీరం వణుకుతున్నా కేశవ్ అమితానందంలో వున్నాడు.

బాబా మహా ప్రసాదం స్వీకరించటానికి కేశవ్ చాలా చిన్నవాడని ప్రతి ఒకరు భావించారు. కేశవ్ తరపున శ్యామా జోక్యం కల్పించుకొని, "దేవా ఈ కఫ్నీని కేశవ్ కోసం తీసి పెట్టమంటారా అతడు పెద్ద వాడైన తర్వాత అతనికిస్తాను" అని అన్నాడు. శ్యామా అలానే చేశాడు. తర్వాత ఎప్పుడో శ్యామా కేశవ్ కు కఫ్నీని ఇచ్చాడు. అతని వంశస్థుల వద్ద ఈ కఫ్నీ భద్రంగా ఉంది.

***ప్రస్తావన : ప్రభవ శ్రీ సాయి చ. అన్నా సాహెబ్ గావాంకర్ యాంచే జీవన చరిత్ర***

**గవాంకర్ జీవితాన్ని మార్చిన షిరిడిలో జరిగిన సంఘటనలు**

షిరిడీ సందర్శించిన మొదట రోజే కేశవ్ బాబా దర్శనానికి వెళ్ళాడు. అపుడు బాబా ఒక అరటి పండు తీసుకొని ఒలచి చిన్న పిల్లవాడికి తినిపించినట్లు తినిపించాడు.

5వ రోజున ఉదయాన్నే కేశవ్ బాబా దర్శనానికి వెళ్ళారు. బాబా ధుని ముందు కూర్చొని వున్నారు. భాగోజి అతని కట్లు విప్పుతున్నాడు. కేశవ్ నిలబడి వుండటం, బాబా చూసిన వెంటనే బాబా కేశవ్‌ని పిలచి తన దగ్గర కూర్చో బెట్టుకున్నారు. చెంప పై బలంగా కొట్టారు. ఆ దెబ్బకు కేశవ్ టోపీ ఎగిరిపోయింది.

7వ రోజున అతని కుటుంబం షిరిడీ నుండి వెళ్ళడానికి బాబా అనుమతి కోరింది. కుటుంబీకులు నిలబడి బాబాకు నమస్కారం చేశారు. కేశవ్ కూడా నమస్కారం చేశాడు. బాబా అతని చేయి పట్టుకొని పద్మాసన

స్థితికి లాగాడు. కేశవ్ ముఖం పై కొట్టినట్లు దెబ్బ వేశారు. అపుడు బాబా చేతి నిండా ఊదీ ఇచ్చి "వెళ్ళు కుమారా అల్లా నీతో మంచిగా వుంటాడు" అని అన్నారు. ఈ దీవెనలతో కేశవ్, అతని కుటుంబం ఇల్లు చేరారు.

*ప్రస్తావన : ప్రభవ్ సాయి చా, అన్నా సాహెబ్*

*గవాంంకర్ యొక్క జీవన చరిత్ర*

**బాబా డాక్టర్ గవాంకర్ కు ఒక రాముని విగ్రహము నిచ్చుట**

1938వ సంవత్సరంలో డాక్టర్ గవాంకర్కు ఒక మంచి కల వచ్చింది. ఆ కలలో బాబా కనిపించి "బాబా నేను నీ కోసం ఏమి చేయగలను ఇప్పటి నుండి శ్రీరామనవమి ఉత్సవం జరపటం ఆరంభించండి నాకు ఊయల కట్టండి" అని చెప్పాడు. హిందూ పంచాంగం ప్రకారం వచ్చే చైత్ర శుద్ధ పాడ్యమి నాడు మొదటి శ్రీ రామ నవమి ఉత్సవం ఆరంభమయింది.

డాక్టరు గారు ఒక అందమైన ఊయలను చేసి తీసుకొచ్చారు. ఇక తీసుకురావలసింది దానికి సరిపడే అందమైన మూర్తి. బంధువులు, స్నేహితులు దాదాపు రెండు నెలలు మూర్తి కోసం అంతా వెదికారు. కాని దొరక లేదు చివరకు ఊయలలో శ్రీ రాముని ఫోటోగ్రాఫ్ పెట్టే దానికి నిశ్చయించారు. ఫోటోగ్రాఫ్ తెచ్చి పెట్టారు. ఉత్సవం ఆరంభమయింది అయితే గవాంకర్ అసంతృప్తి చెందాడు.

అతడు వెళ్ళి బాబా ఫోటోగ్రాఫ్ ముందు కూర్చొని, దేవా నీ కోరిక ప్రకారం శ్రీరామ నవమి ఉత్సవం ఆరంభించాను కాని ఊయలలలో వుంచేందుకు శ్రీ రాముని మూర్తి దొరకలేదు. మూర్తి దొరికేంత వరకు భోజనం చేయటం మానేస్తాను" అని ఏడ్చాడు. నీరు మాత్రమే

తీసుకుంటున్నాడు. దైనందిన క్రియలు ఇంతకు ముందు మాదిరే చేస్తున్నాడు.

ఆ సంవత్సరం శ్రీ రామ నవమి శనివారం వచ్చింది. ఆ రోజు గురువారం ఇంకా మూర్తి దొరకలేదు. మామూలుగానే క్లినిక్‌కి వెళ్ళాడు. క్లినిక్ రోగులతో క్రిక్కిరిసి వుంది. వారంతా వరుసగా కూర్చున్నారు. వారిలో ఒక క్రొత్త రోగి వున్నాడు. డాక్టరు అంతక్రితం ఎప్పుడూ చూడలేదు. డాక్టరు నేరుగా అతని వద్దకెళ్ళి అతని ఆరోగ్యాన్ని గురించి విచారించాడు. అతడు "నా వంతు వచ్చినపుడు మిమ్మల్ని కలుస్తాను" అని సమాధానమిచ్చాడు.

ఆ క్రొత్త రోగి వంతు వచ్చింది. డాక్టరు దగ్గరకొచ్చి నిలబడ్డాడు. అతడు తలపై పున్నరి పగిడితో ధోతార్ మరియు పై చొక్కా మరియు కోటు ధరించాడు. పునరి పాద రక్షలు ధరించాడు. యశ్వంత్ దేశ్ పాండేకు సహాయం చేసిన వ్యక్తిలా దుస్తులు ధరించి వున్నాడు. అతడు గవాంకర్ ని సమీపించి ఒక పార్సల్ ఇచ్చి "నేను వెళ్ళిపోతున్నాను" అని చెప్పి వెళ్ళిపోయాడు. ఆ క్షణంలో ఏమి జరగబోయేది డాక్టర్ గవాంకర్కు తెలియదు. పార్సల్ తెరిచాడు. దాంట్లో శ్రీరాముని మూర్తి వుండే సరికి దిగ్భ్రాంతి చెందాడు. ఆ అందమైన విగ్రహాన్ని చూసి అమితానంద భరితుడయ్యాడు. అదే సమయంలో ఆవేదన, పశ్చాత్తాపము కలిగింది "దేవా నిన్ను గుర్తు పట్టలేక పోయాను" అని ఏడ్చాడు.

**భకరీ నైవేద్యం ఇంకా తాజాగా వుంది**

అతడు, అతని కుటుంబం శ్రీ రామనవమి ఉత్సవం మొదలు పెట్టారు. అలాగే విజయదశమి కుర్లాలో తమ గృహంలో ఆరంభించారు. ఈ రెండు పండుగలకు అన్నదానం చేశారు. 1937లో అతడికి ఒక మంచి

కల వచ్చింది. బాబా "భిక్ష ద్వారా పొందిన భకరీ తియ్యగా వుంటుంది" అని చెప్పారు. అతడు 50 కేజిల జొన్నలు (ఒక రకం (ధాన్యం) తెచ్చాడు. దానితో ఝుంకాబకరీ తయారు చేశాడు. (ఝుంకా అన్నది ఉల్లిపాయ, పచ్చిమిర్చి, శనగ పిండితో చేసిన ఆహారం) అది ఎండిన పితలాగ వుంటుంది మరియు భకరీ అన్నది జొన్న పిండితో చేసి వేయించిన రొట్టె. (బిక్ష ద్వారా వచ్చిన భకరీ తియ్యాగ వుంది).

దాదాపు 200 300 మంది తృప్తి తీర భుజించారు. అన్నదానం ప్రారంభమయ్యే ముందు 11 జుంకభకరీలను బాబాకు నైవేద్యంగా సమర్పించారు. సమర్పించిన నైవేద్యం నుండి ఒక బకరీ బాబా పోటో ముందుంచారు. మిగతాది ముక్కలుగా చేసి పంచారు. అద్భుతాలలో అద్భుతం ఏమిటంటే 35 సంవత్సరాలు గడచిపోయినప్పటికి భకరీ చెడి పోలేదు. ఫంగసు సోక లేదు, చీమలు తిన లేదు.

*ప్రస్తావన : ప్రభవ శ్రీ సాయి చ డా. కె.బి.గవాంకర్ తథా*

*అన్నా సాహెబ్ గవాంకర్ యాంచే జీవన్ చరిత్ర*

*లీల 88*

# కృష్ణారావ్ నారాయణ పరూల్కర్ అనుభవాలు

ప్రతి సంవత్సరం తన తండ్రి అన్నదానం చేయటం సంప్రదాయంగా వస్తోందని కృష్ణారావు నారాయణ పరూల్కర్ 1925 వ సంవత్సరం సెప్టెంబరు 1వ తారీఖున తన ఉత్తరంలో వ్రాశాడు. శ్రీ దత్త మహరాజ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటాడు. ప్రతి సంవత్సరం వందమంది బ్రాహ్మణులకు పసందైన విందు ఏర్పాటు చేసేవాడు. ఏ కారణం వల్ల నైనా ఒక సంవత్సరం తప్పిపోతే మరుసటి సంవత్సరం

రెండు వందల మంది బ్రాహ్మణులను ఆహ్వానించేవాడు.

1918లో బాబా మహా సమాధి చెందినపుడు ఏదో కారణం వల్ల అన్నదాన కార్యక్రమము నిర్వహించలేదు. అందువల్ల రెండు వందల బ్రాహ్మణులను ఆహ్వానించి ఒక శనివారం విందు ఏర్పాటు చేయటానికి నిశ్చయించాడు. మరుసటి రోజు మంగళవారం ఉదయం 5 గంటలకు మామూలుగా లేచి నామస్మరణం చేయటం ఆరంభించాడు. కాకా సాహెబ్ దీక్షిత్ ను విందుకు ఆహ్వానించాలని బలమైన కోరిక కలిగింది. కొద్దిసేపైన తర్వాత అనుమానం తలెత్తింది. "విందుకు కాకా అంత దూరం నుండి వస్తాడా" అనే అనుమానం కలిగింది.

ఈ అనుమానం మధ్యాహ్న హారతి వరకు కొనసాగింది. అపుడు బాబా "ఈ అనుమానాలన్ని ఎందుకు? ఆందోళన పడకు. కాకాకు ఉత్తరం వ్రాయి నా ఆజ్ఞగా వస్తాడు" బ్రాహ్మణులతో పాటు అతడిని కూర్చోబెట్టు మంచి విందు ఇమ్ము. నేను కూడా వస్తానని తెలుసుకో అన్నట్లు విన్నాడు.

వెంటనే కాకాకు ఉత్తరం వ్రాసి ఆహ్వానించాడు. అతనికి బాబా చెప్పిన విషయాన్ని కూడా వ్రాశాడు కాకా జవాబు కోసం ఎదురు చూస్తున్నాడు. కాకా నుండి ఏ సమాధానం రాలేదు. కాకా రాకపోతే బ్రాహ్మణులను ఆహ్వానించటం వృధా అని భావించాడు. శనివారం రోజు చాలా దుఃఖ పడ్డాడు. అతని మనసు కలత పడింది. అంతా సిద్ధంగా వుంది. బాబా ఫోటో దగ్గరికెళ్ళి "నేను పాపిని. మీరు నా యింటికి విందుకు రారు" అని వాపోయాడు. సాష్టాంగ నమస్కారం చేసి బయటకెళ్ళి పోయాడు.

ఆ సమయంలో అతడికి టెలిగ్రామ్ వచ్చింది. కాకా, శ్యామా, ఢిల్లీ ఎక్స్ ప్రెస్ లో వస్తున్నట్లు అందులో వుంది. అతని ఆనందానికి అవధులు లేవు. వెంటనే అతడు, అతని స్నేహితులు వారిని ఆహ్వానించటానికి స్టేషనుకు వెళ్ళారు.

ఎంతో భయ భక్తులతో వారిని బ్రాహ్మణులతో పాటు ఆ సీనులను చేశారు. మనఃపూర్వకమైన విందును అందరూ ఆరగించారు. అనుకోని శ్యామా రాకతో బాబా కూడా వచ్చి భోంచేశాడని పారూల్కర్ భావించాడు. బాబాకు బదులు శ్యామాను పంపిస్తుంటాడని తెలుసుకున్నాడు.

*ప్రస్తావన : సాయిలీల మార్గశిర శకము 1847*

*అంకము 9. సంవత్సరం 1 1925*

*లీల 89*

## సదాశివ్ నాయక్ తల్లి బాపూ వివాహానికి హాజరగుట

దీక్షిత్ కుమారుడైన బాపు వివాహం ఖాండ్వాలో నిర్వహింపబడుతోంది. వివాహోత్సవానికి షష్ఠి 6, అష్టమి 8గా నిర్ణయించారు. హార్దాలో వున్న భక్తులందరిని ఆహ్వానించారు. ఆ సమయంలో సదా శివ ధుండిరాజ్ నాయక్ తల్లి తీవ్రంగా జబ్బు పడింది. ఆమె చనిపోతుదని అనుకున్నారు.

వివాహానికి 5 రోజులే మిగిలాయి. ఆ సాయంకాలం పారూల్కర్ అతని స్నేహితులు వివాహాన్ని గురించి చర్చించుకుంటున్నారు. కృష్ణారావు నాయక్ "మనమందరం వివాహానికి హాజరు కావాలన్నది నా కోరిక. అయితే సాధు తల్లి తీవ్రంగా జబ్బు పడింది. ఏ సమయంలో నైనా ఆమె మరణించ వచ్చును. అతడు హాజరు కావటం అసాధ్యం అని అన్నాడు.

(సదాశివ, కృష్ణారావు, పారూల్కర్ స్నేహితులు, మరియు బాబా భక్తులు)

మరుసటి రోజు ఉదయం బాబా పారూల్కర్ ముందు నిలబడి "వివాహానికి ముందు సదాశివ తల్లి చనిపోదని సదాశివకు చెప్పండి. మీరందరు వివాహానికి హాజరు కావచ్చు. ఆమె ఏకాదశి రోజున చనిపోతుంది", అని చెప్పారు. తల్లితో సహా మొత్తం కుటుంబం వివాహానికి హాజరయింది. బాబా చెప్పినట్లే ఆమె ఏకాదశి రోజున చనిపోయింది.

*ప్రస్తావనం: సాయిలీల మార్గదర్శి, శకము 1847*

*అంకము 9 సంవత్సరము 6 (1925)*

*లీల 89*

## బాబా తన ఫోటోను సాధు భయ్యాకు పంపించుట

1915 లో బలరామ్, ముక్తారామ్ ద్వారా సాదూభయ్యా నాయక్ కు బాబా తన ఫోటో పంపారు. ఆ ఫోటోగ్రాఫ్ ను దీక్షిత్ వాడాలో పెట్టారు. ఫిబ్రవరి 8 వ తారీఖు గురువారం (దాస నవమి) రోజున ఆ ఫోటోగ్రాఫ్ అతని ఇల్లు చేరింది. బాబా ఒక వార్త పంపారు" అందులో ఈ ఫోటోగ్రాఫ్ ద్వారా నేను మీ ఇంటికొచ్చాను. నా అనుమతి లేకుండ షిరిడి రావద్దు" అని ఆ వర్తమానం.

ఆ పోటోగ్రాఫ్‌ను సింహాసనం పై పెట్టారు. పూజ, రుద్రాభిషేకం చేశారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. ముక్తారామ్ పతాకావిష్కరణ గావించటానికి పైకప్పు ఎక్కాడు. జండా ¾ వ వంతు ఎత్తేటప్పటికి అతని చేయి నొప్పి పుట్టింది. అదే సమయంలో బాబా ద్వారకామాయిలో ఆసీనుడై వున్నాడు. ఒక భక్తున్ని తన చేతిని మర్దన

చేయమని అడిగారు అపుడు బాబా అల్లామాలిక్ గరీభ్ వాలోంకి వాలిహై. అల్లా సే బడాకౌన్ హై "అల్లా మాలిక్, పేదల రక్షకుడు. అల్లా కంటే గొప్ప వాడేవరు" అని అన్నాడు. ఆ సమయంలో ముక్తారామ్ చేయి నొప్పి మాయమయింది. అపుడు పతాకావిష్కరణ పూర్తిగావించాడు.

పతాకావిష్కరణ జరిగింది. ముక్తారామ్ చేయి నొప్పి పోయినందుకు ప్రతి ఒకరు సంతోషించారు.

*లీల 91*

## హార్దాలో ప్లేగు వ్యాధి

సాదు భయ్యా. అతని కుటుంబాన్ని బాబా ఎల్లవేళలా కాపాడేవాడు. ఒకసారి హార్దాలో ప్లేగు వ్యాధి ప్రబలింది. గ్రామాన్ని వదిలి ప్రతి ఒకరు పారిపోయారు. ఆ సమయంలో సాదుభయ్యా తన పూర్వీకుల గ్రామమైన భ్రామిన్ గావ్ కు వెళ్ళాడు. ఆ గ్రామం హార్దాకు 7 మైళ్ళ దూరంలో వుంది. అతని తండ్రి ఒకరే హర్దాలో వున్నాడు. బాబా ఫోటోగ్రఫీ దగ్గర పెట్టుకున్నాడు. ప్లేగును గురించి ఏమి చేయాలని అడుగుతూ సాదుభయ్యా బాబా కు ఉత్తరం వ్రాశాడు. ఫోటోగ్రాఫ్ ను గురించి కూడా అడిగాడు. ఫోటో అక్కడే వదలేయాలా వద్దా అని అడిగాడు.

ప్రతిరోజు ఫోటోగ్రాఫ్ కు పూజ చేయమన్నారు. హార్దాకు వెళ్ళమన్నాడు. అతని తండ్రిని షిర్డీకి పంపమని బాబా సలహా ఇచ్చారు. కొద్ది రోజుల తర్వాత బాబా ఫోటోగ్రాఫ్ వద్ద రెండు చచ్చిన ఎలుకలు కనిపించాయి. సాదూ, భయపడి బాబాకు మరల ఉత్తరం వ్రాస్తూ బాబాను సంప్రతించాడు. బాబా తనదైన రీతిలో అల్లా మాలిక్ వున్నంత వరకు భయపడవలసిన అవసరం లేదు. సాదు అదే ఇంట్లో సురక్షితంగా వున్నాడు.

**రెండు రోజుల్లో మీరు వచ్చి విముక్తి కల్గించకపోతే నా కాళ్ళు తినబడతాయి.**

సాదు భయ్యాకు ముగ్గురు కుమారులు. పెద్దవాడు ఆనందరావు. తరువాత వాడు లక్ష్మణ్ రావ్. చిన్నవాడు శంకరరావ్ సాదుభయ్యా 1937లో సమాధి చెందాడు. బాబా పంపిన ఫోటోగ్రాఫ్ బ్రామిన్ గావ్ లో వుంది. ఆ ఫోటోగ్రాఫ్ ను గురించి ఎవరు పట్టించుకోలేదు. ఒకరాత్రి లక్ష్మణ రావుకు కల వచ్చింది. ఆ కలలో బాబా కనిపించి, "ఈ ఫోటోగ్రాఫ్ ద్వారా నేను మీ ఇంటికొచ్చాను. నన్ను పట్టించుకోకుండా వదలేశారు. రెండు రోజుల్లో మీరు నన్ను విముక్తున్ని చేయకపోతే నా కాళ్ళు తినవేయబడతాయి" అని చెప్పారు. ఈ కలను చూసి లక్ష్మణ్ రావు దిగ్భ్రాంతి చెందాడు. అయితే ఆ మాటల అర్థం కాలేదు. మామూలుగా కోర్టుకెళ్ళాడే కాని అలజడితో వున్నాడు. ఒక చిన్న పని కూడా చేసుకోలేకపోయాడు.

**లక్ష్మణ్ రావు బ్రామిన్ గావ్ కు వెళ్ళుట**

ఆ రోజు రాత్రి మళ్ళీ అదే కల వచ్చింది. ఈసారి బాబా "నా హెచ్చరికను లక్ష్యపెట్ట లేదు. మీరు నన్ను విముక్తుణ్ణి చేయకపోతే నా కాళ్ళను చెదలు తినేస్తాయి అని అన్నారు. ఆ కల లక్ష్మణ రావును భయపెట్టింది. మరుసటి రోజు కోర్టు కెళ్ళి సెలవు పెట్టి బ్రామిన్ గావ్ లోని తన ఇంటికి వెళ్ళాడు. తలుపు తెరచి చూసి దిగ్భ్రాంతి చెందాడు. చెదలు చెక్క ఫ్రేమును తినేశాయి. బాబా కాళ్ళ క్రింద వున్న ఫోటో పై పడ్డాయి. ఫోటోగ్రాఫ్ ని తీసుకొని శుభ్రపరచాడు. ఇండోర్ లోని తన ఇంటికి తీసికెళ్ళాడు. దానిని శుభ్రం చేసి తిరిగి ఫ్రేమ్ కట్టించాడు. అతని కూతురు వనిత బాబా ఫోటోను కాపాడుకుంటోంది.

*ప్రస్తావన : సాధు భయ్యా వంశీకులు చెప్పిన విధముగా*

*లీల 92*

# నానా సాహెబ్ చందోర్కర్ ఊదీ పెట్టె

బాబా షిరిడీకి పిలిపించుకున్న ఒకే ఒక భక్తుడు. పుణ్య పురుషుడు నానా సాహెబ్ చందొర్కర్ బాబా నానాను రమ్మని ఒకసారి కాదు మూడుసార్లు కబురంపాడు. ఆ తరువాత బాబా దర్శనానికి వచ్చినపుడు తనని ఎందుకు కలవమన్నారో చెప్పమని బాబాను అడిగాడు.

అపుడు బాబా ప్రశాంతంగా "ఈ భువి పై ఎంతో మంది మనుషులున్నారు. వారిలో ఎవరినైనా పిలిచానా ? ఏ దానికైనా కారణముంటుంది. ఆ కారణమేమంటే 6 తరాల నుండి మన మధ్య ఋణానుబంధం వుంది" అని అన్నారు.

బాబా పై అతని నమ్మకం ఎంతగా పెరిగిందంటే బాబా శిష్యులలో ప్రముఖమైన వాడయ్యాడు. ప్రభుత్వ అధికారులను పేరు ప్రఖ్యాతలున్న వారిని షిరిడీకి రప్పించటం అతని బాధ్యత అయింది. దబోల్కర్, దీక్షిత్ లాంటి చాలా మంది భక్తులను అతడే షిరిడీకి రప్పించాడు. జీవితంలో బ్రతకాల్సిన జీవిత సత్యాన్ని (వేదాంతం) అతడికి బాబా బోధించారు. బాబా తన లీల ద్వారానే బోధించారు. వెంటనే అతడు ఎక్కడ తప్పు చేసింది చెప్పేవాడు. మరచిపోలేనట్లు చెప్పేవాడు. చాలా లీలలు పైన ఇవ్వబడినవి.

బాబా అతనికి పెద్ద మొత్తంలో ఊదీ ఇచ్చారు. ఊదీలో కొంత ఒక పెట్టెలో పెట్టి ఎక్కడికెళితే అక్కడికి తీసికెళ్ళేవాడు. ఊదీతో పాటు బాబా ఫోటోగ్రాఫ్ కూడా వుంచుకునే వాడు.

*లీల 93*

## వెండి పాదుకలు

ఈ వెండి పాదుకలను దసుగణు మీనాతాయి కు విలేకర్ కి ఇచ్చాడు. ఆమె నానా సాహెబ్ చందోర్కర్ పెద్ద కుమార్తె. సాయి సచ్చరిత్ర 33వ అధ్యాయంలో ఆమె ప్రస్తావన వుంది. జామ్నేర్ అద్భుతం లో వుంది. బాబా ఆమెకు ఊదీ పంపించి సుఖ ప్రసవమగునట్లు చేశారు.

1904లో ఆమె భర్త ప్లేగు వ్యాధితో పూనాలో చనిపోయాడు. ఆ సమయంలో ఆమె వయసు 17 సంవత్సరాలు. భర్త చనిపోయేటప్పటికి ఆమె గర్భవతి. 1905 లో ఆమె మగ బిడ్డను ప్రసవించింది అయితే పుట్టిన వెంటనే చనిపోయాడు. కుమారున్ని కోల్పోవటంతో దిగాలు పడింది. అపుడు దాసగణు ఆమెకు ఈ పాదుకలనిచ్చాడు. వాటిని ప్రతి రోజు పూజించేది. ఆ పూజలో ఉపశమనం పొందేది.

*లీల 94*

## ఛత్రితో వెండి పాదుకలు

ఈ వెండి పాదుకలు శ్రీమతి ఒకేకి ఇవ్వబడినవి. 1914లో ఆమె కుటుంబం షిరిడీని దర్శించింది. వారు ద్వారకామాయికెళితే బాబా ఆమెకు ఈ పాదుకలనిచ్చాడు అవి పూనాలో వుండే ఆమె మనవరాలు దగ్గర ఉన్నాయి. ఆ పాదుకలకు ఆమె వెండి ఛత్రీ చేయించింది.

*లీలీ 95*

## మృత్యువు, పునరుత్థానం పై బాబా లీలలు

ఒక బాలుడు చనిపోవటానికి అవకాశము ఇవ్వడం, ఒక మేక పిల్లకు ప్రాణం పోయడం బాబ లీలలు, రెండు ఈక్రింద ఇవ్వబడినవి. బాబా చర్యలు, లీలల ద్వారా నేర్చుకొనవలసినది కొంత ఉంటుంది. మొదట లీలలో ఒక మేక పిల్లను బ్రతించుట.

**పది రోజుల మేక పిల్ల ద్వారకామాయిలో చనిపోవుట**

అది 1911వ సంవత్సరం. హోలీ పండుగ తర్వాత రెండు దినాలకు జరిగిన సంఘటన ఆ రోజు ఎండ తీవ్రంగా వుంది. సభా మంటపం ఇంకా నిర్మించలేదు. శ్రీమతి తర్కడ్ గర్భ గుడిలో కూర్చొని బాబాతో మాట్లాడుతోంది. సభా మంటపు ప్రాంతంలో కొందరు భక్తులున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సభా మంటప ప్రాంతమంతా పొయ్యి మాదిరి వేడెక్కింది. పది దినాల వయసున్న ఒక మేక పిల్ల ఊపిరి ఎగబోసుకుంటూ ద్వారకామాయిలోకి వచ్చింది. క్రింద పడి శ్వాస విడిచింది.

శ్రీమతి తర్కడ్ ఇది గమనించింది. ఆమె లేచి ఏమి జరిగిందా అని చూడటానికి వెళ్ళింది. మేకపిల్ల చనిపోయిందేమోనని విచారించటానికి చాలా మంది గ్రామస్థులు అక్కడికొచ్చారు. మేకపిల్ల చనిపోయిందని గ్రామస్థులు ఆమెకు చెప్పారు. విపరీతమైన దుఃఖంతో ఆమె వెళ్ళి మేకపిల్ల చనిపోయిందని బాబాతో చెప్పింది. బాబా కటడ (రైలింగ్ చెక్కతో చేసిన ప్రహరి లాంటిది) దగ్గర కూర్చొని ఇదంతా చూశారు. అపుడు బాబా "ఆయీ అది చనిపోలేదు. ఎండకు సొమ్మసిల్లి పడిపోయింది" అన్నాడు. కాని శ్రీమతి తర్కడ్ మేకపిల్ల చనిపోయిందనే చెపుతోంది. "చనిపోయిందా" అని ఆశ్చర్యంతో అడిగాడు బాబా. బాబా లేచి కప్పుతో నీళ్ళు తీసుకొని మెట్లు దిగి మేకపిల్ల దగ్గరికెళ్ళారు. నీరు కప్పు నుంచి ప్రవహించేటట్లు కప్పును వంచి మేకపిల్ల చుట్టూ ప్రదక్షిణ చేశారు. మేక చుట్టూ నీళ్ళు పోసి దాని నోట్లోకి నీళ్ళు పోశారు.

మేకపిల్ల వణికి తిరిగి శ్వాసించటం ఆరంభించింది. ఆ వింతను చూడటానికి గ్రామస్థులు, భక్తులు అక్కడ గుమికూడారు. బాబా ప్రక్కనే నిలబడుకున్న శ్రీమతి తర్కడ్ వైపు చూసి "ఆయీ ఈ మేక చావలేదు చూడు ఎండ వేడిమికి సొమ్మసిల్లి పడిపోయింది" అన్నాడు. గ్రామస్థులు ఒక్కసారిగా "అయితే బాబా మేక పిల్ల శ్వాసించటం లేదు" అన్నారు. "దాని చుట్టూ గుమికూడకండి. కొద్ది సేపట్లో

మేక పిల్ల దుముకుతూ వెళ్ళిపోతుంది" అన్నారు బాబా. అందరు సంతోషపడ్డారు. బాబా అన్నట్లే మేకపిల్ల లేచి దుముకుతూ వెళ్ళిపోయింది.

శ్రీమతి తర్కడ్ వైపు చూసి ఆయీ మేకపిల్ల మూర్ఛిల్లింది అంతే. ఇపుడు బాగుంది చూడు అన్నారు బాబా. శ్రీమతి తర్కడ్ మెల్లిగా "బాబా మేక పిల్లకు ప్రాణం లేదు. శ్వాసించటం లేదు" అనింది. గ్రామస్థులు తమ ఇళ్ళకెళ్ళారు. బాబా, శ్రీమతి తర్కడ్ గర్భ గుడిలోకి వెళ్ళారు. చిరకాలం నుండి మొక్కుకి బలికాబడుతోంది. పండిట్ దాని గొంతు దగ్గర నాడి పట్టుకొని కొన్ని మంత్రాలు చదువుతాడు. మేక శ్వాసించటం ఆపేస్తుంది. మరికొన్ని మంత్రాలు జపించి దాన్ని తిరిగి బ్రతికిస్తారు.

సాయి సచ్చరిత్ర అంతా మేకలను గురించిన లీలలతో వుంది. 23వ అధ్యాయలో వున్నాయి. దీక్షిత్ గురు భక్తికి పరీక్ష పెట్టనప్పుడు ఒక బలహీనమైన మేక ద్వారకామాయిలోకి వచ్చింది. ఒక్క వేటుతో దాన్ని బలి ఇమ్మని బాబా అతన్ని అడిగారు. బాబా మాటలు తూ.చా పాటించటానికి మేకను బలి ఇవ్వటానికి సిద్ధమయ్యాడు. బాబా అతన్ని నిలుపుదల చేయమన్నాడు. మేక చివరకు సహజంగానే చనిపోయింది.

సాయి సచ్చరిత్ర 46వ అధ్యాయంలో ఇద్దరు సోదరులు మేకలుగా పుట్టిన లీల ఇవ్వబడింది. పూర్వ జన్మలో ఇరువురు సోదరులు సన్నిహితంగానే వుండేవారు. కాని అసూయా ద్వేషాలు వారిలో శతృత్వాన్ని నింపాయి. కాలగతిలో వారు శత్రువులయ్యారు. ఒకరోజు వారిద్దరూ ఒకరినొకరు చంపుకున్నారు. ఆ విషయం బాబాకు తెలుసు. వారిద్దరిని సమానంగా ప్రేమించేవాడు.

మరుజన్మలో వారు మేకలయ్యారు. అవి వెళుతూ వుంటే బాబా గుర్తు పట్టి పెద్ద మొత్తం చెల్లించికొన్నాడు. బాబా కొన్న తీరు చూసి భక్తులు ఆశ్చర్యపోయారు. బాబా ఆ మేకలను మందకు పంపే ముందు వాటికి కాయ ధాన్యాలు తినిపించారు.

ద్వారకామాయిలో చనిపోయిన మేకపిల్ల లీలలో సద్గురువు అయిన బాబా బ్రహ్మ రూపాన్ని ధరించాడు. బాబా ఆ మేక పిల్ల చుట్టూ నీరు పోసి దానికి ప్రాణం పోశాడు.

*ప్రస్తావన : సాయిలీల అంకము 5,6,7,8 సంవత్సరము 7 (1925)*

*లీల 96*

## ఆ బాలుడి దారికి అడ్డు తగలకు వాడిని వెళ్ళనీ

రెండవ లీల మృతి చెందిన బాలుని విషయంలో జరిగింది. ఆ బాలుణ్ణి పునరుజ్జీవింప చేయటానికి బాబాకు ఇష్టం లేదు. షిరిడీలో ఒకామె కుమారుడు పాము కాటుకు గురైనందున ఆమె చాల బాధపడిపోతోంది. అది ఉదయం 2 గంటల వేళ జరిగింది. ఆమె ద్వారకామాయికి పరుగెత్తికెళ్ళింది. తన కుమారున్ని బ్రతికించుకోవటానికి ఊదీ, తీర్ధం మ్మని బాబాను అడగింది. బాబా అటు తీర్ధం కాని, ఊదీ కాని ఇవ్వలేదు. తన కుమారుణ్ణి రక్షించమని బాబాను ప్రాధేయపడింది. చివరకు బాబా "బాబు పోనీలే అతని మార్గానికి అడ్డు తగలొద్దు" అన్నారు.

తల్లి నిరాశ చెందింది. కొద్ది సేపైన తర్వాత వెళ్ళిపోయింది. మరుసటి రోజు ఉదయం ఆ బాలుడు చనిపోయాడు. కాకా దీక్షిత్ కు ఈ విషయం తెలిసింది. బాలుణ్ణి బ్రతికించమని బాబా పాదాల పై పడి వేడుకున్నాడు.

చివరకు బాబా "ఈ విషయంలో జోక్యం కల్పించుకోకు" అని అన్నారు. ఈ పిల్ల వాడి ఆయుష్షు ఈ శరీరంతో తీరిపోయింది. క్రొత్త శరీరాన్ని ధరిస్తాడు. అపుడు కొన్ని సత్కార్యాలు చేస్తాడు. నీ అభ్యర్ధన మేరకు వాణ్ణి బ్రతికిస్తే ఇదే శరీరంలో ప్రవేశించి ప్రాపంచిక జీవితాన్ని గడుపుతాడు. అతడికి తిరిగి ప్రాణం పోస్తే వచ్చే జన్మలో చేయబోయే సత్కార్యాలు చేయలేదు. ఇతని మూడవ జన్మ మేక గా జన్మించటం. అది ఇచట కనిపించేంత సులభం కాదు. మేక రూపంలో

సత్కార్యాలు చేయలేదు. దీనికి బాధ్యత తీసుకోవటం నీకిష్టమేనా? కాబట్టి భావూ. ఈ బాలుణ్ణి బ్రతికించమని అడగకు, అని సాయి అన్నారు.

ఈ వివరణతో దీక్షిత్ తృప్తి పడ్డాడు. ఇంకెంత మాత్రం ప్రాధేయపడ లేదు. పునర్జన్మ పై మంచి పాఠం నేర్చుకున్నాడు. ఈ లీలలో బాబా రుద్రావతారం ఎత్తాడు. అందువల్ల ఊదీ కాని, తీర్ధం కాని తల్లికి ఇవ్వలేదు. ఆమె కుమారుణ్ణి బ్రతికించలేదు.

*ప్రస్తావన : సాయిలీల అంకము, 5,6,7,8 సంవత్సరము 7*

**నాదియాలోని బాలుడు జీవించటానికి 4 సంవత్సరాలు ఆయుష్షు పొడిగించుట**

మృత్యువు, మృతినొందుతున్న విషయాల పై ముగింపునిస్తూ రచయిత మహత్తార (బాబా సాహెబ్ తర్కడ్ ను బాబా ఈ పేరు తో పిలుస్తాడు) ఒక బాలుని ఆయుష్షుకు నాలుగు సంవత్సరాలు అదనంగా జోడించిన లీలను ఇక్కడ ఇస్తున్నాడు / చెబుతున్నాడు.

నాదియా పట్టణంలో ప్రఖ్యాత జ్యోతిష్యుడు, సబ్-జడ్జి కుమారుడు తన 17వ ట మరణిస్తాడని జోస్యం చెప్పాడు. ఆ బాలుని మామ్మకు శ్రీ భాస్కర ఆనంద సరస్వతి సాధువు పై అమిత నమ్మకం వుండేది. పిల్లవాణ్ణి రక్షించమని ఆమె అతణ్ణి వేడుకొంది. బాలుడు తాను బ్రతకాలనుకున్నంత కాలం బ్రతుకుతాడు అని సమాధానమిచ్చాడు అలాగే జరిగింది.

నాలుగు సంవత్సరాల తర్వాత సాధువుకు కలరా సోకింది. అప్పుడతడు కాశీలో వున్నాడు. రెండు రోజుల తర్వాత మరణించాడు. ఆ సమయంలో బాలుడు గుర్రం పై నుంచి క్రింద పడ్డాడు. తలకు గాయమయింది. అదే సమయంలో సాధువు చనిపోయాడు. అతడు చెప్పిన జోస్యం, సాధారణ జీవితం తప్పిపోయింది.

నాలాంటి సామాన్య భక్తునికి ఇదంతా అయోమయంగా వుంటుంది. ఒకవైపు బాబ మేకపిల్లను రక్షించాడు. మరొక వైపు బాలుణ్ణి చనిపోయేటట్లు చేశాడు. బాబా కు భూత, వర్తమాన, భవిష్యత్తు బాగా తెలుసు. బాలుడు

ఈ జన్మలో చేయలేని సత్కార్యాలను మరు జన్మలో చేయాల్సి వుంది. మేక విషయంలో ఋణాను బంధాలు మేకకు, బాబాకు మధ్య బలంగా వున్నాయి.

నాదియాలో బాలుడి మామ్మకు సాధువు పై అమిత విశ్వాసము. ఈ విశ్వాసానికి మృత్యువు కూడా బలవంతంగా వెళ్ళాల్సిందేనని రచయిత అంటున్నాడు. నమ్మకం / విశ్వాసం అమితంగా వుండి అది హృదయం నుండి వచ్చినట్లైతే జీవితంలో ఎటువంటి కష్టం అయినా ఎదుర్కొనటానికైనా భక్తునికి సహాయపడుతుంది. అది జ్యోతిష్యాన్ని, సాధారణ జీవితాన్ని కూడా ఉల్లంఘించునట్లు చేస్తుంది.

ఈ లీలలో సద్గురువు విష్ణు రూపం ధరించాడు. బాలుడి ఆయుష్షును నాలుగు సంవత్సరాలు జోడించి రక్షించాడు.

***ప్రస్తావన : సాయిలీల అంకము 4,5,6,7 మరియు 8 సంవత్సరం 7***

*లీల 97*

## శ్రీ బాపు, వైద్య బాబాకు ముగ్గని ఆకుపచ్చని ఆల్ఫన్సో మామిడికాయలనిచ్చుట

1917 ప్రాంతంలో జోగ్ కావడ్ లో నివసించేవాడు. అతని ఇల్లు కావడ్ సంస్థానం ప్రక్కనే వుండేది. భివాండి నుండి వైద్య అనే మిత్రుడు కావడికొచ్చి జోగును దర్శించుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత జోగ్ షిరిడీని సందర్శించాలనుకున్నాడు. వైద్య అతని వెంట వచ్చాడు.

వారు వెళ్ళే ముందు అతని మిత్రుడు ఇంటి ముందున్న తోట కెళ్ళి కొన్ని ఆల్ఫన్సో మామిడి కాయలను కోసాడు. అవి పెద్దవైనప్పటికీ పచ్చి కాయలు అలా తినటం జోగుకు ఇష్టం లేదు. లక్ష్మణ శాస్త్రి లేలే అను మరొక భక్తుడు ఆ తోటకు అధికారి. వైద్య చేసిన పనికి అతడు బాగా నొచ్చుకున్నాడు. అపుడు లేలే "మామిడి కాయలు పెద్దవైనప్పిటికి అవి పచ్చికాయలు అవి పండ్లు అయ్యిఉంటే మీరు తెంపినా బాగుండేది. ఈ

పచ్చి కాయలను ఏమి చేస్తారు"? అని అడిగాడు.

ఈ కాయలను బాబాకు ఇవ్వాలనుకుంటున్నానని వైద్య చెప్పాడు. లేలే బాధ పడుతూ "అవి పండ్లు అయ్యుంటే నేనే ఇచ్చివుండే వాడిని" అన్నాడు. ఇక్కడ నుండి నేరుగా షిరిడీకి వెళుతున్నాం కాబట్టి వాటిని తెంపానని వైద్య చెప్పాడు.

బాబాకు పచ్చికాయలు ఇవ్వటం జోగుకి ఇష్టం లేదు. అందువల్ల కొన్ని మాగిన ఆల్ఫన్సో మామిడి పండ్లను కొన్నాడు. వారు ద్వారకామాయి చేరుకున్నారు. జోగ్ మాగిన మామిడి పండ్లను బాబాకిచ్చాడు. వైద్య పచ్చి మామిడి కాయలను గదిలో పెట్టాడు. బాబా మాగిన మామిడి పండ్లను ప్రక్కకు తోసి, "కావడ్ నుండి తెచ్చిన కాయలను ఇమ్ము" అని అన్నారు. అవి పచ్చి కాయలు ఇంకా ఆకు పచ్చ రంగులో వున్నాయని జోగ్ చెప్పాడు. బాబా ఆ పచ్చికాయలే కావాలన్నారు. అపుడు గదికెళ్ళి ఆ కాయలను తెచ్చి బాబా ముందుంచాడు.

బాబా ఆ కాయలను తొడిమతో పట్టుకున్నాడు. కళ్ళ స్థాయికి వాటిని పైకెత్తాడు. ఏకాగ్రతతో తీక్షణంగా కొద్దిసేపు వాటిని చూశాడు. ఆనందబాష్పాలు బుగ్గల పై నుండి జాలు వారాయి. వైద్య సమర్పణలో వున్న ప్రేమను బాబా అందుకున్నాడు. కాయలను ముక్కలు గా కోసి అక్కడున్న భక్తులందరికి పంచమని జోగ్ కు చెప్పాడు. ఆ కాయల రుచిని అడిగాడు బాబా. అందరు ఏక కంఠంతో "చాలా మధురంగా, రమ్యంగా" వున్నాయన్నారు. ఒక ముక్కను తింటున్న జోగ్ వైపు తిరిగి "బాపూ సాహెబ్, ఈ పండ్లు పచ్చిగా, పచ్చగా వున్నాయంటివి కదా" అన్నాడు బాబా.

ఆ మాటలు విని వైద్య ఆశ్చర్యచకితుడయ్యాడు. బాబా పై విశ్వాసం మరింత పెరిగింది. జోగ్ కావడ్ కెళ్ళినపుడు లేలేకి అక్కడున్న ప్రతి ఒక్కరికి ఈ లీల గురించి జోగ్ చెప్పాడు. ఈ లీల తర్వాత జోగ్ బాబాకు

ఆల్ఫన్సో మామిడి పండ్లను తీసుకురావటం ఎప్పుడూ మరచిపోలేదు. జోగ్ కావడ్ కి ఎప్పుడెళ్ళినా పచ్చికాయలు గాని, మాగిన కాయలను గాని తెచ్చేవాడు.

*ప్రస్తావన : సాయిలీల అంకము 5,6,7,8 సంవత్సరము 7 (1929)*

*లీల 98*

## బాబా బలరామ్ ను బాబా మచ్చీంద్రగడ్ కు పంపుట

బలరామ్ బంద్రా నుంచి వచ్చిన ఒక భక్తుడు అతడు ధనవంతుడు. ఒక వ్యాపార సంస్థ కూడా వుంది. అతని భార్య మరణం అతన్ని క్రుంగ దీసింది. అతని మనసు అలజడితో, అల్లకల్లోలంగా వుండేది. వ్యాపారం పై ఆసక్తి తగ్గింది. వ్యాపారాన్ని కుమారునికి అప్పగించాడు. షిరిడీలో బాబా ఆశ్రయం పొందాలని నిశ్చయించుకున్నాడు. గత జన్మలో ఇతడు చేసిన సత్కార్యాలు ఇతనిని షిరిడీకి రప్పించాయి. మన్కర్ షిరిడీని తన గృహంగా చేసుకున్నాడు. షిరిడీలో బాబా సేవ చేసుకుంటూ కాలం గడిపేవాడు అయినా ఇచటి ఆధ్యాత్మిక వాతావరణ పరిస్థితులు అతని మనసును సాంతపరచ లేకపోయాయి. దయగల బాబా "షిరిడీలో నీ రోజులు చెల్లిపోయాయి. ప్రయాణానికి ఈ 12 రూపాయలు తీసుకొని మచ్చీంద్రగడ్ కు వెళ్ళు. అచట తపస్సు, ధ్యానం చేసుకో" అన్నాడు.

ఇచట 12 రూపాయల అర్థం తెలుసుకొనుట సబబుగా వుంటుంది. ఇది 12 అంతర శిక్షణలతో కూడిన తపస్సు అవి 1) వివేకం 2) వైరాగ్యం 3) నిస్వార్థ 4) సామ 5) దమ 6) ఉపరతి 7)తితీక్ష 8) శమధాన్ 9) శ్రద్ధ 10) సత్యంగ 11) మౌనం 12) ఏకాంత ధ్యానం చివరిది గురు కృప గురుకృప లేకుండా ఏదీ సాధ్యం కాదు.

బలరామ్ మొదట వెళ్ళటానికి ఇష్టపడలేదు. తరువాత గురువు సలహాను ఉల్లంఘించడం వివేకమైన పని కాదనుకున్నాడు. అందువల్ల మచీంద్రగడ్ కు వెళ్ళాడు. అక్కడ ప్రశాంతంగా, నిశ్శబ్దంగా వుంటోంది. అక్కడ ధ్యానం చేశాడు.

ఒకనాటి ఉదయం ధ్యానం ముగించగానే బాబా గారు సాక్షాత్కారమైంది. ఎందుకు తనని ఇక్కడకు పంపించావని మంకర్ బాబాను అడిగాడు. అపుడు బాబా *శిర్డీ సోడూన్ బాహీర్ కుఠేహీ తుఘ్యా దృష్టీనె మీ నవ్హతో, ఆతా బఘూన్ గె, తెంవ్హా తో మే తీఘే హోతో, తోచ మె ఆతా ఇథే ఆహే ॥*

షిరిడి ఆవల నేను లేనని అనుకుంటున్నావు కదా. ఇపుడు నీలో నీవు చూసుకో. ఆ బాబాయే ఇక్కడ వున్నాడు. షిరిడీలోనూ వున్నాడు" అని తన సర్వ వ్యాపకత్వాన్ని బలరామ్ కు చూపించాడు.

ఈగడ్ సంగ్లి జిల్లా ఇస్లాంపూర్ తాలూకాలో వుంది. ఈగడ్లో మచ్ఛీంద్రనాథ్ సమాధి వుంది. గడ్ పై భాగన గోరక్ష నాథ్ ఆలయముంది. ఆ ఆలయాన్ని చేరుటకు 800 మెట్లు ఎక్కి పోవాలి. పై కెక్కటానికి గంట పడుతుంది. అచట వుండటానికి ఏ సౌకర్యాలు లేవు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ మాసంలో మచీంద్రనాథ్ పుణ్యతిధి జరుగుతుంది. చాలా అట్టహాసంగా జరుగుతుంది.

***ప్రస్తావన : సాయి అనంత వర్ష 2 జూలై 2007***

# ముగింపు

వివిధ మూలాధారాల నుండి సేకరించిన సద్గురువు బోధనల, లీలల సమాచారము ఈ పుస్తకంలో వుంది. బాబా చెప్పిన కథలు, చూపించిన లీలలు, సద్గురువు యొక్క మానవ పార్శ్వమును తెలియజేస్తాయి. ఏ భక్తుడైనా కష్టమొచ్చినపుడు, భగవంతుని, ఉపాధ్యాయుని, సలహాదారుని, మిత్రుని వైపు (చూస్తాడు) తిరుగుతాడు. బాబాలో వీరంతా వున్నారు. అందువల్ల బాబాను విశ్వసించడం సులభం. అన్నివేళల్లో నీకు ఊతగా నిలబడగలిగిన మిత్రుడు.

బాబా మాటలను, బోధనలను ఏ భక్తుడైనా తనదైనందిన జీవితంలో వినియోగించుకోవచ్చు. ఆధ్యాత్మిక ఉన్నతికి, ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయి.

★ ★ ★



కీ.శే. చీకోటి విజయ్ కుమార్
కీ.శే. పుష్పలత గార్ల జ్ఞాపకార్థము

కుమారుడు : శ్రీ ప్రవీణ్ కుమార్

కోడలు : మాధురి ప్రియ దర్శిని

మనవడు : శివ నిశ్చయ్

మనువరాలు : చాముండి క్రితి విజయ్

గార్లు ఈ పుస్తకానికి ఆర్థిక సహాయము చేశారు.

ఈ పుస్తకము సాయిబాబా సూక్తులు మరియు బోధనల కూర్పు. భక్తులు బాబాతో ప్రతిస్పందించునపుడు, వారికి కలిగిన అనుభవములు, ప్రధానాంశములుగ, యిందు పేర్కొనబడియున్నవి. సాయిబాబా తన భక్తుల జీవితములలో నేరుగా జోక్యం కలుగజేసికొని, చిన్న చిన్న పిట్ట కథలు, నీతి బోధల ద్వారా, వారు ఆధ్యాత్మికముగ యెదుగుటకు సహాయపడిరి. భక్తులు శాస్త్రీయమైన మరియు ఆధ్యాత్మిక భావములు/బోధలు, అర్థము చేసికొనుటకు, సాయిబాబా ప్రేమను మరియు హాస్యమును ఉపయోగించెడివారు. సాయిబాబా యొక్క భావములు/ బోధలు, భక్తులు వారి నిత్య జీవితములలో గడించెడి అనుభవములలో తెలియవచ్చెడివి. భక్తులు, బోధ పద్ధతిలో తాము నేర్చుకొనుచున్నామను భావన చెందలేదు. బోధయనగా ఉపదేశము లేక అనుభూతి మరియు పద్ధతి యనగా గ్రంథములలో సూచించిన వాటిని అనుసరించుట లేక ఆచార సంబంధిత విదులు.

విన్ని చిట్లూరి అరవంగాడు, (నీలగిరి)లో జన్మించిరి. మధ్యప్రదేశ్ లోని జబ్బల్ పూర్ లో విద్య గడించిరి. ఢిల్లీలో వున్న సరెన్ హాస్పిటలులో శిశు వైద్యమును గూర్చి పై చదువులు చదివిరి. తరువాత ఆమె అమెరికాకు పయనించిరి. అచ్చట వైద్య శాస్త్ర పరీక్షలో ఉత్తీర్ణులైరి అమెరికన్ అకాడమి శిశు చికిత్సలో నిపుణురాలు యను బిరుదును గడించిరి.

అమెరికాలో నివసించునపుడు, తన కుటుంబములో గల కర్మ బంధములను గురించి చింతింపనారంభించెను. ఈమె తండ్రి సాయిబాబాను పూజించుచుండెను. కావున ఈమె కూడ చిన్న ప్రాయము నుండి సాయిబాబాను సేవించుచుండెను. సాయిబాబాను 60 సం.లు సేవించెను. ఈమె సాయిబాబాను మంచి స్నేహితుడు యను భావనతో పరిగణించుచుండెను. ఎందులకనగ, ఈమె ఏ కార్యమును చేసినను, సాయిబాబా ఈమె యెడ అనురాగము చూపుచుండెను.

ఈమె వైద్య వృత్తి నుంచి 50వ సం.న, విరమించి, 1994 సం.న శిరిడీకి వచ్చి, స్థిరపడెను. సాయిబాబాను గురించి ఎక్కువగ తెలిసికొనుటకు ప్రయత్నించుచుండెను. సాయిబాబాను గూర్చి ఎంత తెలిసికొన్నను, యింకను తాను అజ్ఞానిగానే వుండుటకు గ్రహించెను.

ఆహా, అతి గూఢమైన భగవంతుడగు, సాయిబాబాను గురించి కొంచెము తెలిసికొన వలెననినను, ఆమె పెక్కు జన్మలు పొందవలెను. కాని ఆమె అన్వేషణము యింకను కొనసాగుచునే యున్నది.



ఎ. కృష్ణ



డా॥ ఓరుగంటి ప్రసాద్

సాయిరాం ప్రింటర్స్, 040-23232316